బుధవారం 17-7-2019




సత్యమేవ జయతే
# సాక్షి
WWW.SAKSHI.COM
పేజీలు: 16+16 వెల: ₹ 5.00
సంపుటి: 12 సంచిక: 116
SIMULTANEOUSLY PRINTED AT NALGONDA | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



**39,000పైకి సెన్సెక్స్**
234 పాయింట్ల లాభం...
నిఫ్టీ 74 పాయింట్లు అప్ - బిజినెస్‌లో



**60 ఏళ్లకు మించరాదు**
భారత క్రికెట్ జట్టు హెడ్ కోచ్ పదవికి దరఖాస్తులు కోరిన బీసీసీఐ - స్పోర్ట్స్‌లో




# కూలిన బతుకులు

- భవనం కూలి 11 మంది మృతి.. శిథిలాల కింద మరో 40 మంది
- ముంబైలోని డోంగ్రీ ప్రాంతంలో ఘోర ప్రమాదం
- ఇరుకు వీధులతో ఘటనా స్థలికి చేరుకోలేకపోయిన యంత్రాలు
- మానవహారంగా ఏర్పడి శిథిలాలను తొలగించిన స్థానికులు

13లో

మంగళవారం డోంగ్రీ ప్రాంతంలోని కేసర్‌బాయి భవనం శిథిలాల కింద చిక్కుకున్న బాలుడిని సురక్షితంగా బయటకు తీసి తండ్రి చేతుల్లో పెట్టినప్పటిదీ దృశ్యం

"ముంబైలోని డోంగ్రీ ప్రాంతంలో భవనం కూలడం నన్ను వేదనకు గురిచేస్తోంది. మృతుల కుటుంబాలకు నా సానుభూతి. క్షతగాత్రులు త్వరగా కోలుకుంటారని ఆశిస్తున్నా. రాష్ట్ర ప్రభుత్వం, ఎన్డీఆర్‌ఎఫ్, అధికారులు సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు. – ప్రధాని మోదీ



## ఏపీ కొత్త గవర్నర్ హరిచందన్

- రాష్ట్రపతి భవన్ ఉత్తర్వులు జారీ
- బిజూ జనతాదళ్–బీజేపీ సంకీర్ణ ప్రభుత్వంలో మంత్రి
- కవిగా, రచయితగా గుర్తింపు

- వివరాలు 2లో



## కుల్‌భూషణ్ కేసుపై ఐసీజే తీర్పు నేడే

- అనుకూల తీర్పు వస్తుందని ఆశిస్తున్న భారత్
- కేసుపై పునర్విచారణ జరిగే అవకాశం

- వివరాలు 13లో

# ఎక్కడికైనా బదిలీ!

**తెరపైకి తెలంగాణ మున్సిపల్ సర్వీస్.. 'పుర' ఉద్యోగులకు ఏకీకృత సర్వీస్ రూల్స్**

- కొత్త మున్సిపల్ చట్టంలో ప్రభుత్వం కీలక ప్రతిపాదన
- భవన అనుమతుల జారీ సులభతరం
- 'పుర' ప్రముఖులతో సలహా కమిటీ
- పారిశుద్ధ్యంపై వార్డులవారీ ప్రణాళిక
- ఘన వ్యర్థాల నిర్వహణకు బోర్డులు
- కొత్తగా టౌన్‌షిప్ పాలసీ కూడా... పారదర్శకత, జవాబుదారీతనం సోపానాలుగా కొత్త 'పుర' చట్టం
- నేడు కేబినెట్ ముందుకు ముసాయిదా మున్సిపల్ చట్టం–2019



నేడు రాష్ట్ర కేబినెట్ భేటీ
- వివరాలు 2లో

సాక్షి, హైదరాబాద్

కొత్త మున్సిపల్ చట్టంలో కీలక ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం తెరపైకి తెచ్చింది. ఉద్యోగుల సర్వీసు రూల్స్‌కు సంబంధించి ప్రస్తుతం విడివిడిగా ఉన్న నిబంధనలన్నింటినీ ఒకే గొడుగు కిందకు తేవాలని భావిస్తోంది. ఇప్పటివరకు అర్బన్ అథారిటీలు, జీహెచ్‌ఎంసీ, నగరపాలక సంస్థల్లోకి మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న ఉద్యోగులు బదిలీపై వచ్చే అవకాశం ఉండేది కాదు. కానీ ప్రతిపాదిత చట్టం ప్రకారం రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, జీహెచ్‌ఎంసీ, పట్టణాభివృద్ధి సంస్థలు... ఏవైనా ఒకటే సర్వీసు రూల్స్ ద్వారా ఏ ఉద్యోగి ఎక్కడికైనా బదిలీపై వెళ్లే సౌలభ్యాన్ని కల్పించనుంది. ఈ క్రమంలో జోనల్, మల్టీజోనల్ మౌలిక సూత్రాలకు భంగం కలగకుండా జాగ్రత్తలు తీసుకోనుంది. దీన్ని 'తెలంగాణ మున్సిపల్ సర్వీసెస్'గా నిర్వచిస్తూ కొత్త చట్టంలో పొందుపర్చనుంది. ఈ మేరకు రూపొందించిన ముసాయిదా మున్సిపల్ చట్టం–2019 బుధవారం కేబినెట్

మిగతా 2వ పేజీలో ▶



## కర్ణాటకంపై నేడే సుప్రీం తీర్పు

- రెబెల్ ఎమ్మెల్యేల వాదనలు విన్న న్యాయస్థానం
- అసెంబ్లీకి వెళ్లాలంటూ బలవంత పెట్టరాదని వాదన
- ప్రభుత్వాన్ని కూలదోసేందుకు రెబెల్స్ ప్రయత్నిస్తున్నారన్న సీఎం కుమారస్వామి
- నిర్ణయంపై గడువు విధించలేరన్న స్పీకర్

13లో

"స్పీకర్ స్థానాన్ని ఉన్నతమైందిగా భావిస్తున్నాం. ఎమ్మెల్యేల అనర్హత విషయంలో స్పీకర్‌ను మేం అడ్డుకోబోం. కానీ, ఎమ్మెల్యేల రాజీనామాలు స్వచ్ఛందమా? కాదా?. ఎమ్మెల్యేలు నేరుగా వచ్చి రాజీనామాలను సమర్పించినప్పటికీ ఎందుకు ఆమోదించలేదు. ఏళ్లక్రితం అమల్లోకి వచ్చిన ఫిరాయింపుల చట్టాన్ని సమీక్షించాల్సిన అవసరముందేమోనని భావిస్తున్నాం. – సుప్రీంకోర్టు







## మంత్రుల దుమ్మాపై మోదీ సీరియస్

- వారి జాబితా ఏరోజుకారోజు ఇవ్వాలని ఆదేశం
- పార్లమెంట్‌కు గైర్హాజరు కావడంపై ప్రధాని ఆగ్రహం



- వివరాలు 13లో

# మన్ను.. మన్నిక

ఇక్రిశాట్ చెప్పునిక!

**మిషన్ కాకతీయ పూడికపై దృష్టి**

- పూడిక మట్టి పోసిన భూముల నుంచి శాంపిల్స్ సేకరణ
- 90 గ్రామాల్లో 990 నమూనాలు తీసుకున్న బృందాలు
- భూమి క్షారత, పోషక మూలకాల లభ్యతలపై అధ్యయనం... పది రోజుల్లో ఫలితాలు



సాక్షి, హైదరాబాద్: భూఅంతరాల్లో దాగి ఉన్న పోషకాల రహస్యాన్ని ఛేదించేందుకు అంతర్జాతీయ మెట్ట పంటల పరిశోధన కేంద్రం (ఇక్రిశాట్) ప్రయత్నాలు చేస్తోంది. రాష్ట్రంలో అమలవుతున్న మిషన్ కాకతీయ ఫలితాలెలా ఉన్నాయన్న దానిపై దృష్టి సారించిన ఇక్రిశాట్ అభివృద్ధి కేంద్రం (ఐడీసీ) ఈ మేరకు ప్రక్రియ ప్రారంభించింది. దీనికోసం 90 గ్రామాల్లో మట్టి నమూనాలను సేకరించింది. ఇద్దరితో కూడిన ఎనిమిది బృందాలు ఇక్కడ పర్యటించి ప్రతి గ్రామంలో 11 నమూనాలను సేకరించాయి. ఇందులో 10 నమూనాలు రైతుల భూములవి కాగా, మిషన్ కాకతీయ కింద పునరుద్ధరించిన చెరువుల్లోని మట్టిని పోసిన భూముల్లో ఒక్కో నమూనా తీసుకున్నారు. ఈ నమూనాలను పరిశీలించి ఆయా భూముల్లోని పోషక విలువల వివరాలు, భూ క్షారత, మేలు చేసే మూలకాల వివరాలను సేకరించనున్నారు. ప్రస్తుతం ఈ నమూనాలు పరిశీలన దశలో ఉన్నాయని, పది రోజుల్లో ఫలితాలు వెల్లడిస్తామని ఇక్రిశాట్ అధికారులు చెపుతున్నారు. కాగా, నమూనాల సేకరణకు వెళ్లినప్పుడు రైతులు తమ భూమిలోని పోషక విలువలను తెలుసుకునేందుకు ఉత్సాహం చూపించారని, వారి సహకారంతో సేకరణ 8 రోజుల్లో పూర్తి చేయగలిగామని ఇక్రిశాట్ సైంటిఫిక్ అధికారి అరుణ శేషాద్రి తెలిపారు. నమూనాల సేకరణకు ప్రత్యేక యాప్‌ను తయారుచేసి జీఐఎస్‌తో అనుసంధానం చేసినట్లు చెప్పారు.



# సు'జలం' @ 18.9 లక్షల కోట్లు!

- 'నీటి'పై పెట్టుబడులు... వచ్చే 15 ఏళ్లలో రానున్నట్లు అంచనా
- నీటి వినియోగం తగ్గించే విధానాలు కావాలి
- బ్యాంక్ ఆఫ్ అమెరికా మెరిల్‌లించ్ నివేదిక - బిజినెస్‌లో




# టోల్ ఫీజు కట్టాల్సిందే

- నాణ్యమైన రోడ్లు కావాలనుకుంటే టోల్ ఫీజు చెల్లించక తప్పదని రోడ్డు రవాణా, రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ మంగళవారం లోక్‌సభలో అన్నారు. రోడ్ల నిర్వహణకు అవసరమైన నిధులు ప్రభుత్వం వద్ద లేవన్నారు. గత అయిదేళ్లలో 40 వేల కిలోమీటర్ల రోడ్లను నిర్మించినట్లు తెలిపారు. టోల్ వద్ద వసూలు చేసే డబ్బు పల్లెల్లో, పర్వత ప్రాంతాల్లో రోడ్లు నిర్మించడానికి ఉపయోగపడతాయన్నారు.



- వివరాలు 13లో

# పాక్ మీదుగా రయ్‌రయ్



- అందుబాటులోకి పాకిస్తాన్ గగనతలం
- అన్ని పౌర విమానాలను అనుమతిస్తూ ఉత్తర్వులు
- అన్ని రకాల ఆంక్షలు ఎత్తేసిన భారత్

- వివరాలు 13లో



# డ.. డ - హ..హ

## తప్పుల తడకలా షాద్‌నగర్ మున్సిపల్ ఓటరు జాబితా



షాద్‌నగర్‌టౌన్: అధికారుల నిర్లక్ష్యంతో రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ మున్సిపాలిటీ ఓటరు జాబితా తప్పుల తడకలా తయారైంది. మున్సిపాలిటీ పరిధిలోని వెంకట రమణ కాలనీలో ఇంటి నంబర్ 18–211/6లో ఓటరు పేరు డ డ అని, తండ్రి పేరు హ హ.. అని నమోదు చేశారు. ఇంటి నంబర్ 18–403/5లో ఓటరు రవీంద్రనాథ్ ఠాగూర్ తండ్రి పేరు బదులుగా ఆయన భార్య పేరును నమోదు చేశారు. ఓటరు జాబితాలో తమ పేరుందో లేదోనని పరిశీలిస్తోన్న ప్రజలు ఈ తప్పుల తడకలా తయారైన ఓటర్ల జాబితాను చూసి అవాక్కవుతున్నారు.

## నేటి నుంచి రెండో విడత మెడికల్ కౌన్సెలింగ్

సాక్షి, హైదరాబాద్: కన్వీనర్ కోటాలో ఎంబీబీఎస్, బీడీఎస్ సీట్ల భర్తీకి రెండో విడత వెబ్ కౌన్సెలింగ్ బుధవారం నుంచి ఈ నెల 19 వరకు నిర్వహించనున్నట్లు కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ మేరకు మంగళవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. బుధవారం ఉదయం 8 నుంచి 19న మధ్యాహ్నం 2 గంటల వరకు అభ్యర్థులు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవాలని కోరింది. ఈ నెల 6న యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తుది మెరిట్ జాబితాలోని అభ్యర్థులు అందరూ రెండో విడత వెబ్ కౌన్సెలింగ్‌కు అర్హులని, వారందరు ప్రాధాన్యతా క్రమంలో కళాశాల ఆప్షన్లు ఇవ్వాలని కోరింది. కాగా, కళాశాలల వారీగా ఖాళీలను వెబ్‌సైట్‌లో ఉంచారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు మాత్రమే ఆప్షన్లు నమోదు చేయాలి. రెండో విడత కౌన్సెలింగ్ నుంచి కేటాయించిన కోర్స్, కళాశాలలో అభ్యర్థులు విధిగా చేరాల్సి వుంటుంది. అలా చేరని వారిని తదుపరి కౌన్సెలింగ్‌లకు అనర్హులుగా ప్రకటిస్తారు. క్యాప్, ఆర్మీ అభ్యర్థుల తుది మెరిట్ జాబితా సంబంధిత అధికారుల నుంచి యూనివర్సిటీకి అందిన అనంతరం ఆ కేటగిరీకి కౌన్సెలింగ్ నిర్వహిస్తారు. మరిన్ని వివరాలకు www.knruhs.in, www.knruhs. telangana.gov.in వెబ్‌సైట్‌లను సంప్రదించవచ్చని యూనివర్సిటీ వర్గాలు తెలిపాయి.

## 'ఎంహెచ్‌ఆర్డీ' స్కాలర్‌షిప్‌లకు అక్టోబర్ 31 వరకు గడువు

సాక్షి, హైదరాబాద్: కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ (ఎంహెచ్‌ఆర్డీ) అందిస్తున్న మెరిట్ స్కాలర్‌షిప్‌లకు కొత్తగా దరఖాస్తు చేసుకునే విద్యార్థులు అక్టోబర్ 31లోగా దరఖాస్తు చేసుకోవాలని ఇంటర్మీడియట్ విద్యామండలి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపింది. 2019 మార్చిలో ఇంటర్ పాసైన విద్యార్థులతోపాటు 2019–20 విద్యాసంవత్సరానికి చెందిన విద్యార్థులు కూడా దరఖాస్తుకు అర్హులని పేర్కొంది. విద్యార్థులు http://scholarships.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని, స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థుల జాబితా tsbie.ccg.gov.in వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటుందని తెలిపింది.

## ఆ బాలిక కుటుంబానికి పరిహారం

### హాస్టళ్ల తనిఖీలకు కలెక్టర్లకు ఆదేశం

సాక్షి, హైదరాబాద్: ఖమ్మంలో సాంఘిక బాలిక వసతి గృహంలో విద్యుదాఘాతంతో మంటలు చెలరేగిన ఘటనలో మరణించిన విద్యార్థిని బారిపాటి స్పందన కుటుంబానికి ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. విద్యార్థిని కటుంబానికి రూ.2 లక్షలు, అంత్యక్రియలకు రూ.20వేలు విడుదల చేస్తున్నట్లు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధిశాఖ (ఎస్‌సీడీడీ) డైరెక్టర్ పి. కరుణాకర్ ఆదేశాలు జారీ చేశారు. అలాగే రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న హాస్టళ్లలో తనిఖీలు చేయాలని కరుణాకర్ కలెక్టర్లను ఆదేశించారు.

## రహదార్ల విస్తరణ చేపట్టండి: బీజేపీ నేతలు



నితిన్ గడ్కరీని సన్మానిస్తున్న ఎమ్మెల్సీ రాంచంద్రరావు, బీజేపీ నేతలు

సాక్షి, న్యూఢిల్లీ: మహబూబ్‌నగర్ జిల్లా మరికల్ మీదుగా జడ్చర్ల–యాద్గిర్ (కర్ణాటక) వరకు ఉన్న రహదారిని నాలుగు లేన్ల రహదారిగా విస్తరించాలని రాష్ట్ర బీజేపీ నేతలు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కోరారు. ఈ మేరకు ఎమ్మెల్సీ రాంచంద్రరావు, నేతలు నాగురావు, నూనె బాల్‌రాజు మంగళవారం ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలసి వినతి పత్రాన్ని ఇచ్చారు. అలాగే కల్వకుర్తి–నంద్యాల మధ్య కృష్ణా నదిపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

## పోలవరం ముంపుపై అధ్యయనం

### ప్రధానిని కోరిన బీజేపీ నేత పొంగులేటి



సాక్షి, న్యూఢిల్లీ: పోలవరం ప్రాజెక్టు వల్ల భద్రాచలంలో ఏర్పడే ముంపుపై నిపుణులతో అధ్యయనం చేయించాలని ప్రధాని నరేంద్ర మోదీని కోరినట్లు బీజేపీ నేత పొంగులేటి సుధాకర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర విభజన చట్టంలో ఇచ్చిన హామీ మేరకు బయ్యారంలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశానని తెలిపారు. దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలంను సందర్శించాలని ప్రధానిని కోరినట్టు వెల్లడించారు.

## భగీరథకు ఒక్క రూపాయీ ఇవ్వలేదు..

### గ్రామీణాభివృద్ధి పద్దులపై చర్చలో ఎంపీ ప్రభాకర్‌రెడ్డి



సాక్షి, న్యూఢిల్లీ: తెలంగాణలో ఇంటింటికీ నల్లా నీరు ఇచ్చే మిషన్ భగీరథ పథకానికి రూ.24 వేల కోట్లు ఇవ్వాలని నీతి ఆయోగ్ సిఫారసు చేసినప్పటికీ కేంద్రం ఒక్క రూపాయీ ఇవ్వలేదని టీఆర్‌ఎస్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ బడ్జెట్ పద్దులపై మంగళవారం లోక్‌సభలో జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. నరేగా పథకంలో పని దినాలను 150కి పెంచాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (నరేగా) పథకానికి సంబంధించి ఆధార్ బయోమెట్రిక్ ఆథెంటికేషన్ వైఫల్య శాతం 36గా ఉందని ఆందోళన వ్యక్తంచేశారు. తెలంగాణలో గ్రామ జ్యోతి, పల్లె ప్రగతి, డబుల్ బెడ్రూం ఇళ్ల పథకం అమలు చేయడం ద్వారా గ్రామీణుల జీవన ప్రమాణాలు మెరుగుపడేందుకు కృషి చేస్తున్నట్టు వివరించారు. ప్రధానమంత్రి కృషి సించాయి యోజన పరిధిలో సిద్దిపేట జిల్లాకు చెందిన ఐదు వాటర్‌షెడ్ ప్రాజెక్టులను చేర్చాలని కోరారు.

## 'నరేగా' పనుల్లో 60% వ్యవసాయానికే

### కోమటిరెడ్డి ప్రశ్నకు కేంద్ర మంత్రి సమాధానం



సాక్షి, న్యూఢిల్లీ: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (నరేగా) ప్రకారం మొత్తం వ్యయంలో 60 శాతం విలువైన పనులు వ్యవసాయం, అనుబంధ రంగాలకు ఉపయుక్తమయ్యేలా కేంద్రం యోచిస్తోంది. దీనికోసం జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్‌లు చర్య తీసుకోవాల్సి ఉంటుందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి నరేంద్రసింగ్ తోమర్ పేర్కొన్నారు. భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంగళవారం లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. నరేగా కింద అనుమతి ఉన్న 260 పనుల్లో 164 పనులు వ్యవసాయం, అనుబంధ రంగాలకు సంబంధించినవే అని పేర్కొన్నారు. భూ అభివృద్ధి, ప్లాంటేషన్, వర్మి కంపోస్టింగ్, ఆహార ధాన్యాల నిల్వ, కట్టల నిర్మాణం, బావుల నిర్మాణం, చెక్ డ్యామ్, ఫీల్డ్ ఛానల్ తదితర వ్యవసాయ సంబంధిత పనులు దీనిలో ఉన్నాయని వివరించారు. నరేగా పథకాన్ని వ్యవసాయ రంగంతో మిళితం చేయాలని తెలంగాణ ప్రభుత్వం అభ్యర్థించిందని ప్రస్తావించారు. చట్టంలోనే ఈ మేరకు వెసులుబాటు ఉందని మంత్రి వివరించారు.

## ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా టీఎస్‌ఎండీసీ

**ఇసుక ద్వారా ఖజానాకు రూ.2,753 కోట్లు: చైర్మన్ సుభాష్‌రెడ్డి**

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ (టీఎస్‌ఎండీసీ)ను భవిష్యత్‌లో ఇతర రాష్ట్రాల ఖనిజాభివృద్ధి సంస్థలకు ఆదర్శంగా నిలిచేలా తీర్చిదిద్దుతామని సంస్థ చైర్మన్, ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి అన్నారు. టీఎస్‌ఎండీసీ చైర్మన్‌గా మూడేళ్ల పదవీ కాలాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా సంస్థ ఎండీ మల్సూర్, ఉద్యోగులు మంగళవారం శేరి సుభాష్‌రెడ్డికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన పదవీ కాలంలో సంస్థ పురోగతిని వివరించారు. ఇతర రాష్ట్రాల్లో ఖనిజాన్వేషణ బాధ్యతను టీఎస్‌ఎండీసీకి అప్పగించడం సంస్థ పనితీరుకు అద్దం పడుతోందన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో టీఎస్‌ఎండీసీ ఐఎస్‌వో 9001–2015 గుర్తింపు పొందిన సంస్థగా ఆవిర్భవించిందని అన్నారు. ఇసుక ద్వారా నాలుగేళ్లలో రాష్ట్ర ఖజానాకు రూ.2,753.09 కోట్ల ఆదాయం సమకూరిందన్నారు. మంచిర్యాల జిల్లా దేవాపూర్‌లో లైమ్‌స్టోన్ గనులను ఓరియంట్ సంస్థకు లీజుకివ్వడం ద్వారా పరోక్షంగా 20 వేల మందికి ఉపాధి లభించిందని పేర్కొన్నారు. జాతీయ ఖనిజాన్వేషణ సంస్థగా గుర్తింపు పొందిన టీఎస్‌ఎండీసీకి ఒడిశా, జార్ఖండ్‌లోనూ ఖనిజాన్వేషణ బాధ్యతను కేంద్రం అప్పగించిందని తెలిపారు. సూర్యాపేట, నల్లగొండ, వికారాబాద్ జిల్లాల్లో సున్నపురాయి నిల్వల వెలికితీత పనులు చురుగ్గా సాగుతున్నట్లు వెల్లడించారు.

## నేచర్.. ది హార్టిస్ట్



ఇది ప్రకృతి గీసిన పసుపు'పచ్చ'ని చిత్రం.. మధ్యలో చూశారా.. ప్రకృతి పట్ల మనకుండాల్సిన ప్రేమ ఆ చెట్ల రూపంలో వ్యక్తమైనట్లుంది కనిపిస్తోంది కదూ.. డ్రోన్ కెమెరా మహత్తు అంటే అదే మరి.. నేల మీద నుంచి కనిపించని చిత్రాలను నింగిలోంచి క్లిక్‌మనిపిస్తుంది. ఈ చిత్రం 2019 డ్రోన్ ఫొటోగ్రాఫర్ ఆఫ్ ద ఇయర్ పోటీల్లో 'నేచర్' విభాగంలో విజేతగా నిలిచింది. ఈ చిత్రాన్ని జెర్మియాస్ అనే ఫొటోగ్రాఫర్ పోలండ్‌లో తీశారు. వాస్తవానికిది నూనె గింజల పంట.. మధ్యలో ఆ చెట్లు అలా హృదయాకృతిలో ఉండటం తనను ఆకర్షించిందని జెర్మియాస్ చెప్పారు.

# 'కిసాన్ సమ్మాన్'తో రైతులకు అవమానమే..

- వ్యవసాయ పద్దులపై చర్చలో కాంగ్రెస్ ఎంపీ ఉత్తమ్
- పంటల బీమాతో కంపెనీలకే లాభం..
- గత బడ్జెట్ కేటాయింపుల్లో 29 శాతం కోత
- దేశంలో రోజుకు 30 మంది అన్నదాతల ఆత్మహత్యలు
- నిజామాబాద్‌లో పసుపు బోర్డు తక్షణమే ఏర్పాటు చేయాలి



సాక్షి, న్యూఢిల్లీ: కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా రైతులకు మూడు విడతలుగా ఇస్తున్న రూ.6 వేల సాయం రైతులను అవమానించేదిగా ఉందని కాంగ్రెస్ ఎంపీ ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బడ్జెట్‌పై చర్చలో భాగంగా కేంద్ర గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ శాఖ బడ్జెట్ పద్దులపై లోక్‌సభలో మంగళవారం జరిగిన చర్చలో కాంగ్రెస్ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు. '2018–19 సంవత్సరానికి గానూ వ్యవసాయానికి బడ్జెట్‌లో రూ.75,753 కోట్లు కేటాయించి చివరకు 29 శాతం కోత విధించి రూ.53 వేల కోట్ల వ్యయం చేశారు. శాస్త్రీయమైన కనీస మద్దతు ధరలు లేకపోవడం, వ్యవసాయ ఉత్పత్తుల సేకరణలో లోపభూయిష్ట విధానాలు, సరైన పంటల బీమా సౌకర్యం లేకపోవడంతో వ్యవసాయం దుర్భరంగా మారి ప్రతిరోజు 30 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇది చాలా దారుణం. దేశంలో రోజురోజుకూ అన్నదాతల ఆత్మహత్యలు పెరిగిపోవడం బాధకరం. ఒక్కో ఏడాది 11 నుంచి 13 వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. 2016 నుంచి రైతు ఆత్మహత్యలపై అధికారిక గణాంకాలు లేకపోవడం విచారకరం..'అని వ్యాఖ్యానించారు. దేశంలో కౌలు రైతుల పరిస్థితి మరింత దయనీయంగా మారిందని, కౌలు రైతులు వాణిజ్య పంటలు వేసుకోవడం వల్ల వారికి పెట్టుబడి అధికమై నష్టాలు వచ్చినపుడు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని చెప్పారు. దేశంలో కోట్లాది మంది కౌలు రైతులకు ఉపయోగపడేలా ఒక చట్టం తేవాలని, గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కౌలుదారు హక్కుల చట్టం తేవడం జరిగిందని, ఇలాంటి చట్టం దేశంలో కూడా తెస్తే కోట్లాది మంది కౌలు రైతులకు న్యాయం జరుగుతుందని వివరించారు. కిసాన్ సమ్మాన్ నిధి, పంటల బీమా వారికి వర్తించకపోవడం గమనించాలని పేర్కొన్నారు.

### రైతు ఆదాయం ఎంత పెంచారు?

రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని 2016–17లో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని, ఇదే విషయాన్ని ప్రధాని పదే పదే చెప్పారని, కానీ ఈ మూడేళ్ళలో రైతుల ఆదాయం ఎంత పెరిగిందో ఎక్కడా చెప్పడం లేదని ఉత్తమ్ అన్నారు. ఈ మూడేళ్లలో వ్యవసాయ జీడీపీ కానీ, రైతుల ఆదాయం కానీ ఎక్కడ పెరిగిన దాఖలాలు లేవని పేర్కొన్నారు. సామాజిక, ఆర్థిక సర్వేల్లో ఎక్కడా కూడా రైతు, వ్యవసాయ ఆదాయాలు పెరగలేదని, సున్నా శాతం అభివృద్ధి ఉందని, 2022 నాటికి రైతు ఆదాయం పెరగాలంటే ఆరేళ్ల పాటు ఏటా 13 శాతం పెరగాల్సి ఉంటుందని పేర్కొన్నారు. 2014లో ఎన్నికల ముందు బీజేపీ.. స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేస్తామని హామీనిచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చిందని వివరించారు. పత్తి రైతులకు కనీసం రూ.6 వేల మేర కనీస మద్దతు ధర ఇవ్వాలని కోరారు.

### పంటల బీమాతో పైసా రాలేదు

కిసాన్ సమ్మాన్ నిధి పేరుతో కేంద్రం తెచ్చిన పథకం రైతులను అవమానపరిచేలా ఉందని ఉత్తమ్ చెప్పారు. ఎకరానికి రూ.6 వేల చొప్పున, అది కూడా మూడు విడతల కింద ఇస్తుందని పేర్కొన్నారు. అంటే ఐదుగురు సభ్యులున్న కుటుంబంలో ఒక్కొక్కరికి రూ.3.30 వస్తుందని, ఇది రైతులకు ఎలా ఉపయోపడుతుందని ప్రశ్నించారు. కోట్లాది మంది కౌలు దారులు, ఆదివాసీ రైతులు, భూమి లేని పేద రైతులకు ఇది వర్తించడం లేదని అన్నారు. ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకంలో 50 శాతం మంది రైతులకు పంటల భీమా అమలు చేయాలని ప్రభుత్వం ప్రకటించిందని, అయితే 25 శాతానికి మించి అందడం లేదన్నారు. తెలంగాణలో పంటలు నష్టపోయిన రైతులకు ఈ పథకం కింద ఒక్క పైసా రాలేదని అన్నారు. ఈ పథకం వల్ల రైతుల కంటే బీమా కంపెనీలకు ఎక్కువ లాభం ఉందని ఆయన విమర్శించారు.

### ఉపాధి కూలీలను సాగు పనులకు..

తెలంగాణలోని నిజామాబాద్‌లో పసుపు బోర్డు ఏర్పాటు చేయాలని చాలా కాలంగా డిమాండ్ ఉందని ఉత్తమ్ చెప్పారు. ఎన్నికల ముందు రాజ్‌నాథ్ సింగ్ వచ్చి నిజామాబాద్‌లో పసుపుబోర్డు ఏర్పాటు చేస్తామని ప్రకటించారని, వెంటనే అక్కడ పసుపు బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టం కింద పనిచేస్తున్న కూలీలకు వ్యవసాయ పనుల కింద తీసుకోవాలని, దీని వల్ల పథకానికి, వ్యవసాయానికి ఉపయోగపడుతుందన్నారు. వ్యవసాయ పనులకు ఉపయోగపడే ట్రాక్టర్లు, వ్యవసాయ పనిముట్లు, పురుగు మందులు, విత్తనాలకు జీఎస్టీ నుంచి మినహాయించాలని కోరారు. వీలుకాని పక్షంలో కనీసం కిందిస్థాయి శ్లాబులోకి తీసుకురావాలని కోరారు.

# నేడు రాష్ట్ర కేబినెట్ భేటీ

- పురపాలక చట్టాల బిల్లుకు ఆమోదం తెలపనున్న మంత్రివర్గం
- పీఆర్సీ, పదవీ విరమణ వయసు పెంపునకు ఉద్యోగుల నిరీక్షణ
- ఈ విషయాలు మంత్రిమండలి భేటీలో చర్చకు వచ్చే అవకాశం
- ఎజెండాలో సచివాలయం తరలింపు, పలు ఇతర అంశాలు
- 'పుర'బిల్లు కోసం రేపు, ఎల్లుండి శాసనసభ సమావేశం

సాక్షి, హైదరాబాద్: పలు కీలక నిర్ణయాలు తీసుకునేందుకు బుధవారం సాయంత్రం 4.30 గంటలకు ప్రగతిభవన్‌లో సీఎం కె.చంద్రశేఖర్ రావు అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గం సమావేశం కానుంది. పురపాలనలో సమూల ప్రక్షాళన కోసం రూపొందించిన నూతన పురపాలక చట్టాల బిల్లును ఆమోదించాలనే ప్రధాన ఉద్దేశంతో ఈ భేటీ నిర్వహిస్తున్నారు. పురపాలనలో అవినీతి నిర్మూలన, నాణ్యమైన పౌర సేవలను అందుబాటులో తీసుకొచ్చేందుకు కొత్తగా మున్సిపాలిటీల చట్టం, మున్సిపల్ కార్పొరేషన్ల చట్టం, జీహెచ్‌ఎంసీ చట్టం, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చట్టం, టౌన్‌ప్లానింగ్ చట్టాల ముసాయిదాను కేసీఆర్ తయారు చేయించారు. ఈ చట్టాలకు సంబంధించిన బిల్లును బుధవారం రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించనుంది. మరుసటి రోజు, అనగా ఈ నెల 18న రాష్ట్ర శాసనసభలో ఈ బిల్లును ప్రవేశపెట్టి 19న ఆమోదించనున్నారు. ఈ మేరకు ఈ నెల 18, 19 తేదీల్లో ప్రత్యేక శాసనసభ సమావేశాలు నిర్వహించాలని సీఎం నిర్ణయించిన విషయం తెలిసిందే. కొత్త పురపాలక చట్టాలు అమల్లోకి వచ్చిన తర్వాత వచ్చే నెల తొలివారంలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహిస్తామని కేసీఆర్ ఇప్పటికే ప్రకటించారు. కొత్త పీఆర్సీ లేదా మధ్యంతర భృతి అమలు, పదవీ విరమణ వయస్సు 61 ఏళ్లకు పెంపు హామీల అమలు కోసం ఉద్యోగులు చాలా రోజుల నుంచి నిరీక్షిస్తున్నారు. పీఆర్సీ, పదవీ విరమణ వయసు పెంపు తదితర అంశాలపై బుధవారం జరిగే మంత్రివర్గ సమావేశం అనంతరం ప్రభుత్వం సానుకూల ప్రకటన చేసే అవకాశముందని ఉద్యోగులు ఆసక్తితో ఎదురుచూస్తున్నారు. ఉద్యోగులకు పీఆర్సీ అమలు చేయాలా? లేదా ఆలోగా మధ్యంతర భృతి చెల్లించాలా? అన్న అంశంపై ఈ సమావేశంలో చర్చించే అవకాశాలున్నాయి. ఈ రెండు విషయాలపై సీఎం సానుకూలతతో ఉన్నారని సంఘాల నాయకులు పేర్కొనడంతో ఉద్యోగవర్గాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది. మంత్రివర్గ భేటీలో తెలంగాణ, ఏపీ రాష్ట్రాల మధ్య జరుగుతున్న సంప్రదింపుల్లో పురోగతిపై సైతం చర్చించనున్నారని అధికారులు పేర్కొన్నారు. కొత్త సచివాలయం, శాసనసభ భవనాలు నిర్మించాలని గత కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకోగా, తాజా భేటీలో బూర్గుల రామకృష్ణారావు భవన్‌కు సచివాలయ కార్యాలయాలను తరలించేందుకు మంత్రివర్గం గ్రీన్‌సిగ్నల్ ఇవ్వనుంది. అలాగే జీఎస్టీ చట్ట సవరణ బిల్లు, రుణ ఉపశమన కమిషన్ ఏర్పాటుకు సంబంధించిన బిల్లును సైతం ఈ సమావేశంలో ఆమోదించనున్నారని అధికారవర్గాలు పేర్కొన్నాయి.

# ఎక్కడికైనా బదిలీ!

▶ మొదటి పేజీ తరువాయి

ముందుకు రానుంది. రాష్ట్ర మంత్రివర్గం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన అనంతరం ఈ నెల 18, 19 తేదీల్లో జరిగే అసెంబ్లీ సమావేశాల్లో దీనికి ఆమోద ముద్ర పడనుంది.

**అభివృద్ధి కోసం సలహాలు...**

పౌరసేవల్లో పారదర్శకత..అధికారుల్లో జవాబుదారితనం.. ప్రజాప్రతినిధుల్లో అంకితభావం.. స్థూలంగా ఇదీ కొత్త పురపాలకచట్ట నిర్వచనం. ఇల్లు కట్టినా.. కూల్చినా, పుట్టినా.. గిట్టినా అమ్యామ్యాలు సమర్పించుకుంటే తప్ప ధ్రువపత్రాలు చేతికందని పరిస్థితి నగర/పురపాలికల్లో నెలకొంది. ఈ పరిస్థితిని చక్కదిద్దడానికి, పురపాలనను గాడిలో పెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం నూతన పురచట్టాన్ని తేవాలని నిర్ణయించడం తెలిసిందే. పురపాలనలో అధికారులతోపాటు ప్రజాప్రతినిధులకు భాగస్వామ్యం కల్పిస్తున్న ఈ చట్టంలో మరో ముఖ్య సంస్కరణను కూడా ప్రవేశపెట్టనున్నారు. మున్సిపాలిటీల అభివృద్ధిలో ఆయా పట్టణాల్లో నివసిస్తున్న ప్రజలనూ భాగస్వామ్యులను చేయనున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా ప్రతి మున్సిపాలిటీకి ఓ అభివృద్ధి సలహా కమిటీని ఏర్పాటు చేయాలని చట్టంలో ప్రతిపాదిస్తున్నారు. ఈ కమిటీలో పట్టణాల్లోని ప్రముఖులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఔత్సాహికులకు అవకాశం కల్పించి వారి సలహాలను కూడా స్వీకరించనున్నారు. అయితే ఈ కమిటీలు కేవలం సలహాలే ఇస్తాయని, వాటి అమలు నిర్ణయం మాత్రం మున్సిపల్ పాలకవర్గమే తీసుకుంటుందని, తద్వారా రెండు పవర్ సెంటర్లు ఏర్పడకుండా చట్టంలో జాగ్రత్తలు తీసుకుంటున్నట్టు సమాచారం.

**సుపరిపాలనకు పెద్దపీట...**

కొత్త చట్టంలో సుపరిపాలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసింది. సిటిజన్ చార్టర్‌కు ప్రాధాన్యతనిస్తూ ఆన్‌లైన్‌లోనే ప్రజల దరికి సేవలను చేర్చాలని నిర్ణయించింది. మ్యాన్యువల్ సేవలకు చరమగీతం పాడి అన్నింటినీ ఆన్‌లైన్‌లో పొందేలా చర్యలు తీసుకుంటోంది. బిల్డింగ్ పర్మిషన్‌ల జారీలో ఏమాత్రం జాప్యం జరిగినా సదరు అధికారిపై చర్యలు చేపట్టేలా కొత్త నిబంధనను తీసుకురానుంది. అన్నీ సవ్యంగా ఉన్నా నిర్ణీత వ్యవధిలో అనుమతులు జారీ చేయకపోతే దాన్ని అనుమతి ఇచ్చినట్టుగా పరిగణించనుంది. అలాగే అనుమతి ఇవ్వకుండా సతాయించిన అధికారికి జరిమానా విధించనుంది. మరోవైపు పౌరుల్లోనూ జవాబుదారీతనం పెంపొందించేందుకు పకడ్బందీగా వ్యవహరించనుంది. ముఖ్యంగా శానిటేషన్ విషయంలో అడ్డగోలుగా వ్యవహరిస్తే కొరడా ఝళిపించనుంది. ఎక్కడ పడితే అక్కడ చెత్త వేస్తే భారీగా ఫైన్‌లు వేయనుంది. అలాగే అనధికారికంగా వ్యాపారాలు చేసినా, అక్రమ నిర్మాణాలు చేపట్టినా పెనాల్టీలు బాదనుంది. పారిశుద్ధ్య నిర్వహణ కోసం ప్రత్యేకంగా వార్డులవారీగా ప్రణాళికలు రూపొందించనుంది. చెత్త సేకరణ, డంపింగ్ ముఖ్యంగా ఘన వ్యర్థాల నిర్వహణ (సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్)కు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ చట్టంలో నిబంధనలు తయారు చేసింది. గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలు, స్వచ్ఛభారత్‌లో భాగంగా కార్పొరేషన్లు, మేజర్ మున్సిపాలిటీలు బోర్డులు ఏర్పాటు చేసి పర్యవేక్షించనున్నాయి. చిన్న మున్సిపాలిటీలను క్లస్టర్లుగా ఏర్పాటు చేసి వాటిలోనూ ఇదే తరహా బోర్డులను ఏర్పాటు చేయనున్నారు.

### పాలనాధికారులకే పగ్గాలు!

ఇక నుంచి మున్సిపాలిటీలపై జిల్లా కలెక్టర్లు శీతకన్ను వేస్తే కుదరదు. విధిగా తమ పరిధిలోని పురపాలికలను పక్షం రోజులకోసారి సందర్శించాల్సిందే. పాలకవర్గాలకు గౌరవం ఇస్తునే.. వారి నిర్ణయాలను మదింపు చేసే బాధ్యత కలెక్టర్లకు కొత్త చట్టం కట్టబెడుతోంది. బడ్జెట్ కేటాయింపుల్లోనూ అభివృద్ధి అసమానతలకు తావివ్వకుండా అన్ని వార్డులను సమదృష్టితో చూడాల్సి ఉంటుంది. బడ్జెట్‌లో 30 శాతం నిధులను పట్టణ ప్రధానావసరాలకు వెచ్చించాల్సి ఉంటుంది. ప్రతి మున్సిపాలిటీలో వైకుంఠ ధామాలు, కబేళాల నిర్మాణాన్ని తప్పనిసరి చేయనుంది. ప్రస్తుత చట్టాలను సవరిస్తూ కొత్త చట్టాలకు ప్రభుత్వం తుదిరూపునిచ్చింది. వివిధ రాష్ట్రాల్లో అమల్లో ఉన్న చట్టాలను అధ్యయనం చేసిన నిపుణుల కమిటీ.. ముఖ్యమైన చాప్టర్లను కొత్త చట్టంలో పొందుపరిచింది. జీహెచ్‌ఎంసీ, నగరపాలక సంస్థలు, మున్సిపాలిటీలకు వేర్వేరుగా చట్టాలను తేనుంది. కాగా, కొత్తగా అర్బన్ పాలసీపై కసరత్తు చేస్తున్న సర్కారు.. పట్టణాల్లో టౌన్‌షిప్‌లను ప్రోత్సహించేందుకు ప్రత్యేక టౌన్‌షిప్ పాలసీని ప్రవేశపెట్టాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది.

## ఎంపీలకు ఢిల్లీ తెలుగు అకాడమీ సన్మానం

**ఒకే వేదికపై వైఎస్సార్‌సీపీ, టీడీపీ, టీఆర్‌ఎస్, బీజేపీ ఎంపీలు**

సాక్షి, న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలను ఢిల్లీ తెలుగు అకాడమీ సత్కరించింది. 17వ లోక్‌సభకు ఎన్నికైన ఏపీ, తెలంగాణకు చెందిన సభ్యులతోపాటు రాజ్యసభ సభ్యులకు అకాడమీ ఆధ్వర్యంలో మంగళవారం ఢిల్లీలో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ, టీడీపీ, టీఆర్‌ఎస్, బీజేపీ ఎంపీలు ఒకే వేదిక పంచుకున్నారు. ఢిల్లీలో ఏపీ ప్రభుత్వ ప్రతినిధిగా నియమితులైన వైఎస్సార్ సీపీ పార్లమెంటరీ పార్టీ నేత విజయసాయిరెడ్డి, ఎంపీలు మాగుంట శ్రీనివాసులురెడ్డి, రెడ్డెప్ప, తలారి రంగయ్య, డా.సంజీవ్‌కుమార్, డా.సత్యవతి, దుర్గాప్రసాద్, చంద్రశేఖర్, టీఆర్‌ఎస్ నుంచి లోక్‌సభాపక్ష నేత నామా నాగేశ్వరరావు, కొత్త ప్రభాకర్‌రెడ్డి, వెంకటేశ్ నేత, కాంగ్రెస్ నుంచి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, బీజేపీ నుంచి బండి సంజయ్‌లను ఢిల్లీ తెలుగు అకాడమీ ప్రతినిధులు సత్కరించారు. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రాలుగా విడిపోయినా తెలుగు వారిగా అందరం కలసి రెండు రాష్ట్రాల అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. పార్లమెంటులో ఎంపీలు లేవనెత్తే స్థానిక సమస్యలపై పార్టీలకు అతీతంగా అభినందించడం కొనసాగుతుందని పేర్కొన్నారు.

# ఏపీ కొత్త గవర్నర్ హరిచందన్

**రాష్ట్రపతి భవన్ ఉత్తర్వులు జారీ**

సాక్షి, అమరావతి/భువనేశ్వర్ : ఒడిశాకు చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత విశ్వభూషణ్ హరిచందన్‌ను ఆంధ్రప్రదేశ్ కొత్త గవర్నర్‌గా నియమిస్తూ రాష్ట్రపతి భవన్ మంగళవారం ఉత్తర్వులు జారీచేసింది. ఆయన ఐదుసార్లు ఎమ్మెల్యేగా, ఒడిశా రాష్ట్ర న్యాయశాఖ మంత్రిగా, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేశారు. రాష్ట్రం విడిపోయి ఐదేళ్లు దాటినప్పటికీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు గవర్నర్‌గా నియమితులైన ఈఎస్ఎల్ నరసింహన్ ఇప్పటివరకు నూతన ఆంధ్రప్రదేశ్‌కు కూడా గవర్నర్‌గా కొనసాగుతూ వచ్చారు. ఈ నేపథ్యంలో ఏపీకి కొత్త గవర్నర్‌ను నియమిస్తారని ఇప్పటికే పలుమార్లు వార్తలు వచ్చినప్పటికీ కేంద్ర ప్రభుత్వం నరసింహన్‌నే తెలుగు రాష్ట్రాల గవర్నర్‌గా కొనసాగిస్తూ వచ్చింది. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు హరిచందన్ నియమితులైనందున నరసింహన్ ఇక నుంచి తెలంగాణకు మాత్రమే గవర్నర్‌గా కొనసాగుతారు. కాగా, విశ్వభూషణ్ హరిచందన్ జనతా, జనతాదళ్ పార్టీల నుంచి ఒక్కోసారి, బీజేపీ నుంచి మూడుసార్లు ఒడిశా శాసనసభకు వరుసగా ఎన్నికయ్యారు. భువనేశ్వర్ నుంచి మూడు సార్లు, సిలికా నుంచి రెండుసార్లు ఎన్నికైన ఆయన 2004లో బిజూ జనతాదళ్ – భారతీయ జనతా పార్టీ సంకీర్ణ ప్రభుత్వంలో న్యాయశాఖ మంత్రిగా కూడా పనిచేశారు. ఇదిలా ఉంటే.. ఛత్తీస్‌గఢ్ గవర్నర్‌గా రాజ్యసభ సభ్యురాలు అనసూయా ఊకేను కూడా కేంద్రం నియమించింది. వీరిద్దరి నియామకాలకు సంబంధించి రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆమోదముద్ర వేశారు. గత ఆగస్టులో బాలరాం దాస్ టాండన్ మృతి చెందినప్పటి నుంచి మధ్యప్రదేశ్ గవర్నర్ ఆనందిబెన్ పటేల్ ఛత్తీస్‌గఢ్‌కు కూడా గవర్నర్‌గా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

### జనసంఘ్‌తో విశ్వభూషణ్ రాజకీయ ప్రస్థానం

కాగా, భారతీయ జనసంఘ్‌లో 1971లో చేరడం ద్వారా రాజకీయ ప్రవేశం చేసిన విశ్వభూషణ్ హరిచందన్.. ఆ పార్టీ జాతీయ కార్యనిర్వాహక సభ్యునిగా, రాష్ట్ర జనరల్ సెక్రటరీగా పనిచేశారు. ఎమర్జెన్సీని వ్యతిరేకించినందుకు ఆయన 1975లో మీసా చట్టం కింద నిర్బంధానికి గురయ్యారు. 1977లో భారతీయ జనసంఘ్ జనతా పార్టీగా మారే వరకు ఆయన ఆ పదవుల్లో కొనసాగారు. తర్వాత బీజేపీలో చేరి 1980 నుంచి 1988 వరకు ఒడిశా రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా పని చేశారు. 1988లో విశ్వభూషణ్ జనతా పార్టీలో చేరి తిరిగి మళ్లీ 1996 ఏప్రిల్‌లో బీజేపీలో చేరారు. ఆయనకు కవిత్వమంటే మక్కువ. మొరుబొత్తాస్, రాణా ప్రతాప్, శేషఝలక్, అష్టశిఖ, మానసి పుస్తకాలను ఒరియాలో రచించారు. ఒక నాటికనూ రచించారు. చారిత్రక ప్రదేశాలను సందర్శించడం ఆయనకెంతో ఇష్టం.

**బయోడేటా**

- పుట్టిన తేదీ : 03-08-1934
- తండ్రి పేరు : పరశురాం హరిచందన్
- భార్య : సుప్రవ హరిచందన్
- చదివినది : బీఏ (ఆనర్స్), ఎల్ఎల్‌బీ
- వృత్తి : న్యాయవాది
- ఆసక్తి : ప్రజల భాగస్వామ్యంతో అవినీతి, అన్యాయాలపై ఉద్యమాలు
- సామాజిక కార్యకలాపాలు : సామాజిక, రాజ్యాంగ హక్కులపై పౌరులకు అవగాహన కల్గించడం

### ప్రధాని మోదీకి కృతజ్ఞతలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్‌గా నియమించినందుకు విశ్వభూషణ్ హరిచందన్ ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానమంత్రి సోమవారం తనతో ఫోన్‌లో సంభాషించారని.. 'మీరు ఒడిశా వీడాల్సి ఉంటుంది, ఒకట్రెండు రోజుల్లో మీకు గురుతర బాధ్యతల్ని కట్టబెడతా'నని ఆయన తనకు చెప్పినట్లు విశ్వభూషణ హరిచందన్ వివరించారు. అలాగే, ఏపీ గవర్నర్‌గా నియమితులైన విశ్వభూషణ హరిచందన్‌ను ఒడిశా సీఎం నవీన్ పట్నాయక్ మంగళవారం అభినందించారు.

## దోస్త్ ప్రత్యేక నోటిఫికేషన్ జారీ

### నేటి నుంచే రిజిస్ట్రేషన్, వెబ్ ఆప్షన్లు ప్రారంభం

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో ఇంటర్ ద్వితీయ సంవత్సర అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీలో పాసైన విద్యార్థుల కోసం దోస్త్ ప్రత్యేక నోటిఫికేషన్ జారీ చేసింది. డిగ్రీ ప్రవేశాల్లో చేరేందుకు బుధవారం నుంచి 21వ తేదీ వరకు రిజిస్ట్రేషన్లు చేసుకునేందుకు వీలు కల్పిస్తున్నట్లు దోస్త్ కన్వీనర్ లింబాద్రి తెలిపారు. అలాగే బుధవారం (నేటి) నుంచి ఈనెల 22 వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవాలని ఆయన సూచించారు.



## రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ దోస్తీ: కర్నె



సాక్షి, హైదరాబాద్: సిద్ధాంతాలను పక్కన పెట్టిన కాంగ్రెస్, బీజేపీ, ఇతర విపక్ష పార్టీలు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతీ పనినీ అడ్డుకుంటున్నాయని టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ విమర్శించారు. ఢిల్లీలో పరస్పర విమర్శలు చేసుకునే కాంగ్రెస్, బీజేపీ హైదరాబాద్‌లో మాత్రం మిత్రపక్షాలుగా మారాయని ఆరోపించారు. అసెంబ్లీ ఆవరణలోని టీఆర్ఎస్ శాసనసభా పక్షం కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. అసెంబ్లీ, సచివాలయం కొత్త భవన నిర్మాణాన్ని అడ్డుకోవాలంటూ ప్రతిపక్ష పార్టీలు గవర్నర్‌ను కలవడం దుర్మార్గమని విమర్శించారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు పట్ల ప్రజల్లో వస్తున్న సానుకూలతను చూసి విపక్షాలు బెంబేలెత్తుతున్నాయన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో ప్రభుత్వానికి వస్తున్న మంచిపేరు నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు అసెంబ్లీ, సచివాలయ భవనాల నిర్మాణం అంశంపై వివాదం సృష్టిస్తున్నాయని ఆరోపించారు. ప్రస్తుతమున్న అసెంబ్లీ భవనం కేవలం ఏడెకరాల విస్తీర్ణంలో ఉందని, స్టాండింగ్ కమిటీ సమావేశాలు, విప్‌లకు కూడా సరైన గదులు లేవన్నారు. సచివాలయంలోనూ వివిధ శాఖాధిపతులు కార్యాలయాలు ఒకేచోట లేకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. అన్ని కార్యాలయాలు ఒకే చోట ఉండటం ద్వారా ప్రభుత్వానికి అద్దె రూపంలో రూ.32 కోట్లు ఆదా అవుతుందన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో విగ్రహాల కోసం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ.. ఇక్కడ మాత్రం ప్రజోపయోగం కోసం నిర్మించే అసెంబ్లీ, సచివాలయాన్ని అడ్డుకుంటున్నారని కర్నె ప్రభాకర్ విమర్శించారు.

## 'ఇంటర్' బాధితులకు రూ. లక్ష

### చెక్కు అందజేసిన కాంగ్రెస్, సీపీఐ, టీజేఎస్, టీటీడీపీ నేతలు

సాక్షి, హైదరాబాద్: ఇంటర్ ఫలితాల గందరగోళం నేపథ్యంలో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థిని మహేశ్వరి తల్లి సరస్వతికి రూ.లక్ష చెక్కును కాంగ్రెస్, సీపీఐ, టీజేఎస్, టీడీపీ నేతలు అందజేశారు. మంగళవారం మఖ్దూంభవన్‌లో చాడ వెంకట్‌రెడ్డి (సీపీఐ), కోదండరాం (టీజేఎస్), ఎల్.రమణ (టీటీడీపీ), ఎంఆర్‌జీ వినోద్‌రెడ్డి (కాంగ్రెస్) సరస్వతికి అందించారు. ఇంటర్ బోర్డు ఫలితాల వెల్లడిలో దొర్లిన తప్పుల కారణంగా ఆత్మహత్యల బారిన పడిన 26 మంది విద్యార్థుల కుటుంబాలను ఆదుకుంటామని గతంలోనే ఈ పార్టీలు ప్రకటించాయి. ఇందులో భాగంగా భిక్షాటన, ఇతరత్రా రూపాల్లో విరాళాలు సేకరించి కనీసం ఒక్కో లక్ష రూపాయల చొప్పున బాధిత కుటుంబాలకు సహాయం అందజేయాలని నిర్ణయించాయి. మొదటి విడతలో భాగంగా వనపర్తికి చెందిన మహేశ్వరి కుటుంబానికి చెక్కును అందజేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించాలని, అంతవరకు తాము పోరాటం ఆపేది లేదన్నారు. ఈ కుటుంబాలను ఆదుకునేందుకు హైదరాబాద్‌తో పాటు అన్ని జిల్లా కేంద్రాల్లో విరాళాలు వసూలు చేయనున్నట్టు వెల్లడించారు. కార్యక్రమంలో రావుల చంద్రశేఖరరెడ్డి (టీడీపీ), ఎన్.బాలమల్లేశ్, సుధాకర్ (సీపీఐ), పీఎల్ విశ్వేశ్వరరావు (టీజేఎస్) తదితరులు పాల్గొన్నారు.

## 'దుష్ప్రచారం'పై చర్యలు తీసుకోండి

### డీజీపీకి ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఫిర్యాదు



సాక్షి, హైదరాబాద్: సామాజిక మాధ్యమాల వేదికగా తనపై దుష్ప్రచారం చేస్తున్న దేప వెంకటనర్సింహారెడ్డి అనే వ్యక్తిపై చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతూ టీఆర్ఎస్ ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి రాష్ట్ర డీజీపీ మహేందర్‌రెడ్డికి మంగళవారం ఫిర్యాదు చేశారు. మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని సర్వే నంబరు 796కు సంబంధించి తనపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సర్వే నంబరులోని భూమికి సంబంధించి గతంలో నర్సింహారెడ్డితోపాటు మరికొందరు తనతో పాటు, గాయత్రి ఎడ్యుకేషనల్ ట్రస్టుపై పోలీసు, రెవెన్యూ, హెచ్ఎండీఏ అధికారులకు ఫిర్యాదు చేశారన్నారు. అయితే ఈ అంశంపై ఆయా విభాగాల అధికారులకు సంబంధిత పత్రాలను అందజేశామని, అయినా తనపై సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారాన్ని చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

## అంగన్‌వాడీలకు కనీస వేతనం: బండ ప్రకాశ్



సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో ఏళ్ల తరబడిగా పని చేస్తున్న అంగన్‌వాడీలకు కనీస వేతనం అమలుచేయాలని రాజ్యసభ సభ్యుడు బండ ప్రకాశ్ డిమాండ్ చేశారు. తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సభ్యులు.. ప్రకాశ్ నేతృత్వంలో ఢిల్లీలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి స్మృతి ఇరానీ, కార్మికశాఖ మంత్రి సంతోష్ కుమార్ గంగ్వార్‌ను మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్‌కు ఉద్యోగభద్రత కల్పించాలని, పెన్షన్, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని కోరుతూ వినతిపత్రాలు సమర్పించారు. దశాబ్దాలుగా పథకంలో కార్యకర్తలుగా కొనసాగుతున్నా.. ఉద్యోగ భద్రత లేదని వాపోయారు. కనీస వేతనం అమలు కాక చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్నారని ప్రకాశ్, యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్లా భారతి వివరించారు. అనంతరం మంత్రులు సానుకూలంగా స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## బీసీలకు 33% రిజర్వేషన్ల అమలు: జాజుల



సాక్షి, హైదరాబాద్: ప్రస్తుతం మున్సిపల్ చట్టంలో ఉన్న 33 శాతం బీసీ రిజర్వేషన్లను యథావిధిగా అమలు చేయాలని, బీసీ ఓటరు గణన శాస్త్రీయంగా నిర్వహించాలని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మున్సిపాలిటీల్లో ఎన్నికలు నిర్వహించే పట్టణాల్లో బీసీ ఓటరు గణన సంపూర్ణంగా జరగలేదన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి చేయాల్సిన గణన ఒకే దగ్గర కూర్చొని ఊహాజనితంగా ఇంటి పేర్లు, మనిషి బట్టి చేశారని ఆరోపించారు. దీంతో ప్రతి పట్టణంలో 50 నుంచి 40 శాతం ఉన్న బీసీలను కేవలం 25 శాతంగా లెక్కలు చూపడం ఏంటని ప్రశ్నించారు. ఇలా చేస్తే బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, బీసీలు అధికంగా ఉన్న చోట్ల రిజర్వేషన్లు అమలయ్యే అవకాశం ఉండదన్నారు. కర్ణాటక తరహాలో బీసీ కమిషన్ ద్వారా ప్రత్యేకంగా జనాభా లెక్కలు సేకరించాలని, బీసీలకు న్యాయం చేయాలని కోరారు.

## హాస్టళ్లలో ప్రమాదాలను నివారించండి

### అధికారులను ఆదేశించిన మంత్రి కొప్పుల



సాక్షి, హైదరాబాద్: ప్రభుత్వ వసతి గృహాల్లో అగ్ని ప్రమాదాల నివారణకు శాశ్వత ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అధికారులకు ఆదేశించారు. సంక్షేమ వసతి గృహాల్లో అదీకృత ఎలక్ట్రికల్ ఇంజనీర్లు, ఫైర్ సేఫ్టీ టీమ్‌లను ఏర్పాటు చేయాలని, 15 రోజుల్లో అన్ని వసతి గృహాలను తనిఖీలు చేయాలని మంత్రి సూచించారు. అదేవిధంగా అవసరమైన చోట్ల నూతన వైరింగ్, ఇతర సదుపాయాలను కల్పించాలన్నారు. ఆదివారం ఖమ్మంలో జరిగిన అగ్ని ప్రమాదంలో విద్యార్థిని మృతి చెందడం తనను కలిచివేసిందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఎక్స్‌గ్రేషియాను రూ.5 లక్షలు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయాలని ఎస్సీ సంక్షేమశాఖ సంచాలకులను ఆదేశించారు.

## గూడూర్ తహసీల్దార్‌పై దాడి అమానుషం

### నిరసన తెలిపిన ట్రెసా, టీజీటీఏ

సాక్షి, హైదరాబాద్: మహబూబాబాద్ జిల్లా గూడూర్ మండలంలో తహసీల్దార్‌పై ఆదివాసీలు (కోయదొరలు) దాడి చేయడం పిరికిపంద చర్యని తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల సంఘం(ట్రెసా) అధ్యక్షుడు వంగ రవీందర్‌రెడ్డి, కార్యదర్శి నారాయణరెడ్డి అన్నారు. తహసీల్దార్‌పై దాడిని నిరసిస్తూ రెవెన్యూ ఉద్యోగులు మంగళవారం సీసీఎల్ఏ సహా అన్ని కలెక్టర్, ఆర్డీఓ, మండల కార్యాలయాల్లో నల్లబ్యాడ్జీలు ధరించి భోజన విరామ సమయంలో ట్రెసా, టీజీటీఏ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో లంబాడీలు, ఆదివాసీలకు జరుగుతున్న ఆధిపత్య పోరు మధ్య విధులు నిర్వర్తించడం తహసీల్దార్లకు తలనొప్పిగా మారిందని, ఏజెన్సీ ధ్రువ పత్రాల కోసం అక్కడ పనిచేస్తున్న తహసీల్దార్లను చాలా ఒత్తిడికి చేస్తున్నారని పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో పని చేయాలంటేనే ఉద్యోగులు భయపడుతున్నారని అన్నారు. దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# స్పెషలిస్టు వైద్యులపై వేటే!

- షోకాజ్ నోటీసులను గెజిట్లో ప్రచురించిన ప్రభుత్వం
- వైద్య విధాన పరిషత్‌లోని 91 మంది వైద్యుల పేర్లు వెల్లడి
- 19 నాటికి వివరణ ఇవ్వకపోతే తొలగింపే
- సంచలనంగా మారిన వైద్యులపై చర్య



సాక్షి, హైదరాబాద్: వైద్య విధాన పరిషత్‌లో అత్యంత కీలకమైన స్పెషలిస్టు వైద్యులపై సర్కారు సీరియస్‌గా చర్యలకు రంగం సిద్ధం చేసింది. వారిని తొలగించేందుకు అన్ని పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. చెప్పాపెట్టకుండా గైర్హాజరైన వారికి గత నెలలో షోకాజ్ నోటీసులిచ్చిన సర్కారు.. కొందరు అందుకోలేదన్న కారణమో లేక న్యాయపరమైన చిక్కులు వస్తాయన్న భావనో తెలియదు కానీ నోటీసులు ఇచ్చిన వారి పేర్లను ప్రభుత్వ గెజిట్‌లో ప్రకటించడం సంచలనమైంది. నెల రోజుల కిందటే నోటీసులు అందుకున్నా.. డాక్టర్లు స్పందించకపోవడంతో గెజిట్‌లో పేర్లను ప్రకటించినట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో నిర్ణీత సమయంలోగా వారు వివరణ ఇవ్వకపోతే శాశ్వతంగా తొలగించనున్నారు. మొత్తం 91 మంది వైద్యుల జాబితాను ప్రభుత్వం ఈ నెల 12న విడుదల చేసిన గెజిట్‌లో వెల్లడించింది. గెజిట్ విడుదలైన 7 రోజుల్లోగా అంటే 19 లోగా వారి నుంచి స్పందన లేకపోతే శాశ్వతంగా ఉద్యోగాలు కోల్పోతారని అందులో పేర్కొంది. కాగా మంగళవారం వరకు ఒక్కరే స్పందించగా, మరో నలుగురు డాక్టర్లు తమ ఉద్యోగాలకు రాజీనామా చేశారు. దీంతో మిగిలిన వారు ఏం చేస్తారన్న దానిపై చర్చ జరుగుతోంది.

**ఇది ఎవరి వైఫల్యం..**

రాష్ట్రంలో వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో 125 ఆస్పత్రులు పనిచేస్తున్నాయి. అందులో జిల్లా ఆస్పత్రులు 31, ఏరియా ఆస్పత్రులు 22, సామాజిక ఆరోగ్య కేంద్రాలు 58, హైదరాబాద్ నగరంలో ఫస్ట్ రిఫరల్ యూనిట్లు 14 ఉన్నాయి. గతేడాది వాటిలో తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ), తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో వైద్యుల భర్తీ ప్రక్రియ జరిగింది. వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో గతేడాది జూలైలో ఏకంగా 15 రకాల స్పెషలిస్టు వైద్యులను భర్తీ చేశారు. వాటిలో మొత్తం 919 మంది స్పెషలిస్టు వైద్యులను నియమించారు. అందులో ఆర్థోపెడిక్-47, రేడియాలజీ-50, డెర్మటాలజీ-20, ఫోరెన్సిక్-28, జనరల్ మెడిసిన్-68, హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్-9, పల్మనరీ-39, ఆప్తమాలజీ-34, సైకియాట్రిక్-22, ఎనస్తీషియా-156, ఈఎన్‌టీ-17, పాథాలజీ-55, జనరల్ సర్జన్స్-78, ఓబీజీ-146, పీడియాట్రిక్స్-150 పోస్టులను భర్తీ చేశారు. నియమితులైన వారిలో 146 మంది మహిళా వైద్యులున్నారు. అయితే తమకు ఇష్టమైన చోట పోస్టింగ్‌లు ఇవ్వలేదని అనేకమంది అసంతృప్తితో ఉన్నారు. చేరిన వారిలో 500 మందికి మించి విధులకు హాజరుకావడం లేదన్న విమర్శలు అప్పట్లో వచ్చాయి. మిగిలిన వారిలో కొందరు విధులకు డుమ్మా కొడుతుండగా, 128 మంది దూరాభారం అంటూ ఉద్యోగాలనే వదిలేసుకున్న పరిస్థితి నెలకొంది. అందులో 91 మంది అనధికారికంగా విధులకు వెళ్లడం లేదని తెలిసి వారికి నోటీసులు ఇచ్చారు. ఇంతమంది ప్రత్యేక వైద్యులను ఉద్యోగాల్లో నియమించిన అధికారులు, వారికి తగినట్లుగా ఏర్పాట్లు చేయడంలో విఫలమయ్యారన్న విమర్శలున్నాయి. కొందరు భార్యాభర్తలను విడదీసి సుదూర ప్రాంతాల్లో పోస్టింగ్‌లు ఇచ్చారన్న ఆరోపణలు వచ్చాయి. ఇంతమందిని కౌన్సెలింగ్ చేసి పరిస్థితిని చక్కదిద్దాల్సింది పోయి, చివరకు తొలగించే పరిస్థితి తీసుకురావడం పట్ల పలువురు ప్రభుత్వ వైద్యుల సంఘాల నేతలు విమర్శిస్తున్నారు. దీనికి కొందరు అధికారుల తీరే కారణమని అంటున్నారు.

# పీఎం-కిసాన్‌కు 34.51 లక్షల మంది రైతులు

- అర్హుల వివరాలను కేంద్రం పోర్టల్‌లో అప్‌లోడ్ చేసిన రాష్ట్రం
- నెలాఖరులో రైతు ఖాతాల్లో సొమ్ము జమ చేయనున్న కేంద్రం
- గతం కంటే ఈసారి పెరిగిన లబ్ధిదారుల సంఖ్య
- మొదటి విడతలో రూ. 690 కోట్లు అందజేత




సాక్షి, హైదరాబాద్: ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం-కిసాన్) పథకం లబ్ధిదారుల సంఖ్య పెరిగింది. ఎన్నికలకు ముందున్న మార్గదర్శకాల్లో మార్పు చేయడంతో అనేక మంది అర్హులయ్యారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన మార్గదర్శకాల ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా 34.51 లక్షల మంది రైతులను ఈ పథకంలో లబ్ధిదారులుగా వ్యవసాయ శాఖ వర్గాలు గుర్తించాయి. ఆయా లబ్ధిదారుల వివరాలను పీఎం-కిసాన్ పోర్టల్‌లో మంగళవారం నమోదు చేసినట్లు వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి సి.పార్థసారథి తెలిపారు. తొలి విడతలో వీరికి పంపిణీ చేయాల్సిన సొమ్మును ఈ నెలాఖరులో బ్యాంకు ఖాతాల్లో కేంద్రం జమ చేయనుంది. లోక్‌సభ ఎన్నికలకు ముందు కేంద్ర ప్రభుత్వం 'పీఎం-కిసాన్'పథకాన్ని ప్రవేశ పెట్టిన సంగతి తెలిసిందే. ఐదెకరాల్లోపు భూమి ఉన్న రైతులకు ఏడాదికి రూ.6 వేల ఆర్థిక సాయం అందిస్తామని, దానిని 3 విడతలుగా (విడతకు రూ.2 వేలు) పంపిణీ చేస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. వాస్తవానికి రాష్ట్రంలో 54.50 లక్షల మంది రైతులున్నారు. పీఎం-కిసాన్ పథకంలో గత ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలో 27.42 లక్షల మంది రైతులనే అర్హులుగా గుర్తించి పోర్టల్‌లో అప్‌లోడ్ చేశారు. వారిలో మొదటి విడతలో 18.47 లక్షల మంది రైతులకు రూ.369.40 కోట్ల నగదు బదిలీ చేశారు. తొలి విడత పంపిణీ ఈ ఏడాది మార్చిలో జరిగింది. ఎన్నికల కోడ్ అమల్లో ఉందన్న కారణంతో మే 23వ తేదీ వరకు మిగిలిన రైతులకు నగదు బదిలీ చేయలేదు. ఆ తర్వాత రెండో విడతలో 18.58 లక్షల మంది రైతులకు రూ.370.16 కోట్లు పంపిణీ చేశారు. రాష్ట్రంలో 27.42 లక్షల మంది రైతులను పీఎం-కిసాన్ లబ్ధిదారులుగా గుర్తించినప్పటికీ 18 లక్షల మందికిపైగా రైతుల ఖాతాల్లోనే డబ్బులు జమ చేయగలిగారు. మిగిలిన లబ్ధిదారులను వివిధ రకాల సాంకేతిక కారణాలు చూపించి విస్మరించారు.

**పెరిగిన లబ్ధిదారులు..**

ఈసారి పీఎం-కిసాన్ పథకంలో కొన్ని నియయ నిబంధనలను సడలించారు. కేవలం ఐదెకరాల్లోపు భూమి ఉన్న రైతులకు కాకుండా అంతకంటే ఎక్కువ భూమి ఉన్న రైతులకు కూడా రూ.6 వేల చొప్పున ఆర్థిక సాయం చేసేలా కేంద్ర ప్రభుత్వం మార్పులు చేసింది . దీంతో లబ్ధిదారుల సంఖ్య గణనీయంగా పెరిగింది. గతంలో ఈ లబ్ధిదారుల సంఖ్య 27.42 లక్షలు ఉండగా.. ఇప్పుడు 34.51 లక్షలకు పెరిగింది. కొత్తగా 7.09 లక్షల మందిని ఈ పథకంలో లబ్ధిదారులుగా చేర్చారు. ఈ నెలాఖరులోగా మొదటి విడత డబ్బులు రైతుల ఖాతాలకు బదిలీ చేస్తారు. రెండో విడత సొమ్మును అక్టోబర్‌లో, మూడో విడత సొమ్మును తర్వాత మేలో పంపిణీ చేసే అవకాశాలున్నాయి. రాష్ట్రం నుంచి లబ్ధిదారులుగా ఎంపికైన రైతులకు నగదు బదిలీ చేయటానికి ఒక్క విడతకు రూ.690.20 కోట్లు కేంద్రం విడుదల చేయాల్సి ఉంటుంది. మూడు విడతల్లో కలిపి రూ.2,070.60 కోట్లు కేంద్రం నుంచి రాష్ట్రంలోని రైతాంగానికి అందుతాయి. రాష్ట్ర ప్రభుత్వంతో సంబంధం లేకుండా కేంద్రం ఈ పథకాన్ని అమలు చేస్తోంది.

## నేడు రాష్ట్రంలో ఓ మోస్తరు వర్షాలు

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో బుధవారం తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు పలుచోట్ల కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ప్రధానంగా నైరుతి, పశ్చిమ దిశ నుంచి గాలులు వీస్తున్నందున గురువారం ఒకటి, రెండు చోట్ల భారీ వర్షం కురిసే అవకాశముందని పేర్కొంది.

**వివిధ ప్రాంతాల్లో నమోదైన వర్షపాతం:** నేరేడ్‌చర్ల (సూర్యాపేట) 5 సెం.మీ., ఇబ్రహీంపట్నం (రంగారెడ్డి) 4 సెం.మీ., మిర్యాలగూడ (నల్లగొండ) 3 సెం.మీ., కొణిజర్ల (ఖమ్మం) 3 సెం.మీ., మంచల్(రంగారెడ్డి) 3 సెం.మీ., డోర్నకల్ (మహబూబాబాద్) 2 సెం.మీ., చంద్రుగొండ (భద్రాద్రి కొత్తగూడెం) 2 సెం.మీ., డిండిగల్ (మేడ్చల్ మల్కాజిగిరి) 2 సెం.మీ., మేడ్చల్ 2 సెం.మీ., టేకులపల్లి 2 సెం.మీ., మహబూబ్‌నగర్‌ల్లో 2 సెం.మీ.ల చొప్పున వర్షపాతం నమోదైంది.

## సభలో కరువుపై చర్చించాలి: షబ్బీర్‌అలీ

సాక్షి, హైదరాబాద్: తెలంగాణలో విలయతాండవం చేస్తోన్న కరువుపై అసెంబ్లీలో ప్రశ్నోత్తరాలు లేకుండా చర్చించాలని మండలి మాజీ ప్రతిపక్ష నేత షబ్బీర్ అలీ డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని 450 మండలాల్లో కరువు పరిస్థితులుంటే సీఎం కేసీఆర్ మాత్రం ఎన్నికలు తప్ప మరోధ్యాస లేదన్నట్టుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. గాంధీభవన్‌లో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో డీలిమిటేషన్ సరిగా జరగడం లేదని, ఆరోగ్యశ్రీ నిధులు రావడం లేదని, కాళేశ్వరం తప్ప ప్రజల సమస్యలు కూడా పట్టించుకోని స్థితిలో ఈ ప్రభుత్వం ఉందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కామారెడ్డి మైనార్టీ గురుకుల పాఠశాలను కలెక్టరేట్‌గా మార్చడంతో విద్యార్థులు రోడ్లపై ఉండాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ నిర్ణయంపై హైకోర్టు స్పందించవచ్చు

### 'ఎర్రమంజిల్ భవనం' పిల్‌పై కొనసాగుతున్న వాదనలు..



సాక్షి, హైదరాబాద్: ఎర్రమంజిల్ భవనాన్ని కూల్చి శాసనసభ, శాసన మండలి సముదాయ భవనాల్ని నిర్మించాలనే ప్రభుత్వ విధాన నిర్ణయంపై హైకోర్టు స్పందించవచ్చునని జిందాబాద్ హైదరాబాద్ అనే స్వచ్ఛంద సంస్థ తరఫు సీనియర్ న్యాయవాది నిరూప్‌రెడ్డి చెప్పారు. కర్నాటకలో చారిత్రక హైకోర్టు భవనాన్ని కూల్చి తిరిగి నిర్మించాలనే విధాన నిర్ణయంలో జోక్యం చేసుకోబోమని అక్కడి హైకోర్టు చెబుతూనే.. చారిత్రక భవన ప్రాముఖ్యత, అవశ్యకతల గురించి వివరించిందని ఆయన గుర్తుచేశారు. ఆ తర్వాతే అక్కడి ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకుందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రాఘవేంద్రసింగ్ చౌహాన్, న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అక్తర్‌ల ధర్మాసనం అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానంగా చెప్పారు. ఎర్రమంజిల్ భవనాన్ని కూల్చి శాసనసభ, శాసనమండలి సముదాయాలను నిర్మించాలని ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన ప్రజాహిత వ్యాజ్యాలను ధర్మాసనం మంగళవారం కూడా విచారణ కొనసాగించింది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత చారిత్రక భవనాల జాబితా నుంచి ఎర్రమంజిల్ భవనాన్ని తొలగిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసిందని, అందుకు కారణాలు మాత్రం చెప్పలేదని నిరూప్‌రెడ్డి చెప్పారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక చారిత్రక భవనాలను గుర్తించకపోగా ఉన్న భవనాల జాబితా నుంచి ఎర్రమంజిల్‌ను ఎలా తొలగిస్తుందని ప్రశ్నించారు. కాగా విచారణ బుధవారానికి వాయిదా పడింది.

# 'విద్యుత్'పై ఎల్‌సీ వద్దు

- కేంద్రం నిర్ణయంపై దక్షిణాది రాష్ట్రాల పవర్ కమిటీ ఆక్షేపణ
- లెటర్ ఆఫ్ క్రెడిట్ నిబంధన తప్పనిసరి చేస్తే డిస్కంలు విద్యుత్ కొనలేవు
- కేంద్ర విద్యుత్ శాఖ కార్యదర్శికి లేఖ

సాక్షి, హైదరాబాద్: నిరంతర విద్యుత్ సరఫరాకు తీవ్ర విఘాతం కలిగేలా, విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కం)లను తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి నెట్టేసేలా ఏకపక్ష నిబంధనలను తమపై రుద్దొద్దని దక్షిణాది రాష్ట్రాల విద్యుత్ సమన్వయ కమిటీ (ఎస్సార్పీసీ) కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్‌సీ) జారీ చేశాకే డిస్కంలు కేంద్ర విద్యుదుత్పత్తి కేంద్రాలు (సీజీఎస్), ఇతర ప్రైవేటు విద్యుదుత్పత్తి కేంద్రాల నుంచి విద్యుత్ కొనుగోలు చేయాలంటూ కేంద్ర విద్యుత్ శాఖ తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకించింది. ఆగస్టు 1 నుంచి కొత్త నిబంధనలు అమల్లోకి వస్తే తీవ్ర సమస్యలు ఉత్పన్నమవుతాయని ఆందోళన వ్యక్తం చేసింది. ఎస్సార్పీసీ చైర్మన్, కర్ణాటక ట్రాన్స్‌కో మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.సెల్వకుమార్ నేతృత్వంలో మంగళవారం చెన్నైలో జరిగిన సమావేశంలో 6 దక్షిణాది రాష్ట్రాల విద్యుత్ సంస్థల అధికారులు పాల్గొని కేంద్రం తెచ్చిన కొత్త నిబంధనలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ తరఫున ఎస్పీడీసీఎల్ సీఎండీ ఎ. గోపాల్‌రావుతోపాటు పలువురు విద్యుత్ సంస్థల డైరెక్టర్లు హాజరయ్యారు.

**లోడ్ సమతౌల్యతపై తీవ్ర ప్రభావం..**

దక్షిణాది రీజియన్‌లో చాలా వరకు డిస్కంలు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉండటంతో ఎల్‌సీ జారీ చేసేందుకు అవసరమైన బ్యాంకు ఖాతాలు తెరవడం, బ్యాంకు బ్యాలెన్స్ నిర్వహించడం సాధ్యం కాదని సెల్వ కుమార్ లేఖలో స్పష్టం చేశారు. కొత్త నిబంధనల ప్రకారం ఎల్‌సీ జారీ చేయలేదని కేంద్ర విద్యుదుత్పత్తి కేంద్రాలు, ప్రైవేటు ప్లాంట్ల నుంచి విద్యుత్ సరఫరాను నిలిపేస్తే విద్యుత్ సరఫరా లోడ్ సమతౌల్యతను పర్యవేక్షించడం కష్టమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కొత్త నిబంధనలతో పవర్ ఎక్స్ఛేంజీలు, స్వల్పకాలిక విద్యుత్ కొనుగోలు ఒప్పందాల నుంచి అత్యవసర విద్యుత్ కొనుగోళ్లకు మార్గాలు సైతం మూసుకుపోతాయన్నారు. బొగ్గు రవాణా జరిపినందుకు రైల్వేలు, బొగ్గు కంపెనీలకు సకాలంలో బిల్లులు అందేలా తీసుకొచ్చిన ఈ రక్షణ నిబంధనలు మంచివేనని, కానీ వాటికి ముందే డిస్కంలకు సకాలంలో బిల్లులు అందేలా నిబంధనలు తీసుకురావాల్సి ఉంటుందన్నారు.

**ఇప్పటికే వర్షాభావ పరిస్థితులు...**

దక్షిణాదిన తీవ్ర వర్షాభావం నెలకొందని, గతేడాది ఇదే సమయానికి దక్షిణాది ప్రాంత రిజర్వాయర్లలో 6,629 మిలియన్ యూనిట్ల జల విద్యుదుత్పత్తికి సరిపడా నీటి నిల్వలుండగా, ప్రస్తుతం 3,137 మిలియన్ యూనిట్ల ఉత్పత్తికి సరిపడా మాత్రమే నీటి నిల్వలు ఉన్నాయని కేంద్రం దృష్టికి సెల్వకుమార్ తీసుకెళ్లారు. దీంతో భారీగా థర్మల్ విద్యుత్ కొనుగోళ్లు చేయక తప్పదని, కొత్త నిబంధనలు అమల్లోకి వస్తే కొనుగోళ్లు సాధ్యం కావన్నారు. కేంద్రం ఇలాంటి నిబంధనలను తీసుకురావడానికి ముందే రాష్ట్రాల డిస్కంలతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు.

### ఎల్‌సీ అంటే?

డిమాండ్‌కు తగ్గట్లు విద్యుత్ సరఫరా చేసేందుకు రాష్ట్రాల డిస్కంలు దీర్ఘకాలిక, స్వల్పకాలిక ఒప్పందాలతో విద్యుత్ కొనుగోళ్లు చేస్తున్నాయి. విద్యుత్ కొనుగోళ్లు చేసిన 60 రోజుల్లోగా వాటికి సంబంధించిన బిల్లులను విద్యుదుత్పత్తి కంపెనీలకు చెల్లిస్తున్నాయి. అయితే ఆర్థిక సమస్యల వల్ల డిస్కంలు సకాలంలో బిల్లులు చెల్లించలేకపోవడంతో అన్ని రాష్ట్రాల్లో బకాయిలు రూ. వేల కోట్లకు పెరిగిపోతున్నాయి. దీంతో బొగ్గు గనుల కంపెనీలు, రైల్వేకు విద్యుదుత్పత్తి కంపెనీలు సైతం బిల్లుల చెల్లింపులో జాప్యం చేస్తున్నాయి. డిస్కంల నుంచి ఎప్పటికప్పుడు విద్యుదుత్పత్తి కంపెనీలకు బిల్లులు అందేలా ముందుగానే లెటర్ ఆఫ్ క్రెడిట్‌లను జారీ చేయాలని కేంద్ర విద్యుత్‌శాఖ కొత్త నిబంధనను ప్రవేశపెట్టింది. విద్యుత్ కొనుగోళ్లకు ముందుగానే ఆ మేర డబ్బును బ్యాంకు ఖాతాలో జమ చేసి ఎల్‌సీని విద్యుదుత్పత్తి కంపెనీలకు డిస్కంలు జారీ చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాతే డిస్కంలకు విద్యుత్ సరఫరా కానుంది. అయితే కొనుగోలు చేసిన విద్యుత్‌ను ప్రజలకు సరఫరా చేసి, నెలా రెండు నెలల తర్వాత వాటికి సంబంధించిన బిల్లులను వినియోగదారుల నుంచి వసూలు చేసుకుంటేనే డిస్కంలకు ఆదాయం వస్తోందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.

## 27 నుంచి లంబాడీ గిరిజన చైతన్య రథయాత్ర

హైదరాబాద్: గిరిజనుల న్యాయమైన డిమాండ్లను సాధించుకునేందుకు ఈ నెల 27 నుంచి తెలంగాణ లంబాడీ గిరిజన చైతన్య రథయాత్రను నిర్వహించనున్నట్లు ఆ సంస్థ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ రవీంద్రనాయక్ తెలిపారు. మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ జాన్‌పాడ్ దర్గా నుంచి మధ్యాహ్నం 2 గంటలకు రథయాత్ర ప్రారంభమై నల్లగొండ జిల్లా జగదాంబ దర్గా తాండ, పరిమండల్, మామిడ మండలం గుండా నిర్మల్, ఆదిలాబాద్ వరకు కొనసాగుతుందన్నారు. గిరిజన కార్పొరేషన్ చైర్మన్ పదవిని గోండు కోయలకు ఇచ్చి, ఫారెస్ట్ కార్పొరేషన్ పదవిని లంబాడీ గిరిజనులకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. గిరిజన యూనివర్సిటీలను ఏర్పాటు చేయాలన్నారు.

# ట్రాఫిక్ చిక్కులూ లెక్కేస్తారు!

- బహుళ అంతస్తుల భవనాల నిర్మాణ ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా నిబంధనలు కఠినతరం
- బిల్డర్ నుంచి కొంత ఫీజు వసూలుకు యోచన
- ఇంపాక్ట్ సర్టిఫికెట్ కోసం త్వరలో మార్గదర్శకాలు
- దేశంలో హైదరాబాద్‌లోనే ప్రథమం




సాక్షి, హైదరాబాద్: గ్రేటర్ హైదరాబాద్‌లో బహుళ అంతస్తులు, వాణిజ్య భవనాల నిర్మాణాలకు ఇక ట్రాఫిక్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ సర్టిఫికెట్ తప్పనిసరి. నిర్మాణాలకు అనుమతులు జారీ చేసే ముందే ఆ భవనాల వల్ల అక్కడ కలిగే ట్రాఫిక్ ఇబ్బందులను జీహెచ్ఎంసీ అధికారులు అంచనా వేయనున్నారు. ఆ భవనాల్లో ఏర్పాటయ్యే సంస్థల ద్వారా ఎంత రద్దీ పెరుగుతుంది.. ఎన్ని వాహనాలకు పార్కింగ్ సదుపాయం ఉంది.. అక్కడి రహదారిపై ఏర్పడే ట్రాఫిక్ చిక్కులు వంటివాటిని పరిగణనలోకి తీసుకుంటారు. ఆ మేరకు ట్రాఫిక్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ సర్టిఫికెట్‌ను జత పరిస్తేనే ఆ నిర్మాణాలకు అనుమతులు లభిస్తాయి. భవనం వినియోగాన్ని బట్టి సర్టిఫికెట్ జారీకి సంబంధించిన మార్గదర్శకాల్ని జీహెచ్ఎంసీ త్వరలో విడుదల చేయనుంది.

ఉదాహరణకు ఒక మల్టీప్లెక్స్ భవనం నిర్మాణానికి అనుమతి ఇవ్వాలంటే బిల్టప్ ఏరియా ఎంత.. అందులోని సినిమాస్క్రీన్లు, షాపులు, సదరు ప్రాంతంలో పెరిగే రద్దీ, సినిమా ప్రదర్శనలకు ముందు, అనంతరం కలిగే ప్రభావం తదితర వాటిని బేరీజు వేస్తారు. ప్రస్తుతం అక్కడున్న రహదారి పెరిగే జనాభాకు సరిపోతుందా.. లేనట్లయితే దానిని విస్తరించేందుకు అవకాశం ఉందా.. సమీపంలో ఉన్న జంక్షన్లేమిటి.. ఇలా వివిధ అంశాలను పరిగణనలోకి తీసుకుంటారు. రద్దీ సమస్య పరిష్కారానికి బిల్డర్ ఎక్కువ సెట్‌బ్యాక్‌లు వదిలేందుకు ముందుకు వచ్చినా, ప్రత్యామ్నాయంగా లింక్ మార్గం వంటివి ఉంటే ఏర్పాటు చేస్తే అనుమతిస్తారు. నగరంలో ట్రాఫిక్ సమస్యలకు కారణాల గురించి అధ్యయనం చేసే బాధ్యతల్ని జీహెచ్ఎంసీ 'లీ అసోసియేట్స్'కు అప్పగించింది. త్వరలో అది నివేదికను అందజేయనుంది. ఆ నివేదికలోని సూచనల మేరకు ట్రాఫిక్ ఇంపాక్ట్ స్టడీ సర్టిఫికెట్‌కు మార్గదర్శకాలు జారీ కానున్నాయి.

**... అయినా తప్పని చిక్కులు**

నగరంలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి రూ.25 వేల కోట్లతో ఎస్సార్‌డీపీ కింద పలు ఫ్లైఓవర్లు కడుతున్నా, మెట్రోరైలు అందుబాటులోకొచ్చినా ట్రాఫిక్ చిక్కులు తప్పడంలేదు. వర్షం వచ్చిన సమయాల్లో ఇవి మరింత తీవ్రమవుతున్నాయి. ఐటీ కంపెనీలు, బహుళ అంతస్తుల భవనాలున్న మాదాపూర్, హైటెక్‌సిటీ వంటి ప్రాంతాల్లో ఈ సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో కొత్తగా నిర్మాణ అనుమతుల కోసం దరఖాస్తు చేసుకునే బహుళ అంతస్తుల భవనాల దరఖాస్తుదారులు సమర్పించాల్సిన మిగతా పత్రాలతోపాటు ఈ ట్రాఫిక్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ సర్టిఫికెట్‌ను తప్పనిసరి చేయనున్నారు. అభివృద్ధి చెందిన పలు దేశాల్లో ఈ విధానం అమల్లో ఉన్నా, మన దేశంలో మాత్రం ఇదే ప్రథమం కానుంది.

### బిల్డర్ నుంచి ఫీజు వసూలుకు యోచన

బహుళ అంతస్తుల భవనాలు 44 శాతం స్థలాన్ని పార్కింగ్‌కు వదులుతున్నా, రద్దీకి అది సరిపోవడం లేదు. ఉదాహరణకు ఒక మల్టీప్లెక్స్‌లో 750 వాహనాల పార్కింగ్‌కు అనుమతి ఉన్నా 2 వేలవరకు సీట్లుంటే అక్కడ సమస్యలు తలెత్తుతున్నాయి. ఇది సదరు రహదారి ట్రాఫిక్‌పై ప్రభావం చూపుతోంది. సినిమాలు, షాపింగ్, విండోషాపింగ్‌కు వచ్చేవారితోపాటు గేమింగ్ జోన్స్ తదితరమైన వాటితో ఈ సమస్య పెరుగుతోంది. వారాంతాలు, సెలవురోజుల్లో ఇది మరింత తీవ్రమవుతోంది. ఈ నేపథ్యంలో కొత్తగా వచ్చే బహుళ అంతస్తుల భవనంతో పెరిగే ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి సదరు కారిడార్‌ను అభివృద్ధి పరిచేందుకు జీహెచ్ఎంసీకి అయ్యే వ్యయంలో కొంత శాతాన్ని ఇంపాక్ట్ ఫీజుగా బిల్డర్ నుంచి వసూలు చేయాలని యోచిస్తోంది. ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ఎలాంటి ప్రత్యామ్నాయ పరిష్కారాల్లేని పక్షంలో అనుమతులిచ్చే అవకాశం కూడా లేదని సంబంధిత అధికారి పేర్కొన్నారు.

Bharat 6
Petrol & Diesel

PRESENTING

# SELTOS

## BADASS BY DESIGN

| Signature Kia Design | Next-gen AT & MT | 1.4 Turbo GDI with DCT | 37 Connectivity Features |
|---|---|---|---|
| Globally Acclaimed | Petrol & Diesel BS VI Engines | First-in-segment | With Kia UVO Connect |




**Pre-book your Seltos today**

Visit www.kia.com/in
Book Kia Seltos

Contact your nearest **Kia Dealership** today

@KiaMotorsIN | @KiaMotorsIN | Kia Motors India | @KiaMotorsIN

First-in-segment

Smart 8.0
Head-up Display

Best-in-segment

BOSE Premium 8-speaker
Music System with
LED Sound Mood Lights

Best-in-segment

10.25 HD Touchscreen
Navigation

First-in-world

Smart Pure Air Purifier
with UVO Controls

First-in-India

360° View Camera with
Blind View Monitor
(BVM)

UVO Connect


Remote Start and
Voice Recognition with
37 Connectivity Features

### 26 New Additional Features:

Signature Tiger Nose Grille | R17 Crystal-cut Alloy Wheels | 6 Airbags | Ventilated Front Seats | Crown Jewel LED Headlamps | Sweeping LED Light Bar | Heartbeat LED DRL | Multi-layer Turn Indicator | Heartbeat LED Tail Lamps | Ice Cube LED Fog Lamps | Electric Sunroof | Dual Trims – GT Line and Tech Line | Dual Muffler Design | Red Brake Caliper | Red Center Cap | Ambient Mood Lighting | Advance 7.0 Colour Display Cluster | Multi-drive Mode | Multi-traction Mode | Front Sensor | 4 Disc Brakes | Rear Sunshade Curtains | Reclining Rear Seats | Solar Glass | Driving Rear View Monitor (DRVM) | 8-way Driver Power Seat

## Close to you, no matter where you are

Our long term commitment to India is as big as our ambition. That is why we begin our journey in India with a nation-wide network of dealerships and service centres which ensures ready spare parts availability and quick service. So, no matter where you are in India, you are not very far from Kia.

**160** City Coverage **265** Consumer Touchpoints **206** Sales Points **192** Service Points

**For more information contact – 1800 108 5000**

T&C Apply. Visit your nearest Kia dealership for more details. The product shown is for representation purpose only, actual features, colours and specifications as shown may not be part of standard fitment and may vary. Segment is defined as Mid SUV whose length lies between 4260-4390mm and width between 1775-1825mm. Kia urges you to follow traffic rules, these are meant to keep you safe on roads.

KIA
The Power to Surprise

**FOR INFORMATION CONTACT: TELANGANA: HYDERABAD: CAR AUTOMOTIVE,** JUBILEE HILLS, PH: 7997705333, **AUTOMOTIVE KIA,** HITECH CITY, PH: 6309908117, LB NAGAR, NAGOLE, PH: 6309908118, **VIHAAN AUTO,** SECUNDERABAD, PH: 9738312345, **VIHAAN AUTO,** KUKATPALLY, PH: 9394812345 **ANDHRA PRADHESH: GUNTUR: SIMHA,** INDIRA AUTONAGAR, PH: 7331122066 **TIRUPATI: HOSHI AUTO,** TIRUPATI, PH: 8688829739 **VIJAYAWADA: SIMHA,** ENIKEPADU, PH: 7331122055

సాక్షి
బుధవారం, జూలై, 17

# దుర్వినియోగానికి తావీయొద్దు

జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఏ)కు మరిన్ని అధికారాలు కట్టబెట్టే సవరణ బిల్లుకు సోమవారం లోక్‌సభ ఆమోదం తెలిపింది. చట్ట వ్యతిరేక కార్యకలాపాల(నిరోధక) చట్టం(యూఏపీఏ) సవరణ బిల్లును సభ ఇంకా ఆమోదించాల్సి ఉంది. ముంబైపై 2008లో ఉగ్రదాడి జరిగాక ఈ తరహా నేరాలను సమర్థవంతంగా అణచడం కోసం ఒక ప్రత్యేక దర్యాప్తు సంస్థ అవసరమన్న అభిప్రాయం వ్యక్తమైంది. నిజమే, ఉగ్రవాదం మూలాలు వెదికి పట్టుకోవడం అంత సులభం కాదు. ఒక రాష్ట్రానికి చెందిన ఉగ్రవాదులు మరో రాష్ట్రంలోకి ప్రవేశించి భయోత్పాత ఘటనలకు పాల్పడి పరారు కావడం లేదా సరిహద్దు ఆవలినుంచి వచ్చి అలజడులు సృష్టించి తప్పించుకోవడం వంటి ఉదంతాలను సాధారణ పోలీసు దర్యాప్తు సంస్థలు దర్యాప్తు చేయడం అసాధ్యం. ఇతరత్రా కేసుల ఒత్తిడి ఉండే సీబీఐకి కూడా అది కుదరని పని. ఇవన్నీ చూశాకే అప్పటి యూపీఏ ప్రభుత్వం ఈ చట్టాన్ని తీసుకొచ్చింది. దశాబ్దకాలం ఆచరణ గమనించాక ఆ సంస్థకు మరిన్ని అధికారాలు అవసరమని భావించినట్టు కేంద్రం చెబుతుండగా...దేశంలో పోలీసు రాజ్యం స్థాపించడమే దీని ఆంతర్యమని కాంగ్రెస్, ఎంఐఎం, ఇతర విపక్షాలు ఆరోపించాయి. ఇలాంటి విమర్శలే గతవారం లోక్‌సభలో ప్రవేశపెట్టిన యూఏపీఏ సవరణ బిల్లుపై కూడా వ్యక్తమయ్యాయి. విదేశాల్లో ఉండే మన పౌరులను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాద దాడులు చేసేవారిని, విదేశాల్లో మన ప్రయోజనాలను దెబ్బతీసేవారిని గుర్తించి వారిపై ఉగ్రవాద కేసులు నమోదు చేసి దర్యాప్తు చేసేందుకు ఎన్ఐఏ సవరణ బిల్లు అవకాశమిస్తోంది. అలాగే ఈ సంస్థ ఇకపై సైబర్ నేరాలను, మనుషుల అక్రమ రవాణాకు సంబంధించిన నేరాలను, నకిలీ కరెన్సీ బెడదను దర్యాప్తు చేయడం ఈ సవరణల వల్ల వీలవుతుంది. వీటితోపాటు జిల్లా సెషన్స్ కోర్టులను అవసరాన్నిబట్టి ఎన్ఐఏ ప్రత్యేక కోర్టులుగా పరిగణించి ఉగ్రవాద కేసుల్ని అక్కడ విచారించేందుకు వీలు కల్పించడం కూడా ఈ సవరణల ఉద్దేశం. యూఏపీఏ సవరణ బిల్లు ఏ వ్యక్తినైనా ఉగ్రవాదిగా పరిగణించడానికి ప్రభుత్వానికి వీలు కల్పిస్తుంది. వారి ఆస్తుల్ని స్వాధీనం లేదా జప్తు చేసేందుకు ఎన్ఐఏ డైరెక్టర్ జనరల్‌కు అధికారమిస్తుంది. ప్రస్తుతం ఉన్న చట్టం ప్రకారం ఏదైనా సంస్థను ఉగ్రవాద సంస్థగా పరిగణించడానికి మాత్రమే వీలుంది. పాకిస్తాన్‌లో ఉంటున్న ఉగ్రవాద కార్యకలాపాలు సాగించే మసూద్ అజర్ వంటివారిని ఉగ్రవాదిగా పరిగణిస్తే ఆ దేశంపై అది ఒత్తిడి కలిగిస్తుందన్నది ప్రభుత్వం భావన. ఉగ్రవాదాన్ని కూకటి వేళ్లతో పెకలించాలన్నదే తమ ఏకైక ఉద్దేశమని కేంద్ర హోంమంత్రి అమిత్ షా చర్చ సందర్భంగా వివరించారు. దాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ దుర్వినియోగం చేయబోమని కూడా హామీ ఇచ్చారు.

కొత్త కొత్త రూపాల్లో సవాళ్లు ఎదురైనప్పుడు, ఉన్న చట్టాలు చాలనప్పుడు కొత్త చట్టాల ఆలోచన వస్తుంది. సమస్యను ఎదుర్కొనడానికి అవసరమైన చట్టాన్ని తీసుకొచ్చేందుకు అన్ని పక్షాలూ సహకరిస్తాయి. కానీ ఇలాంటి చట్టాలతో చిక్కేమిటంటే వాటిల్లో ఏదీ స్పష్టంగా ఉండదు. 1967లో నాటి ప్రధాని ఇందిరాగాంధీ నేతృత్వంలోని ప్రభుత్వం మొదటిసారి చట్ట వ్యతిరేక కార్యకలాపాల(నిరోధక) చట్టం–యూఏపీఏను చేసినప్పుడు ఆనాటి విపక్ష నేతలు వాజపేయి, పీలూ మోడీ దాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. దేశ ప్రజల్లో నమ్మకం కోల్పోయిన పర్యవసానంగానే పాలకులు ఇలాంటి చట్టాన్ని తీసుకొస్తున్నారని నిశితంగా విమర్శించారు. ఆ చట్టానికే యూపీఏ హయాంలో 2004, 2008 సంవత్సరాల్లో సవరణలు తీసుకొచ్చారు. అప్పుడు కూడా వామపక్షాలు, కొన్ని ఇతర పార్టీలు అభ్యంతరం చెప్పాయి. ఉగ్రవాద చర్యకు ఈ సవరణలు విస్తృతార్థం ఇవ్వడం వల్ల చట్టబద్ధ నిరసనలు సైతం నేరంగా మారతాయని, ఉగ్రవాద కార్యకలాపాలతో సంబంధం లేని సాధారణ సంస్థలపై కేసులు బనాయించేందుకు ఆస్కారం ఏర్పడుతుందని ఆరోపించాయి. ఈ చట్టం కింద నిందితులైనవారికి సుదీర్ఘ కాలం నిర్బంధంలో ఉండక తప్పని స్థితి ఏర్పడుతుందన్నాయి. విషాదమేమంటే అవన్నీ కేవల భయాలు కావని ఆ చట్టం అమలు చాటింది. ఉదాహరణకు మాలెగావ్ పేలుళ్ల కేసులో నిందితులైనవారు పదేళ్లపాటు జైల్లో ఉన్నారు. తీరా వారంతా నిర్దోషులుగా తేలారు. బహిరంగంగా పనిచేసే సామాజిక కార్యకర్త సుధా భరద్వాజ్, విప్లవకవి వరవరరావు తదితరులు గత కొన్ని నెలలుగా జైళ్లలో మగ్గుతున్నారు. పైగా యూఏపీఏ చట్టం కింద నమోదైన కేసుల్లో అత్యధికం న్యాయస్థానాల్లో వీగిపోతున్నాయి. జాతీయ క్రైం రికార్డుల బ్యూరో (ఎన్‌సీఆర్‌బీ) గణాంకాల ప్రకారం 2016లో 67 శాతం కేసుల్లో నిందితులు నిర్దోషులుగా బయటికొచ్చారు. అంతకుముందు సంవత్సరం 85 శాతం కేసుల పరిస్థితి కూడా ఇంతే. ఒక నేరం చేసిన వారిని శిక్షించడం కోసం కాక, ఇష్టం లేని, ఇబ్బందికరంగా మారిన వ్యక్తులను దీర్ఘకాలం నిర్బంధించడానికి మాత్రమే ఇది వినియోగపడుతోంది.

జిల్లా సెషన్స్ కోర్టులను ఎన్ఐఏ ప్రత్యేక కోర్టులుగా పరిగణించి ఆ సంస్థ దర్యాప్తు చేసిన కేసులపై విచారణ జరిపేందుకు అవకాశమివ్వడం కూడా అంత సబబైన నిర్ణయం అనిపించదు. మన న్యాయస్థానాలు ఇప్పటికే పెండింగ్ కేసుల భారంతో ఇబ్బందులు పడుతున్నాయి. సామాన్యులకు సకాలంలో న్యాయం లభించడం అసాధ్యమవుతోంది. ఇప్పుడు వాటిని ఎన్ఐఏ కోర్టులుగా పరిగణించడం వల్ల ఆ కేసుల విచారణ భారం కూడా తోడవుతుంది. రోజువారీ కేసుల విచారణతోపాటు ఉగ్రవాద కేసుల్ని కూడా చూడాల్సిరావడం వల్ల వాటి పని మందగిస్తుంది. మరోపక్క ఉగ్రవాద నిందితులను త్వరితగతిన విచారించి శిక్షించడం అసాధ్యమవుతుంది. కఠినమైన చట్టాలు తీసుకొచ్చినప్పుడు అమాయకులు ఇబ్బందులు పడకుండా జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. చట్ట నిబంధనల్లో అస్పష్టతను పరిహరించడం ద్వారా, ఆ చట్టాలు దుర్వినియోగం కాకుండా తగిన రక్షణలు కల్పించడం ద్వారా మానవ హక్కులకు భంగం వాటిల్లకుండా చూడాలి.

## గ్రహం అనుగ్రహం

శ్రీ వికారినామ సంవత్సరం, ఉత్తరాయణం, గ్రీష్మ ఋతువు ఆషాఢ మాసం, తిథి బ.పాడ్యమి రా.3.11 వరకు, తదుపరి విదియ నక్షత్రం ఉత్తరాషాఢ రా.10.27 వరకు, తదుపరి శ్రవణం ట, వర్జ్యం రా.2.46 నుంచి 4.30 వరకు, దుర్ముహూర్తం ప.11.37 నుంచి 12.30 వరకు, అమృతఘడియలు..ప.3.33 నుంచి 5.12 వరకు.

సూర్యోదయం : 5.37
సూర్యాస్తమయం: 6.32
రాహుకాలం : ప. 12.00 నుంచి 1.30 వరకు
యమగండం : ఉ.7.30 నుంచి 9.00 వరకు

# వ్యవసాయంతోనే ఆర్థిక సంరక్షణ

విశ్లేషణ



దేవీందర్ శర్మ

**ప్రపంచ పర్యావరణాన్ని కోలుకోలేనంతగా ధ్వంసం చేసిన ప్రస్తుత ఆర్థిక విధానాల స్థానంలో వ్యవసాయరంగమే ఆర్థిక వృద్ధికి నిజమైన సంరక్షకదారు అనే భావన ప్రాచుర్యం పొందుతోంది. వ్యవసాయం పట్ల మన ఆలోచనలనే మౌలికంగా మార్చేయాల్సిన విప్లవం ఇప్పుడు ప్రపంచానికి అవసరం. స్థూలదేశీయోత్పత్తి అత్యున్నత స్థాయికి చేరినప్పుడు కూడా ఉపాధి కల్పన సాధ్యం కానప్పుడు మరింత దూకుడుగా ఆర్థిక సంస్కరణలు ప్రారంభించాలంటున్న ఆలోచనలు ఇంకా ప్రమాదకరం. ఇప్పుడు కావలసింది కోట్లమందికి దేశీయంగా ఉపాధి కల్పించగలిగిన వ్యవసాయ రంగంలో నిజమైన సంస్కరణలే. ప్రతి రైతు కుటుంబం కూడా ఆర్థిక పుష్టి సాధించినప్పుడు గ్రామాలనుంచి పట్టణాలకు వలసపోవడానికి బదులుగా గ్రామాలే ఉపాధి కేంద్రాలుగా తయారవుతాయి.**

నయా ఉదారవాదం చేవచచ్చిపోయి చరిత్రలో కలిసిపోయిందనీ, దాని ఫలితంగా ప్రపంచంలో నిరుద్యోగం, అసమానతలు పరాకాష్టకు చేరిపోయి, వాతావరణ మార్పు దాని చరమ దశకు చేరుకుందనీ.. నోబెల్ అవార్డు గ్రహీత జోసెఫ్ స్టిగ్లిట్జ్ వ్యాఖ్యానించినప్పుడు, కునారిల్లుతున్న ఆర్థిక వ్యవస్థను తిరిగి ఉద్దీపింపజేయగల శక్తి వ్యవసాయానికి మాత్రమే ఉందని స్పష్టమైంది. పాశ్చాత్య దేశాల్లో సంపద సంచయనం అనేది తప్పనిసరిగా గ్రీన్ హౌస్ వాయు ఉద్గారాలపై ఆధారపడి నిర్మితమైందని ప్రముఖ రచయిత అమితాబ్ ఘోష్ చెప్పినప్పుడు, ఐక్యరాజ్యసమితి మాజీ ప్రధాన కార్యదర్శి బాన్ కి మూన్ ఆ అభిప్రాయాన్ని ఖండించే సాహసం చేశారు 'ప్రపంచం కొనసాగిస్తున్న ప్రస్తుత ఆర్థిక నమూనా.. పర్యావరణానికి ఆత్మహత్యా సదృశం లాంటిది. వాతావరణంలో మార్పు ఎంత తీవ్రంగా ఉందంటే ఆర్థిక వృద్ధికి సంబంధించిన పాత నమూనా ఇప్పుడు ఒక అడ్డంకిగా మాత్రమే లేదు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థను స్వావలంబన వైపు ఉత్తమంగా నడిపేందుకు మనం ఇప్పుడు ఏకంగా విప్లవాన్నే సాగించాల్సి ఉంది.'' కానీ, 2011 ప్రపంచ ఆర్థిక వేదికను ఉద్దేశించి ఆయన ఇచ్చిన పై పిలుపును ఎవరూ పెద్దగా పట్టించుకోలేదు.

ప్రస్తుత ఆర్థిక నమూనా ఉపయోగం నిరర్థకంగా తేలిపోయిన ఈ తరుణంలో సహజ వనరుల విధ్వంసం కూడా అదే స్థాయిలో కొనసాగుతోంది. ఇది కనీవినీ ఎరుగని సామాజిక, ఆర్థిక విచ్ఛిన్నతల వైపునకు దారి తీస్తోంది. ఆర్థిక వృద్ధికి సంబంధించి పర్యావరణ దుష్ఫలితాలు విధ్వంసకరంగా మారుతున్నాయి. వ్యవసాయం విస్తృతంగా సాగుతున్న ప్రాంతాల్లో కూడా నేల సారం జీరో స్థాయికి పడిపోయింది. భూగర్భ జలాలను మితిమీరి తోడేయడం ఫలితంగా జలాశయాలు ఎండిపోతున్నాయి. పైగా పురుగుమందులతో సహా వ్యవసాయంలో రసాయనాల వాడకం పర్యావరణాన్ని తీవ్రంగా దెబ్బతీస్తున్నందున ప్రపంచ వ్యాప్తంగా ఆహార రంగం పూర్తిగా కలుషితమైపోయింది.

నేల సారం రానురానూ చిక్కి శల్యమవుతున్నందున, పారిశ్రామిక వ్యవసాయ విస్తరణ వెనుకంజ వేసింది. నేల కోత, నీటి క్షీణత కారణంగా అడవులు ఖాళీ అవుతున్నాయి. ఈ అన్ని దుష్పరిణామాల నుంచి ఎలాంటి గుణపాఠాలు నేర్చుకోవడానికి ఇష్టపడని బ్రెజిల్ నూతన అధ్యక్షుడు జైర్ బొల్సోనరో ఏకంగా అమెజాన్ వర్షాటవులపైనే దాడిని ప్రారంభించాడు. అధికారాన్ని స్వీకరించి కొద్ది గంటలు కూడా కాకముందే ప్రపంచ శ్వాసగా గుర్తింపుపొందిన జీవారణ్యాలను చావుదెబ్బతీస్తూ ఆదేశాలు జారీ చేశాడు. భారత్‌లో పంజాబ్ ముఖ్యమంత్రి కూడా ఇదే విషయాన్ని నొక్కి చెబుతూ భూగర్భజలాలను ప్రస్తుత స్థాయిలో తోడేస్తున్న ప్రక్రియలను ఇకనైనా నిరోధించకపోతే భూమి ఎడారిగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. పంజాబ్, హర్యానాల్లో భూగర్భజలాలను ప్రస్తుత స్థాయిలో తోడేయడం ఆపకపోతే మరో 35 సంవత్సరాల్లోనే ఈ రెండు రాష్ట్రాలు కచ్చితంగా ఎడారిగా మారిపోక తప్పదని కేంద్ర భూగర్భ జల మండలి తాజా నివేదిక స్పష్టం చేసింది.

పర్యావరణ ఉత్పాతం ఇంత స్పష్టంగా కొట్టొచ్చినట్లు కనబడుతున్నప్పటికీ, ఆర్థిక సంస్కరణలు మరింత స్థాయిలో పెరుగుతున్న సూచనలే కనబడుతున్నాయి. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ రెండో దఫా అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేట్లు మద్దతు పలుకుతున్న చింతనా పరులు, క్రెడింట్ రేటింగ్ సంస్థలు, అర్థశాస్త్ర రచయితలు మరో



మాటకు తావీయకుండా మరిన్ని ఆర్థిక సంస్కరణలు మొదలెట్టాల్సిందేనని పిలుపునిచ్చారు. ఆర్థిక సంస్కరణల భావజాలం ప్రాతిపదికన పాలసీలకు ప్రాధాన్యం ఇవ్వాలనే లక్ష్యంతో ఏర్పడిన యూపీఏ–1, యూపీఏ–2 ప్రభుత్వాలు పదేళ్లపాటు సాగించిన అత్యున్నత జీడీపీ రేటు కూడా ఉద్యోగాలను తగినంతగా కల్పించకపోయినప్పుడు, మరింత దూకుడుగా ఆర్థిక సంస్కరణలను అమలు చేయాలనే ప్రతిపాదనలు మరిన్ని ఉద్యోగాలను ఎలా సృష్టించగలవనేది పెద్ద ప్రశ్న. ఉద్యోగాలు లేని దశనుంచి ఉద్యోగాలు కోల్పోతున్న దశకు ప్రపంచ ఆర్థిక గమనం వేగంగా పయనిస్తున్నప్పుడు ఈ ప్రశ్నకు సమాధానం లభించడం చాలా కష్టం. పట్టణ కేంద్రాలలోనే కాకుండా గ్రామీణ వ్యవసాయం, వ్యవసాయేతర రంగాల్లోనూ శ్రామికులు భారీస్థాయిలో ఉద్యోగాలు కోల్పోతున్నారని ఇటీవలి అధ్యయనాలు సూచిస్తున్నాయి.

అదేవిధంగా, పెట్టుబడులను ఆకర్షించడానికి మరిన్ని ఉద్యోగాలు కల్పించడానికి కార్పొరేట్ పన్నును తగ్గించాలనే డిమాండ్ పెరుగుతోంది. కానీ వాస్తవానికి ఇది సమర్థనీయమని చెప్పడానికి ఎలాంటి ప్రత్యక్ష ఆధారం కూడా లేదు. తమపై అధికపన్నును తగ్గించాలని కార్పొరేట్ రంగం కోరుకుంటోంది కాబట్టి వారి ఆకాంక్షలకు అనుగుణంగా క్రెడిట్ రేటింగ్ సంస్థలు, ఆర్థిక చింతనాపరులు ఈ వాదనను మితిమీరి సమర్థిస్తున్నారు. కార్పొరేట్ పన్నును భారీగా తగ్గిస్తే అది బారీ పెట్టుబడులను ఆకర్షిస్తుందనే ప్రచారం ఎంత తప్పు భావనో పేర్కొంటూ నోబెల్ అవార్డు గ్రహీత పాల్ క్రూగ్‌మన్ ఈ తప్పుడు ఆలోచన మూలాన్నే ప్రశ్నిస్తూ ట్వీట్ చేశారు. కార్పొరేట్ పన్నులకు, పెట్టుబడుల పెరుగుదలకు మధ్య ఎలాంటి సంబంధం లేదని యుఎస్ బ్యూరో ఆఫ్ ఎకనమిక్ అనాలసిస్ ఆధారంగా పాల్ పట్టిక సహితంగా సూచిస్తూ సవాలు చేశారు. పైగా, కార్పొరేట్ పన్నుల తగ్గింపు మరిన్ని ఉద్యోగాల కల్పనకు ఏవిధంగానూ దారి తీయడం లేదు. నిజానికి కార్పొరేట్లపై పన్నులు తగ్గించిన ప్రతిసారి సంపన్నులు స్టాక్ మార్కెట్లలో మరింత అధికంగా మదుపు చేయడానికే ప్రాధాన్యమిచ్చారని పాల్ పేర్కొన్నారు.

పారిశ్రామిక సంస్థలు పదే పదే కోరుతున్న మరొక సాహసోపేత సంస్కరణ ఏదంటే, లేబర్ మార్కెట్లను సంస్కరించడమే. దీని అర్థం ఏమిటంటే, కార్మికులను తమ ఇష్టమొచ్చినట్లుగా నియమించుకోవడం, వారిపై ఓటువేయడం తమకు హక్కుగా కల్పించాలని కార్పొరేట్ సంస్థల డిమాండ్. అయితే లేబర్ మార్కెట్లపై పాశవితను ప్రదర్శించడం ద్వారా సంపన్నులు పొందగలిగేది ఏమీ ఉండబోదని పాల్ మరొక ట్వీట్‌లో తేల్చి చెప్పారు. సులభంగా చెప్పాలంటే, అమెరికాలో అనుసరించిన పాశవికమైన కార్మికరంగ సంస్కరణలు ఏ దశలోనూ పనిచేయలేదు. ఇలాంటి ఆలోచనా విధానం మారాలి. మన వ్యవసాయరంగంలో వ్యవస్థాగతమైన సంస్కరణల అవసరం ఉందని గుర్తిస్తున్న తరుణంలో పాత ఆలోచనల్లో మార్పు రావడం సులభం కాదు. కాని మార్పువస్తుందని నేను నమ్ముతున్నాను. ప్రస్తుత ఆర్థిక పరిస్థితి నేపథ్యంలో వ్యవసాయం మాత్రమే ఆర్థిక వ్యవస్థను పునరుజ్జీవితం చేయగలదు. వ్యవసాయం మాత్రమే కోట్లాదిమందికి జీవనం కలిపించగలదు, అదేసమయంలో భూతాపాన్ని గణనీయంగా తగ్గించగలదు కూడా. అయితే దీన్ని సాధించాలంటే మొట్టమొదటగా గుర్తించవలసిందీ, ఆమోదించవలసిందీ ఏమిటంటే రాబోయే సంవత్సరాల్లో ఆర్థిక వ్యవస్థకు తిరిగి ప్రాణం పోయడంలో వ్యవసాయం నిర్వహించే పాత్రను అందరూ అర్థం చేసుకోవాలి. నగరాలకు అవసరమైన చౌక శ్రమను పూరించడానికి వ్యవసాయం నుండి పెద్ద ఎత్తున రైతులను నగరాలకు తరలించాల్సి ఉందన్న ఆలోచననే మొదటగా మార్చుకోవలసి ఉంది. వ్యవసాయాన్ని ఆర్థికంగా చెల్లుబాటయ్యేలా చేయాలంటే, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పూర్తిగా పరివర్తింప జేస్తూ, నగరాలకు వలసలను గణనీయంగా అరికట్టాల్సి ఉంటుంది. వ్యవసాయం లాభదాయకంగా మారినప్పుడు నగరాల్లో ఉద్యోగాల కల్పన చేయవలసిన అవసరం దానికదేగా తగ్గుతుంది. అందుకే వ్యవసాయమే ఆర్థిక వ్యవస్థ సంరక్షక పాత్రను పోషిస్తుంది.

న్యూఢిల్లీలో ఇటీవల నీతి ఆయోగ్ పాలనామండలి అయిదో సమావేశాన్ని ఉద్దేశించి ప్రధాని నరేంద్రమోదీ ప్రసంగిస్తూ, వ్యవసాయంలో సంస్థాగత సంస్కరణలనూ సూచిస్తూ ఒక అత్యున్నత స్థాయి టాస్క్ ఫోర్స్‌ని ఏర్పరుస్తున్నట్లు ప్రకటించారు. ఇది నిజంగానే సానుకూల పరిణామం. 2014 నాటికి వ్యవసాయరంగ పరివర్తనకు అవసరమైన పునాదికి ఇది వీలుకల్పిస్తుంది. పర్యావరణ రంగ స్వావలంబన, దేశ ప్రాదేశిక అవసరాలను గుర్తించడం దీని లక్ష్యం. ప్రధాని ఈ అంశాన్నే నొక్కి చెబుతూ సాంప్రదాయిక జల వనరుల పరిరక్షణ సాంకేతికతలను పెంపొందించాలని, వ్యవసాయ రంగ వ్యూహంలో నీటి పరిరక్షణను అతి ముఖ్యమైన అంశంగా మార్చాలని ప్రతిపాదించారు. దశాబ్దాల పర్యంతం ఆకలి, పోషకాహార లోపానికి దారితీసిన గత ఆహార విధానాలను తోసిపుచ్చుతూ వ్యవసాయంలో దేశీ సంస్కరణను విస్తృతంగా అమలుచేయడమే ఇప్పుడు భారత్ ప్రధాన అవసరమని స్పష్టం చేశారు.

ఇప్పటికే విఫలమైన వ్యవసాయ విధానాలను మళ్లీ అరువు తెచ్చుకోవడానికి బదులుగా భారత్ ఇప్పుడు వ్యవసాయ ఆర్థికవ్యవస్థను స్వావలంబన వైపు మళ్లించే తరహా సాగు విప్లవాన్ని సాధించాల్సిన అవసరముంది. ప్రతి వ్యవసాయదారుడికి రూ. 6,000ల నగదు మద్దతును అందించడం ద్వారా మోదీ మన ఆలోచనల్లోనే పెద్ద మార్పును తీసుకొచ్చారు. ఈ పథకం ఇప్పుడు దేశంలోని ప్రతి రైతుకూ నెలకు రూ.500లు అందిస్తోంది. భవిష్యత్తులో ప్రతిరైతూ నెలకు రూ. 5,000లు లబ్ధి పొందేలా మన వ్యవసాయ విధానాలు మెరుగుపడేరోజు కోసం నేను ఎదురు చూస్తున్నాను. ప్రభుత్వ ఖజానాకు వ్యవసాయం శిరోభారం అనే ఆలోచనాతీరునే మన పాలసీ నిర్ణేతలు మార్చుకోవాలి. భవిష్యత్తులో ఆర్థిక వృద్ధి వ్యవసాయం ద్వారానే సాధ్యమవుతుందని విశ్వసించడం మాత్రమే వ్యవసాయరంగంలో నిజమైన మార్పులకు వీలు కల్పిస్తుంది.

వ్యాసకర్త ప్రముఖ వ్యవసాయ రంగ నిపుణులు
ఇమెయిల్ :hunger55@gmail.com

సోషల్ నెట్ వర్కింగ్ వెబ్‌సైట్లు ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో సెలబ్రిటీల 'మనసులోని మాట'లు తాజాగా ఇలా...!



సోషల్ మీడియా

### విశ్వాసం



"ఫేస్‌బుక్, వాట్సాప్‌లలో ఒక మతాన్ని కించపరిచేవిధంగా పోస్ట్ లు చేసినందుకు రిచ భర్తి అనే విద్యార్థిని అరెస్ట్ చేశారు. ఆమెకు బెయిల్ మంజూరు చేస్తూ ఖురాన్ ప్రతులను ఐదింటిని పంపిణీ చేయాలని కోర్టు ఆదేశించడాన్ని ఖండిస్తున్నా. ఇది పూర్తిగా విశ్వాసాలను దెబ్బతీయడమే. శిక్షగా గీతను పంపిణీ చేయాలని కోర్టు ఒక ముస్లింను ఆదేశించగలదా? అదే జరిగితే మన మీడియా ఎంత గోల చేసేదో మీరే ఊహించుకోండి." – ప్రదీప్ భండారి, జర్నలిస్ట్

### అనర్హులు



"కాంగ్రెస్ పార్టీ తిరుగుబాటు ఎమ్మెల్యేలు ముంబైలో బందీలుగా ఉన్నారని ఇప్పుడే తెలిసింది. వారి నుంచి సెల్ ఫోన్‌లను తీసేసుకున్నారు. వారు బయటకు రావడానికి వీలు లేకుండా గృహ నిర్బంధంలో ఉంచారు. ప్రస్తుతం బీజేపీ గుప్పిట్లో ఉన్న వారందరిపై అనర్హత వేటుపడటం ఖాయం. త్వరలోనే వారంతా బీజేపీ టికెట్ల కోసం బీఫాంలు తీసుకోవడానికి క్యూలో నిలబడి ఎదురుచూడక తప్పదు."

– దినేష్ గుండూరావు, కాంగ్రెస్ నేత

### సానుభూతి



"తిరంగ టీవీ కార్యాలయాల్లోకి బౌన్సర్లను పిలిపించారు. ఎందుకో? ఎడిటర్స్ గిల్డ్ స్పందించాల్సిన సమయం ఆసన్నమైందని అంటున్నారు. కానీ, ఒక విషయం మాత్రం స్పష్టం. తాము బీజేపీ వ్యతిరేక కార్యకలాపాలు నడిపే చానల్‌లో చేరుతున్నామని ఈ జర్నలిస్టుల్లోని ప్రతి ఒక్కరికీ తెలుసు. సారీ, వారిపై నాది జీరో సింపతీ"

– అభిజిత్ అయ్యర్ మిత్రా, జర్నలిస్ట్

### బాధ



"ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోతే పరివార్ వారికేమీ బాధ లేదు. రక్షణ బలగాలను అవమానించినా, అత్యాచారాలు, మూక దాడులు నిత్యకృత్యమైపోయినా పరవాలేదు. ప్రభుత్వ విధానాలతో మన దేశం నవ్వులపాలవుతున్నా చలించరు. బీఫ్ గురించి మాట్లాడితే, ప్రభుత్వాన్ని విమర్శిస్తే మాత్రం తట్టుకోలేరు"

– సంఘమిత్ర, జర్నలిస్ట్

### లౌకికరాజ్యం



"నేను ఎప్పుడూ చెబుతూ ఉంటా, ఒక వేళ దేశంలో నూరు శాతం హిందువులే ఉన్నా నేను లౌకిక రాజ్యమే కావాలని కోరుకుంటా. ఎందుకంటే, ఎన్నిక కాని మత గురువులు తమ జీవితాలను శాసించడాన్ని హిందువులు కూడా కోరుకోరని నా నమ్మకం. ముస్లిం, మైనారిటీలతో సంబంధం లేకుండానే నేను లౌకిక రాజ్యం కోసం డిమాండ్ చేస్తున్నా."

– సోనాలీరనడే, వ్యాపారవేత్త

## అందని ఆన్‌లైన్ విద్య

తెలంగాణ రాష్ట్రంలో ఈ ఏడాది కొత్తగా ఆన్‌లైన్ కోర్సులను డిగ్రీలో ఉన్నత విద్యా మండలి ప్రవేశపెట్టడం జరిగింది. కానీ ఆన్‌లైన్ విధానంలో విద్యార్థులు ఎవ రూ ఆసక్తి చూపలేదు. ఆన్‌లైన్ కోర్సులు ఉన్నాయని డిగ్రీ విద్యార్థులకు మూడవ దఫా కౌన్సెలింగ్ వచ్చే వరకు కూడా తెలియకపోవడం వల్ల వీటిని విద్యార్థులు ఎంచుకోలేదు. దీనివల్ల ఈ కోర్సుల్లో ఉన్నటువంటి అన్ని సీట్లు మిగిలిపోయాయి. ఆన్‌లైన్ కోర్సులు విషయంలో అవగాహన కార్యక్రమాలు విద్యార్థులకు చేరే విధంగా ఉన్నత విద్యా మండలి ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించక పోవడం వల్ల ఆన్‌లైన్ కోర్సులు ప్రవేశాలు జరగలేదనే విమర్శలు వస్తున్నాయి. ఆన్‌లైన్ విధానంలో అధ్యాపకులు పాఠాలను ఆన్లైన్‌మోడ్ లో బోధిస్తారు. విద్యార్థులకి కావలసిన మెటీరియల్ కూడా ఆన్ లైన్‌లో పొందుపరుస్తారు, ఎంచుకున్న కళాశాలలో ఆన్‌లైన్ లో తరగతులు వినాల్సి ఉంటుంది సెమిస్టర్ పూర్తయ్యాక పరీక్షల్ని ఆన్‌లైన్ లో గాని ఆఫ్‌లైన్ లో గాని రాయాల్సి ఉంటుంది. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ మరియు కేంద్ర మానవ వనరుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'స్వయం ఆన్‌లైన్ పోర్టల్ ' కోర్సులపై గ్రామీణ స్థాయిలో ఉన్న విద్యార్థులకు ఇంకా అవగాహన రాలేదనే చెప్పాలి ఎందుకంటే ఎక్కువగా ఉత్తర భారతదేశానికి సంబంధించినటువంటి విద్యార్థులు మాత్రమే ఆన్‌లైన్‌లో ప్రవేశాలు పొందుతున్నారు. మన రాష్ట్రంలో ఆన్‌లైన్ స్వయం పోర్టల్ ద్వారా విశ్వవిద్యాలయాలు కూడా స్వల్పకాలిక కోర్సులను ఆఫర్ చేస్తుంటే విశ్వవిద్యాలయ విద్యార్థులు కూడా ఎవరు ఉచిత ప్రవేశాలు తీసుకోవడం లేదు యూనివర్సిటీ విద్యార్థులకు సరైన పూర్తి స్థాయి అవగాహన లేకపోతే ఇంటర్మీడియట్ పూర్తి చేసి డిగ్రీకి అడుగుపెడుతున్న విద్యార్థులకు ఈ ఆన్‌లైన్ విధానం కోర్సులపై ఎలా అవగాహన ఉంటుందని అధికారులు ఆలోచించాలి. ఆన్ లైన్ విధానంలో ప్రవేశపెట్టినటువంటి నిర్వహణకై ఆయా సబ్జెక్టులలో నిపుణులైన అభ్యర్థులను సంబంధిత కళాశాలలో కోఆర్డినేటర్లుగా నియమిస్తే మంచి ఫలితాలు వస్తాయి. తెలంగాణలో ఆన్‌లైన్ విధానం వల్ల జరిగే ప్రయోజనాలు విద్యార్థులకు అవగాహన కార్యక్రమాల ద్వారా తెలియజేస్తే భవిష్యత్తులో వారు ప్రవేశాలు తీసుకోవడానికి ముందడుగు వేస్తారు.

ప్రతి కళాశాలలో ఆన్ లైన్ లో నిర్వహిస్తున్న కోర్సులకు ఒక పూర్తి స్థాయి కోఆర్డినేటరును నియమిస్తే వాటి నిర్వహణ బాగా జరిగి మంచి ఫలితాలు వస్తాయి.

– కందగట్ల శ్రవణ్ కుమార్
సీనియర్ రీసెర్చ్ ఫెలో
కాకతీయ యూనివర్సిటీ

## జనరంజకం నిర్మల బడ్జెట్

సందర్భం



పురిఘళ్ల రఘురామ్

భారత్‌ను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా మోదీ ప్రభు త్వం బడ్జెట్‌ను రూపొందించింది. ఆ మేరకు విధానపరమైన చర్యలను కూడా తీసుకుంది. ఇదంతా కార్పొరేట్లకు సంబంధించిన వ్యవహారం అని, తమకేమీ సంబంధం లేదని చాలామంది పేద, మధ్యతరగతి ప్రజలు, గ్రామీణ ప్రాంతాల్లోని వారు అనుకుంటుంటారు. కానీ, మోదీ ప్రభుత్వం మాత్రం ఆర్థికాభివృద్ధి అంటే కేవలం కార్పొరేట్, పారిశ్రామిక అభివృద్ధి అన్నంతవరకే పరిమితం కాలేదు. దానికి నిదర్శనమే నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్. అందులో పేర్కొన్నట్లుగా.. మోదీ ప్రభుత్వ హయాంలో భారతదేశం వ్యవసాయ ఉత్పత్తుల్లో అగ్రభాగానికి చేరుకుంది. దీనికి కారణం బీజేపీ ప్రభుత్వ హయాంలో రైతాంగానికి ఇచ్చిన చేయూత. ఆరు వేల పెట్టుబడి మద్దతును రైతులందరికీ అందిస్తామని పార్లమెంటు సాక్షిగా స్పష్టం చేసింది. అలాగే, గ్రామీణ ప్రాంతాల్లో ఉండే సంప్రదాయ, కుటీర పరిశ్రమలు, ఉత్పత్తి రంగాలను ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటోంది. దేశవ్యాప్తంగా దాదాపు మూడు కోట్ల మంది దుకాణదారులు, వాటిలో పనిచేసే వారికి మేలు చేకూర్చేలా పెన్షన్ పథకాన్ని వర్తింపచేయాలని బడ్జెట్‌లో ప్రకటించటం అందరూ స్వాగతించాలి.

ఆదాయపు పన్ను, జీఎస్టీ పన్ను వసూళ్లను కేంద్ర ప్రభుత్వం అధికంగా అంచనా వేసి చూపించిందని, అంత సాధ్యం కాదని కేంద్ర మాజీ మంత్రి పి.చిదంబరం చెప్పుకొచ్చారు. ఆదాయపు పన్ను 23.25 శాతం, జీఎస్టీ 44.98 శాతం చొప్పున పెరుగుతుందని కేంద్ర ప్రభుత్వం పేర్కొందని ఆయన లెక్కలు వేశారు. కానీ, ఈ లెక్కలకు ఆధారం ఏంటి? ఏ ప్రాతిపదికన ఈ లెక్కలు వేశారు? అని నిర్మల రాజ్యసభలో ప్రశ్నిస్తే.. సరిగ్గా ఆమె మాట్లాడే రోజు చిదంబరం సభకు హాజరు కాలేదు. వాస్తవానికి ఆదాయపు పన్ను, కార్పొరేట్ పన్ను, ఇతర పన్నులన్నీ కలిపితే ఆదాయపు పన్నుగా లెక్కిస్తారు. బహుశా చిదంబరం కార్పొరేట్, ఇతర పన్నుల్ని తీసేసి ఆదాయపు పన్ను ఒక్కదానినే లెక్కించి అంత రాబడి అసాధ్యం అని చెప్పి ఉండొచ్చు అని నిర్మలా సీతారామన్ బాధ్యతాయుతంగా వివరణ ఇచ్చారు. అదేవిధంగా జీఎస్టీ విషయంలోనూ చిదంబరం వేసినవి కాకిలెక్కలేనని పార్లమెంటులోనే నిర్మలా సీతారామన్ తూర్పారబట్టారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే సరికి బ్యాంకుల నెత్తిన పెట్టిన మొండి బాకీల స్థాయి ఎక్కడికి చేరిందంటే.. ప్రభుత్వ రంగ, జాతీయ స్థాయి బ్యాంకులు అసలు కొనసాగుతాయా? లేదా? అన్న అనుమానాలు కూడా వ్యక్తమయ్యాయి. రిజర్వ్ బ్యాంకు ఈ మొండి బాకీలపై ఒక నివేదిక వెలువరించింది. మొండి బాకీలకు కారణం ప్రభుత్వ, బ్యాంకు విధానాల్లోని లోపాలు కూడా కారణమని తెలిపింది. అలాంటి విధాన లోపాలను గత ఐదేళ్లలో మోదీ ప్రభుత్వం సవరించింది.

బడ్జెట్ అంటే ఒకప్పుడు పైపై మెరుగులు, ఆయా వర్గాల ప్రజల్ని సంతృప్తి పరిచేందుకు కేటాయింపులు ప్రకటించి శభాష్ అనిపించుకోవడాలు మాత్రమే అన్నట్లుగా ఒక తంతుగా జరిగేది.అలాంటి కాస్మొటిక్ వ్యవహారాలకు మోదీ ప్రభుత్వం అడ్డుకట్ట వేసింది.

కాగా, రాష్ట్రానికి కేటాయింపులు ఏమీ లేవని, పోలవరం లాంటి ప్రాజెక్టుకు నిధులు కేటాయించలేదని ప్రతిపక్షాలు, ఎంపీలు అదేపనిగా విమర్శలు చేస్తున్నారు. ఇంతకు ముందే చెప్పినట్లు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు గతంలో ఎన్నడూ లేనన్ని ఎక్కువ నిధులు ఇస్తోంది. పోలవరం సహా ఆయా ప్రాజెక్టులన్నీ కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులు. వీటికి ఆయా శాఖల ద్వారా కేటాయింపులు జరుగుతాయి. ప్రత్యేకంగా బడ్జెట్ ప్రసంగంలో ఎలాంటి ప్రస్తావన లేదన్నది నిజమే. కానీ, అలా ప్రత్యేకంగా ఏ ఒక్క ప్రాజెక్టు, రాష్ట్రం గురించి కూడా మంత్రి ప్రసంగంలో చోటివ్వలేదన్నది కూడా నిజం. ఎందుకంటే ఇది దేశాభివృద్ధికి రూపొందించిన బడ్జెట్ కాబట్టి.

పైగా, ఇది ఎన్నికలకు ముందు ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌కు కొనసాగింపుగా పెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్. దానికి తోడు ప్రస్తుత ఆర్థిక సంఘం గడువు ఈ ఏడాదితో ముగుస్తోంది. కొత్త ఆర్థిక సంఘం నివేదిక ఈ ఏడాది నవంబర్‌లో వచ్చే అవకాశం ఉంది. అంటే.. అందులో పేర్కొన్న విధంగా రాష్ట్రాలకు కేటాయింపులు చేయాల్సి ఉంటుంది.

ఆంధ్రప్రదేశ్‌లో సైతం జగన్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం నుంచి భారీ మొత్తంలో నిధుల వస్తాయని పేర్కొన్నది. ఎన్నికల హామీల్లో 80 శాతం అమలుకు జగన్ ప్రభుత్వం తొలి బడ్జెట్‌లోనే నిధుల కేటాయించడం, రాష్ట్రంలోని గుళ్లకు చరిత్రలో తొలిసారి బడ్జెట్ కేటాయింపులు చేయడం స్వాగతించాల్సిన విషయం. చంద్రబాబు నాయుడులాగా కేటాయింపులు చేసి వదిలేయటం కాకుండా వాస్తవంగా ఆ కేటాయింపుల మేరకు నిధులు విడుదల చేసి జగన్ మడమతిప్పని ముఖ్యమంత్రి అనిపించుకోవాలి.

– వ్యాసకర్త బీజేపీ సమన్వయకర్త

## వారసత్వ సంపద

పెద్దలు తమ తరవాతి తరానికి ఇచ్చే సంపద ఏదైనా వారసత్వ సంపద అవుతుంది. ఇల్లు, స్థలాలు, పొలాలు, నగదు, డబ్బులు ఇవన్నీ వారసత్వంగా సంక్రమిస్తే జీవితానికి భద్రత, నిశ్చింత ఉంటుంది. మరి, ఉన్నతమైన, ఆదర్శవంతమైన జీవితాన్ని జీవించాలంటే తల్లిదండ్రులు సంతానానికి, తమ నీతివంతమైన విలువలతో కూడిన జీవన విధానాన్ని వారసత్వంగా ఇవ్వాలి. కష్టపడి పని చేయడం, ఇష్టంతో చేయడం నేర్పాలి. డబ్బు విలువ చిన్నతనం నుంచే నేర్పాలి. ఏ విషయమైనా కేవలం చెప్పడం వల్ల కాక తమ చేతల వల్ల వాళ్లు నేర్చుకునేటట్లు చేయాలి.

ముఖ్యంగా మంచి కుటుంబ విధానాన్ని తల్లిదండ్రులు సంతానానికి పారంపర్యంగా ఇవ్వాలి. కుటుంబంలో అమ్మ, నాన్న, అన్న, అక్క, చెల్లి, తమ్ముడు అందరూ కలిసి ఉంటే ఎంత బాగుందో.. అలాగే వివాహానంతరం వేరే ఇంటికి వెళ్లినప్పుడు ఆ కుటుంబాన్ని తనదిగా భావించాలని, ఇంట్లో వేర్పాటుతత్వాన్ని ప్రోత్సహించకూడదని వారికి తెలియజెప్పాలి. కుటుంబమే సమాజ పురోగతికి తొలిమెట్టు, కారణాంతరాల వల్ల ఒకప్పటి ఉమ్మడి కుటుంబ విధానం వ్యష్టి కుటుంబంగా మారినప్పటికీ



జ్యోతిర్మయం

పండుగలప్పుడు, ప్రత్యేక సందర్భాల్లోనూ కుటుంబసభ్యులందరూ తప్పకుండా కలుసుకోవాలని ఇంటిపెద్ద చెప్పాలి.

గురువులు తమ అపార జ్ఞానధారను శిష్యులకు అందించి ఆదర్శ సమాజ నిర్మాణానికి దోహద చేయాలి. గురువులు ప్రశ్నించడం నేర్పించాలి. హేతుబద్ధమైన విద్యను వారసత్వంగా ఇవ్వాలి. దాన్ని అందిపుచ్చుకున్న శిష్యులు, గురువులైన తర్వాత తరానికి పటిష్టమైన విద్యను అందించాలి. విద్య లేని సమాజానికి వికాసం లేదు. పునాది లేని విద్య అనర్థ హేతువు. గురుశిష్యుల పవిత్ర బంధాన్ని, గౌరవాన్ని తరతరాలు కొనసాగించాలి.

వ్యాస, వాల్మీకాదులు తమ తరవాతి తరాలకు అందించిన వారసత్వ సంపద భారత, భాగవత, రామాయణాదులు. వీటిలో వ్యక్తమయ్యే సార్వకాలిక విలువ, ధర్మసూక్ష్మాలు, ఆధ్యాత్మిక పరిమళాలు తమ పెద్దవారి నుంచి అందుకుని అమలుపరచడం నేటి తరం కర్తవ్యం.వారసత్వ సంపద అందించడం అనేది నిరంతరం కొనసాగే ప్రక్రియ. సాహిత్యం ద్వారాగానీ, చరిత్ర ద్వారాగానీ తరతరాల సామాజిక జీవిత క్రమ పరిణామాన్ని ప్రస్తుత తరానికి పెద్దలు తెలియజెప్పాలి. అప్పుడే తమ పూర్వీకులు ఎంత కష్టపడి పైకొచ్చారో.. ఎంత ఆరోగ్యంగా పూర్ణ జీవితాన్ని గడిపారో, అప్పటి విలువలేమిటో, ఏం కోల్పోతున్నదేమిటో, పొందుతున్నదేమిటో నేటితరం తెలుసుకోగలుగుతుంది. ఇది ప్రతి ఇంటా, ప్రతి విద్యాయంలోనూ జరగవలసిన అవసరం ఉంది. ఈ వారసత్వ సంపద కన్నా విలువైనది ఇంకేముంటుంది?

– డాక్టర్ చెంగల్వ రామలక్ష్మి

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్న యెడల టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉ. 7.00 గం.ల నుండి రా. 8.00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
టోల్ ఫ్రీ నం: 1800 270 1083



నేను,
మీ సామ్‌ని..
– లోపలి పేజీలో



కొత్తదనం లేకపోతే
సినిమా చేయను
– సినిమా పేజీలో



పని పనే..
డబ్బు డబ్బే!
– సినిమా పేజీలో

# అభినయ శిల్పం



కూచిపూడి నాట్యకారిణి ప్రకృతి



**"నాట్యం కేవలం కళగా మాత్రమే కనిపిస్తుంది. కానీ అది ఒక మాధ్యమం. నిరంతర ప్రవాహం. నాట్యం మన భారతీయ సంస్కృతికి దర్పణం మాత్రమే కాదు, నాట్యం ద్వారా మనం సోషల్ సైన్స్ నేర్చుకుంటాం. మనిషి వికాసాన్ని ప్రతిబింబించే పాఠాలు ఇందులో ఉన్నాయి" అంటోంది నాట్యవేదిక మీదకు రంగ ప్రవేశం చేయబోతున్న పద్దెనిమిదేళ్ల ప్రకృతి ప్రశాంత్.**

### గుజరాతీ కుటుంబం

ప్రకృతి తండ్రి ప్రశాంత్‌ది నాలుగు తరాల కిందట హైదరాబాద్‌కు వచ్చి స్థిరపడిన గుజరాతీ వ్యాపార కుటుంబం. ఆమె తల్లి ప్రతీక్షకు భరత నాట్యంలో ప్రవేశం ఉంది. శాస్త్రీయ నాట్యం పట్ల ప్రతీక్షకు ఉన్న ఆసక్తి... ప్రకృతికి కూచిపూడిని పరిచయం చేసింది. కూచిపూడి నాట్యకారిణి యామినీ రెడ్డి శిష్యరికంలో ప్రకృతి కూచిపూడి అడుగులు వేసింది. ఎనిమిదేళ్ల వయసులో మొదలైన నాట్యముద్రలు ఇప్పుడు రంగ ప్రవేశం చేయడానికి సిద్ధమయ్యాయి.

### పరిణామ క్రమం

''నాట్యసాధన ద్వారా నేను చాలా నేర్చుకున్నాను. ప్రదర్శనలో తొలి అంశం గణేశ ప్రార్థన ఉంటుంది. అంటే... మనం మొదలు పెట్టిన పనికి అంతరాయాలు ఎదురవకుండా సజావుగా సాగేలా చేయమని వినాయకుణ్ని కోరుకోవడం. ఇందులో... మన పని విజయవంతంగా పూర్తి కావాలని మనకు మనం సంకల్పం చెప్పుకోవడం ఉంది. మనల్ని మనం పాజిటివ్‌గా మలుచుకోవడమన్నమాట. ఇక దశావతారాల ప్రదర్శన... ప్రాణి పుట్టుక నుంచి మనిషిగా పరిణామం చెందిన విధానాన్ని చెప్తుంది. ప్రాణి సంచారం మొదట నీటిలో మొదలై తర్వాత నేలమీదకు పాకిన తీరును ప్రతిబింబిస్తుంది. ప్రాణి సంచారం నుంచి క్రమానుగతంగా సాగిన మనిషి వికాసాన్ని తెలియచేస్తుంది. మనిషి ఉపయోగించిన ఉపకరణాల ద్వారా ఆదిమ మానవుడి నుంచి ఆధునిక మానవుడిగా అభివృద్ధి చెందిన వైనం తెలుస్తుంది.

### చారిత్రక మీరా

మీరాబాయి పాత్రను అభినయించడం అంటే చరిత్రను చదవడమే. రాజపుత్ర కుటుంబాల నేపథ్యంతోపాటు మొఘలు పాలకులను తెలుసుకుంటాం. ఇంకా... ఆధ్యాత్మికతలో ఇమిడి ఉన్న నవవిధ భక్తి మార్గాల గురించి తెలుస్తుంది. ఇందులో నేను ప్రదర్శిస్తున్న 'తారణ' హిందూస్తానీ సంగీతం ఆధారంగా కూర్చిన రూపకం. పండిట్ రవిశంకర్ భరత నాట్యంలో కంపోజ్ చేసిన తారణకు మా గురువు (యామినీరెడ్డి) గారి తల్లిదండ్రులు రాజారెడ్డి, రాధారెడ్డి కూచిపూడిలో రూపొందించారు. ఇలాంటి కంపోజిషన్స్‌ని ప్రాక్టీస్ చేస్తున్నప్పుడు ప్రాంతాల మధ్య సమైక్యతను కూడా ఒంటపట్టించుకుంటాం. ప్రాంతాల వారీగా అనేక సాహిత్యాలు నాట్యంలో ఇమిడిపోతాయి. సాహిత్యంలో దాగిన తత్వం అలవడడానికి నాట్యసాధన ఓ మార్గం. 14వ శతాబ్దపు అమిర్ ఖుస్రూ సాహిత్యంలోని సూఫీ తత్వాన్ని ప్రేక్షకులకు చేరవేస్తోంది నాట్యం. సాహిత్యం అక్షరాస్యులకు పండితులకే పరిమితం, పామరులకు, నిరక్షరాస్యులకు చేరే మార్గం నాట్యం. అందుకు ప్రతిరూపమే 'చాప్ తిలక్'. పిల్లల నుంచి పెద్దవాళ్ల వరకు అన్ని వయసుల వాళ్లూ ఎంజాయ్ చేసే ప్రదర్శన 'తారంగం'. ఈ రూపకాన్ని ఇత్తడి పళ్లెం అంచుల మీద చేస్తాం. నాట్యసాధనతో దేహంలోని నాడీ వ్యవస్థ చైతన్యవంతమవుతుంది. నాట్యం గొప్ప సైన్స్ మాత్రమే కాదు. శారీరకంగానూ, మానసికంగానూ సంపూర్ణ ఆరోగ్యాన్నిచ్చే సాధనం. ఈ ఆదివారం (జూలై 21) శిల్పకళావేదిక (హైదరాబాద్, హైటెక్ సిటీ)లో రంగప్రవేశం ప్రదర్శన ఇస్తున్నాను. ఇందులో గణేశ ప్రార్థన, దశావతారాలు, మీరా భజన్, తారణ, చాప్ తిలక్, తారంగం ఆరు అంశాలను ప్రదర్శిస్తున్నాను'' అని వివరించింది ప్రకృతి.

### ఆలోచనలకు ఆకృతి

ప్రకృతి ఫస్ట్ క్లాస్ నుంచి టెన్త్ క్లాస్ వరకు నీరజ్ పబ్లిక్‌స్కూల్‌లో చదివింది. టెన్నిస్ బాగా ఆడేది. స్పోర్ట్స్ పర్సన్ అవుతుందనుకున్నారు తల్లిదండ్రులు. స్కూల్‌లో మూడు సబ్జెక్టుల్లో టాపర్‌గా ఉంటూ ఎక్స్‌ట్రా కరిక్యులర్ యాక్టివిటీస్‌లోనూ చురుగ్గా ఉండేది. స్కూల్ హెడ్ గర్ల్ బాధ్యతలను కూడా సమర్థంగా నిర్వర్తించింది. చిరక్‌లో ప్లస్‌టూలో 94 శాతం తెచ్చుకుంది. ప్రకృతి కెరీర్ ప్లాన్స్ గురించి మాట్లాడుతూ... ''ఈ తరం పిల్లలు తమ కెరీర్‌ని తమకు తామే నిర్ణయించుకోగలుగుతున్నారు. తల్లిదండ్రులమనే హోదాలో అమ్మానాన్నలు తమ ఇష్టాలను పిల్లల మీద రుద్దడం సరికాదు. పైగా ఈ తరం పిల్లలు తల్లిదండ్రులకు అ అవకాశం ఇవ్వడం లేదు కూడా. టెన్త్ క్లాస్ వరకు నేను చూసిన ప్రకృతి వేరు, ప్లస్ వన్, ప్లస్ టూలో నేను చూసిన ప్రకృతి వేరు. ఆ రెండేళ్లలో తన కెరీర్ మీద ప్రకృతికి స్పష్టమైన ఆకృతి వచ్చింది. ఫైనల్ ఎగ్జామ్స్ సమయంలో కూడా డాన్స్ క్లాసులకు వెళ్లేది. డాన్స్ తనకు స్ట్రెస్ బస్టర్‌గా ఉంటుంది. డాన్స్‌కు దూరం కానని చెప్పేసింది. అలాగే డాన్స్ కోసం చదువుకు దూరం కానని కూడా చెప్పింది. ప్లస్ టూ సెలవుల్లో మూడు నెలల పాటు ఢిల్లీలో ఉండి రంగప్రవేశానికి ప్రాక్టీస్ చేసింది. పెద్దల ఆశీర్వాదం కోసం వేదిక మీదకు వస్తోంది. ప్రకృతి మా ఇంట్లో తొలితరం కళాకారిణి'' అన్నారు ప్రతీక్ష ఉద్వేగంగా.

**– వాకా మంజులారెడ్డి**

#### వినయమే భూషణం

**మా** అమ్మాయి స్కూల్ రోజుల్లో టామ్ బాయ్‌లా ఉండేది. కానీ ఎంతో మృదువుగా, వినయంగా మాట్లాడుతుంది. తనలో నాకు బాగా నచ్చేది ఆ వినయమే. తను ఆటలాడుతున్నప్పుడు ధైర్యానికి ప్రతిరూపంగా కనిపిస్తుంది, డాన్స్ ప్రాక్టీస్ చేస్తుంటే ముకుళించుకున్న మొగ్గలా కనిపిస్తుంది. 'నాట్య తరంగిణి' డాన్స్‌స్కూల్ ప్రకృతిని సమగ్రంగా తీర్చిదిద్దింది.

**– ప్రతీక్ష, ప్రకృతి తల్లి**



తల్లి ప్రతీక్షతో ప్రకృతి

#### నాట్య నిర్మాణం

**ముం**బయిలోని కమలా రహేజా విద్యానిధి స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్‌లో సీటు వచ్చింది. ప్రతి శని, ఆదివారాల్లో హైదరాబాద్‌కి వచ్చి డాన్స్ క్లాసులకు హాజరవుతాను. మా గురువుల కుటుంబమే నాకు స్ఫూర్తి. వారిలాగానే డాన్స్ కోసం జీవితాన్ని అంకితం చేయాలనుకుంటున్నాను. ఆర్కిటెక్చర్ కోర్సు పూర్తయ్యేటప్పటికీ నా ఆలోచనలకు కొత్తరూపు వస్తుంది. ఇంటిని చూడగానే ఇది నాట్యకారుల ఇల్లు అనిపించేలా డిజైన్ చేయగలగాలనేది నా కోరిక.

**– ప్రకృతి,**
**కూచిపూడి నాట్యకారిణి**

యంగ్ అండ్ ఎనర్జిటిక్

# ఇస్మార్ట్ ఫిజిక్ ఇదండీ టెక్నిక్

**'శైలజా శైలజా శైలజా శైలజా గుండెల్లో కొట్టావే డోలుబాజా' అంటూ తెలుగు కుర్రాళ్ల ప్రతినిధిగా తెరమీద సందడి చేసే లవర్ బాయ్ ఇప్పుడు పదునైన మాస్ డైలాగుల్తో స్క్రీన్‌పై మెరిసిపోనున్నాడు. ఫైట్స్‌తో ఇరగదీయనున్నాడు. తల వెంట్రుకల దగ్గర్నుంచి కాలివేళ్ల దాకా టాప్ టు బాటమ్ ఫిజిక్‌ను కూడా మార్చేసుకున్నాడు. త్వరలో తెరపై తళుక్కుమనన్నున్న తన డ్రీమ్ ఫిజిక్ కోసం 'ఇస్మార్ట్ శంకర్' చేసిన కృషి, పడిన శ్రమ ఎలాంటిది? టార్క్ ఫిట్‌నెస్ స్టూడియో ట్రైనర్ వెంకట్ మాడమాల మాటల్లో..!**

**రామ్** గారికి గతంలో అడపాదడపా వర్కవుట్ గైడెన్స్ ఇచ్చిన అనుభవం నాకు ఉంది. అయితే ఈ సినిమా కోసం ఆయన పూర్తి ట్రాన్స్‌ఫార్మేషన్ కావాలి... అది కూడా చాలా తక్కువ టైమ్‌లో అన్నప్పుడు కొంచెం సర్‌ప్రైజ్ అనిపించింది. ఎందుకంటే ఆయన బేసిగ్గా జిమ్ లవర్ కాదు. హెవీ వెయిట్స్ చేయరు. అటువంటిది ఫుల్ బాడీ ట్రాన్స్‌ఫార్మేషన్ అంటే చిన్న విషయం కాదు.. అయితే ఆయన పట్టుదలగా ఉన్నారు. సో స్టార్ట్ చేశాం. జిమ్ లవర్ కాదు. కాబట్టి క్రమక్రమంగా మోటివేట్ చేసుకుంటూ పుష్ చేస్తూ ఆయన ట్రైనింగ్ సాగింది.

### ప్లాన్డ్.. ప్యాక్డ్...

రామ్‌కి ప్రత్యేకంగా తన పర్సనల్ జిమ్‌లు రెండున్నాయి. అక్కడే వర్కవుట్ చేసేవాళ్లం. ఆయన శరీరపు తత్వం ఎక్టోమార్ఫ్ టైప్. తొలి నుంచి లీన్‌గానే ఉండేవారు. అయితే అబ్డామిన్ ప్రాంతంలో కొంచెం ఫ్యాట్ ఉండేది. అందుకని అబ్డామినల్ ఫ్యాట్‌ని తగ్గిస్తూ లీన్ మజిల్ మాస్‌ని పెంచుకుంటూ వెళ్లాలి.

ఆయనకి సరైన ట్రైనింగ్ మొదలై ట్రాన్స్‌ఫార్మేషన్ పూర్తవడానికి పూర్తిగా నాలుగు నెలలు పట్టింది. రోజుకు 3 నుంచి 4 గంటల సమయం శిక్షణ ఇచ్చాం. షూటింగ్ టైమ్‌లో మాత్రం గంటా రెండు గంటలు... అలా చేశాం. అత్యధిక సమయం నేను ట్రైన్ చేశాను. చివర్లో వేరే ట్రైనర్ ఇచ్చారు.



ట్రైనర్ వెంకట్‌తో 'ఇస్మార్ట్ శంకర్' రామ్

### వర్కవుట్ 4 విన్

గతంలో కూడా రామ్‌తో వర్కవుట్ చేసినా... ఇంత సీరియస్‌నెస్ ఆయనలో ఎప్పుడూ చూడలేదు. తొలిరోజుల్లో హెవీ వెయిట్ చేసేవారు కాదు.కాని నెలలోనే బాగా మార్పు వచ్చింది. రోజూ పొద్దున్న 2 గంటలు, సాయంత్రం 2 గంటలు. చాలా హార్డ్ వర్క్ చేశారు. ఉదయం 100 పుషప్స్, సాయంత్రం 100 పులప్స్ చొప్పున ఉదయం ఒకటి సాయంత్రం ఒకటి చొప్పున రోజుకి 2 మజిల్ గ్రూప్స్‌కి వర్కవుట్ చేసేవారు. దీనికి ముందు కనీసం 100 కేలరీలు ఖర్చయ్యేలా ట్రెడ్‌మిల్ మీద పరుగులు... ఒక్కో మజిల్‌కి 6 వేరియేషన్స్ ఒక్కో వేరియేషన్ 10 నుంచి 15 చొప్పున నాలుగు నాలుగు సెట్స్... ఉదయం అబ్డామిన్ క్రంచెస్, సాయంత్రం అబ్డామిన్, సైడ్స్‌కి... ఇలా సాగింది ఆయన వర్కవుట్.

### డైట్... రైట్..

ఎంతో యంగ్ అండ్ ఎనర్జిటిక్‌గా ఉండే రామ్ ఫుడ్ విషయంలో కాంప్రమైజ్ అవడం కలిసొచ్చింది. ట్రాన్స్‌ఫార్మేషన్ టైమ్‌లో డైట్ చాలా సీరియస్‌గా ఫాలో అయ్యేవారు. చివర్లో బాగా కేలరీస్ తగ్గించి లో ఫ్యాట్ డైట్ మాత్రమే వినియోగించారు. తొలి నెల రోజులు చికెన్ తీసుకున్నారు. ఆ తర్వాత అంతా ఫిష్, ఎగ్స్ మాత్రమే. కార్బొహైడ్రేట్స్ కోసం బ్రౌన్ రైస్, చిరుధాన్యాలు లేదా ఓట్స్... క్వినోవా రైస్ ఆహారంలో భాగం చేశారు. అలాగే ఆహారంలో పీచు పదార్థాల కోసం స్టీమ్డ్ వెజిటబుల్స్, ఆల్మండ్స్, వాల్‌నట్స్ వినియోగించారు. వీటికి తోడుగా వే ప్రొటీన్, మల్టీ విటమిన్‌అదనం. ఈ ట్రాన్స్‌ఫార్మేషన్ కోసం మొత్తం 5 నుంచి 6 డైట్ ప్లాన్స్ మార్చడం జరిగింది.

**– ఎస్.ఎస్.బాబు**

బ్యూటిప్స్

# బొప్పాయి గుజ్జుతో మేని కాంతి



**బొ**ప్పాయి పండు అందరికీ అందుబాటులో ఉంటుంది. ఈ పండుకు సులువుగా ఇంట్లో దొరికే ఇతర పదార్థాలను కలిపితే సౌందర్యం ఇనుమడిస్తుంది.

- కొద్దిగా బియ్యప్పిండి తీసుకొని అందులో బొప్పాయి గుజ్జుని చేర్చితే ఒక మిశ్రమంగా తయారవుతుంది. దీనిని ముఖ చర్మానికి రాసుకుంటే మొటిమలు మాయమవడంతోపాటు చర్మం కాంతివంతంగా తయారవుతుంది.
- బొప్పాయిగుజ్జులో ఒక చెంచా పచ్చిపాలు, తేనె, పసుపు, తులసి ఆకుల చూర్ణం కలుపుకొని ముఖానికి పట్టిస్తే, మొటిమలు, తెల్లమచ్చలు తగ్గుతాయి.
- బొప్పాయి పండు గుజ్జు, అర స్పూన్ అలోవెరా జ్యూస్, కొంచెం తేనె కలిపి రాసుకుంటే చర్మానికి కావలసిన తేమ, పోషక పదార్థాలు అంది యవ్వనంగా కనిపిస్తారు.
- నిమ్మరసం, కొద్దిగా పెసరపిండి కలిపి అందులో కొద్దిగా బొప్పాయి గుజ్జును కలిపి రాసుకొంటే తెల్లని ఛాయను మీ సొంతం చేసుకున్నట్టే.
- బొప్పాయి పండుకి ముఖం మీద ముడతలు పోగొట్టే అద్భుత గుణం కూడా ఉంది. కోడిగుడ్డులోని తెల్లసొన కొద్దిగా తీసుకొని ఒకస్పూన్ బొప్పాయి గుజ్జుతో బాగా కలిపి ముఖానికి రాసుకోవాలి. ఒక అరగంట సేపు అలానే ఉంచుకొని ఆరిన తర్వాత ముఖాన్ని చన్నీళ్ళతో కడిగేసుకోవాలి.






ఈ విధంగా పాల్గొనండి

- కోటి రూపాయల విలువ చేసే బహుమతులు గెలిచి పెట్టే కూపన్ల ఫార్మాట్ ను కత్తిరించి మీ దగ్గర భద్రంగా దాచుకోండి.
- 10 జూలై - 11 అక్టోబర్ వరకు 60 స్టాండర్డ్ కూపన్లు మరియు 10 మాస్టర్ కూపన్లు సాక్షి పత్రికలో ప్రచురించబడును.
- ఇందులో నుండి పాఠకులు కేవలం 45 స్టాండర్డ్ కూపన్లను మరియు 5 మాస్టర్ కూపన్లను తీసి భద్రంగా దాచిన కూపన్ల ఫార్మాట్ లో అతికించాలి.
- కూపన్ల ఫార్మాట్ లో మొత్తంగా 50 కూపన్లు అతికించాలి, అందులో ఏ ఒక్కటీ రిపీట్ అవ్వకూడదు మరియు కూపన్లను ఫొటో కాపీ చేసి అతికించరాదు.
- అతికించిన కూపన్ల ఫార్మాట్ ను దగ్గరలోని సాక్షి కార్యాలయంలో కానీ సాక్షి పేపర్ అందించే ఏజెన్సీలో గానీ సమర్పించాలి.
- కూపన్ల ఫార్మాట్ ను సమర్పించాల్సిన చివరి తేదీని సాక్షి పత్రికలోనే చూడగలరు.
- విజేతలను లక్కీడ్రా ద్వారా ఎంపిక చేయబడును.

బహుమతుల్ని గెలవడానికి – చదువుతూనే ఉండండి సాక్షి. కొత్తగా చందాదారులవ్వడానికి ఏజెంట్, హాకర్, పేపర్ బాయ్ ని సంప్రదించండి లేదా కాల్ చేయండి 1800-270-1083

సాక్షి ఫ్యామిలీ
నల్లగొండ
బుధవారం ॥ 17-7-2019

సీరియల్

# నేను, మీ సామ్‌ని..

**‘అమెరికా అమ్మాయి’గా పరిచయమై ‘సిరి సిరి మువ్వలు’తో సందడి చేస్తూ ‘ప్రేమ’గా ఆకట్టుకుంటున్న నటి మెరీనా అబ్రహం. గోవా ఇంటి అమ్మాయి బుల్లితెర ద్వారా తెలుగింటి ప్రేక్షకుల అభిమాన నటి అయ్యారు. అవకాశం ఉన్నన్నాళ్లూ బుల్లితెరనే తన ప్రపంచం అని అంటున్న మెరీనా చెబుతున్న ముచ్చట్లివి.**





● మెరీనా అబ్రహం

‘జీ తెలుగులో వచ్చిన ‘అమెరికా అమ్మాయి’ సీరియల్‌లో ‘సామ్’గా మీ అందరికీ దగ్గరయ్యాను. ఇప్పుడు జీ తెలుగులో వచ్చే ‘ప్రేమ’ సీరియల్ ద్వారా మరోసారి మీ ముందుకు వచ్చాను. నన్ను మీ కుటుంబంలో ఒకరిగా భావిస్తున్న అందరికీ ధన్యవాదాలు.

**నా గురించి..**

నేను పుట్టి పెరిగింది అంతా గోవాలోనే. అమ్మ అక్కడ స్కూల్ టీచర్‌గా వర్క్ చేసేది. నాన్న అనారోగ్యకారణం వల్ల నా చిన్నప్పుడే చనిపోయారు. అలా అమ్మకు నేను –నాకు అమ్మ, ఇదే మా ప్రపంచంగా ఉండేది. నేను టెన్త్‌క్లాస్‌లో ఉన్నప్పుడు అమ్మకు హైదరాబాద్‌లో స్కూల్ ప్రిన్సిపల్‌గా అవకాశం వచ్చింది. అలా నన్ను తీసుకొని అమ్మ ఇక్కడకు వచ్చేసింది. అప్పటి నుంచి ఇక్కడే. ఇంటర్ పూర్తయ్యాక పాకెట్ మనీ కోసం అనుకోకుండా మోడలింగ్ వైపు వచ్చాను. కొన్నాళ్లు ట్యూషన్లు చెప్పాను. మోడలింగ్‌లో ఉండటం వల్ల ఒక సినిమాలో అవకాశం వచ్చింది. మా అమ్మ స్నేహితురాలు చెన్నైలో టీవీ ఇండస్ట్రీలో ప్రొడ్యూసర్‌గా ఉన్నారు. ఆవిడ నాకు సీరియల్స్ గురించి చెప్పడం, ‘అమెరికా అమ్మాయి’ సీరియల్‌లో అవకాశం రావడం వెంట వెంటనే జరిగిపోయాయి. అయితే, అమ్మ మాత్రం డిగ్రీ పూర్తయిన తర్వాతే కెరియర్ అంది. అలా గ్రాడ్యుయేషన్ పూర్తి చేశాను.

**మాది ప్రేమ పెళ్లి**

ఒక సినిమా టైంలో కలిసిన ‘రోహిత్ సహానీ’ని పెళ్లి చేసుకున్నాను. తనూ సీరియల్స్‌లో నటిస్తున్నారు. మా పెళ్లయి ఏడాదిన్నర అవుతోంది. అత్త మామ, మరిది, అమ్మ, నేనూ–మా వారు.. ఇదీ ఇప్పుడు మా కుటుంబం. నేనూ–మా వారు నెలలో 20–25 రోజులు షూటింగ్స్‌లోనే ఉంటాం. ఉన్న కాస్త టైమ్‌లో షాపింగ్, రెస్టారెంట్స్.. హడావిడిగా గడిచిపోతాయి.

**వీడియోకాల్‌తో షాపింగ్**

నా కాస్ట్యూమ్స్‌ని ఎక్కువగా మా అమ్మ ఎంపిక చేస్తుంది. మా వారు ఖాళీ టైమ్‌లో ఉండి, నేను షూటింగ్‌లో ఉంటే తనూ నాకు షాపింగ్‌లో హెల్ప్ చేస్తారు. షాప్‌లో ఉండి వీడియో కాల్ చేసి ‘ఈ శారీ కలర్ ఎలా ఉంది, ఈ డ్రెస్ ఎలా ఉంది?’ అని అడుగుతుంటారు. (నవ్వుతూ)‘ఆ శారీలో నేను ఎలా ఉంటానో ఊహించుకొని తీసుకోండి ..’ అని చెబుతుంటాను. బ్లౌజ్ డిజైన్స్ కోసం మాత్రం షూటింగ్ బ్రేక్ టైమ్‌లో ప్లాన్ చేసుకుంటాను. అన్నీ కలిపి ఒకేసారి టైలర్‌కిచ్చి డిజైన్ చేయించుకుంటాను.

**రీ ప్లేస్ ‘ప్రేమ’**

‘జీ తెలుగు’లో వచ్చే ‘ప్రేమ’ సీరియల్‌లో లీడ్ రోల్ చేస్తున్నాను. ఈ సీరియల్‌కి తొమ్మిదినెలలుగా వర్క్ చేస్తున్నాను. గతంలో ఉన్న హీరోయిన్ ప్లేస్‌ని నేను భర్తీ చేస్తున్నాను. ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోంది. శాస్త్రీయ నృత్యకారిణి కావాలనుకున్న కల ‘సిరి సిరి మువ్వలు’ సీరియల్‌తో తీరింది.

**అవకాశాలు ఉన్నంత కాలం**

యాక్టింగ్ ఫీల్డ్‌లో ఉన్న గొప్పతనం ఏంటంటే.. ఎన్నో క్యారెక్టర్లని పోషిస్తాం. ఒక క్యారెక్టర్‌ని పోషించడం ద్వారా ఒక జీవితాన్నే ఫీల్ అవ్వచ్చు. నాకెంత కాలం ఇందులో అవకాశాలు వస్తే అంత కాలం నటిస్తూనే ఉండాలనేది నా అభిలాష. అమెరికా అమ్మాయి సీరియల్‌లో నా పాత్ర పేరు సమంత. అందరూ సామ్ అని పిలుస్తారు. ఇప్పటికీ నన్ను అభిమానించేవారంతా ‘సామ్’ అనే పిలుస్తారు. చాలా సంతోషంగా అనిపిస్తుంది.

**మళ్లీ గోవా వెళ్ల లేదు**

నేను గోవాలో పుట్టి పెరిగినా మళ్లీ ఇప్పటి వరకు గోవా వెళ్లడం కుదరలేదు. అక్కడ ఉన్న మా బంధువులందరినీ కలిసి రావాలంటే 10–15 రోజులైనా పడుతుంది. అందుకే ఇంకా మా ట్రిప్ ప్లానింగ్‌లోనే ఉంది.’’

– నిర్మలారెడ్డి

● మిస్టర్ యోగి




# తొలి అమెరికా పెళ్లికొడుకు

**నే**టి యువత పొరుగూరుకు వెళ్లినంత సులువుగా విదేశాలకు వెళ్లి వచ్చేస్తున్నారు. పై చదువులు, ఉద్యోగాలు, అక్కడే సెటిల్ అవడం.. వంటి విషయాలు చాలా సాధారణమై పోయాయి. కానీ, పెళ్లి విషయానికి వచ్చేసరికి దాదాపు ప్రతి ఒక్కరూ స్వదేశంవైపు దృష్టి సారిస్తున్నారు. ఒక్కరుగా వచ్చి పెద్దలు చూసిన పెళ్లి సంబంధాన్ని చేసుకొని జంటగా తిరిగి వెళ్లిపోతున్నారు. అలా పెద్దలు కుదిర్చిన పెళ్లి చేసుకోవడానికి ‘మిస్టర్ యోగి’ విదేశాల్లో విమానం ఎక్కి స్వదేశానికి తిరిగి వచ్చాడు. పెద్దవాళ్లు అప్పటికే సిద్ధంగా ఉంచిన ఓ డజను పెళ్లి సంబంధాలను మన యోగి ముందుంచారు. పన్నెండు సంబంధాలంటే.. 12 మంది అమ్మాయిలను కలవాలి. వారిలో ఎవరిని ఓకే చేసినా తమకు ‘ఓకే’ అన్నారు అమ్మానాన్న. ‘సరే’ అని బయల్దేరాడు యోగి. ఆ పన్నెండు మంది అమ్మాయిలను కలుసుకునే క్రమంలో అతను పడిన ప్రయాసలే ‘మిస్టర్ యోగి’ సీరియల్.

**బుల్లితెరపై మొట్టమొదటి కామెడీ**

ఆద్యంతం నవ్వులు పూయించిన ఈ సీరియల్ ‘కామెడీ’కి బుల్లితెర మొదటిసారి వేదికయ్యింది. ఆ తర్వాత ఎన్నో కామెడీ సీరియల్స్‌కి, షోస్‌కి మార్గం సుగమం చేసింది. హాస్యపూరితమైన సన్నివేశాలు, సంఘటనలు ప్రేక్షకుడిని అమితంగా ఆకట్టుకుంటాయని రుజువు చేసింది మిస్టర్‌యోగి.

**చిన్నా పెద్దా నవ్వుల కేరింత**

ఇది ఇప్పటి మాట కాదు 80ల చివరి కాలం. భారతీయులు అప్పుడప్పుడే కొందరు పై చదువులు, ఉద్యోగాల కోసం విదేశాలకు వెళ్లినవారు, వెళుతున్నవారూ ఉన్నారు. అలాంటి రోజుల్లో వచ్చిన ‘మిస్టర్ యోగి’ సీరియల్ మిలియన్ల మంది భారతీయుల మనస్సులను గెలుచుకుంది. ‘మిస్టర్ యోగి’ దూరదర్శన్ నిర్మించిన సీరియల్స్ అన్నింటిలోనూ ఓ మైలు రాయి కావడం విశేషం. 80ల కాలంలో దూరదర్శన్‌లో వచ్చే సీరియల్స్ అన్నీ భారతీయ మధ్య తరగతి మానసిక వ్యధకి సంబంధించినవై ఉండేవి. ఆ సమయంలో సమాజంలోని వాస్తవ సంస్కృతిని కళ్లకు కట్టింది మిస్టర్ యోగి సీరియల్. మిస్టర్ యోగి కథ రచయిత ‘మధు రై’ రాసినది. ఈ కథాంశాన్ని ఓ నవల నుంచి తీసుకున్నారు రచయిత. దర్శకుడు కేతన్ మెహతా ఈ సీరియల్‌ను తీసిన విధానం అనేక విధాలుగా ప్రేక్షకుడి నోట అద్భుతం అనిపించింది. ఈ సీరియల్‌ను ముఖ్యంగా నాటి ఆధునిక యువతతో పాటు పెద్దలు కూడా చూడటానికి ఇష్టపడ్డారు. ఆ రోజుల్లో దూరదర్శన్ ప్రసారం చేస్తున్న అనేక సీరియల్స్‌తో పోల్చితే యోగి సీరియల్ అత్యంత తక్కువ వ్యవధిలో ప్రేక్షకుల హృదయాలను గెలుచుకుంది. 80ల కాలంలో వచ్చిన సీరియల్స్‌తో పోల్చితే ఇది చాలా తక్కువ బడ్జెట్‌తో కూడినది. అంతేకాదు, ఇది వాస్తవ పద్ధతులకు చాలా దగ్గరగా ఉండేది..



**అబ్బాయికి అన్నీ ఉన్నాయి తాళి కట్టించుకోవడానికి ఒక ఆడపిల్ల మెడ తప్ప... అన్నట్టు ఉంటుంది ఈ సీరియల్. ఎన్.ఆర్.ఐలు ఇండియాకు వచ్చి ఇక్కడ వధువును వెతుక్కోవడానికి అమ్మాయిలను కలిసి వారి గురించి నిర్ణయం తీసుకోవడానికి ఎలా సతమతమవుతారో ‘మిస్టర్ యోగి’ సీరియల్ 1980లలో దూరదర్శన్ ద్వారా ఇంటింటికీ చూపించింది. నవ్వులు పూయించింది.**

**ఓమ్‌పురి గొంతుకతో...**

ప్రతి ఎపిసోడ్‌కు ముందు బాలీవుడ్ అగ్రనటుడు దివంగత ఓమ్‌పురి యోగి ఏం చేయబోతున్నాడో చెబుతూ ఉండటం ఈ సీరియల్‌లో మరో విశేషం. ఆ విధంగా మిస్టర్ యోగి ఎపిసోడ్స్ అన్నీ తర్వాత రాబోయే సంఘటననూ కృష్టంగా చూపిస్తుంది. ఏ సీరియల్స్‌లోనూ ప్రయత్నించని భిన్నమైన స్టైల్ ఇది. మొత్తం 13 ఎపిసోడ్లు. వీటిలోని ప్రతీ సన్నివేశం ప్రేక్షకుల మోహాల్లో నవ్వులు పూయించింది. తక్కువ బడ్జెట్‌తో తీసినప్పటికీ, భావోద్వేగాలను చాలా చక్కగా చూపుతుంది. అంతేకాదు, ఈ సీరియల్ ద్వారా చాలా మంది నటీనటులు పరిచయమయ్యారు.

**మోహన్ గోఖలే**

**80ల కాలంలో అత్యంత ప్రతిభావంతులైన కళాకారులలో మోహన్ గోఖలే ఒకరు. భారతీయ సినిమా, టెలివిజన్, నాటకం, ఆర్ట్ ఫిల్మ్స్‌లో పేరొందిన మోహన్ మిస్టర్ యోగి సీరియల్ ద్వారా దేశవ్యాప్త పేరు సంపాదించుకున్నారు. మరాఠీ టీవీ సీరియల్స్, సినిమాల్లోనూ నటించిన మోహన్ దూరదర్శన్‌లో ‘భారత్ ఏక్ ఖోజ్’ సీరియల్‌లోనూ నటించారు. మోహన్ కుటుంబ సభ్యుల్లో దాదాపు అందరూ సినిమా, థియేటర్ రంగాలలో ఉన్నవారే. తండ్రి సీనియర్ జర్నలిస్ట్. సోదరుడు విక్రమ్ గోఖలే మరాఠీ నాటకాల్లో పేరొందిన నటుడు. భార్య శుభాంగి మరాఠీ నాటకం, సినిమా, టెలివిజన్ నటి. కూతురు సఖి గోఖలే మరాఠీ టెలివిజన్, థియేటర్ ఆర్టిస్ట్. మోహన్ 45వ ఏట గుండెపోటుతో మరణించారు.**



**వరుడు మిస్టర్ యోగి**

బక్కపలచగా ఉండే వ్యక్తి బుల్లితెరపై కనిపించినప్పుడు ఇతడేం అలరిస్తాడు ప్రేక్షకులను అనుకున్నారు అంతా. 1988లో బుల్లితెర ద్వారా నట్టింట్లో అడుగుపెట్టిన యోగి నాలుగునెలల పాటు ప్రేక్షకులను అమితంగా అలరించాడు. ఎంబిఎ చేసి అమెరికాలో సెటిల్ అయిన యోగేష్ ఐశ్వర్యాలాల్ పటేల్ అనే మిస్టర్ యోగి 12 మంది అమ్మాయిలను కలిసే క్రమంలో ప్రతి వధువు దగ్గర తన గురించి చెప్పుకోవడం, అతి మర్యాదలు, అసందర్భాలు.. అనేక సందర్భాల్లో ప్రేక్షకులను నవ్విస్తాయి. వీరిలో యోగి ఎవరిని తనకు సరి జోడీగా ఎంచుకుంటాడా అని ఎదురు చూడటం ఆసక్తిగా మారింది ప్రేక్షకులకు.

**వధువు.. పల్లవి జోషి**

హీరోతో పాటు హీరోయిన్ పల్లవి జోషి కూడా ఈ సీరియల్ ప్రముఖ పాత్ర పోషించారు. పల్లవి జోషి ఇండియన్ నటిగా అప్పటికే దేశమంతా ఆమె పరిచయం. యోగి సీరియల్‌లో ఆమె నటనకు ప్రేక్షకుల నుండి ప్రశంసలను అందుకున్నారు.

– ఎన్.ఆర్

● సినిమా

**“ప్రతి నటుడు హిట్ సాధించాలనే సినిమా చేస్తాడు. నా కెరీర్‌నే ఓసారి పరిశీలించుకుంటే.. ‘సేతు’ విజయం అందుకోవడానికి ముందు దాదాపు పన్నెండేళ్లు ఫెయిల్యూర్స్ చూశాను. ఆ సమయంలో నేను చేసిన ప్రతి సినిమా బ్రేక్ సాధిస్తుందనే చేశాను. కానీ రాలేదు. అయితే నటుడిగా ప్రతిసారి ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యే సబ్జెక్టే ఎంచుకున్నాను. అందుకే ఇండియన్ సినిమాలో నాకంటూ ఓ గుర్తుంపు ఉందని భావిస్తున్నాను” అన్నారు విక్రమ్. రాజేష్ ఎం. సెల్వ దర్శకత్వంలో విక్రమ్, అక్షరా హాసన్, అభిహసన్ (నటుడు నాజర్ తనయుడు) ముఖ్య తారాగణంగా తెరకెక్కిన తమిళ చిత్రం ‘కదరమ్ కొండాన్’. ఈ చిత్రానికి నటుడు కమల్‌హాసన్ ఒక నిర్మాత. టి. అంజయ్య సమర్పణలో పారిజాత మూవీ క్రియేషన్స్ పతాకంపై టి. నరేష్‌కుమార్, టి. శ్రీధర్ ఈ సినిమాను ‘మిస్టర్ కేకే’ టైటిల్‌తో ఈ నెల 19న తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నారు. ఈ సందర్భంగా విక్రమ్, అక్షరా హాసన్ చెప్పిన విశేషాలు.**

# నాన్నా.. బయటకు వెళ్లు అన్నాడు!



● విక్రమ్

● ఇంటర్నేషనల్ స్టైల్లో తెరకెక్కిన చిత్రం ‘కేకే’. ఈ చిత్రంలో నేను చేసిన పాత్ర నా సినిమా జీవితంలోనే వన్నాఫ్ ది బెస్ట్ క్యారెక్టర్స్‌గా నిలుస్తుందని నమ్ముతున్నాను. అయితే నా పాత్రలో గ్రే షేడ్స్ ఉంటాయి. సినిమాలో నా క్యారెక్టర్ పాజిటివ్‌నా? నెగటివా? అనే విషయం ప్రేక్షకులకు ఆసక్తికరంగా ఉంటుంది.

● కొన్ని సినిమాలకు క్యారెక్టర్ పేరే సినిమా టైటిల్‌గా ఉంటుంది. అంటే సినిమాలో ఆ పాత్ర ఎంత బలమైనదో ఊహించుకోవచ్చు. ఈ సినిమా అలాంటిదే. అందుకే అలా టైటిల్ పెట్టాం. ఒక రోజులో జరిగే కథ కాబట్టి స్క్రీన్‌పై కథ స్పీడ్‌గా నడుస్తుంటుంది. ఈ సినిమాలో యాక్షన్ రియల్‌గా ఉంటుంది. ఫ్రాన్స్ నుంచి వచ్చిన గిల్ ఫైట్స్‌ను బాగా డిజైన్ చేశారు. దర్శకుడు రాజేష్‌కు మంచి టెక్నికల్ నాలెడ్జ్ ఉంది. సెట్‌లో తనకు ఏం కావాలన్న విషయంపై ఫుల్ క్లారిటీతో ఉంటాడు.

● ఇది ఇంటర్‌నేషనల్ స్టైలిష్ మూవీ అయినప్పటికీ మన ఆడియన్స్‌కు కనెక్ట్ అవుతుందనే అనుకుంటున్నాను. నేను చేసిన ‘శివపుత్రుడు’ సినిమా ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అయ్యింది. అయినా కేవలం నేటివిటి కారణంగానే మూవీ ఆడియన్స్‌కు కనెక్ట్ కావాల్సిన అవసరం లేదు. ఎందుకుంటే.. ‘గేమ్ ఆఫ్ థ్రోన్స్, టైటానిక్’ వంటి సినిమాలకు మన ప్రేక్షకుల ఆదరణ దక్కడం ఆ సినిమాల్లోని ఎమోషనల్ కంటెంటే. అలాగే ‘బాహుబలి’ కూడా. మంచి కథ, సరైన ఎమోషన్స్ ఉంటే ఆడియన్స్ సినిమాలను ఆదరిస్తారు. అలాగే ఒక నటుడిగా బాక్సాఫీస్ నంబర్స్ కూడా ముఖ్యంగా భావిస్తాను.

● ఇప్పుడు ‘బాహుబలి’ లాంటి ప్యాన్ ఇండియా సినిమాలు వస్తున్నాయి. అందుకే ఏ ఒక్క భాషకే నేను పరిమితం కావాలనుకోవడం లేదు. తెలుగు, తమిళం, మలయాళం ఇలా అన్ని భాషల్లో నాకు గుర్తింపు తెచ్చిన సినిమాలు ఉన్నాయని చెప్పుకోవడానికి సంతోషిస్తున్నాను. నంబర్ 1 యాక్టర్ కావాలనే ఆశ లేదు. మంచి నటుడిగా పేరు తెచ్చుకోవాలి.

● నిజానికి ఈ సినిమాలో కమల్‌హాసన్‌గారు నటించాల్సింది. ఆ సమయంలో ఆయన రాజకీయాల్లో బిజీగా ఉండటం వల్ల కమల్‌సార్ బ్యానర్‌లో నేను ఈ సినిమా చేశాను. వాస్తవానికి కమల్‌గారు ఎవరి గురించీ ఎక్కువగా మాట్లాడరు. కానీ ఈ సినిమా తమిళ ఆడియో వేడుకలో నా గురించి ఆయన చెప్పిన మాటలు నన్ను భావోద్వేగానికి గురి చేశాయి.

● నా కొడుకు ధృవ్ నటించిన ‘ఆదిత్యవర్మ’ (తెలుగు ‘అర్జున్‌రెడ్డి’ తమిళ రీమేక్) షూటింగ్ పూర్తయింది. ఈ సినిమా చాన్స్ వచ్చినప్పుడు ధృవ్ అమెరికాలో మెథడ్ యాక్టింగ్ నేర్చుకుంటున్నాడు. చాలా నేచురల్‌గా నటించాడనిపించింది. కొన్ని సీన్స్‌లో అయితే నా కంటే బాగా చేశాడనిపించింది. రొమాంటిక్ సీన్స్ చేసే సమయంలో, డబ్బింగ్ చెప్పే సమయంలో ‘నాన్నా.. నువ్వు బయటికి వెళ్లు’ అన్నాడు. నేను ఇక్కడ లేను.. ఓ అసిస్టెంట్ డైరెక్టర్ ఉన్నాడనుకుని వర్క్ చేయమన్నాను.

● మణిరత్నంగారి దర్శకత్వంలో తెరకెక్కనున్న ‘పొన్నియన్ సెల్వన్’ సినిమాలో ఓ కీలక పాత్ర చేయబోతున్నాను. అలాగే అజయ్ జ్ఞానముత్తు దర్శకత్వంలో తెరకెక్కనున్న సినిమాలో హీరోగా నటించబోతున్నాను. గౌతమ్ మీనన్‌గారి దర్శకత్వంలో నేను చేస్తున్న ‘ధృవనక్షత్రం’ ఫైనల్ షెడ్యూల్ జరగాల్సి ఉంది. ‘మహావీర్ కర్ణ’ చిత్రీకరణ ఈ ఏడాదిలోనే ప్రారంభం అవుతుంది.

# పని పనే.. డబ్బు డబ్బే



● అక్షరా హాసన్

● నేను నటించాలనుకునే హీరోల జాబితాలో విక్రమ్ సార్ పేరు ముందు వరుసలో ఉంటుంది. ఈ సినిమాలో ఆయనతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోవడం చాలా హ్యాపీ. ఆయన రియల్ హీరో. యాక్టింగ్ పరంగా నాకు సెట్‌లో సహాయం చేశారు. ఈ సినిమాలో గర్భవతిగా నటించాను. మా నాన్నగారి బ్యానర్ (రాజ్ కమల్ ఫిల్మ్ ఇంటర్‌నేషనల్)లో నటించడం హ్యాపీ. ఎన్నో స్ఫూర్తిదాయక చిత్రాలు ఈ నిర్మాణ సంస్థ నుంచి రావడం వచ్చాయి. మా నాన్నగారి బ్యానర్‌లో నటించినప్పటికీ పారితోషికం తీసుకున్నాను. ఎందుకంటే పని పనే. (నవ్వుతూ).

● ఇందులో గర్భవతిగా నటించాల్సి వచ్చింది కాబట్టి మా అమ్మదగ్గర కొన్ని యాక్టింగ్ సలహాలు తీసుకున్నాను.. హోమ్ వర్క్ చేశాను. ఈ పాత్రను చాలెంజింగ్‌గా తీసుకుని చేశాను. కొన్ని వర్క్‌షాప్స్ కూడా చేశాం. దర్శకుడు రాజేష్‌కి టెక్నికల్‌గా చాలా నాలెడ్జ్ ఉంది.

● హిందీ చిత్రం ‘షమితాబ్’ సినిమాలో అమితాబ్ బచ్చన్‌గారితో కలిసి నటించాను. కొన్ని సన్నివేశాల్లో ఈజీ, మరి కొన్ని సన్నివేశాల్లో కష్టం అనిపించింది. దర్శకుడు బాల్కీసార్, అమితాబ్‌సార్, ధనుష్... ఇలాంటి అనుభవజ్ఞులతో చేయడంతో నా పని సులభంగా తోచింది. కానీ వారి యాక్టింగ్ స్టైల్‌కు తగ్గట్లుగా నా నటన ఎలా ఉంటుందోనన్న విషయం కష్టంగా అనిపించింది. ఆ సమయంలో కాస్త ఆందోళన అనిపించింది. నా సినిమాలను ఎంచుకునే ఫ్రీడమ్ ఉంది నాకు. కాకపోతే నేను మా అమ్మనాన్నల సలహాలు తీసుకుంటాను.

● ప్రస్తుతానికి దర్శకత్వం ఆలోచన లేదు. హీరోయిన్‌గా నా నెక్ట్స్ ప్రాజెక్ట్స్ ఇంకా ఫైనలైజ్ కాలేదు. డిఫరెంట్ రోల్స్ చేస్తున్నాను. యాక్టింగ్ కాకుండా.. నేను బొమ్మలు వేస్తాను. కథలు రాస్తాను.

# జమీందారు ప్రేమ



● మౌర్యాని, కృష్ణసాయి

**కృ**ష్ణసాయి, మౌర్యాని జంటగా నటిస్తున్న చిత్రం ‘సుందరాంగుడు’. ఎమ్.ఎస్.కె. ప్రమిద శ్రీ ఫిలింస్ పతాకంపై బీసు చందర్ గౌడ్ నిర్మిస్తున్నారు. ఎమ్. వినయ్‌బాబు దర్శకత్వం వహిస్తున్నారు. హైదరాబాద్‌లో ఈ చిత్రం ఆఖరి షెడ్యూల్ జరుగుతోంది. ఈ సందర్భంగా వినయ్ బాబు మాట్లాడుతూ– ‘‘జమీందారుని ఏ అమ్మాయి అయినా ప్రేమిస్తుంది. జమీందారే సాధారణ యువకునిగా మారి బయట ప్రపంచంలోకి వస్తే అమ్మాయిలు అతన్ని చూసే ధోరణి ఏ విధంగా ఉంటుంది? సాధారణ యువకునిగా ఉన్న జమీందారును అసహ్యించుకున్న అమ్మాయిలు అతని దారిలోకి వచ్చారా? లేదా? అనేదే మా సినిమా కథ’’ అన్నారు. చందర్ మాట్లాడుతూ– ‘‘దర్శకుడు వినయ్‌బాబు నాకు ఎప్పటి నుంచో స్నేహితుడు. అతను చెప్పిన ‘సుందరాంగుడు’ కథ బాగా నచ్చి సినిమా నిర్మిస్తున్నా. హీరో, హీరోయిన్ల పాత్రలను బాగా డిజైన్ చేశారు’ అన్నారు. ‘‘నా క్యారెక్టర్‌ను అద్భుతంగా డిజైన్ చేశారు’’ అన్నారు హీరో కృష్ణసాయి. ‘‘నటనకు స్కోప్ ఉన్న పాత్ర చేస్తున్నందుకు ఆనందంగా ఉంది’’ అన్నారు హీరోయిన్ మౌర్యాని.

పరి పరిశోధన

# కార్బన్‌డైయాక్సైడ్‌ను ఆహారంగా మార్చేశారు!



**కా**ర్బన్‌డైయాక్సైడ్ పేరు చెబితేనే... విషవాయువు అన్న భావన మన మనసులో మెదలుతుంది. ఇది నిజం కూడా. అయితే ఈ విషం నుంచే శరీరానికి పుష్టినిచ్చే ప్రొటీన్లను ఉత్పత్తి చేసేందుకు సోలార్ ఫుడ్స్ అనే కంపెనీ ప్రయత్నాలు మొదలుపెట్టింది. గాల్లోంచి సేకరించే కార్బన్ డైయాక్సైడ్‌ను సోలిన్ అనే ప్రొటీన్‌గా మార్చేందుకు ఈ కంపెనీ ఓ వినూత్నమైన టెక్నాలజీని రూపొందించింది. ఆకు కూరలు, కాయగూరల వంటి మొక్కల ఆధారిత ప్రొటీన్ల కంటే సోలిన్ ప్రొటీన్ వందరెట్లు ఎక్కువ వాతావరణ అనుకూలమని ఈ పరిశోధనల్లో పాల్గొన్న శాస్త్రవేత్త, సోలార్ ఫుడ్స్ సీఈవో పసి వైనిక్కా తెలిపారు. సోలార్ ఫుడ్స్ అభివృద్ధి చేసిన ప్రక్రియలో మొట్టమొదటగా నీటిని హైడ్రోజన్, ఆక్సిజన్‌లుగా విడగొడతారు. ఇందులోని హైడ్రోజన్‌కు కార్బన్‌డైయాక్సైడ్, పొటాషియం, సోడియం, కొన్ని ఇతర పోషకాలను చేరుస్తారు. ఫలితంగా తయారైన పదార్థాన్ని సూక్ష్మజీవులకు ఆహారంగా ఇచ్చినప్పుడు 50 శాతం ప్రొటీన్‌తోపాటు 25 శాతం కార్బోహైడ్రేట్లు, పదిశాతం వరకూ కొవ్వులు ఉంటాయి. వ్యవసాయంతో ఏమాత్రం సంబంధం లేకుండా ఈ ప్రొటీన్ ఉత్పత్తి కావడం గమనార్హం. అన్నీ సవ్యంగా సాగితే ఇంకో రెండేళ్లలో సోలిన్ ప్రొటీన్ అందరికీ అందుబాటులోకి వస్తుందని అంచనా. ప్రొటీన్‌షేక్ లేదా పెరుగు లాంటి పానీయం రూపంలో దీన్ని అందుబాటులోకి తెస్తామని పసి వైనిక్కా తెలిపారు.

# నిర్లవణీకరణకు కొత్త మార్గం!




**స**ముద్రపు నీటిని పూర్తిస్థాయిలో మంచినీటిగా మార్చగలిగితే భూమ్మీద నీటి కొరతన్నది అస్సలు ఉండదు. అయితే వేర్వేరు కారణాల వల్ల పూర్తిస్థాయి నిర్లవణీకరణ అన్నది సాధ్యం కావడం లేదు. ఈ నేపథ్యంలో సౌదీ అరేబియాలోని కింగ్ అబ్దుల్లా యూనివర్శిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన వినూత్న పరికరం అందరి దృష్టిని ఆకర్శిస్తోంది. సోలార్ ప్యానెల్స్ ద్వారా ఉత్పత్తి అయ్యే వేడిని వాడుకుంటూ ఈ పరికరం సముద్రపు నీటిలోని లవణాలను తొలగించడం.. తద్వారా మంచినీటిని తయారు చేయడం విశేషం. సోలార్ ప్యానెల్స్ ద్వారా విద్యుత్తు ఎంత ఉత్పత్తి అవుతుందో అందుకు ఎన్నో రెట్లు ఎక్కువ వేడి కూడా పుడుతూంటుంది. ఈ వేడి కారణంగా కాలక్రమంలో సోలార్ ప్యానెల్స్ విద్యుదుత్పత్తి సామర్థ్యం తగ్గిపోతూంటుంది కూడా. సౌదీ అరేబియా శాస్త్రవేత్తలు సోలార్ ప్యానెల్స్ అడుగు భాగంలో పలు పొరలు ఏర్పాటు చేసి ఉపయోగించారు. గొట్టాలతో కూడిన ఈ పొరల గుండా ఉప్పునీరు ప్రయాణించినప్పుడు సోలార్ ప్యానెల్స్ తాలూకూ వేడి కారణంగా వేడిగా మారతాయి. ఇలా పుట్టిన ఆవిరి పలుచటి త్వచం ద్వారా ఇంకో పొరలోకి చేరుతుంది. అక్కడ ఘనీభవించి మంచినీరుగా మారుతుంది. ఈ ఏర్పాటు కారణంగా సోలార్ ప్యానెల్స్ చల్లగా ఉంటూ విద్యుదుత్పత్తిలో నష్టం జరగదని.. అదే సమయంలో ప్యానెల్స్‌ను శుభ్రం చేసుకునేందుకు లేదా పంటలు పండించుకునేందుకు అవసరమైన మంచినీరు అందుబాటులోకి వస్తుందని సౌదీ అరేబియా శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

# సాక్షి భవిత

స్పర్థయా వర్థతే విద్య

మీ సలహాలు, సందేహాలు పంపాల్సిన చిరునామా
సాక్షి ఎడ్యుకేషన్ డెస్క్, సాక్షి దినపత్రిక,
రోడ్ నంబరు-1, బంజారాహిల్స్,
హైదరాబాద్-34. ఈ-మెయిల్
sakshieducation@gmail.com

బుధవారం
17-7-2019


**2,370 పోస్టుల భర్తీకి నవోదయ విద్యాలయ సమితి ప్రకటన**

**టీచింగ్, నాన్ టీచింగ్ ఖాళీల్లో నియామకాలు**

**ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ ఆగస్టు 9, 2019**




# ఉద్యోగాలకు నవోదయం

**పేద విద్యార్థుల్లోని ప్రతిభను సానపెట్టే లక్ష్యంతో నవోదయ విద్యాలయాలకు శ్రీకారం చుట్టారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే దిశగా నవోదయ విద్యాలయాలు కృషిచేస్తున్నాయి. విద్యార్థులకు ఉజ్వల భవితను అందించే అలాంటి విద్యా సంస్థల్లో టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి ప్రకటన వెలువడింది. దేశవ్యాప్తంగా ఉన్న 630కు పైగా జవహర్ నవోదయ విద్యాలయాలు (జేఎన్‌వీలు), 8 ప్రాంతీయ కేంద్రాలు, ప్రధాన కేంద్రాల్లో పనిచేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు కోరుతున్నారు. రాత పరీక్ష, ఇంటర్వ్యూల్లో ప్రతిభ ద్వారా నవోదయ విద్యాలయాల్లో కొలువు సొంతం చేసుకోవచ్చు.**

### ముఖ్య తేదీలు

- **రాతపరీక్ష/కంప్యూటర్ బేస్డ్ టెస్ట్:** 2019, సెప్టెంబర్ 5 నుంచి 10 వరకు పరీక్షలు జరుగుతాయి.
- **తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు:** విశాఖపట్నం, హైదరాబాద్.
- **దరఖాస్తు తేదీలు:** 2019, జూలై 10 నుంచి ఆగస్టు 9 వరకు.
- **దరఖాస్తు విధానం:** https://navodaya.gov.in/ nvs/en/Home1, http://www.nvsrecruitment2019 వెబ్‌సైట్ల ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. తర్వాత అభ్యర్థులు అప్లికేషన్‌ను ప్రింటౌట్ తీసుకుని భద్రపరచుకోవాలి.

### పోస్టుల వివరాలు

అసిస్టెంట్ కమిషనర్, పీజీటీలు, టీజీటీలు, లైబ్రేరియన్స్, ఆర్ట్, మ్యూజిక్, పీఈటీ- పురుషులు, పీఈటీ-మహిళలు, లీగల్ అసిస్టెంట్, మహిళా స్టాఫ్ నర్సులు, కేటరింగ్ అసిస్టెంట్లు, లోయర్ డివిజన్ క్లర్కులు.

### అసిస్టెంట్ కమిషనర్-5

- **అర్హత:** హ్యుమానిటీస్/సైన్స్/కామర్స్‌లో మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు లెవల్ 12లో ప్రిన్సిపల్‌గా పనిచేసి ఉండాలి. లేదా ఏదైనా గవర్నమెంట్/సెమీ గవర్నమెంట్/స్వతంత్ర ప్రతిపత్తి ఉన్న సంస్థల్లో ఎడ్యుకేషనల్ ప్లానింగ్ అండ్ అడ్మినిస్ట్రేషన్‌లో లెవల్ 10లో అయిదేళ్ల పని అనుభవం. రెసిడెన్షియల్ స్కూల్ వ్యవస్థ, ఎడ్యుకేషన్‌లో రీసెర్చ్ చేసినవారికి ప్రాధాన్యత ఉంటుంది.
- **వయోపరిమితి:** 2019, ఆగస్టు 9 నాటికి 45 ఏళ్లు మించరాదు.
- **వేతన శ్రేణి:** లెవల్ 12 పే మ్యాట్రిక్స్ (రూ.78,800-రూ.2,09,200)
- **పరీక్ష ఫీజు:** రూ.1500.

### పీజీటీలు-430

» బయాలజీ-43, కెమిస్ట్రీ-45, కామర్స్-16, ఎకనామిక్స్-63, ఇంగ్లిష్-37, జాగ్రఫీ-38, హిందీ-35, హిస్టరీ-46, మ్యాథ్స్-48, ఫిజిక్స్-39, కంప్యూటర్ సైన్స్-20.

- **అర్హత:** సంబంధిత పోస్టు, సబ్జెక్టును బట్టి... రీజనల్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ నుంచి నిర్దేశిత సబ్జెక్టులో 50 శాతం మార్కులతో రెండేళ్ల ఇంటిగ్రేటెడ్ పోస్ట్‌గ్రాడ్యుయేట్ (లేదా) 50 శాతం మార్కులతో సంబంధిత సబ్జెక్టులో మాస్టర్స్ డిగ్రీ. హిందీ/ ఫిజిక్స్ (అప్లయిడ్ ఫిజిక్స్/ ఎలక్ట్రానిక్స్ ఫిజిక్స్/ న్యూక్లియర్ ఫిజిక్స్)/ కెమిస్ట్రీ(కెమిస్ట్రీ/ బయోకెమిస్ట్రీ), మ్యాథమెటిక్స్ (మ్యాథమెటిక్స్/ అప్లయిడ్ మ్యాథమెటిక్స్)/ ఎకనామిక్స్ (ఎకనామిక్స్/ అప్లయిడ్ ఎకనామిక్స్/ బిజినెస్ ఎకనామిక్స్)/ హిస్టరీ/ జాగ్రఫీ/ కామర్స్ (కామర్స్ విత్ అకౌంటింగ్/కాస్ట్ అకౌంటింగ్/ ఫైనాన్షియల్ అకౌంటింగ్)/ ఇంగ్లిష్/ బయాలజీ (బోటనీ/ జువాలజీ/లైఫ్‌సైన్సెస్/బయోసైన్సెస్/ జెనెటిక్స్/ మైక్రో బయాలజీ/బయోటెక్నాలజీ/మాలిక్యులర్ బయాలజీ/ప్లాంట్ ఫిజియాలజీ) పీజీ ఉత్తీర్ణతతో పాటు బీఈడీ ఉండాలి. గుర్తింపు పొందిన పాఠశాలలో టీజీటీగా పనిచేసిన అనుభవం; అలాగే హిందీ, ఇంగ్లిష్ మీడియంలో బోధించగల ప్రావీణ్యం తప్పనిసరి. రెసిడెన్షియల్ స్కూళ్లో పని చేసిన అనుభవంతోపాటు కంప్యూటర్ నాలెడ్జ్ ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది.
- పీజీటీ కంప్యూటర్ సైన్స్ పోస్టులకు 50 శాతం మార్కులతో బీఈ/బీటెక్ (కంప్యూటర్ సైన్స్/ఐటీ) లేదా ఏదైనా బ్రాంచ్‌లో బీఈ/బీటెక్‌తోపాటు ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థ నుంచి కంప్యూటర్ డిప్లొమా ఉత్తీర్ణత లేదా ఎంఎస్సీ (కంప్యూటర్ సైన్స్/ఎంసీఏ లేదా బీఎస్సీ(కంప్యూటర్ సైన్స్)/బీసీఏ ఉత్తీర్ణత. హిందీ లేదా ఇంగ్లిష్‌లో బోధించగల ప్రావీణ్యం ఉండాలి. బీఈడీ అభిలషణీయం. పదోన్నతులకు బీఈడీ తప్పనిసరి.
- **వయోపరిమితి:** 2019, ఆగస్టు 9 నాటికి 40 ఏళ్లు మించరాదు.
- **వేతన శ్రేణి:** లెవల్ 8 పే మ్యాట్రిక్స్‌లో రూ.47,600-రూ.1,51,100.
- **పరీక్ష ఫీజు:** రూ.1200.

### టీజీటీలు-1154

» ఇంగ్లిష్-279, హిందీ-320, మ్యాథ్స్-256, సైన్స్-139, సోషల్ స్టడీస్-160.

- **అర్హత:** రీజినల్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ నుంచి సంబంధిత సబ్జెక్టులో 50 శాతం మార్కులతో నాలుగేళ్ల ఇంటిగ్రేటెడ్ డిగ్రీ (లేదా) 50 శాతం మార్కులతో నాలుగేళ్ల బ్యాచిలర్స్ ఆనర్స్ డిగ్రీ (లేదా) 50 శాతం మార్కులతో సంబంధిత సబ్జెక్టు(ఇంగ్లిష్/మ్యాథ్స్(మ్యాథ్స్/ఫిజిక్స్/కెమిస్ట్రీ)/ సైన్స్ (బోటనీ/జువాలజీ/కెమిస్ట్రీ)/హిందీ/సోషల్ స్టడీస్(జాగ్రఫీ/ఎకనామిక్స్/పొలిటికల్ సైన్స్)లో బ్యాచిలర్స్ డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు బీఈడీ ఉండాలి. సెంట్రల్ టీచర్స్ ఎలిజిబిలిటీ టెస్ట్ (సీటెట్)లో ఉత్తీర్ణత తప్పనిసరి. ఇంగ్లిష్‌తో పాటు హిందీ లేదా స్థానిక భాషలో బోధించే సామర్థ్యం కలిగి ఉండాలి.
- **వయోపరిమితి:** 2019, ఆగస్టు 9 నాటికి 35 ఏళ్లు మించరాదు.
- **వేతన శ్రేణి:** లెవల్ 7 పే మ్యాట్రిక్స్‌లో రూ.44,900-రూ.1,42,400.
- **పరీక్ష ఫీజు:** రూ.1200

### ఇతర టీచింగ్ పోస్టులు: 564

» మ్యూజిక్-111, ఆర్ట్-130, పీఈటీ (పురుషులు)-148, పీఈటీ (మహిళలు)-105 లైబ్రేరియన్-70.

- **అర్హత:** మ్యూజిక్ టీచర్ పోస్టులకు అయిదేళ్ల గ్రాడ్యుయేషన్(మ్యూజిక్)/పోస్ట్‌గ్రాడ్యుయేషన్ (మ్యూజిక్) లేదా బ్యాచిలర్ డిగ్రీ (మ్యూజిక్)/ (లేదా) సంబంధింత కోర్సులు చేసిన అభ్యర్థులు అర్హులు.
- ఆర్ట్ టీచర్ పోస్టులకు ఫైన్‌ఆర్ట్స్(డ్రాయింగ్/పెయింటింగ్/స్కల్ప్చర్/గ్రాఫిక్ ఆర్ట్స్/క్రాఫ్ట్స్)లో అయిదేళ్ల డిప్లొమా ఉత్తీర్ణత (లేదా) పీజీ డిగ్రీ ఇన్ డ్రాయింగ్, పెయింటింగ్, ఫైన్ ఆర్ట్స్ ఉత్తీర్ణత లేదా తత్సమానం.
- పీఈటీ పోస్టులకు ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో బ్యాచిలర్ డిగ్రీ ఉత్తీర్ణత (లేదా) ఏదైనా డిగ్రీతోపాటు డీపీఈడీ ఉత్తీర్ణత.
- లైబ్రేరియన్ పోస్టులకు లైబ్రరీ సైన్స్‌లో డిగ్రీ ఉత్తీర్ణత (లేదా) గ్రాడ్యుయేషన్‌తోపాటు లైబ్రరీ సైన్స్‌లో ఏడాది డిప్లొమా ఉత్తీర్ణత. ఇంగ్లిష్/హిందీ/ సంబంధిత ప్రాంతీయ భాషలో పరిజ్ఞానం ఉండాలి.
- **వయోపరిమితి:** 2019 ఆగస్టు 9 నాటికి 35 ఏళ్లు మించరాదు.
- **వేతన శ్రేణి:** లెవల్ 7 పే మ్యాట్రిక్స్‌లో రూ.44,900 - రూ.1,42,400
- **పరీక్ష ఫీజు:** రూ.1200

### లీగల్ అసిస్టెంట్-1

గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి న్యాయశాస్త్రంలో డిగ్రీ ఉత్తీర్ణులైన వారు దరఖాస్తు చేసుకోవచ్చు. లీగల్ కేసులో మూడేళ్ల అనుభవం ఉండటం అభిలషణీయం.

- **వయోపరిమితి:** 18 నుంచి 32 ఏళ్ల మధ్య ఉండాలి.
- **వేతన శ్రేణి:** లెవల్ 6 శ్రేణిలో రూ.35,400 నుంచి 1,12,400గా ఉంది.



### మహిళా స్టాఫ్ నర్సులు-55

- **అర్హత:** ఇంటర్ లేదా తత్సమాన అర్హతతోపాటు నర్సింగ్‌లో మూడేళ్ల గ్రేడ్ ఏ డిప్లొమా/సర్టిఫికెట్ లేదా బీఎస్సీ(నర్సింగ్) ఉత్తీర్ణులై ఉండాలి. అలానే నర్సింగ్ కౌన్సిల్‌లో నమోదు, హాస్పిటల్ లేదా క్లినిక్‌లో రెండేళ్ల అనుభవం ఉండాలి.
- **వయోపరిమితి:** 35 ఏళ్లలోపు ఉండాలి.
- **వేతన శ్రేణి:** లెవల్ 7 శ్రేణిలో రూ.44,900 నుంచి 1,42,400గా ఉంది.

### కేటరింగ్ అసిస్టెంట్లు-26

- **అర్హత:** ఇంటర్ లేదా తత్సమాన అర్హతతో పాటు మూడేళ్ల కేటరింగ్ డిప్లొమా లేదా హోటల్ మేనేజ్‌మెంట్‌లో కేటరింగ్ ఒకేషనల్ సబ్జెక్టు ఉత్తీర్ణులై ఉండాలి. (లేదా) ఏడాది కేటరింగ్ డిప్లొమాతో పాటు ప్రముఖ హోటల్/సంస్థలో మూడేళ్ల అనుభవం ఉండాలి. లేదా డిఫెన్స్ సర్వీసులో పదేళ్ల అనుభవం, కేటరింగ్‌లో ట్రేడ్ ప్రొఫిషియెన్సీ సర్టిఫికెట్ ఉన్నవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.
- **వయో పరిమితి:** 35 ఏళ్లకు మించకూడదు.
- **వేతన శ్రేణి:** లెవల్ 4లో రూ.25,500 నుంచి రూ.81,100గా ఉంది.

### లోయర్ డివిజన్ క్లర్కులు-135

- **అర్హత:** కనీసం 50 శాతం మార్కులతో ఇంటర్/తత్సమాన అర్హతతోపాటు ఇంగ్లిష్‌లో నిమిషానికి 30 పదాల టైపింగ్ లేదా హిందీలో నిమిషానికి 25 పదాలు టైపింగ్ చేసే సామర్థ్యం ఉండాలి. లేదా సెక్రటేరియల్ ప్రాక్టీస్ అండ్ ఆఫీస్ మేనేజ్‌మెంట్ వొకేషనల్ సబ్జెక్టులతో ఇంటర్ లేదా తత్సమాన ఉత్తీర్ణులు దరఖాస్తు చేసుకోవచ్చు. కంప్యూటర్ ఆపరేషన్, డేటా ఎంట్రీలకు సంబంధించి ఇంటర్ స్థాయిలో సబ్జెక్టు లేదా తర్వాత ఆర్నెల్ల డిప్లొమా సర్టిఫికెట్ కలిగి ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది.
- **వయోపరిమితి:** 18నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి,
- **వేతన శ్రేణి:** లెవల్ 2లో రూ.19,900 నుంచి రూ.63,200గా ఉంది.
- **వయోపరిమితి సడలింపు:** రిజర్వేషన్ వర్గాల అభ్యర్థులకు గరిష్ఠ వయోపరిమితిలో సడలింపు ఉంటుంది. అన్ని పోస్టులకు సంబంధించి ఎస్సీ/ఎస్టీలకు అయిదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు; అసిస్టెంట్ కమిషనర్ మినహాయించి మిగిలిన అన్ని పోస్టులకు అన్ని కేటగిరీల మహిళలకు పదేళ్లు వయోపరిమితి సడలింపు లభిస్తుంది. అలాగే దివ్యాంగులకు జనరల్-పదేళ్లు, ఓబీసీ-13 ఏళ్లు; ఎస్సీ, ఎస్టీ-15 ఏళ్లు వయో సడలింపు ఉంటుంది.

### ఎంపిక విధానం

- అసిస్టెంట్ కమిషనర్, పీజీటీలకు రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక చేస్తారు.
- టీజీటీలు, మిస్‌లేనియస్ కేటగిరీ టీచర్ పోస్టులు, ఇతర అన్ని రకాల పోస్టులకు రాత పరీక్ష మాత్రమే ఉంటుంది.
- రాతపరీక్ష దేశవ్యాప్తంగా 42 నగరాల్లో జరుగుతుంది. అసిస్టెంట్ కమిషనర్ పోస్టులకు ఢిల్లీలో మాత్రమే పరీక్ష నిర్వహిస్తారు.

### అసిస్టెంట్ కమిషనర్ పరీక్ష

ఈ పరీక్ష మొత్తం 180 మార్కులకు జరుగుతుంది. ఇందులో రీజనింగ్ ఎబిలిటీ (మార్కులు-15),జనరల్ అవేర్‌నెస్ (మార్కులు-15), లాంగ్వేజ్ టెస్ట్(జనరల్ ఇంగ్లిష్, జనరల్‌హిందీ (మార్కులు-40), క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ (మార్కులు-20), ఎడ్యుకేషనల్ ప్లానింగ్ అండ్ అడ్మినిస్ట్రేషన్(మార్కులు-90)లు ఉంటాయి. పరీక్ష వ్యవధి మూడు గంటలు.

### పీజీటీ పరీక్షా విధానం

పీజీటీ పరీక్ష 150 మార్కులకు జరుగుతుంది. ఇందులో నాలుగు విభాగాలు ఉంటాయి. రీజనింగ్ ఎబిలిటీ(మార్కులు-15), జనరల్ అవేర్‌నెస్ (మార్కులు-15), టీచింగ్ ఆప్టిట్యూడ్ (మార్కులు-20), సబ్జెక్టు నాలెడ్జ్ (మార్కులు-100), లాంగ్వేజ్ కాంపిటెన్సీ టెస్ట్ (జనరల్ ఇంగ్లిష్-15, జనరల్ హిందీ-15)ల్లో పరీక్ష జరుగుతుంది. ఇందులో అన్ని సబ్జెక్టుల వారికి సబ్జెక్ట్ నాలెడ్జ్ సెక్షన్ మినహా మిగతా విభాగాలన్నీ ఉమ్మడిగా ఉంటాయి.

### టీజీటీ, మిస్‌లేనియస్ పరీక్ష

ఈ పరీక్ష 135 మార్కులకు జరుగుతుంది. ఇందులో నాలుగు విభాగాలు ఉంటాయి. రీజనింగ్ ఎబిలిటీ(మార్కులు-10), జనరల్ అవేర్‌నెస్(మార్కులు-10), టీచింగ్ ఆప్టిట్యూడ్(మార్కులు-15), సబ్జెక్టు నాలెడ్జ్(మార్కులు-100), లాంగ్వేజ్ కాంపిటెన్సీ టెస్ట్(జనరల్ ఇంగ్లిష్-15, జనరల్ హిందీ-15, స్థానిక భాష-15 మార్కులకు)ల్లో పరీక్ష నిర్వహిస్తారు. ఇందులో అన్ని సబ్జెక్టుల వారికి సబ్జెక్టు నాలెడ్జ్ సెక్షన్ మినహా మిగిలిన విభాగాలన్నీ ఉమ్మడిగా ఉంటాయి.

- లీగల్ అసిస్టెంట్, మహిళా స్టాఫ్ నర్సు, కేటరింగ్ అసిస్టెంట్ పరీక్ష విధానంలో.. రీజనింగ్ ఎబిలిటీ, జనరల్ అవేర్‌నెస్, లాంగ్వేజ్ కాంపిటెన్సీ టెస్ట్, సబ్జెక్ట్ నాలెడ్జ్ విభాగాల నుంచి ప్రశ్నలు అడుగుతారు.
- ఎల్‌డీసీ పరీక్ష విధానంలో రీజనింగ్ ఎబిలిటీ, జనరల్ అవేర్‌నెస్, లాంగ్వేజ్ కాంపిటెన్సీ టెస్ట్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, కంప్యూటర్ నాలెడ్జ్ విభాగాలు ఉంటాయి.

## సెయిల్‌లో మెడికల్, పారామెడికల్ పోస్టులు

**ఖాళీలు 361**

ప్రభుత్వ రంగ సంస్థ స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా (సెయిల్).. ఒడిశాలోని రూర్కెలా స్టీల్ ప్లాంట్‌లో మెడికల్, పారామెడికల్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది.

**పోస్టుల వివరాలు:**

- **మెడికల్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు:** 23(రేడియాలజిస్ట్, పాథాలజిస్ట్, బయోకెమిస్ట్రీ, మైక్రోబయాలజిస్ట్, ల్యాబ్‌మెడిసిన్, మెడికల్ ఆఫీసర్, జూనియర్ మేనేజర్).
- **పారామెడికల్ స్టాఫ్:** 338(నర్సింగ్ సిస్టర్, టెక్నీషియన్, డైటీషియన్, ఫొటోగ్రాఫర్, డ్రెస్సర్, ల్యాండ్రీ ఆపరేటర్, అటెండెంట్.
- **అర్హతలు:** ఎండీ/ఎంఎస్/డీఎన్‌బీ; ఎంబీబీఎస్; ఎంఎస్సీ, బీఎస్సీ, ఇంటర్.
- **వయసు:** ఆయా పోస్టులను బట్టి 18-37 ఏళ్ల మధ్య ఉండాలి. రిజర్వేషన్ వర్గాలకు వయోపరిమితిలో సడలింపు లభిస్తుంది.
- **ఎంపిక:** రాత పరీక్ష, ఇంటర్వ్యూలు.
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- ఎస్సీ/ఎస్టీ/పీడబ్ల్యూడీ వర్గాలకు దరఖాస్తు ఫీజు నుంచి మినహాయింపు ఉంది.
- జనరల్/ఓబీసీ/ఈడబ్ల్యూసీ వర్గాలకు చెందిన అభ్యర్థులు మెడికల్ ఎగ్జిక్యూటివ్ పోస్టులకు రూ.500; టెక్నీషియన్ పోస్టులకు రూ.250; డ్రెస్సర్-బర్న్, అటెండెంట్ డ్రెస్సర్, లాండ్రీ ఆపరేటర్ పోస్టులకు రూ.150 దరఖాస్తు ఫీజు చెల్లించాలి.
- **దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం:** 25/07/2019.
- **దరఖాస్తులకు చివరి తేది:** 20/08/2019.
- **పూర్తి వివరాలకు వెబ్‌సైట్:** www.sail.co.in

## ఎస్ఎస్‌బీలో కానిస్టేబుల్ పోస్టులు

**ఖాళీలు 150**

భారత ప్రభుత్వ హోం మంత్రిత్వ శాఖకు చెందిన న్యూఢిల్లీలోని సశస్త్ర సీమాబల్ (ఎస్ఎస్‌బీ) స్పోర్ట్స్ కోటాలో పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది.

**పోస్టుల వివరాలు:**

- **జనరల్ డ్యూటీ కానిస్టేబుల్ గ్రూప్ సీ-150.**
- **అర్హత:** మెట్రిక్యులేషన్ తత్సమాన ఉత్తీర్ణత;
- 2017, జనవరి 1 తర్వాత దేశం తరపున అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొనడం లేదా గత ఒలింపిక్ గేమ్స్, ప్రపంచ కప్, ఆసియన్ గేమ్స్‌లో పాల్గొని ఉండాలి.
- **వయసు:** 18-23 ఏళ్ల మధ్య ఉండాలి. రిజర్వేషన్ వర్గాలకు వయో సడలింపు ఉంటుంది.
- **ఎంపిక విధానం:** బయోమెట్రిక్ ఎగ్జామినేషన్, స్పోర్ట్స్ అచీవ్‌మెంట్స్, ఫీల్డ్ ట్రయల్, ఫిజికల్‌స్టాండర్డ్ టెస్ట్, మెడికల్ ఎగ్జామినేషన్‌ల ద్వారా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తు గడువు:** ఎంప్లాయ్‌మెంట్ న్యూస్ (జులై 13-19)లో ఈ ప్రకటన వెలువడిన తేదీ నుంచి 30 రోజుల్లోపు దరఖాస్తు చేసుకోవాలి.
- **పూర్తి వివరాలకు వెబ్‌సైట్:** https://ssb.nic.in



## ఎస్వీయూ, తిరుపతిలో పోస్టులు

**ఖాళీలు 293**

తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ(ఎస్వీయూ)... 2019-20 సంవత్సరానికి యూనివర్సిటీ కళాశాలు/విద్యా సంస్థల్లో తాత్కాలిక ప్రాతిపదికన అకడెమిక్ కన్సల్టెంట్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

**పోస్టుల వివరాలు:**

- **మొత్తం ఖాళీలు:** 293(ఆర్ట్స్-78, సైన్సెస్-49, ఇంజనీరింగ్-48, సెల్ఫ్‌సపోర్టింగ్ కోర్సులు-118).
- **అర్హతలు:** సంబంధిత సబ్జెక్టుల్లో మాస్టర్స్ డిగ్రీతోపాటు నెట్/స్లెట్/ఏపీసెట్/ఎంఫిల్/పీహెచ్‌డీ ఉత్తీర్ణత.
- **ఎంపిక:** ఉత్తీర్ణత ఆధారంగా.
- **దరఖాస్తులు:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తు ఫీజు:** ఓసీ/బీసీ అభ్యర్థులకు రూ.500, ఎస్సీ/ఎస్టీలకు రూ.300 ✦ దరఖాస్తుకు చివరితేదీ: 25.07.2019.
- **పూర్తి వివరాలకు వెబ్‌సైట్:** www.svudoa.in

## సుస్థిర కెరీర్‌కు ఫ్యూచర్ బ్యాంకర్స్..

**దేశంలో ప్రైవేటు రంగంలో పెద్ద బ్యాంకుగా పేరొందిన హెచ్‌డీఎఫ్‌సీ 'ఫ్యూచర్ బ్యాంకర్స్ ప్రోగ్రాం'కు శ్రీకారం చుట్టింది. తద్వారా రాబోయే రెండుమూడేళ్లలో 5000 మందిని నియమించుకునేందుకు సిద్ధమవుతోంది. అందుకోసం బెంగళూరులోని మణిపాల్ గ్లోబల్ అకాడమీ ఆఫ్ బీఎఫ్ఎస్ఐతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. డిజిటల్ బ్యాంకింగ్ కార్యకలాపాల దృష్ట్యా వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించేలా యువ గ్రాడ్యుయేట్లను తీర్చిదిద్దేందుకు ఫ్యూచర్ బ్యాంకర్స్ ప్రోగ్రాం దోహదపడుతుందని బ్యాంకు భావిస్తోంది. ఈ నేపథ్యంలో హెచ్‌డీఎఫ్‌సీ 'ఫ్యూచర్ బ్యాంకర్స్' ప్రోగ్రామ్‌కు దరఖాస్తు చేసుకునేందుకు అర్హతలు.. ఎంపిక తీరుతెన్నులు.. కెరీర్ అవకాశాల గురించి తెలుసుకుందాం..**




**రెండు, మూడేళ్లలో 5000 మందిని నియమించుకోనున్న హెచ్‌డీఎఫ్‌సీ**

**మణిపాల్‌తో కలిసి సేల్స్, రిలేషన్‌షిప్ బ్యాంకింగ్‌లో పీజీ డిప్లొమా కోర్సు**

**ఆన్‌లైన్ టెస్టు, ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక**

**కోర్సు ఫీజు రూ.3.3 లక్షలు.. రుణ సౌకర్యం**

### అర్హతలు

- కనీసం 55 శాతం మార్కులతో గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి ఏదైనా డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. ఫుల్‌టైమ్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన అభ్యర్థులు మాత్రమే అర్హులు.
- వయసు 2019, జూన్ 1 నాటికి 21-26 ఏళ్ల మధ్య ఉండాలి.

### ఎంపిక కఠినంగా..

- ప్రతిభావంతులను ఎంపికచేసే క్రమంలో హెచ్‌డీఎఫ్‌సీ కఠినమైన ఎంపిక ప్రక్రియను అనుసరించనుంది. ఆన్‌లైన్ అసెస్‌మెంట్ టెస్ట్, ఇంటర్వ్యూల ద్వారా అభ్యర్థుల ఎంపిక జరుగుతుంది. ఆన్‌లైన్ అసెస్‌మెంట్ టెస్టులో భాగంగా ఇంగ్లిష్ లాంగ్వేజ్, లాజికల్ అండ్ క్వాంటిటేటివ్ ఎబిలిటీ, పర్సనాలిటీ టెస్ట్, సేల్స్ ఆప్టిట్యూడ్ విభాగాల్లో అభ్యర్థి పరిజ్ఞానాన్ని పరీక్షిస్తారు.

### ఇంటర్వ్యూ

- ఆన్‌లైన్ పరీక్ష తర్వాత ఇంటర్వ్యూ ఉంటుంది. ఇందులో భారత పారిశ్రామిక రంగంతోపాటు, భారత ఆర్థిక వ్యవస్థపై అభ్యర్థి అవగాహనను పరిశీలిస్తారు. అలాగే బ్యాంకుల పనితీరుపై అభ్యర్థికి ఉన్న అవగాహన, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు గురించిన వివరాలు, జనరల్ అవేర్‌నెస్, వర్తమాన వ్యవహారాల మీద ఉన్న పట్టు తెలుసుకునే విధంగా ప్రశ్నలు అడుగుతారు. వీటికి తోడు చక్కని కమ్యూనికేషన్ స్కిల్స్, నేర్చుకోవాలనే తపన, పట్టుదల, సేల్స్ దృక్పథం, రిలేషన్‌షిప్ స్కిల్స్, గోల్ ఓరియెంటేషన్, నిజాయితీ ఉన్న అభ్యర్థులను ఎంపిక చేయడానికి సంస్థ ఆసక్తి చూపుతుంది.

ఇంటర్వ్యూకు వెళ్లేటప్పుడు ఫార్మల్ దుస్తులు ధరించడం, సమయపాలన పాటించడం, ఆత్మవిశ్వాసంతో వ్యవహరించడంతోపాటు, సంభాషణలు పారదర్శకంగా ఉండేలా చూసుకోవాలి. రెజ్యూమె, ఒరిజినల్ పాన్‌కార్డ్, ఒరిజినల్ డిగ్రీ సర్టిఫికెట్లు వెంట తీసుకెళ్లాలి.

### ఫీజు రూ.3.3 లక్షలు

- ఫ్యూచర్ బ్యాంకర్స్ ప్రోగ్రామ్‌కు ఎంపికైన అభ్యర్థులకు కోర్సు ఫీజు రూ.3.3 లక్షలు ఉంటుంది. దీనికి ట్యాక్స్ అదనం. పూర్తి సంవత్సర కాలానికి ఈ ఫీజును మణిపాల్ గ్లోబల్ అకాడమీ ఆఫ్ బీఎఫ్ఎస్ఐకు చెల్లించాలి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు నుంచి మార్కెట్ రేటు కంటే తక్కువ వడ్డీకి విద్యారుణాలు సైతం పొందొచ్చు.

### ఫుల్‌టైమ్ రెసిడెన్షియల్ కోర్సు

- ఫ్యూచర్ బ్యాంకర్స్ ప్రోగ్రామ్ పూర్తిగా ఫుల్‌టైమ్ రెసిడెన్షియల్ కోర్సు. ఇందులో చేరిన అభ్యర్థులు మొదటి ఆరు నెలలు మణిపాల్ గ్లోబల్ అకాడమీ ఆఫ్ బీఎఫ్ఎస్ఐలో తరగతులకు హాజరుకావాలి. తర్వాత చివరి ఆరు నెలలు బ్యాంక్‌లో ఇంటర్న్‌గా పనిచేయాల్సి ఉంటుంది. విజయవంతంగా కోర్సు పూర్తిచేసిన అభ్యర్థులకు 'పోస్ట్‌గ్రాడ్యుయేట్ డిప్లొమా సర్టిఫికెట్ ఇన్ సేల్స్, రిలేషన్‌షిప్ బ్యాంకింగ్' సర్టిఫికెట్ అందిస్తారు. వీరిని దేశవ్యాప్తంగా ఉన్న బ్యాంక్ శాఖల్లో పర్సనల్ బ్యాంకర్‌గా నియమిస్తారు.

### కోర్సులో ఏం నేర్పుతారు?

- ఫ్యూచర్ బ్యాంకర్స్ కోర్సులో భాగంగా మొదటి టర్మ్‌లో బ్యాంకింగ్ బేసిక్స్, బిజినెస్ కమ్యూనికేషన్, ఎకనామిక్స్ ఫర్ బ్యాంకర్స్, అకౌంటింగ్, స్టాటిస్టిక్స్ ఫర్ బ్యాంకర్స్, రిటైల్ బ్యాంకింగ్, కంప్లీయన్స్ అండ్ రెగ్యులేషన్స్, సేల్స్ అండ్ సర్వీస్ పాఠాలు బోధిస్తారు.
- రెండో టర్మ్‌లో డిజిటల్ బ్యాంకింగ్, బ్యాంకింగ్ ఆపరేషన్స్, సిస్టమ్స్/ఎంఐఎస్, ఫైనాన్షియల్ ప్లానింగ్, వెల్త్ మేనేజ్‌మెంట్, రోల్ స్పెసిఫిక్ లెర్నింగ్ ఉంటుంది.

### వేతనం

- కోర్సు పూర్తిచేసుకొని హెచ్‌డీఎఫ్‌సీలో చేరిన వారికి ప్రారంభ వార్షిక వేతనం రూ.4 లక్షలకు పైనే అందుతుంది. ఎంచుకున్న నగరం/పట్టణం ఆధారంగా వేతనం ఉంటుంది.

### దరఖాస్తు విధానం

- ఆన్‌లైన్ దరఖాస్తును https://hdfcbank.myamcat.com వెబ్‌సైట్ ద్వారా పూరించాలి.
- రూ.550 నాన్ రిఫండబుల్ ఫీజును అసెస్‌మెంట్ పరీక్ష కోసం బ్యాంకు అధికారిక అసెస్‌మెంట్ భాగస్వామి... అస్పైరింగ్ మైండ్స్ (www.aspiringminds.com/)కు చెల్లించాలి. తర్వాత అస్పైరింగ్ మైండ్స్ నుంచి ఫీజు చెల్లింపు నిర్ధారణ మెయిల్ వస్తుంది.
- అస్పైరింగ్ మైండ్స్ నుంచి లింక్ అందుకున్న ఏడు రోజుల లోపుగా ఆన్‌లైన్ అసెస్‌మెంట్ పరీక్షను పూర్తిచేయాలి.
- ఇంటర్వ్యూల కోసం బ్యాంకు నుంచి సమాచారం అందుతుంది.

### అందుకోసమే ఫ్యూచర్ బ్యాంకర్స్

"రాబోయే రోజుల్లో వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించిన బ్యాంకు మాత్రమే ముందంజలో నిలుస్తుంది. మెరుగైన సేవలు అందించడంలో, బ్యాంకుల కార్యకలాపాల్లో.. అత్యున్నత శిక్షణ పొందిన, ప్రతిభావంతులైన ప్రొఫెషనల్స్ కీలక పాత్ర పోషిస్తారు. అందుకే దేశంలో ప్రతిభావంతులైన యువ గ్రాడ్యుయేట్లను ప్రోత్సహించి వారిని బ్యాంకింగ్ రంగంలో తీసుకొచ్చేందుకు ఫ్యూచర్ బ్యాంకర్స్ ప్రోగ్రాంను ప్రవేశపెడుతున్నాం. దేశంలో అత్యుత్తమ పని ప్రదేశంలో తమ కెరీర్‌ను ప్రారంభించడానికి యువతకు ఇదొక చక్కటి అవకాశం.

– వినయ్ రజ్దాన్, హెచ్‌డీఎఫ్‌సీ, ప్రధాన మానవ వనరుల అధికారి.

సాక్షి స్పోర్ట్స్
బుధవారం
17-7-2019



## బౌండరీల లెక్క బదులు... మరో సూపర్ ఓవర్ ఆడించాల్సింది: సచిన్

సూపర్ ఓవర్ సైతం 'టై' అయిన నేపథ్యంలో.. ప్రపంచ కప్ ఫైనల్ ఫలితాన్ని తేల్చేందుకు బౌండరీల లెక్క బదులు మరో సూపర్ ఓవర్ ఆడించి ఉండాల్సిందని బ్యాటింగ్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ అన్నాడు. ఫుట్‌బాల్‌లో ఇలాంటి పరిస్థితుల్లో అదనపు సమయం ఆడించే తీరును అతడు ప్రస్తావించాడు. ప్రపంచ కప్ నాకౌట్‌లో ఐపీఎల్ తరహాలో ప్లే ఆఫ్స్ ఉండాలన్న టీమిండియా కెప్టెన్ కోహ్లి సూచనపైనా సచిన్ స్పందించాడు. పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచిన జట్లకు మరో అవకాశం ఇవ్వడంలో తప్పు లేదన్నాడు. న్యూజిలాండ్‌తో జరిగిన సెమీస్‌లో మహేంద్ర సింగ్ ధోనిని తానైతే ఐదో స్థానంలో దింపేవాడినని సచిన్ పేర్కొన్నాడు.

# 60 ఏళ్లకు మించరాదు!



- భారత క్రికెట్ జట్టు కోచ్ పదవికి వయోపరిమితి
- దరఖాస్తులు కోరిన బీసీసీఐ
- బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ కోచ్‌లకు కూడా
- విండీస్ సిరీస్‌తో ముగియనున్న ప్రస్తుత హెడ్ కోచ్ రవిశాస్త్రి పదవీకాలం

**ముంబై:** భారత క్రికెట్ జట్టు కొత్త శిక్షకుల వేటలో పడింది. టీమ్ హెడ్ కోచ్ సహా బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ కోచ్‌లను ఎంపిక చేసేందుకు బీసీసీఐ కొత్తగా దరఖాస్తులు కోరింది. వీటితో పాటు ఫిజియోథెరపిస్ట్, స్ట్రెంత్ అండ్ కండిషనింగ్ కోచ్, అడ్మినిస్ట్రేటర్ మేనేజర్‌ల ఎంపిక కోసం దరఖాస్తులు ఆహ్వానించిన బోర్డు ఈ నెల 30ని తుది గడువుగా నిర్ణయించింది. ప్రస్తుతం పని చేస్తున్న సహాయక సిబ్బంది పదవీకాలం వాస్తవానికి ప్రపంచ కప్‌తోనే ముగిసింది. అయితే వెంటనే వెస్టిండీస్ పర్యటన ప్రారంభం అవుతుండటంతో వారికి మరో 45 రోజుల పొడిగింపు లభించింది. బీసీసీఐ ఈ సారి హెడ్ కోచ్ పదవి విషయంలో వయోపరిమితిని విధించడం విశేషం. దరఖాస్తు చేసే వ్యక్తి 60 ఏళ్లకు మించరాదని నిబంధన విధించింది. దీంతోపాటు కొన్ని ప్రధాన అర్హతలను సూచించింది. ప్రధాన టెస్టు జట్టుకు కనీసం రెండేళ్లు ప్రధాన కోచ్‌గా పని చేసి ఉండాలని లేదా అసోసియేట్ జట్టు లేదా ఐపీఎల్ జట్టుకైనా కనీసం మూడేళ్లు పని చేసి ఉండాలని నిబంధన పెట్టింది. 30 టెస్టు మ్యాచ్‌లు లేదా 50 వన్డేలు ఆడిన అనుభవం ఉండాలి. లేదంటే బీసీసీఐ లెవల్–3 కోచింగ్ సర్టిఫికెట్ ఉండాలనేది నిబంధన. బ్యాటింగ్ కోచ్ సంజయ్ బంగర్, ఫీల్డింగ్ కోచ్ ఆర్.శ్రీధర్‌లు 2014లో ఇంగ్లండ్‌లో జరిగిన వన్డే సిరీస్ నుంచి జట్టుతో ఉన్నారు. అదే సమయంలో బౌలింగ్ కోచ్ భరత్ అరుణ్ జట్టుతో చేరినా... కుంబ్లే కోచ్‌గా ఉన్న సమయంలో అతను పదవి కోల్పోయాడు. అయితే రవిశాస్త్రి మళ్లీ కోచ్‌గా వచ్చాక అరుణ్‌ను తన బృందంలో చేర్చుకున్నాడు. జూలై 2015 నుంచి ఫిజియోథెరపిస్ట్ ప్యాట్రిక్ ఫార్హర్ట్, స్ట్రెంత్ అండ్ కండిషనింగ్ కోచ్ శంకర్ బసు టీమిండియాతో కలిసి పని చేస్తున్నారు. వీరిద్దరి శ్రమ వల్లే భారత జట్టు ఫిట్‌నెస్‌పరంగా అత్యున్నత ప్రమాణాలు అందుకోగలిగింది. వీరిద్దరి కాంట్రాక్ట్ సైతం ప్రపంచ కప్‌తోనే ముగియగా... మళ్లీ కొనసాగటానికి ఆసక్తి చూపించలేదు. దాంతో కొత్తవారి ఎంపిక ఖాయమైంది. ఇప్పటి వరకు అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్‌గా ఉన్న సునీల్ సుబ్రమణ్యన్ స్థానంలోనూ మరొకరి నియామకానికి బోర్డు దరఖాస్తులు కోరింది. కొత్తగా ఎంపికయ్యే సహాయక సిబ్బంది పదవీకాలం ఈ ఏడాది సెప్టెంబర్ 3 నుంచి నవంబర్ 24, 2021 వరకు ఉంటుంది. సెప్టెంబర్ 15 నుంచి స్వదేశంలో దక్షిణాఫ్రికాతో జరిగే సిరీస్‌తో వీరంతా తమ బాధ్యతలు చేపడతారు. అక్టోబర్ 22 వరకు బోర్డు బాధ్యతలు నిర్వర్తించనున్న క్రికెట్ పరిపాలకుల కమిటీ (సీఓఏ)నే ఈ మొత్తం నియామక ప్రక్రియను పర్యవేక్షిస్తుంది.

## శాస్త్రి కొనసాగుతాడా..!

కెప్టెన్ కోహ్లితో విభేదాల కారణంగా అనిల్ కుంబ్లే ప్రధాన కోచ్ పదవి నుంచి తప్పుకున్న తర్వాత 57 ఏళ్ల రవి శాస్త్రి జూలై 2017లో బాధ్యతలు చేపట్టాడు. అతని మార్గ నిర్దేశనంలో భారత జట్టు దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్‌లలో టెస్టు సిరీస్‌లు ఓడినా, ఆస్ట్రేలియా గడ్డపై తొలిసారి చారిత్రాత్మక సిరీస్ విజయం సాధించింది. వన్డేల్లో కొంత కాలంగా అద్భుతమైన రికార్డును కొనసాగించిన టీమిండియా ప్రతిష్టాత్మక ప్రపంచకప్‌కు వచ్చేసరికి మాత్రం సెమీఫైనల్‌కే పరిమితమైంది. కోచ్‌గా పనితీరుపై గొప్ప ప్రశంసలేవీ పొందకపోయినా... కోహ్లితో సాన్నిహిత్యంతో పాటు జట్టు వరుస విజయాల కారణంగా శాస్త్రి కోచింగ్‌లో పెద్దగా లోపాలేమీ కనిపించలేదు. బాధ్యతలు తీసుకున్న సమయంలో శాస్త్రి లక్ష్యం కూడా వరల్డ్ కప్ అయి ఉండవచ్చు. టోర్నీ గెలిచి ఉంటే పరిస్థితి భిన్నంగా ఉండేదేమో. అతనికి బీసీసీఐ ఏడాదికి రూ. 8.20 కోట్ల భారీ మొత్తాన్ని చెల్లించింది! తాజాగా బోర్డు చేసిన ప్రకటన ప్రకారం ప్రస్తుతం పని చేస్తున్న సహాయక సిబ్బంది ఎవరూ ప్రత్యేకంగా దరఖాస్తు చేసుకోనవసరం లేదు. తమంతట తాము తప్పుకుంటే తప్ప వారిని కూడా ఈ ప్రక్రియలో పరిశీలనలోకి తీసుకుంటారు. అయితే వీరంతా కొనసాగేందుకు ఇష్టపడతారా అనేదానిపై తమకు స్పష్టత లేదని బోర్డు ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు. ఇప్పుడే ప్రపంచ కప్ ముగియగా, వచ్చే ఏడాది నవంబరులో గానీ టి20 ప్రపంచ కప్ స్థాయి టోర్నీ లేదు. భారత్‌కు సవాల్‌కు నిలిచే సిరీస్‌లు కూడా ఇప్పట్లో లేవు. కాబట్టి శిక్షణపై శాస్త్రికి అనాసక్తి ఉండవచ్చని సమాచారం. మరోసారి అతను వ్యాఖ్యానంపై ఆసక్తి చూపిస్తే భారత్ కొత్త కోచ్‌ను చూడవచ్చు.

## మళ్లీ గెలిచిన గేల్

### పరువు నష్టం కేసు



**సిడ్నీ:** వెస్టిండీస్ క్రికెట్ స్టార్ క్రిస్ గేల్ న్యాయ పోరాటంలో మరోసారి గెలిచాడు. పరువు నష్టం కేసులో గేల్‌కు అనుకూలంగా వచ్చిన తీర్పును సవాల్ చేసిన ఫెయిర్ ఫ్యాక్స్ మీడియాకు కోర్టులో చుక్కెదురైంది. గేల్‌కు 3 లక్షల ఆస్ట్రేలియా డాలర్లు (సుమారు రూ. కోటీ 45 లక్షలు) పరిహారంగా చెల్లించాల్సిందేనని తాజాగా న్యూసౌత్‌వేల్స్ కోర్టు తీర్పు ఇచ్చింది. అయితే పరిహారాన్ని మరింత పెంచాలంటూ గేల్ చేసిన మరో అప్పీల్‌ను కోర్టు తిరస్కరించింది. 2015 వన్డే ప్రపంచ కప్ సందర్భంగా ఒక మహిళతో గేల్ అసభ్యంగా ప్రవర్తించాడని, ఆమె ముందు నగ్నంగా నిలబడ్డాడని గేల్‌పై 2016లో పత్రికలో వరుస కథనాలు వచ్చాయి. అయితే ఈ ఆరోపణలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ కొట్టిపారేసిన గేల్ కోర్టును ఆశ్రయించాడు. తనకు చెడ్డపేరు తెచ్చేందుకు ఉద్దేశపూర్వకంగా ఇలాంటి కథనాలు ప్రచురించారని, అలాంటి ఘటన ఏదీ జరగలేదని అతను వాదించాడు. ఫెయిర్ ఫ్యాక్స్ తన వార్తలకు సరైన ఆధారాలు చూపించలేకపోవడంతో కోర్టు గేల్‌కు అనుకూలంగా తీర్పునిస్తూ అతనికి పరిహారం చెల్లించాలని మీడియా సంస్థను ఆదేశించింది.

## యూపీ యోధాస్ కెప్టెన్‌గా నితీశ్ కుమార్




**న్యూఢిల్లీ:** ప్రొ కబడ్డీ లీగ్ సీజన్–7లో పాల్గొనే ఉత్తర ప్రదేశ్ (యూపీ) యోధాస్ జట్టుకు యువ డిఫెండర్ నితీశ్ కుమార్ సారథ్యం వహిస్తాడు. ఐదో సీజన్‌లో అరంగేట్రం చేసిన యూపీ యోధాస్ జట్టు రెండు సీజన్లలోనూ మూడో స్థానంతో సరిపెట్టుకుంది. ఈనెల 20న హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో ప్రొ కబడ్డీ లీగ్ మొదలవుతుంది. యూపీ యోధాస్ తమ తొలి మ్యాచ్‌ను ఈనెల 24న బెంగాల్ వారియర్స్‌తో ఆడుతుంది.

## గాయం బెడద భయం గొల్పుతోంది

### భారత టాప్ వెయిట్‌లిఫ్టర్ మీరాబాయి చాను



**న్యూఢిల్లీ:** వెన్ను గాయం నుంచి కోలుకుని సాధన కొనసాగిస్తున్నా... దాని ప్రభావం తిరగబెట్టే ప్రమాదంపై తాను ఆందోళన చెందుతున్నట్లు భారత అగ్రశ్రేణి వెయిట్‌లిఫ్టర్ మీరాబాయి చాను పేర్కొంది. గతేడాది గోల్డ్ కోస్ట్ కామన్వెల్త్ క్రీడల్లో స్వర్ణం నెగ్గిన అనంతరం వైద్యులు సైతం నిర్దిష్టమైన కారణం చెప్పలేనంతగా మీరాబాయి వెన్నునొప్పికి గురైంది. దీంతో ఆసియా క్రీడలు, ప్రపంచ చాంపియన్ షిప్‌నకు ఆమె దూరమైంది. దాదాపు 9 నెలల అనంతరం కోలుకున్న మీరా ఫిబ్రవరిలో థాయ్‌లాండ్‌లో జరిగిన ఎగాట్ కప్‌లో బరిలో దిగి 49 కేజీల విభాగంలో స్వర్ణం; ఏప్రిల్‌లో జరిగిన ఆసియా చాంపియన్‌షిప్‌లో లోయర్‌క్లీన్ అండ్ జర్క్ అంశంలో రజతం సాధించింది. తాజాగా ముగిసిన కామన్వెల్త్ చాంపియన్‌షిప్‌లోనూ బంగారు పతకం గెలుచుకుంది. అయితే, సెప్టెంబరులో జరుగనున్న ప్రపంచ చాంపియన్‌షిప్‌ను దృష్టిలో పెట్టుకుని గాయం తిరగబెట్టకుండా ఆమె సాధనలో జాగ్రత్తలు తీసుకుంటోంది. ప్రతిష్టాత్మక ఒలింపిక్స్‌కు ఈ చాంపియన్‌షిప్‌ను క్వాలిఫయింగ్ టోర్నీగా పరిగణిస్తారు. ఈ నేపథ్యంలోనే మీరాబాయి ఆందోళన వ్యక్తం చేస్తోంది.

## ప్రధానితో ప్రపంచకప్ విజేత



**లండన్:** సొంతగడ్డపై వన్డే ప్రపంచ కప్‌ను గెలుచుకున్న ఇంగ్లండ్ విజయ సంబరాలు కొనసాగుతూనే ఉన్నాయి. తొలిసారి తమ దేశానికి టైటిల్ గెలిచిన మోర్గాన్ సేన మంగళవారం దేశ ప్రధాని థెరెసా మేను మర్యాదపూర్వకంగా కలిశారు. 10 డౌనింగ్ స్ట్రీట్‌లోని ప్రధాని అధికారిక కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆటగాళ్లంతా పాల్గొన్నారు. 'ఇంగ్లండ్ ప్రజలు క్రికెట్‌పై మళ్లీ ప్రేమను పెంచుకునేలా మీరు చేశారు. ఫైనల్ మ్యాచ్‌ను అత్యుత్తమ క్రీడా ఘట్టాల్లో ఒకటిగా చెప్పగలను. ఇరు జట్ల అద్భుతమైన ఆటతో పాటు కొంత అదృష్టం కూడా కలగలిసి ఒక థ్రిల్లర్‌ను మనకు అందించాయి. ఇంత గొప్ప టోర్నీకి ఇది సరైన ముగింపు. మన దేశాన్ని క్రీడల్లో ప్రముఖంగా నిలిపిన అందరికీ అభినందనలు' అని ఈ సందర్భంగా ప్రధాని థెరెసా వ్యాఖ్యానించారు. కార్యాలయ గార్డెన్స్‌లో జరిగిన 'షాంపేన్ రిసెప్షన్'లో క్రికెటర్లు ప్రధానితో సరదాగా కబుర్లు చెబుతూ తమ గెలుపును ఆస్వాదించడం విశేషం.

## ఫైనల్లో పరాజితులు లేరు

- నిబంధనలపై లోతైన అవగాహన లేదు
- న్యూజిలాండ్ కెప్టెన్ విలియమ్సన్



**వెల్లింగ్టన్:** ప్రపంచ కప్ ఫైనల్లో ఫలితాన్ని తేల్చిన తీరుపై న్యూజిలాండ్ వైపు నుంచి స్పందనలు కొనసాగుతూనే ఉన్నాయి. జట్టు కెప్టెన్ విలియమ్సన్ సహా కోచ్, మాజీ ఆటగాళ్లు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. వివాదాస్పద ఆరు పరుగుల (2+4) ఓవర్ త్రోపై విలియమ్సన్ తమ దేశ మీడియాతో మాట్లాడుతూ... మ్యాచ్ ఆఖరి క్షణాల్లో అంపైర్లు చేసిన ఈ క్లిష్టమైన పొరపాటును తెలుసుకుని తామంతా ఆశ్చర్యపోయినట్లు పేర్కొన్నాడు. 'నిబంధనలపై సంపూర్తి అవగాహన లేని మేం ఆ సమయంలో అంపైర్ల నిర్ణయాన్ని అంగీకరించాం. వందలకొద్దీ ఉన్న ఇతర నిబంధనల్లానే ఇదీ ఒకటని భావించాం తప్ప భిన్నమైనదని అనుకోలేదు' అని అతడు తెలిపాడు. తీవ్ర ఉత్కంఠగా సాగిన తుది సమరంలో పరాజితులు ఎవరూ లేరని విలియమ్సన్ వివరించాడు. ఫలితాన్ని చూస్తే ఒక్క కిరీటం (ప్రపంచ కప్ ట్రోఫీ) దక్కడం తప్ప రెండు జట్ల మధ్య తేడా ఏదీ లేదని అతడు విశ్లేషించాడు. కోచ్ గ్యారీ స్టీడ్ స్పందిస్తూ... ప్రపంచ కప్ నిబంధనలను తప్పనిసరిగా సమీక్షించాలని కోరాడు. ఆటలో సమఉజ్జీలుగా నిలిచినప్పటికీ సాంకేతిక అంశాలతో ఓటమి పాలవడం బాధాకరంగా ఉందని అతడు అన్నాడు. ఎన్నో అంశాలు ఉండగా... ప్రపంచ కప్ ఫైనల్ లాంటి మ్యాచ్‌లో ఇలాంటి నిబంధనలు వర్తింప చేయాల్సి వస్తుందని వాటిని రూపొందించినవారు సైతం ఊహించి ఉండరని స్టీడ్ పేర్కొన్నాడు. 'ఆరు పరుగుల ఓవర్ త్రో' నిర్ణయంపై స్పందిస్తూ అంపైర్లూ మనుషులేనని వారూ పొరపాట్లు చేస్తారని, అయినా వారు మ్యాచ్ అధికారులు కాబట్టి వాటిని అంగీకరించాల్సిందేనని అన్నాడు. భారత్‌లో జరిగే 2023 ప్రపంచ కప్‌నకు తమ జట్టు మరింత దృఢంగా తయారవుతుందని, టైటిల్‌కు గట్టి పోటీదారుగా నిలుస్తుందని కివీస్ దిగ్గజ స్పిన్నర్ డానియెల్ వెటోరి ఆశాభావం వ్యక్తం చేశాడు. ఫైనల్ ఓటమిని అతడు తేలిగ్గా తీసుకున్నాడు. మరోవైపు ఆటగాళ్లు విడివిడిగా స్వదేశం చేరుకుంటుండటంతో న్యూజిలాండ్ జట్టుకు స్వదేశంలో స్వాగత కార్యక్రమాన్ని ప్రస్తుతానికి వాయిదా వేశారు. అయితే, వారి అద్వితీయ ప్రదర్శనకు తగిన రీతిలో స్వాగతం పలకాలని బోర్డు భావిస్తోంది. దీనికోసం దేశ ప్రధాని జెసిండా అర్డెమ్, క్రీడా మంత్రి గ్రాంట్ రాబర్ట్‌సన్‌తో సంప్రదింపులు జరుపుతోంది.

## సచిన్ ప్రపంచకప్ జట్టులో ఐదుగురు భారత ఆటగాళ్లు

### ధోనికి దక్కని స్థానం

**న్యూఢిల్లీ:** బ్యాటింగ్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ తన ప్రపంచ కప్ ఆల్ స్టార్స్ ఎలెవెన్ జట్టును ప్రకటించాడు. ఈ జాబితాలో ఐదుగురు టీమిండియా సభ్యులకు చోటు దక్కింది. అయితే, వికెట్ కీపర్‌గా భారత వెటరన్ మహేంద్ర సింగ్ ధోనికి బదులుగా ఇంగ్లండ్ ఆటగాడు జానీ బెయిర్‌స్టోను సచిన్ ఎంచుకున్నాడు. టీమిండియా సారథి విరాట్ కోహ్లి సహా మెగా టోర్నీ టాప్ స్కోరర్ రోహిత్ శర్మ, పేసర్ బుమ్రా, ఆల్‌రౌండర్లు హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజాలకు అతడు స్థానం కల్పించాడు. న్యూజిలాండ్ కెప్టెన్ విలియమ్సన్ ఈ జట్టుకు సారథిగా ఉన్నాడు.

**సచిన్ వరల్డ్ కప్ జట్టు సభ్యులు:** రోహిత్ శర్మ, బెయిర్‌స్టో (వికెట్ కీపర్), కేన్ విలియమ్సన్ (కెప్టెన్), కోహ్లి, షకీబ్ అల్ హసన్, బెన్ స్టోక్స్, హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, మిచెల్ స్టార్క్, జస్‌ప్రీత్ బుమ్రా, జోఫ్రా ఆర్చర్.

## ఆఖరి స్థానంతో సరి

### సిరియాతో భారత్ మ్యాచ్ 'డ్రా'

**అహ్మదాబాద్:** సొంతగడ్డపై జరుగుతున్న ఇంటర్ కాంటినెంటల్ కప్ అంతర్జాతీయ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో భారత జట్టు ఆఖరి స్థానంలో నిలిచింది. సిరియా జట్టుతో మంగళవారం జరిగిన చివరిదైన మూడో లీగ్ మ్యాచ్‌ను భారత్ 1–1తో 'డ్రా'గా ముగించింది. ఆట 18వ నిమిషంలో నరేందర్ గహ్లోత్ చేసిన గోల్‌తో భారత్ 1–0తో ఆధిక్యంలోకి వెళ్లింది. అయితే 78వ నిమిషంలో ఫిరాస్ గోల్‌తో సిరియా జట్టు స్కోరును 1–1తో సమం చేసింది. నాలుగు జట్లు పాల్గొంటున్న ఈ టోర్నీలో భారత్ తమ తొలి మ్యాచ్‌లో 2–4తో తజికిస్తాన్ చేతిలో... రెండో మ్యాచ్‌లో 2–5తో ఉత్తర కొరియా చేతిలో ఓడింది. ఓవరాల్‌గా ఒక పాయింట్‌తో నాలుగో స్థానంలో నిలిచింది. ఆరు పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచిన తజికిస్తాన్, ఉత్తర కొరియా జట్లు శనివారం జరిగే ఫైనల్లో తలపడతాయి.



భారత డబుల్స్ టెన్నిస్ స్టార్ రోహన్ బోపన్న, భారత మహిళా క్రికెటర్ స్మృతి మంధాన మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర క్రీడల మంత్రి కిరణ్ రిజిజు చేతుల మీదుగా అర్జున అవార్డులు స్వీకరించారు. గతేడాది సెప్టెంబరులో రాష్ట్రపతి భవన్‌లో జరిగిన జాతీయ క్రీడల అవార్డుల ప్రదానోత్సవ సమయంలో వీరిద్దరు వేర్వేరు టోర్నీలు ఆడేందుకు దేశం బయట ఉండటంతో ఆ కార్యక్రమంలో పాల్గొనలేకపోయారు.

## సిక్కి రెడ్డి జంటకు మిశ్రమ ఫలితాలు

- మహిళల డబుల్స్‌లో ఓటమి, మిక్స్‌డ్ డబుల్స్‌లో ప్రిక్వార్టర్స్‌కు
- సాత్విక్ సాయిరాజ్–చిరాగ్ శెట్టి జోడీ కూడా ముందుకు



ప్రణవ్, సిక్కి రెడ్డి

**జకార్తా:** ప్రతిష్టాత్మక ఇండోనేసియా ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్–1000 బ్యాడ్మింటన్ టోర్నమెంట్ డబుల్స్ విభాగంలో భారత జోడీలకు మిశ్రమ ఫలితాలు లభించాయి. మిక్స్‌డ్ డబుల్స్‌లో తెలంగాణ ప్లేయర్ నేలకుర్తి సిక్కి రెడ్డి–ప్రణవ్ చోప్రా (భారత్) జంట... పురుషుల డబుల్స్‌లో ఆంధ్రప్రదేశ్ ప్లేయర్ సాత్విక్ సాయిరాజ్–చిరాగ్ శెట్టి (భారత్) ద్వయం ప్రిక్వార్టర్ ఫైనల్‌కు చేరాయి. మహిళల డబుల్స్‌లో సిక్కి రెడ్డి–అశ్విని పొన్నప్ప (భారత్) జంట తొలి రౌండ్‌లోనే నిష్క్రమించింది. మంగళవారం మొదలైన ఈ టోర్నీలో సిక్కి రెడ్డి–అశ్విని పొన్నప్ప ద్వయం 20–22, 22–20, 20–22తో వివియన్ హూ–యాప్ చెంగ్ వెన్ (మలేసియా) జంట చేతిలో పోరాడి ఓడింది. 75 నిమిషాలపాటు జరిగిన ఈ హోరాహోరీ మ్యాచ్‌లో మూడో గేమ్‌లో సిక్కి ద్వయం 20–19తో విజయానికి పాయింట్ దూరంలో నిలిచింది. అయితే మలేసియా జోడీ మ్యాచ్ పాయింట్ కాపాడుకోవడంతోపాటు వరుసగా మూడు పాయింట్లు గెలిచి విజయాన్ని ఖాయం చేసుకుంది. మిక్స్‌డ్ డబుల్స్ మ్యాచ్‌లో సిక్కి రెడ్డి–ప్రణవ్ చోప్రా జోడీ 25–23, 16–21, 21–19తో రాబిన్ తబెలింగ్–సెలెనా పీక్ (నెదర్లాండ్స్) జంటపై కష్టపడి గెలిచింది. 63 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో భారత జంట తొలి గేమ్‌లో 16–20తో వెనుకబడింది. ఈ కీలకదశలో ఒత్తిడికి లోనుకాకుండా ఆడిన సిక్కి–ప్రణవ్ వరుసగా నాలుగు పాయింట్లు సాధించి స్కోరును 20–20తో సమం చేశారు. ఆ తర్వాత ఆధిక్యం దోబూచులాడినా చివరకు సిక్కి జోడీదే పైచేయిగా నిలిచింది. రెండో గేమ్‌లో తడబడిన భారత జంట నిర్ణాయక మూడో గేమ్‌లో 14–18తో వెనుకంజలో నిలిచింది. మరోసారి భారత ద్వయం సంయమనంతో ఆడి వరుసగా ఆరు పాయింట్లు గెలిచి 20–18తో ఆధిక్యంలోకి వచ్చింది. ఆ తర్వాత మరో పాయింట్ చేజార్చుకున్నా... వెంటనే మరో పాయింట్ గెలిచి గేమ్‌తో పాటు మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. పురుషుల డబుల్స్ మ్యాచ్‌లో సాత్విక్–చిరాగ్ శెట్టి జోడీ 21–19, 18–21, 21–19తో గో సె ఫె–నూర్ ఇజుద్దీన్ (మలేసియా) జంటను ఓడించింది.

నేడు జరిగే సింగిల్స్ మ్యాచ్‌ల్లో భారత స్టార్స్ పీవీ సింధు, శ్రీకాంత్, సాయిప్రణీత్, ప్రణయ్... పురుషుల డబుల్స్‌లో సుమీత్ రెడ్డి–మను అత్రి జోడీ... మిక్స్‌డ్ డబుల్స్‌లో సాత్విక్–అశ్విని జంట బరిలోకి దిగనున్నాయి. అయా ఒహోరి (జపాన్)తో సింధు; నిషిమోటో (జపాన్)తో శ్రీకాంత్; వోంగ్ వింగ్ కి విన్సెంట్ (హాంకాంగ్)తో సాయిప్రణీత్; షి యుకి (చైనా)తో ప్రణయ్ తలపడతారు. మిన్ చున్–హెంగ్ (చైనీస్ తైపీ)లతో సుమీత్–మను అత్రి; తొంతోవి అహ్మద్–విన్నీ కాండో (ఇండోనేసియా)లతో సాత్విక్–అశ్విని ఆడతారు.

**ఉదయం 8 గంటల నుంచి స్టార్ స్పోర్ట్స్-1లో ప్రత్యక్ష ప్రసారం**

# 'బాబేఝరి' అందాల దరి





ప్రకృతి అందాలకు నెలవు కుమురం భీం జిల్లా. ఇక్కడి మారుమూల అటవీ ప్రాంతాల్లో జలపాతాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. కెరమెరి మండలంలోని జోడేఘాట్ వెళ్లే దారిలో ఉన్న బాబేఝరి గ్రామ సమీపంలో జలపాతం అలరిస్తుంది. గ్రామ కుడి వైపు నుంచి చూస్తే రెండు గుట్టల మధ్య నుంచి ధారాళంగా ప్రవహిస్తున్న నీరు కనువిందు చేస్తోంది. ఇటీవల కురిసిన వర్షాలకు ఇక్కడ జలధార ప్రారంభమైంది. అలాగే దీనికి సమీపంలో ఉన్న వెంకటాపూర్‌లో ఒకేచోట గుమిగూడినట్లు ఉన్న నివాసాలు, వాటి చుట్టూరా పచ్చని పొలాలు ప్రకృతి ప్రేమికులను మైమరిపిస్తున్నాయి. బాబేఝరి జలపాతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు పర్యాటక శాఖ జిల్లా అధికారి రవికుమార్ ఇప్పటికే ప్రభుత్వానికి నివేదికలు పంపారు. ఇది సాకారమైతే జోడేఘాట్, బాబేఝరి ప్రాంతానికి మరింత ప్రాధాన్యత సంతరించుకోనుంది.

కెరమెరి (ఆసిఫాబాద్)



## భద్రకాళి మహాశాకంబరీదేవి

హన్మకొండ కల్చరల్ : శ్రీ భద్రకాళి దేవాలయంలో నిర్వహిస్తున్న శాకంబరీ నవరాత్రోత్సవాల్లో భాగంగా చివరిరోజు మంగళవారం ఉదయం అమ్మవారిని మహాశాకంబరీదేవిగా అలంకరించారు. ప్రధానార్చకులు భద్రకాళి శేషు ఆధ్వర్యంలో వేదపండితులు తెల్లవారుజాము నుంచి అమ్మవారికి అభిషేకం, నిత్యాహ్నికం జరిపి మితాక్రమం, చిత్రా నిత్యాక్రమాలలో పూజలు నిర్వహించారు. ఆ తర్వాత నాలుగు టన్నుల వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు, దుంపగడ్డలతో అలంకరించి ఉదయం 8 గంటల నుంచి భక్తులను దర్శనానికి అనుమతించారు.



అన్నారం బ్యారేజీ వద్ద జలకళ

# కాళేశ్వరానికి జలకళ

కాళేశ్వరం: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం బ్యారేజీలకు జలకళ సంతరించుకుంది. మంగళవారం మేడిగడ్డ వద్ద 7.4 టీఎంసీలు కాగా 9 మీటర్ల ఎత్తు, అన్నారం బ్యారేజీ వద్ద 6 టీఎంసీలు కాగా 8.5 మీటర్ల ఎత్తులో నీరు నిల్వ అయింది. కాగా కన్నెపల్లిలో ఐదు మోటార్లతో నీటిని ఎత్తిపోస్తున్నారు. ఈ మేరకు 1, 3, 4, 5, 6వ మోటార్లతో రోజుకు ఒక్క టీఎంసీ నీటిని అన్నారం బ్యారేజీలోకి గ్రావిటీ కాల్వ ద్వారా తరలిస్తున్నారు. అయితే, మంగళవారం సాయంత్రం వరకు 4, 5వ మోటార్లను నిలిపివేయగా మిగతా మోటార్లతో నీటి ఎత్తిపోత కొనసాగుతోంది. అన్నారం బ్యారేజీలోకి చేరిన నీరు బ్యాక్ వాటర్ రూపంలో 32 కిలోమీటర్ల దూరంలోని అన్నారం పంప్‌హౌస్‌కు చేరింది. కాగా, కాళేశ్వరం ప్రాజెక్టు చూసేందుకు పర్యాటకులు తరలివస్తున్నారు.

## డెడ్రా అడవుల్లో పులి సంచారం

- రెండు ఆవులపై దాడి
- పులి అడుగులను సేకరించిన అటవీ శాఖ

ఇచ్చోడ: ఆదిలాబాద్ జిల్లా బజార్‌హత్నూర్ మండలంలోని డెడ్రా అడవుల్లో పులి సంచరిస్తోంది. రెండు రోజుల క్రితం మహారాష్ట్రలోని తిప్పేశ్వర్ అటవీప్రాంతం నుంచి పులి ఇక్కడికి వచ్చింది. పశువుల కాపరికి అడవిలో పులి తారస పడటంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో అప్రమత్తమైన అటవీశాఖ అధికారులు మంగళవారం డెడ్రా అటవీ ప్రాంతంలో పులి అడుగులను గుర్తించారు. అంతేకాకుండా పులి రెండు ఆవులపై దాడి చేయడంతో అవి మృతి చెందాయి. తిప్పేశ్వర్ అటవీ ప్రాంతంలో పులుల సంతతి పెరగటంతో రెండేళ్ల వయస్సు గల మగ పులి దాదాపు 150 కి.మీ.దూరం నుంచి ఇక్కడికి వచ్చినట్లు అటవీశాఖ అధికారులు గుర్తించారు. ఇక్కడికి వచ్చిన పులి సురక్షితంగా కవ్వాల్ అభయార్యణంలోకి వెళ్లేలా తెలంగాణ, మహారాష్ట్ర పులుల సంరక్షణ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం. చుట్టుపక్కల గ్రామాల ప్రజలను అప్రమత్తం చేసి అవగాహన కల్పిస్తున్నారు. అడవికి ఎవరూ వెళ్లవద్దని హెచ్చరిస్తున్నారు. అటవీ ప్రాంతంలో గల పంట పొలాల్లో విద్యుత్ తీగలు అమర్చకుండా చూస్తున్నారు. డెడ్రా అడవుల్లో పులి సంచరిస్తున్న విషయం తెలియడంతో సమీప గ్రామాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

## యాదాద్రి ఆలయం మూసివేత

యాదగిరికొండ: సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని మంగళవారం సాయంత్రం అర్చకులు, అధికారులు మూసివేశారు. దీంతో ఉదయం జరిగే నిత్య కైంకర్యాలను త్వరగా పూర్తి చేశారు. అనంతరం అర్చకులు హుండీలు, గర్భాలయం ద్వారాలను సాయంత్రం 6:30 గంటలకు మూసి వేసి సీల్ చేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు నల్లందీగళ్ లక్ష్మీ నరసింహాచార్యులు, కారంపూడి నరసింహాచార్యులు, అధికారులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో హోంగార్డు ఆత్మహత్య

సంగారెడ్డి రూరల్: ఉరేసుకొని హోంగార్డు ఆత్మహత్య చేసుకున్న ఘటన మంగళవారం సంగారెడ్డి జిల్లా అంగడిపేటలో చోటుచేసుకుంది. రూరల్ ఎస్సై శ్రీకాంత్ కథనం ప్రకారం.. సంగారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్‌లో హోం గార్డుగా విధులు నిర్వహిస్తున్న మహేశ్ (32) కొంత కాలంగా ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడికి ఆరు నెలల క్రితమే వివాహం జరిగింది. మహేశ్ తండ్రి పెంటయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## అంధకారంలో 20 గ్రామాలు

### వాహనం విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టడంతో ఘటన

జిన్నారం (పటాన్‌చెరు): జిన్నారం–బొంతపల్లి గ్రామాల మధ్య ప్రధాన రహదారి పక్కనున్న విద్యుత్ స్తంభాన్ని మంగళవారం గుర్తు తెలియని ఓ భారీ వాహనం ఢీకొంది. దీంతో విద్యుత్ స్తంభం విరిగిపోవడంతో జిన్నారం, గుమ్మడిదల మండలాల్లోని సుమారు 20 గ్రామాల్లో అంధకారం అలుముకుంది. మధ్యాహ్నం ఈ సంఘటన జరిగినా మరమ్మతులు చేయడంలో విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం వహించడంతో గ్రామాలు అంధకారంలో ఉండాల్సి వచ్చిందని స్థానికులు తెలిపారు.

# 'లైన్' తప్పిన నియామకాలు!

"విద్యుత్ శాఖలో జూనియర్ లైన్‌మెన్ (జేఎల్‌ఎం) నియామకాల్లో భాగంగా జూన్ 21న ఓ గుర్తు తెలియని వ్యక్తి స్తంభం ఎక్కే పరీక్షకు వచ్చాడు. అతను జాదవ్ శ్రావణ్‌కుమార్. నా హాల్ టికెట్ నంబర్ 5911227 పోయినందున అఫిడవిట్ తీసుకుని వచ్చానన్నాడు. ఏదైనా తప్పు జరిగితే దానికి పూర్తిగా నేనే బాధ్యత వహిస్తానని పేర్కొన్నాడు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ తర్వాత స్తంభం ఎక్కే పరీక్షను వీడియో రికార్డింగ్ ఆధారంగా పూర్తి చేశాడు,

జూలై 3న మరో వ్యక్తి ఆఫీసుకు వచ్చి తన ఒరిజినల్ సర్టిఫికెట్స్ ఇవ్వాలని అడిగాడు. ఎందుకు వెనక్కి తీసుకుంటున్నావని అడిగితే సరైన సమాధానం ఇవ్వలేదు. తనకు జేఎల్‌ఎం పోస్టువద్దని అఫిడవిట్‌ను స్వచ్ఛందంగా ఇచ్చాడు. దీంతో అతని సర్టిఫికెట్లను తిరిగి ఇచ్చేశారు. అతని ప్రవర్తనను బట్టి అనుమానంతో జూన్ 21న స్తంభం ఎక్కిన వ్యక్తి ఇతనేనా? అని వీడియోతో పోల్చి చూడగా ఆ వ్యక్తి సరిపోలేదు. దీంతో జూలై 5న విద్యుత్ శాఖ పీవో ప్రతాప్ పోలీసులకు ఫిర్యాదు చేశారు."

## పరీక్ష ఒకరిదైతే.. స్తంభమెక్కింది మరొకరు..

- జూనియర్ లైన్‌మెన్ నియామకాల్లో అక్రమాలు
- పోటీ అభ్యర్థులు గుర్తించడంతో వెలుగులోకి..
- రానివెన్నో.. అధికారుల పాత్రపైనే అనుమానాలు
- తప్పని పరిస్థితుల్లో పోలీసులకు ఫిర్యాదు చేసిన అధికారులు

సాక్షి, ఆదిలాబాద్: ఇక్కడ దొంగే.. దొంగ అన్నట్లు ఉంది విద్యుత్ శాఖ అధికారుల వ్యవహారం. తమ పర్యవేక్షణలోనే ఒక గుర్తు తెలియని వ్యక్తి వచ్చి తనకు తాను అభ్యర్థినని పరిచయం చేసుకుని స్తంభం ఎక్కే పరీక్ష వీడియో ఫుటేజీ చిత్రీకరణలోనే ప్రక్రియ పూర్తి చేశాడు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఎస్‌ఈ కార్యాలయం ఆవరణలో జూన్ 21న పరీక్ష నిర్వహించగా, జూలై 3న మరో వ్యక్తి కార్యాలయానికి వచ్చి తన ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వాలని కోరినట్లు అధికారులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇక్కడే అధికారుల అక్రమం, అభ్యర్థి బాగోతం బయటపడుతుంది. అన్నీ సాఫీగా జరిగిపోయి ఇక పోస్టు సాధించడమే తరువాయి అనే సందర్భంలో అభ్యర్థి తనకు తానుగా ఒరిజినల్ సర్టిఫికెట్లు ఎందుకు వెనక్కి తీసుకుంటాడన్న ప్రశ్న తలెత్తుతుంది. ఇక్కడ జేఎల్‌ఎం పోస్టు కోసం పోటీపడ్డ నిరుద్యోగ అభ్యర్థులు వ్యవహారాన్ని పసిగట్టి రచ్చ చేయడంతోనే అధికారులు కక్కలేని.. మింగలేని పరిస్థితిలో పోలీసులకు ఫిర్యాదు చేశారు.

### పైగా బిల్డప్

ఇంత జరిగినా విద్యుత్ శాఖ అధికారులు మాత్రం పైకి బిల్డప్ ఇస్తున్నారు. జేఎల్‌ఎం నియామకాలు నియమ, నిబంధనల ప్రకారమే పారదర్శకంగా నిర్వహించామని చెబుతున్నారు. జూన్ 21న స్తంభం ఎక్కే పరీక్షలో 104 నంబర్ గల జాదవ్ శ్రావణ్ కుమార్ బదులు వరంగల్‌లో విద్యుత్ శాఖ కాంట్రాక్టర్ వద్ద పని చేసే ఓ కార్మికుడు స్తంభం ఎక్కినట్లు ఇతర నిరుద్యోగ అభ్యర్థులు గుర్తించి అప్పుడే అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అయినప్పటికీ వారు పట్టించుకోకపోవడం వెనుక, ఈ అక్రమ బాగోతం దాగి ఉందన్న ఆరోపణలు వినవస్తున్నాయి. ఇలా అసలు అభ్యర్థికి బదులు నకిలీ అభ్యర్థులు ఎంత మంది స్తంభం ఎక్కారనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.



### వేలాది పోస్టులు..

టీఎస్ ఎన్‌పీడీసీఎల్ క్షేత్ర స్థాయిలో వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు జూనియర్ లైన్‌మెన్ పోస్టుల భర్తీకి ఉపక్రమించింది. మొత్తం ఎన్‌పీడీసీఎల్ పరిధిలో 2,553 జేఎల్‌ఎం పోస్టుల నియామకాలకు పాత సర్కిళ్ల వారీగా నోటిఫికేషన్ ఇదివరకే జారీ చేసింది. ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం సర్కిళ్ల వారీగా ఈ నోటిఫికేషన్ ఇచ్చారు. రాత పరీక్ష ఇది వరకే నిర్వహించింది. అర్హత సాధించిన వారికి ఆయా సర్కిళ్ల వారీగా ఇంతకు ముందు మొదటి విడతలో స్తంభం ఎక్కే పరీక్ష నిర్వహించారు. ఈ నిర్వహణలో అక్రమాలు జరిగాయని అప్పట్లో ఆరోపణలు వ్యక్తం కావడంతో అప్పట్లో ఓ కమిటీ వేసినప్పటికీ అది నామమాత్రమే అయ్యింది. రెండో విడతలో స్తంభం ఎక్కే పరీక్షలను ఆయా సర్కిళ్ల వారీగా నిర్వహించారు. ఆదిలాబాద్‌లో జూన్ 20 నుంచి 22వ తేదీ వరకు 183 మందికి స్తంభం ఎక్కే పరీక్ష నిర్వహించారు. ఇప్పుడు ఇందులోనే అక్రమాలు బయటపడ్డాయి. అధికారులే తమ అక్రమాన్ని దాచే రీతిలో వ్యవహరిస్తున్నారు. పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదే వారి వ్యవహార శైలిని ప్రశ్నిస్తుంది. దీనిపై ఆదిలాబాద్ వన్‌టౌన్ సీఐ సురేశ్‌ను సాక్షి వివరణ కోరగా విద్యుత్‌శాఖ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఐపీసీ సెక్షన్ 419, 420 కింద నమోదు చేసి గుర్తు తెలియని వ్యక్తి వివరాలు రాబడుతున్నామని తెలిపారు.



వేదికపై నృత్యం చేస్తున్న మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు



సామూహిక వనభోజనాలు చేస్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలు

## ఇన్‌ఫార్మర్‌గా వ్యవహరించినందుకే..

### టీఆర్‌ఎస్ ఎంపీటీసీ హత్యపై మావోయిస్టుల వివరణ

సాక్షి, కొత్తగూడెం: టీఆర్‌ఎస్ ఎంపీటీసీ నల్లూరి శ్రీనివాసరావు పోలీసు ఇన్‌ఫార్మర్‌గా వ్యవహరించినందుకే హతమార్చామని సీపీఐ (మావోయిస్టు) తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్ స్పష్టం చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన పేరుతో ఒకప్రకటన విడుదలైంది. నల్లూరి శ్రీనివాసరావును ఎస్‌బీ పోలీసులు ఇన్‌ఫార్మర్‌గా మార్చుకుని, నిరంతరం అతని ద్వారా సమాచారం సేకరించేవారని, ప్రజావ్యతిరేక కార్యక్రమాలను చేపడుతున్నందునే అతడిని హతమార్చినట్లు పేర్కొన్నారు. ఇన్‌ఫార్మర్లుగా వ్యవహరిస్తే ప్రజల చేతిలో శిక్ష తప్పదని జగన్ హెచ్చరించారు. కాగా, ఆదివాసీల భూముల్లో, అడవులున్న దగ్గర మొక్కలు నాటడం కాదని, భూస్వాముల భూముల్లో, ప్రభుత్వ భూముల్లో హరిత హారాన్ని కొనసాగించాలని జగన్ సూచించారు. ఆదివాసీలు న్యాయమైన హక్కుల సాధన కోసం మిలిటెంట్ ఉద్యమం చేయాలని పిలుపునిచ్చారు. దున్నే వారికే భూమి, జల్–జంగల్–జమీన్‌పై ఆదివాసీ ప్రజలదే అధికారమని పేర్కొన్నారు. అడవులు అంతరించి పోవడానికి, పర్యావరణం దెబ్బతినడానికి ఆదివాసీలు కారణం కాదని మావోయిస్టు నేత పేర్కొన్నారు.

# కాళేశ్వరం.. తెలంగాణకు వరం

## మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి, కొప్పుల ఈశ్వర్

- కేంద్రం జాతీయ హోదా ఇవ్వాలని డిమాండ్
- అన్నారం బ్యారేజీ వద్ద జలజాతర, సామూహిక వన భోజనాలు

చెన్నూర్‌రూరల్/చెన్నూర్: కాళేశ్వరం ప్రాజెక్టుతో తెలంగాణ సస్యశ్యామలం అవుతోందని మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి, కొప్పుల ఈశ్వర్ అన్నారు. చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆధ్వర్యంలో అన్నారం బ్యారేజీ వద్ద మంగళవారం జల జాతర, సామూహిక వన భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రులు మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు వరంలాంటిదని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఉత్తర, మధ్య తెలంగాణకు 45 లక్షల ఎకరాలకు సాగు నీరందుతుందని, హైదరాబాద్‌కు 40 టీఎంసీల తాగునీరు, పారిశ్రామిక అవసరాలకు 30 శాతం, మిషన్ భగీరథకు 60 శాతం నీరు అందుతుందని చెప్పారు. అయితే.. కాళేశ్వరం, పాలమూరు ప్రాజెక్టులకు కేంద్రం జాతీయ హోదా ఇచ్చేందుకు వెనుకడుగు వేస్తోందని విమర్శించారు. తెలంగాణ ప్రాజెక్టుల గురించి పొరుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ప్రశంసిస్తుంటే.. ఇక్కడి ప్రతిపక్ష పార్టీలు మాత్రం రాద్ధాంతం చేయడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ పాలనలో గోదావరి జలాల మీద ఏనాడూ ఒప్పందం కుదుర్చుకోలేదని విమర్శించారు. ఎమ్మెల్యే బాల్క సుమన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ రాజనీతిజ్ఞుడిలా వ్యవహరించి ప్రాజెక్టులు నిర్మించి రైతాంగానికి నీరు అందిస్తున్నారని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి ఎగువ, దిగువ ప్రాంతాల ముఖ్యమంత్రులు హాజరయ్యారని పేర్కొన్నారు. చాలా రాష్ట్రాల్లో నదీ జలాలపై గొడవలు జరుగుతున్నాయని చెప్పారు. కావేరి జలాల విషయంలో కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల మధ్య వివాదం తలెత్తిందన్నారు. పక్క రాష్ట్రాలతో ఎలాంటి పంచాయితీ లేకుండా ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో చెన్నూర్ నియోజకవర్గంతోపాటు ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల్లో మూడు లక్షల ఎకరాలకు సాగు నీరందించేలా సీఎం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు దివాకర్‌రావు, కోరుకంటి చందర్, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, ఎమ్మెల్సీ సతీశ్‌కుమార్, నారదాసు లక్ష్మణ్‌రావు, మంచిర్యాల జెడ్పీ చైర్‌పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి, మంథని జెడ్పీ చైర్మన్ పుట్ట మధు, భూపాల్‌పల్లి జెడ్పీ చైర్మన్ జక్కు శ్రీవర్షిణి పాల్గొన్నారు.




మంగళవారం యువజన సమ్మేళనంలో మాట్లాడుతున్న తమ్మినేని

# సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

- యువతకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని పిలుపు
- బీజేపీ, టీఆర్‌ఎస్ దగా చేశాయని ధ్వజం

కరీంనగర్: కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని టీఆర్‌ఎస్ ప్రభుత్వాలు యువతను దగా చేశాయని, ప్రభుత్వాల వైఖరిపై యువజనులంతా సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పిలుపునిచ్చారు. మంగళవారం కరీంనగర్‌లోని ముకుందలాల్ మిశ్రాభవన్‌లో కరీంనగర్, సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి, మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల యువజన సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజల జీవనప్రమాణాల మెరుగుదల, హక్కుల సాధన కోసం యువజనోద్యమాలు నిర్మిస్తామని తెలిపారు. బీజేపీ, టీఆర్‌ఎస్ ప్రజల భావోద్వేగాలతో ఆటలాడుతున్నాయని, వాటిని అడ్డుగా పెట్టుకుని రెండోసారి అధికారంలోకి వచ్చాయని విమర్శించారు. ప్రస్తుతం దేశం ప్రమాదకర పరిస్థితుల్లో ఉందని, దాన్ని అధిగమించడానికి పోరాటాలే శరణ్యమని అన్నారు. గతంలో కోటి ఉద్యోగాలిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన బీజేపీ.. అవి ఇవ్వకపోగా ఉన్నవి ఊడగొట్టే ప్రయత్నంలో ఉందని ఎద్దేవా చేశారు. దేశంలో శాంతిభద్రతలు క్షీణించాయని, సంస్కృతి పేర చరిత్రను తిరగరాసే ఫాసిస్టు పాలన సాగుతోందని విమర్శించారు. జాతీయోన్మాదం, మతోన్మాదంతో బీజేపీ రెండోసారి అధికారంలోకి వచ్చిందన్నారు. అదే రీతిలో రాష్ట్రంలో చంద్రబాబు బూచి చూపి తిరిగి ఆంధ్రా తెలంగాణ సెంటిమెంట్‌తో టీఆర్‌ఎస్ మరోసారి పగ్గాలు చేపట్టిందని తెలిపారు. భావోద్వేగాలను ఉపయోగించుకోవడంలో రెండు పార్టీలు తీసిపోలేదన్నారు. వ్యవసాయ రంగాన్ని పట్టించుకోకపోగా కార్మిక వ్యతిరేక చట్టాలు రూపొందించే పనిలో ఉన్నారని చెప్పారు. పార్లమెంటులో ఎన్‌ఐఏ చట్టం ప్రవేశపెట్టడం ద్వారా ఏ పౌరుడినైనా నిర్బంధంలోకి తీసుకునే ప్రమాదం ఉందని తెలిపారు. రాష్ట్రంలో యాగాలు, యజ్ఞాలు, కూలగొట్టడం, కట్టడం వంటి పనులు మినహా అభివృద్ధి అవసరమైన పనులు లేవని విమర్శించారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లు సహా టీఆర్‌ఎస్ హామీ ఇచ్చిన ఏ ఒక్కటీ కార్యరూపం దాల్చలేదన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తామని తమ్మినేని స్పష్టం చేశారు.



సుబ్బయ్య మాస్టర్‌కు పాదాభివందనం చేస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

## గురువా.. వందనం

సూర్యాపేట: గురుపౌర్ణమి సందర్భంగా గురువులను పూజించాలన్న సనాతన ధర్మాన్ని పాటిస్తూ చిన్నతనంలో తనకు విద్యాబుద్ధులు నేర్పిన సుబ్బయ్య మాస్టర్‌కు విద్యాశాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి పాదాభివందనం చేశారు. విద్యతో జ్ఞానాన్ని అందించి తనను ఇంతటి వాడిని చేసినందుకుగాను గురు దక్షిణగా రూ.10 వేలిచ్చి శాలువాతో సత్కరించారు. మంగళవారం సూర్యాపేటలోని తన నివాసానికి మంత్రి జగదీశ్‌రెడ్డి నేరుగా రావడం.. భారతీయ సంస్కృతిని తు.చ. తప్పక పాటించడంతో సుబ్బయ్య ఆశ్చర్యానికి లోనయ్యారు.

# ముంపు లేకుండా ముందస్తు చర్యలు

## గోదావరి వరదపై పొరుగు రాష్ట్రాలతో సమన్వయం

- ప్రవాహం ఆధారంగా మేడిగడ్డ గేట్లు తెరిచేలా చర్యలు
- మేడిగడ్డ, అన్నారంలో ఫ్లడ్ కంట్రోల్ రూం
- కాళేశ్వరం నీటితో పెరిగిన గోదావరి ప్రవాహం

మంథని: గోదావరి నది తీర ప్రాంతాల్లో వరద ముంపు లేకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. రాత్రికి రాత్రి భారీ వర్షం పడితే పెద్దపల్లి జిల్లా మంథని డివిజన్‌లోని గోదావరి, మానేరుతీరాలు జలమయం అవుతాయి. పంట, ప్రాణనష్టం జరిగే అవకాశం ఉంటుంది. తెలంగాణ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ మొదలుకుని ఎల్లంపల్లి వరకు దాదాపు 105 కిలోమీటర్లు రివర్స్ పంపింగ్‌తో గోదావరి నది నిండుకుండలా మారుతోంది. కొద్దిరోజులుగా మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాలకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మేడిగడ్డ బ్యారేజీ వద్ద గోదావరి నదిలోకి ప్రాణహిత ప్రవాహం వచ్చి చేరుతోంది. ప్రస్తుతం 10 వేల క్యూసెక్కుల నీరు వచ్చిచేరుతుండటంతో ఇప్పటికే 85 గేట్లు మూసివేశారు. కన్నెపల్లి వద్ద మూడు మోటార్ల ద్వారా నీటిని ఎల్లంపల్లి ప్రాజెక్టు వైపు మళ్లిస్తున్నారు. కన్నెపల్లి నుంచి అన్నారం.., అన్నారం పంప్‌హౌస్ నుంచి సుందిళ్ల బ్యారేజీ మీదుగా గోలివాడ పంప్‌హౌస్ గుండా ప్రాణహిత నీరు గోదావరి నది ద్వారా ఎల్లంపల్లి ప్రాజెక్టులో కలుస్తుంది. ప్రస్తుతం గోదావరి ఎదురెక్కుతూ.. అన్నారం పంప్‌హౌస్ సమీపానికి చేరింది. అయితే మేడిగడ్డ నుంచి అన్నారం పంప్‌హౌస్ వరకు గోదావరి ఉధృతంగా ప్రవహిస్తుండటంతో సమీప ప్రాంతాల ప్రజలు కొంత ఆందోళన చెందుతున్నారు. ఇదే సమయంలో భారీవర్షాలు కురిస్తే.. తమ పంటలు.. గ్రామాల పరిస్థితి ఏమిటని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే ఎలాంటి ముంపు ముప్పు లేకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని ఇంజనీరింగ్ అధికారులు భరోసా ఇస్తున్నారు.



### పొరుగు రాష్ట్రాలతో సమన్వయం

కేరళ వరదల ఘటనను దృష్టిలో ఉంచుకుని గోదావరి తీర ప్రాంతాల్లో అలా జరగకుండా తీర రాష్ట్రాలైన మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్, ఒడిశా (కొంతభాగం)లతో సమన్వయం చేసుకుని గోదావరిలో వరద సమాచారాన్ని ముందస్తుగా తెలుసుకుంటున్నారు. హైదరాబాద్ జలసౌధ భవనం, నాగ్‌పూర్, ఛత్తీస్‌గఢ్‌తో పాటు మేడిగడ్డ, అన్నారం వద్ద ఏర్పాటు చేసిన ఫ్లడ్‌ఫ్లో కంట్రోల్‌రూం సమాచారాన్ని వినియోగించుకుంటున్నారు. నదిలో ప్రవాహం పెరిగితే బ్యారేజీ గేట్లు ఎత్తేలా యంత్రాంగాన్ని సిద్ధం చేశారు. ప్రాజెక్టులో 50 నుంచి 60 శాతం మాత్రమే నీటిని నిల్వ ఉంచుతూ.. వర్షాలను బట్టి దిగువకు నీటిని వదులుతామని ఇంజనీరింగ్ అధికారులు చెబుతున్నారు.

### ముంపునకు గురయ్యే ప్రాంతాలు

పెద్దపల్లి జిల్లా మంథని మండలం ఆరెంద, ఖాన్‌సాయిపేట, మంథని, విలోచవరం, సుందిళ్ల, గోదావరిఖని (కొంతభాగం), అంతర్గాం, బ్రహ్మణపల్లి గోదావరిలో ప్రవాహం పెరిగితే ముంపునకు గురయ్యే అవకాశాలున్నాయి. ఇదిలా ఉండగా.. 'నదిలో ప్రవాహం ఎక్కువగా ఉంది. సాధారణ ప్రజలు, పశువుల కాపరులు, మత్స్యకారులు నదిలోకి దిగకూడదు. నదీతీరం చుట్టూ కంచె ఏర్పాటుచేస్తాం. నీటి ఉధృతి ఆధారంగా ముందస్తు చర్యలు ఉంటాయి'అని కాళేశ్వరం ప్రాజెక్టు ఈఎన్‌సీ నల్లా వెంకటేశ్వర్లు 'సాక్షి'కి తెలిపారు.

# కూలిన బతుకులు

## ముంబైలో భవనం కూలి 11 మంది మృతి

- శిథిలాల కింద మరో 40 మంది!
- ఇరుకు వీధుల వల్ల ఘటనా స్థలికి చేరుకోలేకపోయిన యంత్రాలు
- మానవహారంగా ఏర్పడి శిథిలాలను తొలగించిన స్థానికులు


ముంబైలోని డోంగ్రీలో ఘటనాస్థలి వద్ద కొనసాగుతున్న సహాయక చర్యలు

**సాక్షి, ముంబై:** దేశ ఆర్థిక రాజధాని ముంబైలో మరో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. తరచుగా పాత భవనాలు కూలిపోయే ముంబైలో మంగళవారం మధ్యాహ్నం కూడా అదే ప్రమాదం జరిగి, పదకొండు మంది మరణించారు. మరో 40 మందికిపైగా శిథిలాల కింద చిక్కుకున్నారు. వారిలో ఎంత మంది ప్రాణాలతో ఉంటారన్న విషయాన్ని ఇప్పుడే చెప్పలేమని అధికారులు తెలిపారు. డోంగ్రీ ప్రాంతంలోని ఇరుకుగా ఉండే తండేల్ వీధిలోని కేసర్‌బాయి భవనం వందేళ్ల క్రితం నాటిది. నాలుగు అంతస్తుల ఈ భవనం మంగళవారం దాదాపు 11.30 గంటల సమయంలో కుప్పకూలింది. ఇందులో 10 నుంచి 15 కుటుంబాలు నివసించేవి. చనిపోయిన వారిలో ఆరుగురు పురుషులు, నలుగురు మహిళలు, ఓ చిన్నారి ఉన్నట్లు జాతీయ విపత్తు స్పందన దళం (ఎన్డీఆర్‌ఎఫ్) తెలిపింది. మరో ఎనిమిది మంది గాయపడ్డారని వెల్లడించింది. ఈ భవనం దాదాపు వందేళ్ల క్రితం నిర్మించినదనీ, అయితే దీనిని పునర్‌అభివృద్ధి చేసేందుకు నిర్ణయించినందు వల్ల అది పాడుబడిన భవనాల జాబితాలో లేదని ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ చెప్పారు. ముంబై మేయర్ విశ్వనాథ్ మహాదేశ్వర్ మాట్లాడుతూ ఈ ఘటనపై విచారణ జరపాల్సిందిగా తాను బీఎంసీ కమిషనర్‌ను ఆదేశించానన్నారు. భవనంలోని వారికి ఆశ్రయం కల్పించడం కోసం ఇమామ్‌వాడ బాలికల నగరపాలక ఉన్నత పాఠశాలలో బీఎంసీ అధికారులు శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శిథిలాలను తొలగించి, వాటి కింద ఇరుక్కున్న వారిని రక్షించే ప్రయత్నాలు మంగళవారం రాత్రి సమయానికి కూడా కొనసాగుతూనే ఉన్నాయి. ఇంకా 10 నుంచి 12 కుటుంబాలు శిథిలాల కింద చిక్కుకునే ఉన్నాయని తాము భావిస్తున్నట్లు ముంబాదేవి ఎమ్మెల్యే అమిన్ పటేల్ చెప్పారు. శిథిలాల కింద నుంచి బాధితులను రక్షించి, క్షతగాత్రులను వైద్యశాలలకు తరలిస్తున్నారు.

### ఇరుకు వీధులతో సహాయక చర్యలకు ఇబ్బంది

ఈ భవనం మహారాష్ట్ర గృహ, ప్రాంతీయ అభివృద్ధి సంస్థ (ఎంహెచ్‌ఏడీఏ)కు చెందినదని స్థానికులు చెబుతుండగా, ఎంహెచ్‌ఏడీఏ మరమ్మతుల విభాగం చీఫ్ వినోద్ ఘోసాల్కర్ ఆ భవనం తన సంస్థకు చెందినదికాదని అంటున్నారు. చట్టసభలో సభ్యుడైన భాయ్ జగ్తాప్ మాట్లాడుతూ భవనం పాడుబడినందున తక్షణమే జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆ భవనంలో నివాసం ఉంటున్నవారు కోరినా అధికారులు పట్టించుకోలేదన్నారు. ముంబైలో ఇప్పటివరకు 500 భవనాలను పాడుబడినవిగా గుర్తించినా, కేవలం 68 భవనాల నుంచి ప్రజలను ఖాళీ చేయించామని బీఎంసీ అధికారి ఒకరు చెప్పారు. అగ్నిమాపక దళం, ముంబై పోలీసులు, బీఎంసీ అధికారులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఇరుకైన వీధులు ఉండటంతో అంబులెన్స్‌లు, శిథిలాలను తొలగించే యంత్రాలు అక్కడకు చేరుకోలేకపోయాయి. స్థానికులే మానవహారంగా ఏర్పడి తమ ఒట్టి చేతులతో శిథిల వ్యర్థాలను పక్కకు తీసేస్తున్నారు. ఇరుకు సందులతో సహాయక కార్యక్రమాలు ముందే నెమ్మదిగా సాగుతుండగా, ఘటనా స్థలానికి మంత్రులు, ఎమ్మెల్యే, ఎంపీలు తదితరులు ఎక్కువ సంఖ్యలో చేరుకోవడంతో సహాయక చర్యలు మరింత ఆలస్యం అయ్యాయి. కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ నాయకుడు మిలింద్ దేవ్‌రా మాట్లాడుతూ 'ముంబైలో వర్షాకాలం వచ్చిందంటే చాలు, ప్రతి ఏడాదీ ఇలాంటి ఘటనలు జరుగుతూనే ఉన్నాయి. గోడలు కూలుతాయి, రోడ్లపై గుంతలు ఏర్పడి ప్రమాదాలు జరిగి మనుషులు చనిపోతున్నారు. మ్యాన్‌హోళ్లలోకి ప్రమాదవశాత్తూ పడి అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు. మళ్లీ మళ్లీ వస్తున్న ఈ సమస్యకు ముంబై ప్రజలు సమాధానం అడగాల్సిన సమయం ఇదే' అని అన్నారు. ఈ నెల మొదట్లోనే ముంబైలో కురిసిన భారీ వర్షాలకు గోడలు కూలి 20 మందికిపైగా చనిపోయారు. ఈ ఏడాది మార్చిలోనే ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినస్ రైల్వే స్టేషన్ బయట పాదచారుల వంతెన పాక్షికంగా కూలి ఐదుగురు చనిపోయారు. గతేడాది జూలైలోనూ అంధేరిలో గోఖలే వంతెన పాక్షికంగా కూలి ఇద్దరు మరణించారు. ముంబైలో వర్షాకాలంలో భవనాలు, వంతెనలు కూలడం మామూలైపోయింది.


గాయపడిన వారిని తరలిస్తున్న ఎన్డీఆర్‌ఎఫ్ బృందం


ఇరుకు వీధిలో కనిపిస్తున్న ఘటనాస్థలి (వృత్తంలో)


శిథిలాల నుంచి ఓ అమ్మాయిని బయటకు తెచ్చిన దృశ్యం

మంచి రోడ్లు కావాలంటే

# టోల్ ఫీజు కట్టాల్సిందే

**కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ**


లోక్‌సభలో మాట్లాడుతున్న మంత్రి గడ్కరీ

**న్యూఢిల్లీ:** నాణ్యమైన రోడ్లు కావాలనుకుంటే టోల్ ఫీజు చెల్లించక తప్పదని రోడ్డు రవాణా రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ మంగళవారం లోక్‌సభలో అన్నారు. రోడ్ల నిర్వహణకు అవసరమైన నిధులు ప్రభుత్వం వద్ద లేవన్నారు. గత అయిదేళ్లలో 40 వేల కిలోమీటర్ల రోడ్లను నిర్మించినట్లు తెలిపారు. టోల్ వద్ద వసూలు చేసే డబ్బు పల్లెల్లో, పర్వత ప్రాంతాల్లో రోడ్లు నిర్మించడానికి ఉపయోగపడతాయన్నారు. రోడ్ల విస్తరణకు భూసేకరణ దగ్గరే అసలైన సమస్య ఎదురవుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు దీన్ని అధిగమించడానికి కొత్త ప్రణాళికలు రచించాలన్నారు. పశ్చిమ బెంగాల్, బిహార్‌లో ఈ సమస్య ఎక్కువగా ఉందన్నారు. వేగంగా రోడ్లను నిర్మించడం ద్వారా మోదీ ప్రభుత్వం రూ. 3 లక్షల కోట్ల విలువైన ఎన్‌పీఏలను ఆదా చేసిందన్నారు. ఢిల్లీ నుంచి ముంబైకి 12 గంటల్లో చేరుకునేలా రహదారి నిర్మించనున్నామన్నారు. రహదారి పొడవునా పచ్చదనాన్ని పెంచుతామన్నారు. రాజస్తాన్, గుజరాత్, మహారాష్ట్రలోని పలు గిరిజన, వెనుకబడిన ప్రాంతాల మీదుగా ఈ దారిని నిర్మిస్తామన్నారు. భూసేకరణలో ఈ మార్గం ద్వారా రూ. 16 వేల కోట్లను ఆదా చేయనున్నట్లు తెలిపారు. పాఠశాలలు, రాష్ట్ర బస్సు సర్వీసులకు టోల్ ఫీజు మినహాయించే అంశాన్ని పరిశీలిస్తున్నామన్నారు. దేశానికి 25 లక్షల మంది డ్రైవర్ల అవసరం ఉందని, త్వరలో ప్రతి రాష్ట్రంలో ఓ డ్రైవింగ్ శిక్షణ కేంద్రాన్ని నిర్మిస్తామన్నారు. 2020 ఏప్రిల్ 1 నుంచి యూరో 6 ఉద్గార నిబంధనలు అమల్లోకి వస్తాయని, దీంతో కాలుష్యం తగ్గుతుందన్నారు.

# పాక్ మీదుగా రయ్‌రయ్

- అందుబాటులోకి పాక్ గగనతలం
- అన్ని పౌర విమానాలను అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ
- అన్ని రకాల ఆంక్షలు ఎత్తేసిన భారత్



**న్యూఢిల్లీ:** ఎట్టకేలకు పాకిస్తాన్ గగనతలాన్ని అందుబాటులోకి తెచ్చింది. భారత్, పాకిస్తాన్‌ల మధ్య విమానయాన సేవలను మంగళవారం పునరుద్ధరించింది. బాలాకోట్ దాడుల అనంతరం దాదాపు నాలుగున్నర నెలల తర్వాత అన్ని పౌర విమానాలను తమ భూభాగంలోకి అనుమతించింది. ఈ మేరకు పాకిస్తాన్ విమానయాన సంస్థ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఇరు దేశాల మధ్య విమానయాన సేవలను పునరుద్ధరించనున్నట్లు భారత్ పేర్కొంది. ఇరు దేశాల గగనతలాలపై విమానాలు తిరిగేందుకు ఎలాంటి ఆంక్షల్లేవని భారత పౌర విమానయాన శాఖ వెల్లడించింది. ఈ నిర్ణయం వల్ల ప్రయాణికులకు చాలా మేలు కలుగుతుందని పేర్కొంది. పాకిస్తాన్ గగనతలాన్ని మూసేయడంతో విమానాలను దారి మళ్లించడం ద్వారా రూ.491 కోట్ల నష్టాలను చవిచూసిన ఎయిరిండియా విమాన సంస్థకు కూడా ఎంతో ఉపశమనం కలుగుతుంది. ఫిబ్రవరి 14న పుల్వామా ఉగ్రదాడి ఘటన తర్వాత బాలాకోట్‌లోని జైషే మహ్మద్ ఉగ్రస్థావరంపై భారత వాయుసేన ఫిబ్రవరి 26న దాడి చేసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత పాకిస్తాన్‌కు ఉన్న 11 గగనతలాల్లో కేవలం రెండింటినే అందుబాటులో ఉంచింది. అయితే తన గగనతలంపై విధించిన తాత్కాలిక ఆంక్షలను భారత్ ఎత్తేసింది. దీనివల్ల వాణిజ్య విమానయాన సంస్థలకు పెద్దగా లాభం చేకూరలేదు. పాకిస్తాన్ గగనతలాన్ని మూసేయడంతో జూలై 2 వరకు స్పైస్‌జెట్ రూ.30.73 కోట్లు, ఇండిగో 25.1 కోట్లు, గోఎయిర్ రూ.2.1 కోట్లు నష్టపోయినట్లు జూలై 3న రాజ్యసభలో పౌర విమానయాన శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీ తెలిపారు.

### దుబాయ్‌కు 40 కేజీల లగేజీ తీసుకెళ్లొచ్చు!

**దుబాయ్:** ఎయిరిండియా సంస్థకు చెందిన విమానాల్లో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు వెళ్లే ప్రయాణికులు ఇప్పుడు 40 కేజీల లగేజీని తమ వెంట తీసుకెళ్లొచ్చు. బ్యాగేజీ పరిమితిని ఎయిరిండియా మరో 10 కేజీలు పెంచడంతో 40 కేజీల వరకు తీసుకెళ్లే వెసులుబాటు కలిగింది. టికెట్లు బుక్ చేసుకున్న వారికి కూడా లగేజీ పరిమితి పెంపు వర్తిస్తుందని ఎయిరిండియా చైర్మన్, సీఎండీ అశ్విని లొహానీ వెల్లడించారు. సాధారణంగా ప్రయాణికుడి వెంట ఉంచుకుని తీసుకెళ్లే 7 కేజీల లగేజీకి అదనంగా 40 కేజీలు విమానంలో తీసుకెళ్లే అవకాశం కలగనుంది. ఇండోర్‌-దుబాయ్, కోల్‌కతా-దుబాయ్ విమాన సేవల ప్రారంభం సందర్భంగా దుబాయ్‌లోని ఇండియా క్లబ్‌లో నీలగిరి ట్రేడింగ్ కంపెనీ సీఈవో చంద్రశేఖర్ భాటియా అధ్యక్షతన కార్యక్రమం జరిగింది.

### కర్ణాటక రెబెల్ ఎమ్మెల్యే అరెస్టు, విడుదల



**దొడ్డబళ్లాపురం:** కర్ణాటక రాజకీయ సంక్షోభంతో సంబంధమున్న మరో ఘటన ఇది. కాంగ్రెస్‌కు చెందిన రెబెల్ ఎమ్మెల్యేల్లో ఒకరైన రోషన్ బేగ్‌ను సోమవారం అర్ధరాత్రి బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయంలో పోలీసులు అరెస్టు చేశారు. వేలాది కోట్ల కుంభకోణంలో ఐఎంఏ గ్రూప్ అధినేత, ప్రధాన నిందితుడు మహమ్మద్ మన్సూర్ ఖాన్ 24 గంటల్లో బెంగళూరుకు వస్తానని, అందరి బండారాలు బయటపెడతానని వీడియో విడుదల చేసిన నేపథ్యంలో ఈ సంఘటన జరిగింది. రోషన్ బేగ్‌ను రాత్రి 11 గంటల నుంచి 1 గంట వరకూ వీఐపీ లాంజ్‌లోనే విచారణ చేసి తమతో తీసుకెళ్లారు. విచారణకు ఎప్పుడు పిలిచినా హాజరు కావాలనే షరతుపై మంగళవారం విడుదల చేశారు.

### ప్రాంతీయ భాషల్లో మళ్లీ 'పోస్ట్‌మెన్' పరీక్ష

**న్యూఢిల్లీ:** తమిళ పార్టీల ఆందోళనకు కేంద్రం దిగి వచ్చింది. ఈ నెల 14న నిర్వహించిన పోస్ట్‌మెన్ పరీక్షను రద్దు చేయాలని నిర్ణయించింది, ప్రాంతీయ భాషల్లో మళ్లీ పరీక్ష నిర్వహిస్తామని కేంద్రప్రభుత్వం మంగళవారం రాజ్యసభలో ప్రకటించింది. హిందీ, ఇంగ్లిష్‌లో మాత్రమే పోస్టల్ శాఖ నిర్వహించిన పరీక్షను రద్దు చేయాలని రాజ్యసభలో ఏఐడీఎంకే నాయకత్వంలో చేపట్టిన నిరసనలో డీఎంకే, సీపీఐ, సీపీఎం పాల్గొన్నాయి. సభ్యుల ఆందోళనతో లంచ్ విరామానికి ముందు సభ మూడుసార్లు వాయిదా పడింది. మధ్యాహ్నం రెండు గంటలకు సభ ప్రారంభమైనా సభ్యులు ఆందోళన కొనసాగించడంతో మరోసారి అర్ధగంట వాయిదాపడింది. పోస్టుమెన్, సహాయకుల కోసం పోస్టల్ శాఖ గత ఆదివారం నిర్వహించిన పరీక్షను రద్దు చేయాలని న్యాయ, సమాచార, ఐటీ శాఖ మంత్రి రవిశంకర్ వెల్లడించారు. తమిళంలోనే కాకుండా దేశవ్యాప్తంగా అన్ని ప్రాంతీయ భాషల్లో ఈ పరీక్ష నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. త్రిభాషా సూత్రానికి అనుగుణంగా అన్ని ప్రభుత్వశాఖల పరీక్షలు, ఇంటర్వ్యూలను నిర్వహించాలని సభలో కాంగ్రెస్ పక్ష ఉపనాయకుడు ఆనంద్‌శర్మ డిమాండ్ చేశారు.

# కర్నాటకంపై నేడే సుప్రీం తీర్పు

- రెబెల్ ఎమ్మెల్యేల వాదనలు విన్న న్యాయస్థానం
- ఫలానా నిర్ణయం తీసుకోవాలని గడువు విధించలేరన్న స్పీకర్


బెంగళూరులో క్రికెట్ ఆడుతున్న యడ్యూరప్ప

**న్యూఢిల్లీ/బెంగళూరు:** గత పక్షం రోజులుగా ఉత్కంఠ రేకెత్తిస్తున్న కన్నడ రాజకీయం సుప్రీం కోర్టులో తుది అంకానికి చేరింది. కుమారస్వామి ప్రభుత్వ మనుగడకు సంబంధించిన కీలక తీర్పును నేడు సుప్రీంకోర్టు వెలువరించనుంది. తమ రాజీనామాలను ఆమోదించేలా స్పీకర్ రమేశ్‌ను ఆదేశించాలంటూ కాంగ్రెస్, జేడీఎస్‌లకు చెందిన 15 మంది రెబెల్ ఎమ్మెల్యేలు పెట్టుకున్న అర్జీపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగోయ్, జస్టిస్ దీపక్ గుప్తా, జస్టిస్ అనిరుద్ధ బోస్‌లతో కూడిన ధర్మాసనం మంగళవారం వాదనలు వింది. రెబెల్స్ న్యాయవాది ముకుల్ రోహిత్గీ , సీఎం కుమారస్వామి తరఫున సీనియర్ అడ్వొకేట్ రాజీవ్ ధావన్, స్పీకర్ తరఫున ఏఎం సింఘ్వీ వాదించారు. మూడు పక్షాల వాదనలు విన్న న్యాయస్థానం తీర్పును బుధవారానికి వాయిదా వేసింది. కాగా, ప్రభుత్వం గురువారం అసెంబ్లీలో బలపరీక్షను ఎదుర్కోనుంది.

**స్పీకర్‌ది పక్షపాత వైఖరి**

రెబెల్ ఎమ్మెల్యేల పక్షాన సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. ఎమ్మెల్యేల రాజీనామాలు, అనర్హతపై యథాతథ స్థితి కొనసాగించాలంటూ గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల అమలును కొనసాగించాలని కోరారు. అసెంబ్లీ సమావేశాల హాజరు నుంచి రాజీనామా చేసిన ఎమ్మెల్యేలను మినహాయించాలని, ప్రభుత్వం మైనారిటీలో ఉన్నందున సంకీర్ణ ప్రభుత్వం విప్ చెల్లదని పేర్కొన్నారు. ఎమ్మెల్యేల రాజీనామాలపై నిర్ణయం తీసుకోకుండా స్పీకర్ పక్షపాతంతో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వానికి అనుకూలంగా ఓటు వేసేలా ఒత్తిడి తెచ్చేందుకే రాజీనామాలను పక్కనబెట్టారన్నారు. రెబెల్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయడానికే స్పీకర్ వారి రాజీనామా విషయాన్ని జాప్యం చేస్తున్నారని, అనర్హతను తప్పించుకునేందుకు రాజీనామా చేయడంలో వారి తప్పేమీ లేదని రోహత్గీ తెలిపారు. 'ఏం చేయాలనుకుంటే అది చేయడం ఎమ్మెల్యే ప్రాథమిక హక్కు. స్పీకర్ ఆ రాజీనామాను ఆమోదిస్తారా లేదా అనే విషయంతో అతనికి సంబంధం లేదు' అని రోహత్గీ స్పష్టం చేశారు.

**ప్రభుత్వాన్ని అస్థిరపరిచే కుట్ర**

సీఎం కుమారస్వామి తరఫున సీనియర్ అడ్వొకేట్ రాజీవ్ ధావన్ తన వాదనలు వినిపించారు. రెబెల్ ఎమ్మెల్యేల రాజీనామాలపై నిర్ణయం తీసుకోవాలని ఓసారి, యథాతథస్థితి కొనసాగించాలంటూ మరోసారి.. ఇలా రెండు మధ్యంతర తీర్పులిచ్చే అధికారం న్యాయస్థానానికి లేదన్నారు. గడువులోగా ఎమ్మెల్యేల రాజీనామాలను ఆమోదించాలంటూ స్పీకర్‌పై ఒత్తిడి తేలేరన్నారు. ఎమ్మెల్యేల రాజీనామాల ప్రక్రియ సరిగాలేదని తెలిపారు. ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు తిరుగుబాటు ఎమ్మెల్యేలు ప్రయత్నిస్తున్నారని, అందుకే వారి వినతిని పట్టించుకోవద్దని కోరారు. 'వారంతా ముంబైలోని ఓ హోటల్‌లో మకాం వేశారు. ఒక్కో ఎమ్మెల్యే ఒక్కో మంత్రి కావాలనుకుంటున్నారు. ఇది స్పీకర్‌కు కోర్టుకు మధ్య వివాదం కాదు. ముఖ్యమంత్రికి.. ముఖ్యమంత్రి కావాలనుకుంటున్న మరొకరికి మధ్య పోరాటం. అందుకే ఆ ఎమ్మెల్యేల రాజీనామాలు నిజమైనవేనా, స్వచ్ఛందంగా ఇచ్చినవేనా అనే విషయాన్ని స్పీకర్ ధ్రువీకరించుకోవాల్సి ఉంటుంది' అని పేర్కొన్నారు.

**స్పీకర్‌ను ఆదేశించలేరు**

స్పీకర్ తరఫున సీనియర్ అడ్వొకేట్ ఏఎం సింఘ్వీ మాట్లాడుతూ.. గత ఏడాది యడ్యూరప్పను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని స్పీకర్ కోరగా అర్ధరాత్రి తీర్పు వెలువరించిన కోర్టు స్పీకర్‌కు ఆదేశాలు ఇవ్వలేదని గుర్తు చేశారు. రెబెల్ ఎమ్మెల్యేల రాజీనామాలు, అనర్హతలకు సంబంధించి స్పీకర్ నిర్ణయం తీసుకోలేదని, వారిని శిక్షించేందుకు అధికారాలు కోర్టుకున్నాయన్నారు. రాజీనామాలు చేసిన వారి విషయంలో యథాతథ స్థితిని కొనసాగించాలన్న మధ్యంతర ఉత్తర్వులను సవరించాలని కోరారు. ఎమ్మెల్యేల రాజీనామాలు, అనర్హతలకు సంబంధించి మధ్యంతర ఉత్తర్వుల్లో న్యాయస్థానం మార్పులు చేస్తే బుధవారం కల్లా స్పీకర్ తుది నిర్ణయం తీసుకుంటారని సింఘ్వీ అన్నారు.



**ధర్మాసనం ఏమంది?**

'స్పీకర్ స్థానాన్ని ఉన్నతమైందిగా భావిస్తున్నాం. ఎమ్మెల్యేల అనర్హత విషయంలో స్పీకర్‌ను అడ్డుకోం. కానీ, ఎమ్మెల్యేల రాజీనామాలు స్వచ్ఛందమా? కాదా? ఎమ్మెల్యేలు నేరుగా వచ్చి రాజీనామాలను సమర్పించినప్పటికీ ఎందుకు ఆమోదించలేదు?' అని ప్రశ్నించింది. ఏళ్ల క్రితం అమల్లోకి వచ్చిన ఫిరాయింపుల చట్టాన్ని సమీక్షించాల్సిన అవసరముందేమోనని భావిస్తున్నాం. అయితే, ఎమ్మెల్యేల రాజీనామా, అనర్హత విషయంలో సమతూకంతో చూడాలి'అని పేర్కొంది.

**తెరవెనుక ఏం జరుగుతోంది?**

ప్రభుత్వాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ ట్రబుల్ షూటర్ డీకే శివకుమార్, తదితర నేతలు తమ వంతు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ముంబైలోని ఓ హోటల్‌లో ఉన్న రెబెల్స్‌తో మాట్లాడేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ సీఎం యడ్యూరప్ప విశ్రాంతి తీసుకుంటున్నారు. బెంగళూరు నగర శివార్లలోని రిసార్టులో మకాం వేసిన పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి మంగళవారం క్రికెట్ ఆడారు.

# ప్రధాని లక్ష్యంగా దాడికి కుట్ర!

**ఢిల్లీలో పట్టుబడిన ఉగ్రవాదుల వెల్లడి**

**సాక్షి ప్రతినిధి, చెన్నై:** ప్రధాని మోదీని లక్ష్యంగా చేసుకుని దాడికి కుట్రపన్నినట్టు జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్‌ఐఏ) అధికారులకు ఢిల్లీలో పట్టుబడిన తమిళనాడుకు చెందిన 14 మంది ఉగ్రవాదులు చెప్పినట్లు విశ్వసనీయ సమాచారం. కాగా, 'వాగాద్‌-ఇ-ఇస్లామీ హింద్' ఉగ్రసంస్థ చీఫ్ సయ్యద్ బుఖారీ, మిగతా ఉగ్రవాదులు అసన్ అలీ, ఆరిష్ మహమ్మద్ అలీ, తమీద్ అహ్మద్‌లను అదుపులోకి తీసుకున్నట్టు తెలుస్తోంది. ఈ నలుగురిలో అసన్ అలీ, ఆరిష్ మహమ్మద్ అలీ అనే ఇద్దరిని చెన్నై పూందమల్లిలోని ఎన్‌ఐఏ ప్రత్యేక కోర్టులో ప్రవేశపెట్టగా ఈనెల 25వ తేదీ వరకు కోర్టు రిమాండ్ విధించింది. మిగిలిన ఇద్దరినీ రహస్య ప్రదేశంలో ఉంచి విచారించగా ఢిల్లీలో 14 మంది ఉన్నట్లు వాంగ్మూలం ఇచ్చారు. ఉగ్రవాదులు ఢిల్లీ, అరబ్ ఎమిరేట్స్‌లో ఉంటూ భారత్‌లో విధ్వంసాలకు కుట్రపన్నినట్టు తెలిపారు. ఈ విధ్వంసాలకు పాల్పడేందుకే ఈ 14 మంది అరబ్ నుంచి ఢిల్లీకి చేరుకున్నట్టు వివరించారు. ఈ ఉగ్రసంస్థ తమిళనాడుతోపాటు మోదీని టార్గెట్ చేసేందుకే వెలిసినట్లు చెప్పారు. ఢిల్లీలో పట్టుబడిన ఈ 14 మందిని ప్రత్యేక విమానంలో చెన్నైకి తీసుకొచ్చి మంగళవారం చెన్నై ప్రత్యేక కోర్టులో ప్రవేశపెట్టారు.

### ఐదు ఖురాన్లు దానమివ్వండి: కోర్టు

**రాంచీ:** ముస్లింలకు వ్యతిరేకంగా ఫేస్‌బుక్‌లో ఓ పోస్ట్ షేర్ చేసినందుకు ఐదు ఖురాన్ పుస్తకాలను దానం చేయాల్సిందిగా 19 ఏళ్ల యువతిని స్థానిక కోర్టు ఆదేశించింది. జూలై 12న ఆమె అరెస్టవ్వగా, ఆమెకు బెయిలును మంజూరు చేసింది. బీకాం చదువుతున్న భారతి అనే విద్యార్థిని ఇటీవల ఫేస్‌బుక్‌లో ఓ పోస్ట్‌ను షేర్ చేసింది. దీనిపై అంజుమాన్ కమిటీ కేసు వేసింది. ఈ కేసుపై స్థానిక కోర్టు విచారించి ఆమెకు బెయిల్ ఇస్తూ, 5 ఖురాన్ పుస్తకాలను పంచాల్సిందిగా ఆదేశించింది. వాటిలో ఒక పుస్తకాన్ని అంజుమాన్ కమిటీకి పోలీసుల సమక్షంలో ఇవ్వాలనీ, మిగతా పుస్తకాలను నగరంలోని నాలుగు వేర్వేరు గ్రంథాలయాలకు ఇవ్వాలనీ, అలా దానం చేసినట్లుగా రుజువులను పక్షం రోజుల్లోగా తమకు చూపించాలని కోర్టు ఆదేశించింది. కోర్టు తీర్పును అంజుమాన్ కమిటీ స్వాగతించింది. తీర్పుపై భారతి మాట్లాడుతూ తాను కోర్టు తీర్పును గౌరవిస్తాననీ, అయితే తానేమీ తప్పు చేయలేదనీ, తీర్పును క్షుణ్నంగా చదివిన అనంతరం అవసరమైతే హైకోర్టుకు వెళ్తానని వెల్లడించారు.

# జాధవ్ కేసుపై ఐసీజే తీర్పు నేడే

- అనుకూల తీర్పు వస్తుందని ఆశిస్తున్న భారత్
- కేసుపై పునర్విచారణ జరిగే అవకాశం



**న్యూఢిల్లీ:** కుల్‌భూషణ్ జాధవ్‌కి పాకిస్తాన్ విధించిన మరణ శిక్ష విషయంలో నెదర్లాండ్స్‌లోని హేగ్‌లోని అంతర్జాతీయ న్యాయస్థానం (ఐసీజే) బుధవారం సాయంత్రం 6.30 గంటలకు (భారత కాలమానం ప్రకారం) తీర్పు వెలువరించనుంది. ఇండియాకు అనుకూలమైన తీర్పు రాగలదని మన ప్రభుత్వం భావిస్తోంది. ఐసీజే ఇచ్చే తీర్పును తాము స్వీకరిస్తామని పాకిస్తాన్ అధికారులు కూడా చెప్పినట్లు ఆ దేశ అధికారిక మీడియా తెలిపింది. భారత్‌కు చెందిన రీసెర్చ్ అండ్ అనాలసిస్ వింగ్ (రా) కోసం కుల్‌భూషణ్ గూఢచర్యానికి పాల్పడినట్టు ఆరోపిస్తూ పాకిస్తాన్ ఆయనను బలూచిస్తాన్ ప్రావిన్స్‌లో 2016 మార్చి 3న అరెస్టు చేసింది. గూఢచర్యానికి, ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడినట్టు నిర్ధారిస్తూ 2017 ఏప్రిల్‌లో మిలటరీ కోర్టు ఆయనకు మరణ శిక్ష విధించింది. ఇరాన్‌లో వ్యాపారం చేసే భారత నౌకాదళ మాజీ అధికారి అయిన జాధవ్‌ను పాక్ ఉద్దేశపూర్వకంగా అపహరించినట్టు భారత్ ప్రకటించింది. అంతర్జాతీయ ఒప్పందాలను, తీర్మానాలను ఉల్లంఘించిన ఆ దేశంపై ఐసీజేలో పిటిషన్ దాఖలు చేసింది. జాధవ్ మరణ శిక్షను రద్దు చేయాలని, తక్షణమే ఆయనను విడుదల చేయాలని కోరింది. ఈ నేపథ్యంలో తుది తీర్పు వెలువడే వరకూ శిక్షను నిలుపుదల చేయాల్సిందిగా ఐసీజే పాక్‌ను గతంలో ఆదేశించింది. 2017 డిసెంబరులో జాధవ్‌ను కలిసేందుకు వెళ్లిన ఆయన తల్లిని, భార్యను భయపెట్టే విధంగా పాకిస్తాన్ వ్యవహరించినట్టు అప్పట్లో విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వ శాఖ విమర్శించింది. వారిద్దరి చేత బలవంతంగా దుస్తులు మార్పించవేయడం, మాతృభాషలో మాట్లాడేందుకు అనుమతించకపోవడం వంటి చర్యలను తీవ్రంగా తప్పుబట్టింది.

**పునర్విచారణ జరుగుతుందా?**

గూఢచర్యానికి పాల్పడ్డాడని ఆరోపిస్తూ ఇండియాకు చెందిన సరబ్జిత్ సింగ్‌కు సైతం గతంలో పాకిస్తాన్ మరణ శిక్ష విధించింది. 22 ఏళ్ల పాటు పాక్ జైలులో మగ్గిపోయిన సింగ్ జైలులో తన తోటి ఖైదీలు జరిపిన దాడిలో ప్రాణాలు కోల్పోయారు. ముంబయి టెకీ అన్సారీని కూడా గతంలో ఆ దేశం లాహోర్ జైలులో నిర్బంధించింది. ఇండియా జోక్యంతో నిరుడు అతణ్ణి విడుదల చేసింది. ఈ రెండు సంఘటనల నేపథ్యంలో జాధవ్ కేసుపై పునర్విచారణ జరపాల్సిందిగా ఐసీజే ఆదేశించవచ్చుననే మాటలు వినిపిస్తున్నాయి. కాగా అంతర్జాతీయ న్యాయస్థానంలో కేసు విచారణను పక్కదారి పట్టించేందుకు పాకిస్తాన్ మూడుసార్లు ప్రయత్నించినట్టు ప్రముఖ భారతీయ న్యాయవాది హరీశ్ సాల్వే గతంలో తెలిపారు. ఐసీజేను ఓ నాటకశాలగా మార్చిందంటూ భారత్‌పై ఆడిపోసుకుంటున్న పాకిస్తాన్.. జాధవ్‌ను రక్షించేందుకు పెట్టిన కేసును కొట్టేయాలని వాదిస్తోంది.

# మంత్రుల డుమ్మాపై మోదీ ఫైర్

- పార్లమెంట్‌లో గైర్హాజరుపై మోదీ
- వారి జాబితా ఏరోజుకారోజు ఇవ్వాలని ఆదేశం


గురుపౌర్ణమి సందర్భంగా ఢిల్లీలో శ్రీ పేజావర మఠాధిపతి విశ్వేశ తీర్థ స్వామీజీతో మోదీ

**న్యూఢిల్లీ:** పార్లమెంటు సమావేశాలకు హాజరు కాని, రోస్టర్ విధులను సరిగా నిర్వర్తించని కేంద్ర మంత్రులపై ప్రధాని మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. సభకు హాజరుకాని కేంద్ర మంత్రుల జాబితాను ఏరోజుకారోజు సాయంత్రానికల్లా తనకు ఇవ్వాలని మోదీ ఆదేశించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. మంగళవారం నిర్వహించిన బీజేపీ పార్లమెంటరీ సమావేశంలో ఆయన ఈ ఆదేశాలిచ్చారు. ఈ సమావేశం వివరాలను పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి వెల్లడించారు. ఎంపీలంతా తమ తమ నియోజకవర్గాల అభివృద్ధికి పాటుపడాలని మోదీ సూచించారు. క్షేత్రస్థాయి అధికారులతో కలిసి నియోజకవర్గ సమస్యలపై దృష్టి సారించాలని తెలిపారు. టీబీ, క్షయ వంటి వ్యాధులను అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. నీటి, జంతు సంరక్షణపై శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రస్తుతం జరుగుతోన్న బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొనాలని ఎంపీలను ఆదేశించారు. బీజేపీ సభ్యత్వ నమోదుకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జేపీ నడ్డా ప్రధానికి తెలిపారు. కాగా, పార్లమెంటు సమావేశాలకు ఎంపీల గైర్హాజరుపై ఇటీవల జరిగిన పార్టీ పార్లమెంటరీ సమావేశంలోనూ ప్రధాని అసంతృప్తి వ్యక్తం చేసిన విషయం తెలిసిందే.

సాక్షి బిజినెస్
బుధవారం 17-7-2019
WWW.SAKSHIBUSINESS.COM

## స్టాక్ మార్కెట్లు

**దేశీ సూచీలు**

| సెన్సెక్స్ | నిఫ్టీ |
|---|---|
| 234 ▲ | 74 ▲ |
| 39,131 | 11,663 |

మరిన్ని వార్తలు, స్టాక్ అప్‌డేట్స్ కోసం... www.sakshibusiness.com చూడండి

**విదేశీ సూచీలు** (తొలి రెండు రాత్రి 11.30గం॥లకు)

| సూచీ | | మార్పు |
|---|---|---|
| నాస్‌డాక్ | 8,237 | ▼ 21 |
| డోజోన్స్ | 27,361 | ▲ 3 |
| ఎఫ్‌టీఎస్ఈ 100 | 7,577 | ▲ 45 |
| డాక్స్ | 12,431 | ▲ 44 |
| షాంఘై | 2,938 | ▼ 5 |
| నికాయ్ | 21,535 | ▼ 151 |

● అమెరికా ● బ్రిటన్ ● జర్మనీ ● చైనా ● జపాన్

## ఫారెక్స్ రేట్లు రూ. లలో

| | | | ● కొనుగోలు | ● అమ్మకం |
|---|---|---|---|---|
| $ | యూఎస్ డాలర్ | ఎస్‌బీఐ | 67.80 | 69.44 |
| £ | బ్రిటన్ పౌండ్ | ఎస్‌బీఐ | 84.41 | 87.49 |
| € | యూరో | ఎస్‌బీఐ | 75.77 | 78.81 |
| ¥ | జపాన్ ఎన్ (100) | ఎస్‌బీఐ | 62.36 | 64.78 |
| AUS | ఆస్ట్రేలియా డాలర్ | ఎస్‌బీఐ | 47.29 | 49.48 |
| S$ | సింగపూర్ డాలర్ | ఎస్‌బీఐ | 49.76 | 51.53 |
| SAR | సౌదీ రియాల్ | థామస్‌కుక్ | 17.60 | 19.31 |
| UAE D | యూఏఈ దిర్హామ్ | థామస్‌కుక్ | 18.02 | 19.53 |
| ¥ | చైనా యువాన్ | థామస్‌కుక్ | 9.37 | 10.72 |

# విప్రోకు ఉజ్వల భవిష్యత్: ప్రేమ్‌జీ

- కొత్త శిఖరాలు అధిగమిస్తుంది
- డిజిటల్, క్లౌడ్‌పై భారీ పెట్టుబడులు
- చైర్మన్‌గా చివరి ఏజీఎంలో అజీం ప్రేమ్‌జీ

**న్యూఢిల్లీ:** ఐటీ దిగ్గజం విప్రో భవిష్యత్ మరింత ఉజ్వలంగా ఉండబోతోందని, కొత్త శిఖరాలను అధిరోహిస్తుందని సంస్థ వ్యవస్థాపక చైర్మన్ అజీం ప్రేమ్‌జీ చెప్పారు. ఇందుకోసం కొత్త వ్యూహాలు అమలు చేయనుందని ఆయన తెలిపారు. డిజిటల్, క్లౌడ్, ఇంజనీరింగ్ సేవలు, సైబర్ సెక్యూరిటీ విభాగాలపై భారీగా ఇన్వెస్ట్ చేయనుందని మంగళవారం కంపెనీ వార్షిక సర్వ సభ్య సమావేశంలో వివరించారు. 'సామర్థ్యాలను పెంచుకునేందుకు విప్రో భారీగా పెట్టుబడులు పెడుతుంది. మారే ప్రపంచానికి అనుగుణంగా తనను తాను మల్చుకుంటూ, విలువలకు కట్టుబడి ఇకపైనా ప్రస్థానం కొనసాగిస్తుంది. కొత్త శిఖరాలను అధిరోహిస్తుంది. గతంలో ఎన్నడూ లేని విధంగా విప్రో భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ఉంటుంది' అని ప్రేమ్‌జీ చెప్పారు. షేర్ల బైబ్యాక్ ప్రతిపాదనకు బోర్డు, షేర్‌హోల్డర్లు ఆమోదముద్ర వేశారని, సెబీ అనుమతుల మేరకు ఆగస్టునాటికి ఈ ప్రక్రియ పూర్తి కాగలదని ఆయన తెలిపారు. ఈ నెలాఖరుతో పదవీ విరమణ చేయనున్న ప్రేమ్‌జీ చివరిసారిగా ఎగ్జిక్యూటివ్ చైర్మన్ హోదాలో ఇందులో పాల్గొన్నారు. సుమారు 53 ఏళ్ల పాటు సుదీర్ఘంగా విప్రోకు సారథ్యం వహించిన ప్రేమ్‌జీ ఈ నెలాఖరుకు పదవీ విరమణ చేసి, కంపెనీ పగ్గాలను కుమారుడు రిషద్ ప్రేమ్‌జీకి అందించనున్నారు. ప్రస్తుతం చీఫ్ స్ట్రాటెజీ ఆఫీసర్‌గా ఉన్న రిషద్ ప్రేమ్‌జీ జూలై 31న ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా బాధ్యతలు చేపడతారు. చైర్మన్‌గా ప్రేమ్‌జీకి ఆఖరు ఏజీఎం కావడం తో ఈ సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది. రిటైర్మెంట్ తర్వాత ఆయన విప్రో బోర్డులో నాన్-ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా, వ్యవస్థాపక చైర్మన్‌గా కొనసాగనున్నారు. సామాజిక సేవా కార్యక్రమాలపై పూర్తి సమయం వెచ్చించనున్నారు.



**అసాధారణ ప్రయాణం..:** ఏజీఎం సందర్భంగా కంపెనీ ప్రస్థానాన్ని ప్రేమ్‌జీ గుర్తు చేసుకున్నారు. ఒక చిన్నపాటి వంటనూనెల సంస్థగా మొదలెట్టిన కంపెనీ.. 8.5 బిలియన్ డాలర్ల భారీ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ దిగ్గజంగా ఎదిగిన తీరును ప్రస్తావించారు. 'నా వరకూ ఇది ఒక అసాధారణ ప్రయాణం. ఎప్పటికప్పుడు కొత్త అవకాశాలను అందిపుచ్చుకుంటూ, విప్రో తనను తాను మెరుగుపర్చుకుంటూ ముందుకు సాగుతోంది. విలువలకు కట్టుబడి ఉండటం, ఉద్యోగుల నిబద్ధత, శ్రమతోనే ఇదంతా సాధ్యమైంది. ఇదే విప్రో స్ఫూర్తి' అని ప్రేమ్‌జీ చెప్పారు.

**రిషద్ సారథ్యంలో మరింత వృద్ధిలోకి..:** కొత్త ఆలోచనలు, విస్తృత అనుభవం, పోటీతత్వంతో తన వారసుడైన రిషద్ .. విప్రోను మరింతగా వృద్ధిలోకి తేగలరని ప్రేమ్‌జీ ఆకాంక్షించారు. '2007 నుంచి లీడర్‌షిప్ టీమ్‌లో రిషద్ భాగంగా ఉన్నారు. కంపెనీ గురించి, వ్యాపార వ్యూహాలు, సంస్కృతి గురించి తనకు పూర్తి అవగాహన ఉంది' అని ఆయన చెప్పారు.

**ఎండీగా ఆబిదాలి..:** ప్రస్తుతం సీఈవోగా ఉన్న ఆబిదాలి నీముచ్‌వాలా జూలై 31 నుంచి విప్రో ఎండీ బాధ్యతలు కూడా చేపట్టనున్నట్లు సంస్థ వెల్లడించింది. నారాయణన్ వాఘుల్, అశోక్ గంగూలీ విప్రో బోర్డు నుంచి పదవీ విరమణ చేయనున్నారు. నాన్-ఎగ్జిక్యూటివ్ స్వతంత్ర డైరెక్టరుగా ఎస్‌బీఐ మాజీ చైర్‌పర్సన్ అరుంధతి భట్టాచార్య విప్రో బోర్డులో చేరతారు.




## 'ఐటీఆర్ ఫామ్స్'లో మార్పుల్లేవ్..



**న్యూఢిల్లీ:** ఆదాయ పన్ను రిటర్నుల (ఐటీఆర్) ఫామ్స్‌లో ఎటువంటి మార్పులు లేవని కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ) మంగళవారం స్పష్టంచేసింది. ఐటీఆర్ ఫామ్స్‌లో పెద్ద ఎత్తున మార్పులు చోటుచేసుకుంటోన్న కారణంగా రిటర్నులను దాఖలు చేయడంలో పన్ను చెల్లింపుదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సోషల్ మీడియాలో వస్తోన్న కథనాలు కేవలం అపోహలు మాత్రమే అని కొట్టిపడేసింది. యుటిలిటీ సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ అవుతుందే తప్పించి మరే ఇతర మార్పులు లేవని వివరించింది. మూలం వద్ద పన్ను కోత (టీడీఎస్) సమాచారం ఆధారంగా ప్రీ-ఫైలింగ్ వంటి పలు సౌకర్యాలు ఇందులో భాగంగా ఉన్నట్లు తెలిపింది. రిటర్నుల దాఖలుకు జూలై 31 ఆఖరి తేదీ.

# ఫెడరల్ బ్యాంక్ లాభం 46% అప్

### క్యూ1లో రూ. 263 కోట్లు

- ఆదాయం రూ.3,621 కోట్లకు
- సీక్వెన్షియల్‌గా తగ్గిన రుణ నాణ్యత
- పెరిగిన తాజా మొండిబకాయిలు



**న్యూఢిల్లీ:** ప్రైవేట్ రంగ ఫెడరల్ బ్యాంక్ నికర లాభం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2019-20) తొలి త్రైమాసిక కాలంలో 46 శాతం ఎగసింది. గత ఆర్థిక సంవత్సరం (2018-19) క్యూ1లో రూ.263 కోట్లుగా ఉన్న నికర లాభం ఈ క్యూ1లో రూ.384 కోట్లకు పెరిగిందని ఫెడరల్ బ్యాంక్ తెలిపింది. ఇతర ఆదాయం, నిర్వహణ లాభాలు పెరగడంతో నికర లాభం ఈ స్థాయిలో పెరిగిందని బ్యాంక్ ఎండీ, సీఈఓ శ్యామ్ శ్రీనివాసన్ తెలిపారు. ఇతర ఆదాయం 45 శాతం వృద్ధితో రూ.392 కోట్లకు, నిర్వహణ లాభం 30 శాతం వృద్ధితో రూ.783 కోట్లకు పెరిగాయని చెప్పారు. మొత్తం ఆదాయం రూ.2,938 కోట్ల నుంచి రూ.3,621 కోట్లకు చేరిందన్నారు. వడ్డీ ఆదాయం రూ.2,667 కోట్ల నుంచి రూ.3,229 కోట్లకు, నికర వడ్డీ ఆదాయం 18 శాతం ఎగసి రూ.1,154 కోట్లకు పెరిగాయని తెలిపారు.

**అంతంతమాత్రంగానే రుణ నాణ్యత...**

బ్యాంకు వార్షిక ప్రాతిపదికన రుణ నాణ్యత స్వల్పంగా మెరుగుపడింది. గత క్యూ1లో 3 శాతంగా ఉన్న స్థూల మొండి బకాయిలు ఈ క్యూ1లో 2.99 శాతానికి, నికర మొండిబకాయిలు 1.72 శాతం నుంచి 1.49 శాతానికి తగ్గాయి. ఫలితంగా మొండి బకాయిలకు కేటాయింపులు రూ.199 కోట్ల నుంచి రూ.192 కోట్లకు తగ్గాయి. అయితే సీక్వెన్షియల్‌గా చూస్తే, మొండిబకాయిలు పెరిగాయి. గత ఆర్థిక సంవత్సరం క్యూ4లో స్థూల మొండి బకాయిలు 2.92 శాతంగా, నికర మొండి బకాయిలు 1.48 శాతంగా ఉన్నాయి. గత క్యూ4లో రూ.256 కోట్లుగా ఉన్న తాజా మొండిబకాయిలు ఈ క్యూ1లో రూ.415 కోట్లకు చేరాయి.

బ్యాంక్ ఫలితాలు అంచనాలను మించడంతో బీఎస్ఈలో ఫెడరల్ బ్యాంక్ షేర్ లాభపడింది. 0.7 శాతం లాభంతో రూ.107 వద్ద ముగిసింది.

# డీసీబీ బ్యాంక్ ఆదాయం రూ. 392 కోట్లు

### 10 శాతం వృద్ధి



**న్యూఢిల్లీ:** డీసీబీ బ్యాంక్ నికర లాభం ఈ ఆర్థిక సంవత్సరం జూన్ క్వార్టర్‌లో 17 శాతం ఎగసింది. గత క్యూ1లో రూ.70 కోట్లుగా ఉన్న నికర లాభం ఈ క్యూ1లో రూ.81 కోట్లకు పెరిగిందని డీసీబీ బ్యాంక్ తెలిపింది. మొత్తం ఆదాయం రూ.356 కోట్ల నుంచి 10% వృద్ధితో రూ.392 కోట్లకు పెరిగినట్లు బ్యాంక్ ఎమ్‌డీ, సీఈఓ మురళి ఎమ్ నటరాజన్ తెలిపారు.

**నికర వడ్డీ మార్జిన్ 3.67 శాతం**

నికర వడ్డీ ఆదాయం రూ.273 కోట్ల నుంచి రూ.305 కోట్లకు, వడ్డీయేతర ఆదాయం రూ.83 కోట్ల నుంచి రూ.87 కోట్లకు పెరిగింది. 3.67 శాతం నికర వడ్డీ మార్జిన్ సాధించినట్లు బ్యాంకు తెలియజేసింది. రుణాలు 13 శాతం వృద్ధితో రూ.21,243 కోట్లకు, డిపాజిట్లు 15 శాతం వృద్ధితో రూ.28,789 కోట్లకు పెరిగాయి. ''రిటైల్ టర్మ్ డిపాజిట్లపై దృష్టి సారిస్తున్నాం. మరో రెండు క్వార్టర్ల పాటు మార్జిన్లపై ఒత్తిడి కొనసాగుతుందని భావిస్తున్నాం'' అని నటరాజన్ వివరించారు.

**పెరిగిన మొండి బకాయిలు...**

బ్యాంకు మొండి బకాయిలు ఈ క్వార్టర్లో పెరిగాయి. గత క్యూ1లో 1.86 శాతంగా ఉన్న స్థూల మొండి బకాయిలు ఈ క్యూ1లో 1.96 శాతానికి చేరాయి. నికర మొండి బకాయిలు 0.72 శాతం నుంచి 0.81 శాతానికి చేరుకున్నాయి. తాజా మొండి బకాయిలు రూ.107 కోట్ల నుంచి రూ.145 కోట్లకు పెరిగాయి. ఫలితాల నేపథ్యంలో బీఎస్ఈలో డీసీబీ బ్యాంక్ షేర్ 1.2% లాభంతో రూ.239 వద్ద ముగిసింది.

# సు'జలం' @ 18.9 లక్షల కోట్లు!



### 'నీటి'పై భారీ పెట్టుబడులు...

- వచ్చే 15 ఏళ్లలో రూ. 18.9 లక్షల కోట్లు
- బ్యాంక్ ఆఫ్ అమెరికా మెరిల్‌లించ్ అంచనా
- నీటి వినియోగం తగ్గించే విధానాలు కావాలి
- ప్రైవేటు పెట్టుబడులనూ ఆహ్వానించాలి
- తగిన మోడళ్లు తయారు చేయాలని సూచన

**ముంబై:** చెన్నై నగరం ఎదుర్కొంటున్న దారుణమైన నీటి ఎద్దడిని చూస్తూనే ఉన్నాం. వందల కిలోమీటర్ల దూరం నుంచి రైలు ట్యాంకర్ల ద్వారా నీరు చెన్నై నగరానికి చేరవేయాల్సిన పరిస్థితులు అక్కడ నెలకొన్నాయి. వేసవిలో దేశవ్యాప్తంగా ఎన్నో ప్రాంతాల పరిస్థితి ఇలానే ఉంది. వర్షపు నీటిని జాగ్రత్తగా ఒడిసి పట్టుకోవాలని, నీటిని పొదుపుగా వాడుకోవాలని నిపుణులు, పర్యావరణ ప్రేమికులు ఎప్పటి నుంచో చెబుతూనే ఉన్నారు. ఈ పరిస్థితులు దేశంలో భారీ పెట్టుబడులకు దారితీయనున్నట్లు అమెరికాకు చెందిన ఆర్థిక సేవల సంస్థ బ్యాంక్ ఆఫ్ అమెరికా మెరిల్ లించ్ అంచనా వేసింది. ''కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో చేపట్టబోయే పలు నీటి ప్రాజెక్టుల రూపేణా వచ్చే 15 ఏళ్లలో ఏకంగా 270 బిలియన్ డాలర్ల మేర (రూ.18.9 లక్షల కోట్లు) పెట్టుబడులు రానున్నాయి. వివాదాస్పద నదుల అనుసంధాన ప్రాజెక్టు రూపంలోనే 168 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వచ్చే పదిహేనేళ్లలో వస్తాయి. ఇక ప్రతి ఇంటికీ పైపుల ద్వారా నీరు అందించే ప్రాజెక్టు కోసం 94 బిలియన్ డాలర్లు అవసరం అవుతాయి'' అని ఈ సంస్థ తన నివేదికలో వెల్లడించింది. ''ఈ తరహా ప్రాజెక్టుల కోసం అవసరమైనన్ని నిధులను సమకూర్చుకోవడం ప్రభుత్వానికి చాలా కష్టం. అందుకని ప్రైవేటు రంగమూ పాల్గొనేలా తగిన నమూనాలు రూపొందించడం అవసరం'' అని బ్యాంక్ ఆఫ్ అమెరికా మెరిల్‌లించ్ భారత విభాగ అధిపతి అమిష్‌షా పేర్కొన్నారు.

**వ్యవసాయంలో నీటి పొదుపు అవసరం...**

సాగు రంగంలో నీటి వినియోగాన్ని తగ్గించే విధానాలపై గట్టిగా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని షా సూచించారు. మన దేశంలో ఒక కిలో బియ్యం పండించేందుకు 5,600 లీటర్ల నీటిని వినియోగిస్తుంటే, చైనాలో వినియోగం కేవలం 300 లీటర్లు ఉన్నట్టు తెలిపారు. ''తాజా జలంలో 89 శాతాన్ని వ్యవసాయ రంగమే వాడేస్తోంది. చాలా రాష్ట్రాల్లో ఉచిత విద్యుత్తు లేదా సబ్సిడీతో కూడిన విద్యుత్ అధిక వాడకానికి, భూగర్భ జల వాడకానికి దారితీస్తున్నదో లేదో అనే విషయమై మనం తప్పక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది'' అని సూచించారు. గత ఐదేళ్లలోనే నీటి సంబంధిత సదుపాయాల కోసం పెట్టుబడులు ఏటేటా 15 శాతం పెరిగాయని, గత ఆర్థిక సంవత్సరంలో ఇవి 21 బిలియన్ డాలర్లకు చేరాయని షా తెలిపారు. ఈ మొత్తాన్ని కూడా రాష్ట్రాలే ఇన్వెస్ట్ చేశాయని, జలం అన్నది రాష్ట్రాలకు సంబంధించిన అంశమని చెప్పారాయన. ''క్లీన్ గంగా ప్రాజెక్టు కోసం కేంద్రం సైతం కొంత పెట్టుబడులు పెట్టింది. ఈ ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లోనూ 2.5 బిలియన్ డాలర్లను కేటాయించారు. క్లీన్‌గంగా ప్రాజెక్టుపై గత మూడేళ్లలో 1.5 బిలియన్ డాలర్లను ఇన్వెస్ట్ చేశారు. వచ్చే ఐదేళ్లలో 3 బిలియన్ డాలర్లను అదనంగా ఇన్వెస్ట్ చేయనున్నారు. నదుల అనుసంధానానికి సంబంధించి రెండు భారీ ప్రాజెక్టుల అంచనాలు (ఏపీలో పోలవరం, యూపీలో కెంట్-బెటావా ప్రాజెక్టు) ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించిన మాస్టర్ ప్లాన్ ఆధారంగా చేసినవి'' అని షా వివరించారు. మంత్రి నితిన్ గడ్కరీ గతంలో పేర్కొన్న గోదావరి- కృష్ణా-కావేరి అనుసంధాన ప్రాజెక్టు కేంద్రం చేపట్టబోయే తదుపరి ప్రాజెక్టుగా పేర్కొన్నారు. తెలంగాణ సర్కారు సైతం మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ప్రాజెక్టులపై భారీగా వెచ్చిస్తున్న విషయం తెలిసిందే.

# మార్కెట్లోకి 'స్కోడా రాపిడ్' లిమిటెడ్ ఎడిషన్

### ప్రారంభ ధర రూ.6.99 లక్షలు



**న్యూఢిల్లీ:** ప్రముఖ యూరోపియన్ కార్ల తయారీ సంస్థ 'స్కోడా'... భారత మార్కెట్లో తన మిడ్-సైజ్ సెడాన్ 'రాపిడ్' స్పెషల్ ఎడిషన్‌ను మంగళవారం విడుదల చేసింది. ఈ కారు ప్రారంభ ధర రూ.6.99 లక్షలుగా (ఎక్స్-షోరూం) కంపెనీ ప్రకటించింది. యాంటీ-లాక్ బ్రేకింగ్ సిస్టమ్, డ్యుయల్ ఎయిర్ బ్యాగ్స్ వంటి అత్యవసర భద్రతా ఫీచర్లను కలిగిన ఈ పరిమిత ఎడిషన్.. 1.6 లీటర్ల పెట్రోల్ ఇంజిన్‌తో అందుబాటులోకి వచ్చింది. ఇతర ఫీచర్ల పరంగా.. వెనుక పార్కింగ్ సెన్సార్లు, యాంటీ గ్లేర్ ఇంటీరియర్ రియర్ వ్యూ మిర్రర్, విండ్‌స్క్రీన్ డీఫాగర్, రఫ్ రోడ్ ప్యాకేజ్, ఫ్లోటింగ్ కోడ్ సిస్టమ్‌తో కూడిన ఇంజిన్ ఇమ్మొబిలైజర్ ఉన్నట్లు వెల్లడించింది.

# హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, సీఎస్‌సీ కో-బ్రాండెడ్ క్రెడిట్ కార్డ్



**హైదరాబాద్:** చిన్న వ్యాపారులు, గ్రామ స్థాయిల్లోని పారిశ్రామికవేత్తల కోసం ప్రత్యేక క్రెడిట్ కార్డు అందుబాటులోకి వచ్చింది. కేంద్ర ప్రభుత్వానికి చెందిన ప్రత్యేక సంస్థ కామన్ సర్వీసెస్ సెంటర్‌తో (సీఎస్‌సీ) కలిసి ప్రయివేటు బ్యాంకింగ్ దిగ్గజం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఈ కార్డును అందుబాటులోకి తెచ్చింది. ఈ 'కో-బ్రాండెడ్ స్మాల్ బిజినెస్ మనీబ్యాక్ క్రెడిట్ కార్డ్'ను బ్యాంక్ ఎండీ ఆదిత్య పురి, సీఎస్‌సీ చీఫ్ దినేష్ కుమార్ త్యాగి మంగళవారం ఆవిష్కరించారు. ప్రభుత్వ, ప్రజా వినియోగ సేవలకు వేదికైన సీఎస్‌సీ నెట్‌వర్క్ ద్వారా రూ.70,000 కోట్ల విలువైన వ్యాపార లావాదేవీలు జరుగుతుండగా... మొత్తం 3.6 లక్షల యాక్సిస్ సెంటర్లు ఉన్నాయి. ఈ స్థాయిలో సేవలందిస్తున్న సీఎస్‌సీతో కలిసి కో-బ్రాండెడ్ క్రెడిట్ కార్డ్‌ను అందుబాటులోకి తేవటం వల్ల దూర ప్రాంతాల్లోని చిన్న వ్యాపారులకు క్రెడిట్ సేవల పరిధి మరింత పెరిగినట్లవుతుంది.

# టాప్ బ్రాండ్.. టాటా

### తర్వాత స్థానాల్లో ఎల్ఐసీ, ఇన్ఫీ: బ్రాండ్ ఫైనాన్స్



**ముంబై:** దేశీయంగా టాప్ బ్రాండ్స్ జాబితాలో టాటా గ్రూప్ వరుసగా రెండో ఏడాది అగ్రస్థానం దక్కించుకుంది. బ్రిటన్‌కు చెందిన కన్సల్టెన్సీ సంస్థ బ్రాండ్ ఫైనాన్స్ విడుదల చేసిన టాప్ 100 సంస్థల లిస్టులో ప్రభుత్వ రంగ ఎల్ఐసీ, ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్ వరుసగా 2, 3 స్థానాల్లో నిల్చాయి. 'భారత్‌లో టాటా గ్రూప్ అత్యంత విలువైన బ్రాండ్ కావడంతో పాటు మిగతా టాప్ 25 బ్రాండ్స్‌తో పోలిస్తే అత్యధిక వృద్ధి (37%) కూడా సాధించింది' అని బ్రాండ్ ఫైనాన్స్ తెలిపింది. 2018లో 14.23 బిలియన్ డాలర్లుగా ఉన్న టాటా గ్రూప్ బ్రాండ్ విలువ ఈ ఏడాది 19.6 బిలియన్ డాలర్ల స్థాయికి చేరిందని లెక్కగట్టింది. ఎస్‌బీఐ నాలుగో స్థానంలో నిలవగా... మహీంద్రా గ్రూప్(5), హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ (6), ఎయిర్‌టెల్ (7), హెచ్‌సీఎల్ (8), రిలయన్స్ (9), విప్రో 10వ స్థానంలో నిల్చాయి. అనిల్ ధీరూభాయ్ అంబానీ గ్రూప్ బ్రాండ్ విలువ ఏకంగా 65 శాతం పతనం కావడంతో.. 28వ స్థానం నుంచి 56వ స్థానానికి పడిపోయింది.

# ఎయిరిండియా విక్రయానికి త్వరలో రోడ్‌షోలు



**న్యూఢిల్లీ:** నష్టాలు, రుణభారంతో కుంగుతున్న ప్రభుత్వ రంగ ఎయిరిండియాలో వాటాల విక్రయానికి సంబంధించి ఇన్వెస్టర్లను ఆకర్షించే దిశగా వచ్చే నెలాఖరులోగా రోడ్‌షోలు నిర్వహించాలని కేంద్రం భావిస్తోంది. రోడ్‌షోల సందర్భంగా ఆసక్తిగల కొనుగోలుదారులతో అధికారులు సమావేశం కానున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ ప్రక్రియలో భాగంగా కొన్ని అంశాలు మినహా ఎయిరిండియా ఖాతాలను బిడ్డర్లు పరిశీలించుకోవచ్చని, షేర్ల కొనుగోలు ఒప్పందాన్ని కూడా చూసుకోవచ్చని వివరించాయి. ఆసక్తి వ్యక్తీకరణ పత్రాలు దాఖలు చేసే క్రమంలో ఒకవేళ విక్రయ ఒప్పంద నిబంధనల్లో మార్పులు, చేర్పులు అవసరమనుకుంటే సూచనలు కూడా చేయొచ్చని పేర్కొన్నాయి. దాదాపు రూ. 58,000 కోట్ల రుణభారం, భారీ నష్టాలు మూటగట్టుకున్న ఎయిరిండియా ప్రస్తుతం ప్రభుత్వ ఆర్థిక తోడ్పాటుతో నడుస్తోంది. ఇందులో వాటాలు విక్రయించేందుకు కేంద్రం గతేడాది ప్రయత్నించినా.. బిడ్డర్స్ నుంచి స్పందన రాకపోవడంతో విక్రయ ప్రక్రియను వాయిదా వేసింది.

# మరిన్ని పట్టణాలకు క్రెడ్‌రైట్ విస్తరణ



**హైదరాబాద్, బిజినెస్ బ్యూరో:** ఫిన్‌టెక్ కంపెనీ క్రెడ్‌రైట్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో తన కార్యకలాపాలను విస్తరిస్తోంది. కరీంనగర్, వరంగల్‌లో కార్యాలయాలను ప్రారంభించింది. గుంటూరు, నెల్లూరులో త్వరలో అడుగుపెడుతోంది. ఏడాది లోగా హైదరాబాద్ సహా ఈ నగరాల్లో 2,000 పైచిలుకు కస్టమర్లను చేరుకోవాలన్నది లక్ష్యమని కంపెనీ సీఈవో నీరజ్ బన్సాల్ మంగళవారమిక్కడ మీడియాకు తెలిపారు. ప్రతి నెల రూ.20 కోట్ల వరకు రుణాలిస్తామన్నారు. హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న క్రెడ్‌రైట్‌లో యువర్‌నెస్ట్ వెంచర్ క్యాపిటల్, యాక్షన్ వెంచర్ ల్యాబ్‌తోపాటు ఇతర ఏంజెల్ ఇన్వెస్టర్లు రూ.10 కోట్లపైచిలుకు పెట్టుబడి పెట్టారు. చిట్‌ఫండ్ చందాదారులైన సూక్ష్మ, చిన్న, మధ్య తరహా కంపెనీల యజమానులకు క్రెడిట్ ప్రొఫైల్‌ను బట్టి రూ.1 లక్ష నుంచి రూ.20 లక్షల వరకు తనఖా లేకుండానే క్రెడ్‌రైట్ రుణాలిస్తోంది.

# ఇక 'స్మార్ట్' మహీంద్రా!

### కేయూవీ, ఎక్స్‌యూవీల్లో ఎలక్ట్రిక్ వెర్షన్ల తయారీ



**న్యూఢిల్లీ:** వాహనాల వ్యాపార విభాగంలో శరవేగంగా మార్పులు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో ఇకపై కనెక్టెడ్ వాహనాలు, పెట్రోల్ ఇంజిన్లు, ఎలక్ట్రిక్ వాహనాలపై (ఈవీ) మరింతగా దృష్టి పెట్టాలని మహీంద్రా అండ్ మహీంద్రా (ఎంఅండ్ఎం) నిర్ణయించింది. మహారాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రకటించిన ఈవీ విధానం కింద తమ ఎలక్ట్రిక్ వాహనాల ప్రాజెక్టుపై రూ.500 కోట్లు వెచ్చించనున్నట్లు కంపెనీ తెలిపింది. ఎస్‌యూవీలైన కేయూవీ 100, ఎక్స్‌యూవీ300 వాహనాల్లో ఎలక్ట్రిక్ వెర్షన్లు కూడా రూపొందిస్తున్నట్లు 2018-19 వార్షిక నివేదికలో ఎంఅండ్ఎం వివరించింది. గతంలో మాదిరి సరైన ధరతో సరైన ఉత్పత్తిని ప్రవేశపెడితే సరిపోదని.. మార్కెట్లో నెగ్గుకురావాలంటే మరింతగా కృషి చేయాల్సి ఉంటుందని తెలిపింది.

'పర్యావరణ కాలుష్యం, రహదారులపై భద్రత వంటి అంశాలపై జాగ్రత్తలు పెరుగుతున్న నేపథ్యంలో ఇంధనాల వినియోగం, వాహనాల కొనుగోలు తీరు తెన్నులు మారుతున్నాయి. రాబోయే రోజుల్లో ఆటోమోటివ్ పరిశ్రమపై ఇవి చాలా పెద్ద ప్రభావమే చూపిస్తాయి' అని ఎంఅండ్ఎం పేర్కొంది. అమెరికన్ ఆటోమొబైల్ దిగ్గజం ఫోర్డ్‌తో కలిసి కనెక్టెడ్ వాహనాలను రూపొందించనున్నట్లు వివరించింది. ఇంటర్నెట్, బ్లూటూత్ తదితర టెక్నాలజీల ద్వారా నియంత్రించగలిగే వాహనాలు ఈ కోవకు చెందుతాయి. నిలకడగా వృద్ధి సాధించే లక్ష్యంతో ఉత్పత్తుల పోర్ట్‌ఫోలియోను పటిష్టపర్చుకోవడం, ప్రస్తుత ఉత్పత్తుల్లో కొత్త వేరియంట్లు ప్రవేశపెట్టడం, పరిశోధన.. అభివృద్ధి సామర్థ్యాలను పెంచుకోవడంపై దృష్టి పెడుతున్నట్లు వివరించింది. 2018-19లో మహీంద్రా ఎలక్ట్రిక్ మొబిలిటీ (ఎంఈఎంఎల్) మొత్తం 10,276 ఎలక్ట్రిక్ వాహనాలు విక్రయించింది. అంత క్రితం ఆర్థిక సంవత్సరం 4,026 యూనిట్లు మాత్రమే విక్రయించింది.

## ఈవీ చార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనల ఆహ్వానం



**న్యూఢిల్లీ:** దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగానికి ప్రధాన ఆధారమైన చార్జింగ్ సదుపాయాల కల్పనపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఫేమ్-2 పథకం కింద దేశవ్యాప్తంగా నగరాలు, పట్టణాల్లో ఈవీ చార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు ఆసక్తి కలిగిన సంస్థల నుంచి ప్రతిపాదనలు ఆహ్వానించింది. 2011 జనాభా లెక్కల ప్రకారం రూ.లక్ష జనాభా కంటే ఎక్కువ మంది ఉన్న పట్టణాలు, ప్రభుత్వం నోటిఫై చేసిన స్మార్ట్‌సిటీలు, మెట్రో నగరాలకు అనుసంధానమైన శాటిలైట్ పట్టణాలకు ఈ ప్రతిపాదనలను కేంద్ర భారీ పరిశ్రమల శాఖ ఆహ్వానం పలికింది. తొలి విడత కింద 1,000 ఈవీ చార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు ఆసక్తి వ్యక్తీకరణ తెలియజేయాలని కోరింది. ఆ తర్వాత రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు వీటిని మంజూరు చేయనున్నట్టు తెలిపింది.

# త్వరలో వక్రాంజీ చార్జింగ్ స్టేషన్లు

Vakrangee Kendra

**ముంబై:** టెక్నాలజీ సంస్థ వక్రాంజీ తాజాగా ఎలక్ట్రిక్ వాహనాల కోసం చార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుపై కసరత్తు చేస్తోంది. తమ రిటైల్ అవుట్‌లెట్స్ 'నెక్స్‌జెన్ వక్రాంజీ' కేంద్రాల్లో వీటిని ప్రారంభించాలని యోచిస్తోంది. వీటిని విస్తృతంగా అందుబాటులోకి తెస్తున్నందున విద్యుత్ వాహనాల విక్రేతలు భారీ వ్యయాలతో సొంతంగా చార్జింగ్ సదుపాయాల ఏర్పాటు అవసరం తప్పుతుందని సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ దినేష్ నంద్వానా తెలిపారు. 19 రాష్ట్రాల్లో తమకు 3,504 రిటైల్ అవుట్‌లెట్స్ ఉన్నాయని ఆయన చెప్పారు. వీటిల్లో 68 శాతం అవుట్‌లెట్స్ అయిదో శ్రేణి, ఆరో శ్రేణి పట్టణాల్లో ఉన్నాయని వివరించారు. 2021-22 నాటికి కనీసం 75,000 చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు దినేష్ చెప్పారు. 2024-25 నాటికి ఈ సంఖ్యను 3,00,000కు పెంచుకోవాలని నిర్దేశించుకున్నట్లు వివరించారు.

## బోర్డ్ మీటింగ్స్

విప్రో, యస్ బ్యాంక్, మైండ్‌ట్రీ, ధనలక్ష్మీ బ్యాంక్, టాటా ఎలెక్సీ, ఆదిత్య బిర్లా మనీ

## బులియన్ (రూ.లలో)

| | | |
|---|---|---|
| **ముంబై** | | |
| బంగారం (24 క్యారెట్లు) | 35,490 | 0 |
| బంగారం (22 క్యారెట్లు) | 33,800 | 0 |
| వెండి (కిలో) | 41,800 | ▲ 300 |
| **చెన్నై** | | |
| బంగారం (24 క్యారెట్లు) | 34,780 | 0 |
| బంగారం (22 క్యారెట్లు) | 33,120 | 0 |
| వెండి (కిలో) | 41,800 | ▲ 300 |
| **హైదరాబాద్** | | |
| బంగారం (24 క్యారెట్లు) | 34,780 | 0 |
| బంగారం (22 క్యారెట్లు) | 33,120 | 0 |
| వెండి (కిలో) | 41,800 | ▲ 300 |
| **ప్రొద్దుటూరు** | | |
| బంగారం (24 క్యారెట్లు) | 34,459 | 0 |
| బంగారం (22 క్యారెట్లు) | 31,920 | 0 |
| వెండి (కిలో) | 39,200 | 0 |
| **విశాఖపట్నం** | | |
| బంగారం (24 క్యారెట్లు) | 35,590 | ▲ 130 |
| బంగారం (22 క్యారెట్లు) | 33,100 | ▲ 120 |
| వెండి (కిలో) | 39,000 | 0 |
| **ఏపీ బులియన్ అసోసియేషన్** | | |
| బంగారం (24 క్యారెట్లు) | 35,810 | 0 |
| బంగారం (22 క్యారెట్లు) | 33,120 | 0 |
| వెండి (కిలో) | 41,800 | ▲ 300 |

గమనిక: గిట్టుబాటు, నిల్వ, పోటీ వంటి పలు అంశాల ప్రాతిపదికన షాపుల మధ్య పసిడి ధరల్లో కొంత వ్యత్యాసం ఉండవచ్చు.

## ముడిచమురు... (బ్యారెల్)

| | | |
|---|---|---|
| నైమెక్స్ లైట్ స్వీట్ | 57.77 (రాత్రి 11.30కు) | $59.58 (సోమవారం ముగింపు) |
| బ్రెంట్ | 64.78 (రాత్రి 11.30కు) | $66.22 (సోమవారం ముగింపు) |

## కోడిగుడ్లు (హోల్‌సేల్ -నెక్ /100కు రూ.లలో) 17-07-2019

| | |
|---|---|
| విశాఖ | 400-00 |
| చిత్తూరు | 408-00 |
| వరంగల్ | 378-00 |
| చెన్నై | 415-00 |
| ముంబై | 430-00 |
| విజయవాడ | 375-00 |
| నమక్కల్ | 405-00 |
| గోదావరి | 375-00 |
| **16-07-2019 ఫామ్ ధర...** | |
| హైదరాబాద్ | 375-00 |
| రిటైల్ (ఒక గుడ్డుకు) | 4.35 |
| బెంగళూరు | 395-00 |

# 39,000పైకి సెన్సెక్స్

- పడిపోయిన పదేళ్ల బాండ్ల రాబడులు
- మెరుగుపడుతున్న క్యూ1 ఫలితాలు
- 39,000 పాయింట్లపైకి సెన్సెక్స్; రెండో రోజూ లాభాలు
- 234 పాయింట్ల లాభంతో 39,131 వద్ద ముగింపు
- 11,650పైకి నిఫ్టీ; 74 పాయింట్లు అప్



### స్టాక్ మార్కెట్ డేటా

| | టర్నోవర్ (రూ. కోట్లలో) |
|---|---|
| బీఎస్‌ఈ | 1,958 |
| ఎన్‌ఎస్‌ఈ | 32,011 |
| ఎన్‌ఎస్‌ఈ (డెరివేటివ్స్) | 8,74,279 |
| ఎఫ్ఐఐ | -445 |
| డీఐఐ | 638 |

స్టాక్ మార్కెట్లో వరుసగా రెండో రోజూ లాభాలు కొనసాగాయి. బీఎస్‌ఈ సెన్సెక్స్ 39,000 పాయింట్లు, ఎన్‌ఎస్‌ఈ నిఫ్టీ 11,650 పాయింట్లపైకి ఎగబాకాయి. ఇండెక్స్ హెవీ వెయిట్ షేర్లు–రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎల్ అండ్ టీ, యాక్సిస్ బ్యాంక్, ఇన్ఫోసిస్, యస్‌బ్యాంక్ షేర్లు పెరగడంతో మంగళవారం సెన్సెక్స్, నిఫ్టీలు లాభపడ్డాయి. ముడి చమురు ధరలు పెరిగినా, రూపాయి బలహీన పడినా స్టాక్ మార్కెట్ ముందుకే దూసుకుపోయింది. జూన్‌లో ఎగుమతులు పడిపోవడం ఏమంత ప్రభావం చూపించలేదు. సెన్సెక్స్ 234 పాయింట్లు పెరిగి 39,131 పాయింట్ల వద్ద, ఎన్‌ఎస్‌ఈ నిఫ్టీ 74 పాయింట్లు పెరిగి 11,663 పాయింట్ల వద్ద ముగిశాయి. బ్యాంక్, ఫైనాన్షియల్స్, వాహన, ఫార్మా, ఇంధన, రియల్టీ, ఎఫ్‌ఎమ్‌సీజీ షేర్లు లాభపడ్డాయి. ఐటీ షేర్లు నష్టపోయాయి.

**328 పాయింట్ల రేంజ్‌లో సెన్సెక్స్...**

త్వరలోనే మరో రేట్లకోత ఉంటుందనే అంచనాలు బలం పుంజుకుంటుండటంతో పదేళ్ల ప్రభుత్వ బాండ్ల రాబడులు భారీగా పడిపోయాయి. దీంతో పాటు వర్షాలు పుంజుకోవడం, క్యూ1 ఫలితాలు మెరుగుపడటం ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌కు జోష్‌నిచ్చాయి. అయితే ముడి చమురు ధరలు పెరగడం, అమెరికా–ఇరాన్‌ల మధ్య ఉద్రిక్తతలు పెరగడం, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టీసీఎస్ షేర్లు నష్టపోవడం లాభాలకు కళ్లెం వేశాయి. సెన్సెక్స్ లాభాల్లోనే ఆరంభమైనా, వెంటనే నష్టాల్లోకి జారుకుంది. వెంటనే కోలుకొని మళ్లీ లాభాల్లోకి వచ్చింది. చివరి రెండు గంటల్లో కొనుగోళ్లు జోరుగా సాగడంతో సెన్సెక్స్, నిఫ్టీలు కీలకమైన మైలురాళ్లకు ఎగువున ముగిశాయి. ఒక దశలో 51 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్ మరో దశలో 277 పాయింట్లు లాభపడింది. మొత్తం మీద రోజంతా 328 పాయింట్ల రేంజ్‌లో కదలాడింది. ఆసియా మార్కెట్లు మిశ్రమంగా, యూరప్ మార్కెట్లు లాభాల్లో ముగిశాయి.

**ఎఫ్ అండ్ ఓ నుంచి డీహెచ్‌ఎఫ్‌ఎల్ తొలగింపు..**

రుణ దాతల చెల్లింపుల్లో ఎలాంటి కోత లేకుండానే పునర్వ్యవస్థీకరణ ప్రణాళిక, లిక్విడిటీ సమస్యల పరిష్కారం కోసం కసరత్తు చేస్తున్నామని వెల్లడించడంతో డీహెచ్‌ఎఫ్‌ఎల్ షేర్ 4 శాతం లాభంతో రూ.50.50 వద్ద ముగిసింది. సోమవారం ఈ షేర్ 30% నష్టంతో పదేళ్ల కనిష్ట స్థాయికి పడిపోయింది. కాగా డీహెచ్‌ఎఫ్‌ఎల్ షేర్‌ను డెరివేటివ్స్ సెగ్మెంట్ నుంచి తొలగిస్తున్నామని ఎన్‌ఎస్‌ఈ తెలిపింది. సెప్టెంబర్ 27 నుంచి డీహెచ్‌ఎఫ్‌ఎల్‌ను ఎఫ్‌అండ్‌ఓ సెగ్మెంట్ నుంచి తీసివేస్తున్నామని పేర్కొంది.

- ఇంగ్లాండ్ ప్రభుత్వం నుంచి జాగ్వార్ ల్యాండ్ రోవర్‌కు (జేఎల్‌ఆర్) రుణగ్యారంటీ లభించిందన్న వార్తలతో జేఎల్‌ఆర్ మాతృసంస్థ, టాటా మోటార్స్ 5.5% లాభంతో రూ.170 వద్ద ముగిసింది.
- కొన్ని ప్రైవేట్ ఈక్విటీ సంస్థలు యస్‌బ్యాంక్‌లో వాటా కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నాయనే వార్తలతో యస్ బ్యాంక్ షేర్ 11.4 శాతం లాభంతో రూ.104 వద్ద ముగిసింది. సెన్సెక్స్‌లో బాగా లాభపడిన షేర్ ఇదే. ఇంట్రాడేలో 14 శాతం ఎగసింది.

## నిఫ్టీ 50

**టాప్ 10 గెయినర్స్** (రూపాయల్లో)

| Symbol | LTP | (%)Change |
|---|---|---|
| YESBANK | 106.25 | 14 |
| TATAMOTORS | 170.35 | 5.84 |
| ADANIPORTS | 420.7 | 2.84 |
| SUNPHARMA | 434.05 | 2.62 |
| BAJAJFINSV | 7,899.00 | 2.39 |
| NTPC | 131 | 2.38 |
| BPCL | 355 | 2.19 |
| TITAN | 1,113.00 | 2.17 |
| DRREDDY | 2,674.90 | 1.8 |
| POWERGRID | 208.4 | 1.68 |

**టాప్ 10 లూజర్స్** (రూపాయల్లో)

| Symbol | LTP | (%)Change |
|---|---|---|
| TCS | 2,105.00 | -1.67 |
| M&M | 623.5 | -1.32 |
| HCLTECH | 1,019.00 | -0.83 |
| KOTAKBANK | 1,497.00 | -0.74 |
| UPL | 643 | -0.68 |
| BRITANNIA | 2,756.80 | -0.61 |
| HINDALCO | 198.95 | -0.6 |
| TECHM | 676.5 | -0.21 |
| ZEEL | 345.25 | -0.1 |
| HDFCBANK | 2,393.00 | -0.07 |

## నెట్‌వర్క్ 18 నష్టాలు రూ.128 కోట్లు

**11 శాతం పెరిగిన ఆదాయం**

**న్యూఢిల్లీ:** నెట్‌వర్క్ 18 మీడియా అండ్ ఇన్వెస్ట్‌మెంట్స్ కంపెనీ నికర నష్టాలు మరింతగా పెరిగాయి. గత ఆర్థిక సంవత్సరం క్యూ1లో రూ.112 కోట్లుగా ఉన్న నికర నష్టాలు ఈ ఆర్థిక సంవత్సరం (2019–20, ఏప్రిల్–జూన్) క్యూ1లో రూ.128 కోట్లకు పెరిగాయని నెట్‌వర్క్–18 మీడియా తెలిపింది. కార్యకలాపాల ఆదాయం మాత్రం రూ.1,124 కోట్ల నుంచి 11 శాతం ఎగసి రూ.1,245 కోట్లకు చేరింది. ప్రకటనల వాతావరణం బలహీనంగా ఉన్నప్పటికీ, ఎన్నికల కారణంగా ప్రకటనల ఆదాయం పెరిగిందని, అలాగే న్యూ టారిఫ్ ఆర్డర్(ఎన్‌టీఓ) అమలు కారణంగా చందా ఆదాయం కూడా పటిష్టమైన వృద్ధి సాధించిందని, దీంతో ఆదాయం పెరిగిందని వివరించింది. మొత్తం వ్యయాలు కూడా రూ.1,181 కోట్ల నుంచి 11 శాతం ఎగసి రూ.1,308 కోట్లకు పెరిగాయని నెట్‌వర్క్ 18 మీడియా తెలిపింది. టెలివిజన్ హోమ్ షాపింగ్ నెట్‌వర్క్ (హోమ్‌షాప్) ఇక నుంచి తమ అనుబంధ కంపెనీ కాదని, గత నెల 6 నుంచి ఇది అమల్లోకి వచ్చిందని కంపెనీ పేర్కొంది.

నష్టాలు పెరిగినా, ఆదాయం 11 శాతం వృద్ధి చెందడంతో బీఎస్‌ఈలో నెట్‌వర్క్18 మీడియా అండ్ ఇన్వెస్ట్‌మెంట్స్ కంపెనీ షేర్ 1.7 శాతం లాభంతో రూ.25.65 వద్ద ముగిసింది.

## టీవీ18 బ్రాడ్‌కాస్ట్ ఆదాయం రూ.1,198 కోట్లు

- 10 శాతం వృద్ధి
- 48 శాతం పెరిగిన చందా ఆదాయం

**న్యూఢిల్లీ:** టీవీ18 బ్రాడ్‌కాస్ట్ లిమిటెడ్ ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసిక కాలంలో రూ.23 కోట్ల నికర లాభం సాధించింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే క్వార్టర్‌లో రూ.7 కోట్ల నికర నష్టాలు వచ్చాయని టీవీ18 బ్రాడ్‌కాస్ట్ తెలిపింది. కార్యకలాపాల ఆదాయం రూ.1,088 కోట్ల నుంచి 10 శాతం వృద్ధితో రూ.1,198 కోట్లకు పెరిగిందని పేర్కొంది. ఎన్నికల కారణంగా ప్రకటల ఆదాయం పుంజుకుందని, న్యూ టారిఫ్ ఆర్డర్(ఎన్‌టీఓ) అమలు కారణంగా చందా ఆదాయం కూడా పెరిగిందని పేర్కొంది. చందా ఆదాయం 48 శాతం వృద్ధితో రూ.424 కోట్లకు పెరిగిందని పేర్కొంది. పటిష్టమైన వ్యయ నియంత్రణ పద్ధతుల కారణంగా నిర్వహణ లాభం దాదాపు రెట్టింపై రూ.77 కోట్లకు పెరిగిందని వివరించింది. ప్రాంతీయ భాషల నష్టాలు తగ్గుతున్నాయని తెలిపింది. ఫలితాల నేపథ్యంలో బీఎస్‌ఈలో టీవీ18 షేర్ 1.2% నష్టంతో రూ.23.20 వద్ద ముగిసింది.

## మొండి బాకీలు రూ.లక్ష కోట్లు తగ్గాయి

**ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్**



**న్యూఢిల్లీ:** బ్యాంకుల్లో వసూలు కాని మొండి బకాయిలు (ఎన్‌పీఏలు) గడిచిన ఆర్థిక సంవత్సరంలో (2018–19) రూ.లక్ష కోట్లు తగ్గి, రూ.9.34 లక్షల కోట్లుగా ఉన్నట్టు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలియజేశారు. ఎన్‌పీఏల గుర్తింపులో పారదర్శకత, పరిష్కారం, వసూలు తదితర చర్యలతో కూడిన సమగ్ర కార్యాచరణను అనుసరిస్తున్నామని చెప్పారు. అలాగే, ప్రభుత్వరంగ బ్యాంకులకు మూలధన నిధుల సాయం అందించడంతో పాటు, వాటిల్లో సంస్కరణల ద్వారా ఎన్‌పీఏలను తగ్గించేందుకు చర్యలు చేపట్టినట్టు రాజ్యసభకు మంత్రి లిఖిత పూర్వకంగా తెలియజేశారు. ఎన్‌పీఏల విషయంలో వచ్చిన ఓ ప్రశ్నకు సమాధానంగా ఆమె ఈ వివరాలు వెల్లడించారు. రుణ సంస్కృతిని మార్చేందుకు గాను దివాలా చట్టం (ఐబీసీ) తీసుకువచ్చామని, రుణాలు ఎగ్గొట్టిన కంపెనీలను స్వాధీనం చేసుకోవడంతో పాటు ఉద్దేశపూర్వక రుణ ఎగవేతదారులను ఆస్తుల విక్రయ ప్రక్రియలో పాల్గొనకుండా బహిష్కరించడం వంటి చర్యలను తీసుకున్నామని సీతారామన్ తెలిపారు.

## మరింత గ్యాస్, చమురు ఉత్పత్తి చేస్తాం

- పెట్రోలియం మంత్రి ధర్మేంద్ర ప్రధాన్
- ఓఎన్‌జీసీ, ఆయిల్ ఇండియా, వేదాంతలకు చమురు బ్లాక్‌లు



**న్యూఢిల్లీ:** ప్రభుత్వరంగంలోని ఓఎన్‌జీసీ, ఆయిల్ ఇండియాతో పాటు వేదాంత చమురు, గ్యాస్ క్షేత్రాల్లో సింహ భాగం దక్కించుకున్నాయి. రెండు, మూడో దశ ఓపెన్ యాక్రేజ్ లైసెన్సింగ్ పాలసీ (ఓఏఎల్‌పీ) కింద ఈ బ్లాకులను సొంతం చేసుకున్న ఈ సంస్థలు ప్రభుత్వంతో మంగళవారం అన్వేషణ, ఉత్పత్తి ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. ఈ సందర్భంగా పెట్రోలియం మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మాట్లాడుతూ... మరింత చమురు, సహజవాయువును దేశీయంగా ఉత్పత్తి చేయాలన్నదే మోదీ ప్రభుత్వ ప్రాధాన్యమని చెప్పారు. అప్పుడే దేశీయ ఇంధన డిమాండ్ అవసరాలను చేరుకోగలమన్నారు. ఓఏఎల్‌పీ–2, 3 కింద బిలియన్ డాలర్ల పెట్టుబడులకు అవకాశాలున్నట్టు చెప్పారు. ఓఏఎల్‌పీ–2, 3 కింద ప్రభుత్వం 32 చమురు, గ్యాస్ బ్లాక్‌లను వేలం వేయగా, ఇందులో ఆయిల్ ఇండియా 12, వేదాంత లిమిటెడ్ 10, ఓఎన్‌జీసీ 8 చొప్పున దక్కించుకున్నాయి. కేజీ బేసిన్‌లో రిలయన్స్–బీపీ పీఎల్‌సీ భాగస్వామ్య సంస్థ ఒకటి, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఒకటి సొంతం చేసుకున్నాయి. కాగా, పెట్రోల్, డీజిల్ వాహనాలను సమీప భవిష్యత్తులో నిషేధించే ప్రణాళిక ఏదీ ప్రభుత్వానికి లేదని ధర్మేంద్ర ప్రధాన్ స్పష్టం చేశారు. ఎలక్ట్రిక్ వాహనాలను పెద్ద ఎత్తున వినియోగించే దిశగా ప్రోత్సాహం ఉంటుందన్నారు.

## అసంఘటిత రంగంలోని వారికి ఐఐఎఫ్‌ఎల్ గృహ రుణాలు

**న్యూఢిల్లీ:** అవ్యవస్థీకృత రంగంలోని వారికి రుణాల విషయంలో ఇబ్బందులు ఎదురవుతుంటాయి. ప్రముఖ గృహ రుణ సంస్థ ఐఐఎఫ్‌ఎల్ హోమ్ ఫైనాన్స్ ఈ విషయంలో చొరవ తీసుకుని, స్వరాజ్ పేరుతో ఇంటి రుణాలిచ్చేందుకు ముందుకొచ్చింది. రూ.2 లక్షల నుంచి రూ.20 లక్షల మధ్య రుణాలను ఈ స్కీమ్ కింద మంజూరు చేయనుంది. స్వరాజ్ హోమ్‌లోన్ భిన్నమైనదని, అధికారికంగా ఆదాయ వివరాలు లేని వర్గాల్లో తొలిసారి రుణం తీసుకుంటున్న వారి అవసరాలను తీరుస్తుందని కంపెనీ తెలిపింది. అసంఘటిత రంగంలో క్రెడిట్ హిస్టరీ లేని వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులనుదృష్టిలో ఉంచుకుని స్వరాజ్ హోమ్‌లోన్‌ను తీసుకొచ్చినట్టు ఐఐఎఫ్‌ఎల్ హోమ్ ఫైనాన్స్ సీఈవో మోనురత్రా తెలిపారు.

## మైండ్‌ట్రీ వృద్ధికోసం కృషి చేస్తాం

**ఏజీఎమ్‌లో ఎల్‌అండ్‌టీ సీఈఓ వెల్లడి**

**న్యూఢిల్లీ:** మైండ్‌ట్రీ వృద్ధికి ఇతోధికంగా తోడ్పాటునందిస్తామని మైండ్‌ట్రీ కంపెనీ కొత్త ప్రమోటర్ ఎల్ అండ్ టీ భరోసానిచ్చింది. విజయవంతమైన రెండు ఐటీ కంపెనీలను నిర్వహిస్తున్న ఘనత ఎల్ అండ్ టీకి ఉందని బెంగళూరులో జరిగిన మైండ్‌ట్రీ ఏజీఎమ్‌లో ఎల్ అండ్ టీ సీఈఓ, ఎమ్‌డీ ఎస్.ఎన్. సుబ్రహ్మణ్యన్ వ్యాఖ్యానించారు. మైండ్‌ట్రీ కంపెనీకి, ఆ కంపెనీ వాటాదారులకు తగిన విలువ చేకూరుస్తామని పేర్కొన్నారు. క్లయింట్లకు ఉత్తమ స్థాయి సర్వీసులందించడంపైననే దృష్టి పెడతామని వివరించారు. బెంగళూరుకు చెందిన మైండ్‌ట్రీ కంపెనీలో 60.06% వాటాను చేజిక్కించుకోవడం ద్వారా కొత్త ప్రమోటర్‌గా ఎల్ అండ్ టీ అవతరించింది.

**రూ. 20 స్పెషల్ డివిడెండ్:** కాగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ఒక్కో షేర్‌కు రూ.20 స్పెషల్ డివిడెండ్ చెల్లించాలన్న ప్రతిపాదనకు బెంగళూరులో జరిగిన కంపెనీ 20వ ఏజీఎమ్‌లో వాటాదారులు ఆమోదం తెలిపారు. వంద కోట్ల డాలర్ల వార్షిక ఆదాయం సాధించడం, కంపెనీ 20వ వార్షికోత్సవం.. ఈ రెండు మైలురాళ్ల సందర్భంగా ఈ స్పెషల్ డివిడెండ్‌ను ఇస్తున్నారు. అంతేకాకుండా రూ. 9 మధ్యంతర డివిడెండ్, రూ.4 తుది డివిడెండ్ చెల్లింపుల ప్రతిపాదనలకు కూడా వాటాదారులు ఆమోదం తెలిపారు.



## 42 శాతం పెరిగిన హెచ్‌డీఎఫ్‌సీ ఏఎమ్‌సీ లాభం

**న్యూఢిల్లీ:** హెచ్‌డీఎఫ్‌సీ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ (ఏఎమ్‌సీ) ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్–జూన్ క్వార్టర్‌లో రూ.292 కోట్ల నికర లాభాన్ని సాధించింది. గతేడాది ఇదే క్వార్టర్‌లో నికర లాభం, రూ.205 కోట్లతో పోలిస్తే 42 శాతం వృద్ధి సాధించామని హెచ్‌డీఎఫ్‌సీ ఏఎమ్‌సీ తెలిపింది. మొత్తం ఆదాయం రూ.501 కోట్ల నుంచి రూ.553 కోట్లకు ఎగసింది. నిర్వహణ ఆస్తులు 18 శాతం వృద్ధితో రూ.3,56,700 కోట్లకు చేరాయి.

**సుజ్లాన్ ఎనర్జీ:** బాండ్లకు సంబంధించి ఈ నెల 16న చెల్లించాల్సిన రూ.1,180 కోట్ల అసలు చెల్లింపుల్లో విఫలమైంది. రుణ భారాన్ని తగ్గించుకునేందుకు సంబంధిత సంస్థలు, వ్యక్తులతో సంప్రదింపులు జరుపుతున్నామని పేర్కొంది.

**APSRTC**
**e-TENDER**
Two separate e-Tenders are invited from bidders to submit their pre-qualification and commercial offers to Supply, Implementation & maintenance of (1) Biometric devices & (2) Security tabs. Bid document download starts from 18-07-2019. Bid submission and other details are furnished in BID document. Bids shall be submitted through www.mstcecommerce.com duly obtaining digital keys. Tender document along with terms and conditions can be downloaded from the website http://apsrtc.ap.gov.in/T_Advertisements.aspx. APSRTC reserves the right to cancel or reject tender or tenders without assigning any reason.
No.Dy.CM(IT)/Security tabs(1)/IT, Dt.15.07.2019 Chief Engineer( IT)

**SOUTHERN POWER DISTRIBUTION COMPANY OF A.P. LIMITED**
Corporate Office: H.No.19-13-65/A, Srinivasapuram, Tiruchanoor Road, Tirupati-517503
**Tender Notice No.02/2019-20, dt:15-07-2019**
Bids through "e" procurement are invited from the eligible bidders for procurement of CTs, PTs, CTPT Sets, Iron Materials, B&N, Iron Cross arms, Cable Jointing Kits, DTRs, PTRs, Conductors, Polymer/Porcelain Insulators, Cables & Batteries etc.,
For complete tender details please visit our website at www.apeprocurement.gov.in & www.apspdcl.in
CHIEF GENERAL MANAGER/ P&MM & CIVIL

### ఎన్‌ఎస్‌ఈ నగదు విభాగంలో ట్రేడైన షేర్లు

| కంపెనీ పేరు | ముగింపు ధర | క్రితం ముగింపు |
|---|---|---|
| ADANI PORT | 417.75 | 409.1 |
| ASIAN PAINT | 1372.3 | 1353.15 |
| AXIS BANK L | 761.05 | 749.75 |
| BAJAJ AUTO | 2732.45 | 2714 |
| BAJAJ FINSE | 7881.7 | 7714.45 |
| BAJAJ FINAN | 3448.7 | 3412.1 |
| BHARTI AIRTEL | 350.75 | 350.6 |
| BPCL | 354.45 | 347.4 |
| BRITANNIA | 2747.15 | 2773.6 |
| CIPLA LTD | 553.55 | 550.55 |
| COAL INDIA | 232.8 | 230.4 |
| EICHER MOTO | 19041.25 | 18833.85 |
| GAIL (INDIA) | 147.35 | 145.5 |
| GRASIM INDU | 930.5 | 922.3 |
| HCL TECHNOL | 1019.65 | 1027.5 |
| HDFC LTD | 2277.55 | 2265.35 |
| HDFC BANK L | 2391.2 | 2394.75 |
| HERO MOTOCO | 2544.35 | 2545.55 |
| HINDALCO I | 199.1 | 200.15 |
| HUL | 1741.3 | 1716.95 |
| INDIABULLS | 646.35 | 638.95 |
| ICICI BANK | 424.6 | 422.3 |
| INDUSIND BANK | 1473.2 | 1475.1 |
| BHARTI INFR | 263.7 | 262.25 |
| INFOSYS LIM | 784.85 | 779.35 |
| INDIAN OIL | 147.05 | 145.4 |
| ITC LTD | 271.95 | 270.95 |
| JSW STEEL L | 273.9 | 270.95 |
| KOTAK MAHIN | 1501.45 | 1508.1 |
| LARSEN & T | 1461.2 | 1440.6 |
| MAHINDRA &M | 622.9 | 631.85 |
| MARUTI SUZU | 6158.05 | 6079.7 |
| NTPC LTD | 130.95 | 127.95 |
| ONGC | 152.25 | 150.7 |
| POWER GRID | 208.9 | 204.95 |
| RIL | 1293 | 1276.1 |
| SBI | 364.35 | 360.05 |
| SUN PHARMA | 433.3 | 422.95 |
| TATA MOTORS | 170 | 160.95 |
| TATA STEEL | 476.7 | 468.3 |
| TCS | 2106 | 2145.7 |
| TECH MAHIND | 675.95 | 677.9 |
| TITAN COMPA | 1114.75 | 1089.4 |
| ULTRATECH C | 4600.9 | 4597 |
| UPL LIMITED | 641.9 | 647.4 |
| VEDANTA LIM | 166.9 | 166.75 |
| WIPRO LTD | 260 | 259.9 |
| YES BANK LI | 103.85 | 93.2 |
| ZEE ENTERTA | 346.25 | 345.6 |

### నిఫ్టీ నెక్ట్స్ ఫిఫ్టీ

| | | |
|---|---|---|
| ABB INDIA L | 1520.45 | 1496.75 |
| ACC LIMITED | 1612.85 | 1594.75 |
| AMBUJA CEME | 219.9 | 219.6 |
| ASHOK LEYLA | 86.35 | 85.45 |
| BAJAJ HOLDI | 3557.05 | 3522.85 |
| BANDHAN BAN | 551.3 | 549.4 |
| BANK OF BAR | 124.2 | 122 |
| BHEL | 64.5 | 64.25 |
| BIOCON LIMI | 258.15 | 252.7 |
| BOSCH LIMIT | 15996.7 | 16011.25 |
| CADILA HEAL | 245.1 | 238.3 |
| COLGATE PAL | 1134.3 | 1126.8 |
| CONTAINER C | 552.7 | 551.5 |
| DABUR INDIA | 425 | 410.7 |
| DLF LIMITED | 191.35 | 186.05 |
| AVENUE SUPE | 1463.6 | 1425.25 |
| GENERAL INS | 225.35 | 225.65 |
| GODREJ CONS | 633.25 | 620.7 |
| HAVELLS IND | 736.2 | 719.15 |
| HDFC AMC LI | 1990.3 | 1934.8 |
| HDFC LIFE I | 491.05 | 491.1 |
| HINDUSTAN P | 295.7 | 286.25 |
| HINDUSTAN Zinc | 229.05 | 228.35 |
| ICICI LOMBA | 1065.65 | 1076.35 |
| ICICI PRU L | 380.9 | 384.6 |
| VODAFONE ID | 11.8 | 11.75 |
| INTERGLOBE | 1445.25 | 1381.05 |
| L&T FINANCE | 120.75 | 121.4 |
| LUPIN LIMIT | 779.55 | 765 |
| MARICO LIMI | 368.15 | 369.4 |
| UNITED SPIR | 596.95 | 587.3 |
| MOTHERSON S | 117.2 | 118.5 |
| MRF LTD | 56510.9 | 56132.4 |
| NHPC LTD | 24.1 | 24.3 |
| THE NEW IND | 137.95 | 138.85 |
| NMDC LTD. | 114.95 | 112.55 |
| ORACLE FIN | 3348.55 | 3381.55 |
| PAGE INDUST | 20577.4 | 20602.95 |
| PIRAMAL ENT | 2037.15 | 2078 |
| PETRONET LN | 249.2 | 246.05 |
| P&G HYGIENE | 10997.35 | 10951.1 |
| PIDILITE IN | 1218 | 1201.8 |
| STEEL AUTHO | 47.25 | 46.6 |
| SBI LIFE IN | 775.85 | 783.55 |
| SHREE CEMEN | 21562 | 21464.8 |
| SIEMENS LTD | 1230.35 | 1216.5 |
| SHRIRAM TRA | 1084.15 | 1058.05 |
| UNITED BREW | 1370.25 | 1362.6 |

### బీఎస్‌ఈలో ఏపీ,టీఎస్ స్టాక్స్

| కంపెనీ పేరు | ముగింపు ధర | క్రితం ముగింపు |
|---|---|---|
| AditSpin | 3.8 | 3.8 |
| Alphageo | 356.5 | 367.25 |
| Alu Flouride | 118 | 118.85 |
| Amar Raja Bat | 642 | 643.65 |
| And Bank | 22.6 | 22.65 |
| And Cemen | 3.8 | 3.8 |
| And Paper | 434 | 435.1 |
| And Petro | 48.5 | 48.05 |
| Anjani Portl | 163.85 | 164.5 |
| Aries Agro Ltd | 56.25 | 55.75 |
| Aurobindo Ph | 581.2 | 575.65 |
| Avantel Soft | 243.4 | 211.15 |
| Avanti Feeds | 329.85 | 332.05 |
| BN Rathi Sec | 20.45 | 21.35 |
| Balaji Amin | 327.9 | 333.2 |
| Bambino Agro | 159.85 | 155 |
| Bartronics | 3.3 | 3.33 |
| Bhagira Chem | 465 | 469.9 |
| Bhagya Nag | 22.7 | 24.1 |
| Bhagya Wood | 17.15 | 18.05 |
| Brilliant Sec | 0.78 | 0.82 |
| CIL Securi | 12.69 | 12.86 |
| Combat Drugs | 27.3 | 26 |
| Cont Coffee | 241.8 | 241.95 |
| CoroFert | 385.05 | 394.9 |
| Country Club | 4.78 | 5.03 |
| Cubex Tub | 11.99 | 11.25 |
| Cybermate | 1.92 | 1.92 |
| DR Reddy | 2668.8 | 2626.05 |
| Danlaw Tec | 84 | 85.9 |
| DecCement | 362 | 372.25 |
| Divi's Lab | 1650.2 | 1613.55 |
| Divya Granit | 73.75 | 77.45 |
| Dredgin Corp | 385.1 | 384.55 |
| Empee Sugars | 0.69 | 0.69 |
| Everest Org | 141 | 140.9 |
| Fortune Info | 27.1 | 29 |
| Four Soft | 26 | 26.7 |
| GMR Infra | 15.12 | 14.99 |
| GVK Power | 5.6 | 5.8 |
| Galada Tele | 1.65 | 1.68 |
| Gati Corpn | 69.75 | 71.35 |
| Gayatri Proj | 140.35 | 141.55 |
| Gayatri Sugrs | 2.5 | 2.39 |
| Gennex Lab | 3.48 | 3.52 |
| GodavDru | 18.25 | 16.6 |
| Goldstn Tele | 192.25 | 192.25 |
| Goldstone Tech | 10.6 | 10.6 |
| Granules (I) | 94 | 95.9 |
| HBL Nife Pow | 22.7 | 22.55 |
| HYDIndus | 1462 | 1486.15 |
| Heritage Food | 370.2 | 374.4 |
| HindFlurocarb | 12.2 | 11.62 |
| ICSA Ltd | 0.86 | 0.82 |
| IDL Industrs | 233 | 243 |
| IVRCL Infras | 0.66 | 0.67 |
| Incap | 28.35 | 27 |
| IndoNationl | 438 | 438.35 |
| Infotech En | 540 | 546.85 |
| Innaredy Com | 0.86 | 0.82 |
| JSTL | 23.8 | 23.5 |
| KCP LTD | 79.5 | 79.65 |
| KNR Constructio | 268 | 261.2 |
| KakatiCem | 178.6 | 179.7 |
| Kallam Spg | 12.15 | 10.95 |
| Karuna Cable | 0.19 | 0.19 |
| Kernex Micro | 26.7 | 26.15 |
| Krebs Bio | 75 | 79.7 |
| LGS Global | 3.6 | 3.58 |
| LancoIndus | 177.9 | 179.5 |
| Lokesh Mach | 43.85 | 43.65 |
| Lotus Choc | 15.9 | 16.75 |
| Madhucon Proje | 5.76 | 5.6 |
| Maytas Infra | 5.34 | 5.15 |
| Medinova Dia | 14.75 | 14.25 |
| Mold-tek | 52.25 | 52.5 |
| Moldtek Plastic | 257.1 | 259.15 |
| Moschip Semi | 16.45 | 16.7 |
| NCLInd | 122.9 | 122.3 |
| NETTLINX | 28.85 | 31.3 |
| NMDC Ltd | 114.9 | 112.45 |
| NagarAgrich | 29.1 | 29.2 |
| NagarConst | 84.55 | 84.45 |
| Natco Pharma | 519.65 | 526.25 |
| Nava Bh Ventur | 97.95 | 94 |
| Neha Inter | 1.47 | 1.54 |
| Neocure Ther | 2.22 | 2.22 |
| Neuland Lab | 517.6 | 516.55 |
| Nihar Info Glo | 11.07 | 11.65 |
| Nile | 245.1 | 241.3 |
| Northgate Tech | 0.34 | 0.35 |
| Oil Country | 7.67 | 7.8 |
| Ortin Lab | 11.85 | 12.15 |
| Padmalaya Tele | 1.23 | 1.18 |
| Pankaj Poly | 6.91 | 7.27 |
| Peeti Securt | 5.96 | 5.96 |
| PennInd | 31.95 | 32.55 |
| Phytochem I | 28.9 | 28.9 |
| Pitti Lamin | 45.2 | 46 |
| Pokarna | 138 | 132.35 |
| Prajay Engs | 6.62 | 6.98 |
| PremiExpl | 184.7 | 190 |
| Prism Cement | 93.35 | 91.6 |
| Ragsan Petro | 83.95 | 83.85 |
| Rain Industries | 92.4 | 92.7 |
| Ram Informat | 38.45 | 35.05 |
| RavilFin | 5 | 4.78 |
| RavilGr | 13.2 | 13.3 |
| Restile Cer | 3.2 | 2.96 |
| Sagar Cem | 639 | 646.05 |
| Samkrg Pist | 127.8 | 124.35 |
| Sampre Nutri | 16 | 15.59 |
| SangInd | 62.95 | 62.75 |
| Satvah. Ispat | 6.68 | 7.03 |
| Saven Techno | 17.15 | 19.45 |
| Sibar Auto | 17 | 17.5 |
| Softsol | 26.65 | 28.05 |
| South Bio Tech | 0.94 | 0.93 |
| SrRayAlk | 24.2 | 25.05 |
| Starchik Sp | 53.9 | 52 |
| Sujana Metal | 0.32 | 0.32 |
| Sujana Towers | 0.79 | 0.83 |
| Surana Tele | 3.8 | 3.85 |
| Suryachakra Pow | 0.19 | 0.19 |
| SuvarCem | 51.4 | 51.4 |
| Suven Pharma | 241.8 | 236.65 |
| TCI Finance | 11.45 | 11.55 |
| Taj Gvk Hotel | 186.35 | 185 |
| Tanla Solutions | 69.5 | 69.1 |
| Trans Biotek | 3.1 | 3.1 |
| Transport Co | 292 | 292.2 |
| Trendy Knit | 0.22 | 0.21 |
| V&K Soft | 3.3 | 3.3 |
| VBC Ferro | 31.75 | 31.75 |
| VST Indus | 3244.85 | 3261.45 |
| Vamshi Rubb | 22 | 21 |
| Viceroy Hotels | 1.55 | 1.58 |
| VijayTextil | 23.05 | 23.3 |
| Vimta Labs | 163.95 | 165 |
| Virat Crane | 23.8 | 24.25 |
| Virinchi Con | 64.5 | 64.35 |
| VisakaInd | 335.6 | 337.8 |
| Vision Tech | 1.07 | 1.06 |
| Vista Pharma | 13.24 | 13.01 |
| Vivimed Labs | 14.7 | 15.5 |
| Vjil Consult | 39.9 | 38 |
| ZenoTech Lab | 16.4 | 16.05 |



# విదేశాలకు బీడీఎల్ ఆయుధాలు

**భారత్ డైనమిక్స్ లిమిటెడ్ కంపెనీ డైరెక్టర్ సిద్ధార్థ్ మిశ్రా వెల్లడి**

**సాక్షి, హైదరాబాద్:** దేశరక్షణ రంగానికి క్షిపణులు తయారు చేసి అందిస్తున్న భారత్ డైనమిక్స్ లిమిటెడ్ కంపెనీ ఇప్పుడు విదేశాలకూ ఆయుధాలను ఎగుమతి చేస్తోందని సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కమడోర్ సిద్ధార్థ్ మిశ్రా తెలిపారు. భారత్‌లో మంచి స్నేహ సంబంధాలు కలిగి ఉన్న ఒక దేశం ఇప్పటికే నాలుగు ఆర్డర్లు అందించిందని.. ఇందులో నీటి లోపల పనిచేసే టర్పెడోలు, ఆధునీకరించిన వరుణాస్త్రం, యాంటీ ట్యాంక్ గైడెన్స్ మిస్సైళ్లు ఉన్నాయని మంగళవారం తెలిపారు. భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బీడీఎల్) ఏర్పాటై 50 ఏళ్లు అవుతున్న సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. డీఆర్‌డీవోతో కలసి సరికొత్త క్షిపణి వ్యవస్థకు రూపకల్పన చేస్తున్నామని తెలిపారు. శత్రు దేశాల క్షిపణుల నుంచి మనల్ని మనం రక్షించుకునేందుకు అవసరమైన అత్యాధునిక వ్యవస్థపై కూడా పనులు జరుగుతున్నాయన్నారు. డీఆర్‌డీవోతో కలసి సరికొత్త యాంటీ ట్యాంక్ గైడెడ్ మిస్సైల్‌ను వచ్చే ఏడాది ప్రవేశపెట్టనున్నామని తెలిపారు.




దేశ రక్షణకు అత్యంత కీలకమైన క్షిపణుల తయారీ 1970లలో బీడీఎల్‌లోనే ప్రారంభమైందని ఆ తర్వాత దశలవారీగా ఎదుగుతూ సైనిక ఆయుధ అవసరాలను తీరుస్తున్నామని తెలిపారు. విదేశీ ఆర్డర్లతో కలుపుకుంటే ప్రస్తుతం బీడీఎల్ చేతిలో ప్రస్తుతం రూ.8 వేల కోట్ల పనులు ఉన్నాయని, వీటన్నింటినీ 2023–24 కల్లా పూర్తిచేయాల్సి ఉందని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. రానున్న ఐదేళ్లలో మరో రూ.25 వేల కోట్ల ఆర్డర్లు వస్తాయని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. కొత్త టెక్నాలజీలను అందిపుచ్చుకునేందుకు విదేశీ కంపెనీలతో అవగాహన ఒప్పందాలను కుదుర్చుకుంటున్నామని ఇందులో భాగంగా స్టార్‌స్ట్రీక్ మిస్సైల్ టెక్నాలజీ కోసం బ్రిటన్‌కు చెందిన కంపెనీ మెస్సర్స్ థాలెస్‌తో ఓ ఒప్పందం కుదరనుందని వివరించారు. కృత్రిమ మేధను క్షిపణి తయారీ రంగానికి విస్తరించేందుకు హైదరాబాద్‌లోని ఐఐటీతో ఓ ఒప్పందం కుదిరిందన్నారు. టీ–హబ్‌లోని స్టార్టప్ కంపెనీల సాయంతో విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న రక్షణ పరికరాలకు ప్రత్యామ్నాయాలను అభివృద్ధి చేసేందుకు ప్రయత్నిస్తున్నామని వివరించారు. 1970లో ఒక్క యూనిట్ (కంచన్‌బాగ్)తో ప్రారంభమైన బీడీఎల్ ఇప్పుడు తెలంగాణలో రెండు, ఏపీలో ఒక యూనిట్‌ను ఏర్పాటు చేసుకుందని, త్వరలోనే మహారాష్ట్రలోని అమరావతిలో రూ.300 కోట్లతో ఇంకో యూనిట్ స్థాపనకు భూసేకరణను పూర్తి చేశామని తెలిపారు. ఏడాది క్రితం ముంబై స్టాక్ ఎక్స్ఛేంజీలో లిస్టింగ్ అయిన బీడీఎల్ 2017–18కిగాను రూ.3,069 కోట్ల టర్నోవర్ సాధించిందని, గతేడాది కొన్ని సాంకేతిక సమస్యల వల్ల, డెడ్‌లైన్ కంటే ముందుగానే ఆర్డర్లను పూర్తి చేయడం వల్ల వృద్ధి రేటు మందగించిందని సంస్థ ఫైనాన్స్ డైరెక్టర్ ఎస్.పిరమనాయగమ్ తెలిపారు. సమావేశంలో బీడీఎల్ టెక్నికల్ డైరెక్టర్ ఎన్.పి.దివాకర్, ప్రొడక్షన్ డైరెక్టర్ పి.రాధాన కృష్ణ పాల్గొన్నారు.




## ఎంసెట్ లీకేజీ దర్యాప్తుపై
# నోట్ల రద్దు పిడుగు

- రూ.50 లక్షలు పట్టుకున్న పోలీసులు
- అవన్నీ పాత నోట్లు కావడంతో సీన్ రివర్స్
- వాటిని మార్చేందుకు సీఐడీ నానా తిప్పలు

**సాక్షి, హైదరాబాద్:** ఎంసెట్ లీకేజీ కేసు దర్యాప్తు సీఐడీ పోలీసులను ముప్పుతిప్పలు పెట్టింది. నిందితులను పట్టుకునేందుకు ఉత్తర్‌ప్రదేశ్, ఢిల్లీ, బిహార్, ఏపీ, తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, ఒడిశా మొత్తం 8 రాష్ట్రాల్లో వేటసాగించాల్సి వచ్చింది. దీనికితోడు ఆధారాల సేకరణ మరింత కష్టంగా మారింది. ఈ కేసులో పోలీసులు ఎంత వ్యూహాత్మకంగా వ్యవహరించినా అనేక సమస్యలు వారి సహనానికి పరీక్షగా నిలిచాయి. కొన్ని ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి ఉత్తర భారతదేశంలో గాలింపు చేపట్టిన సీబీఐ మరోవైపు తెలంగాణ, ఆంధ్రాలో నిందితుల వేటను ఉధృతం చేసింది. అదే సమయంలో కస్టడీలో ఉన్న కమిలేశ్ సింగ్ (55) గుండెనొప్పితో చనిపోయాడు. దీంతో పోలీసుల తీరుపై తీవ్ర విమర్శలు వచ్చాయి. అతనిచ్చిన సమాచారంతో పోలీసులు స్థానికంగా వారి ఏజెంట్లను కొందరిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి దాదాపు రూ.50 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. అక్కడే సీఐడీ పోలీసులకు అవాంతరం వచ్చిపడింది.

**పట్టుకున్నవన్నీ పాతనోట్లే!**

పోలీసులు దాదాపు రూ.50 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. నోట్లలో అధిక శాతం రూ.500, రూ.1000 నోట్ల కట్టలే. అన్నీ కూడా రద్దయిన నోట్లు. నిందితులు కూడా వాటిని మార్చలేక ఏం చేయాలో పాలుపోక వారి వద్దే అట్టిపెట్టుకున్నారు. అదే సమయంలో పోలీసులు వారిపై దాడులు నిర్వహించి భారీ ఎత్తున నగదును కూడా స్వాధీనం చేసుకున్నారు. నిందితులు, నగదును కోర్టులో హాజరుపరిచేందుకు సిద్ధమయ్యారు. ఎందుకైనా మంచిదని న్యాయనిపుణుల వద్ద సలహా తీసుకున్నారు. రద్దయిన నోట్లను కోర్టులో ఎలా సమర్పిస్తారన్న సందేహం లేవనెత్తారు. అదే సమయంలో విధించిన ఆర్‌బీఐ గడువు ముంచుకొస్తోంది. పిడుగులాంటి ఈ విషయం మీద పడేసరికి ఏం చేయాలో పాలుపోక పోలీసులు తలలు పట్టుకున్నారు. అంతపెద్ద మొత్తాన్ని మార్చడానికి ఏ బ్యాంకూ ముందుకు రాలేదు. దీంతో ఏం చేయాలో పాలుపోక నానా తిప్పలు పడ్డారు. చివరికి గడువులోగా నోట్లను మార్చి నగదును కోర్టుకు ఎట్టకేలకు సమర్పించగలిగారు.




# అర్చకుల వేతనాలకు గ్రాంటు విడుదల

**వేతనాల చెల్లింపు చర్యలు ప్రారంభించిన అధికారులు**

**సాక్షి, హైదరాబాద్:** దేవాలయ ఉద్యోగులు, అర్చకుల వేతనాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం రూ.27.68 కోట్లను విడుదల చేసింది. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో వెంటనే అధికారులు వేతనాల చెల్లింపునకు చర్యలు ప్రారంభించారు. దేవాలయ ఉద్యోగులు, అర్చకులకు జూన్‌కు సంబంధించిన వేతనం అందకపోవటంతో వారంతా ఆందోళనకు గురయ్యారు. తాజాగా ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికానికి సరిపడేలా ప్రభుత్వం నిధులు విడుదల చేయడంతో సమస్య పరిష్కారమైంది. కొన్ని నెలలుగా రెండోవారం వరకు పెండింగులో పెడుతున్నారని, అలాకాకుండా మొదటి వారంలోనే వేతనాలు అందేలా చూడాలని అర్చకులు, ఆలయ ఉద్యోగులు కోరుతున్నారు.




Published and Printed by K. Ramachandra Murthy, Editorial Director on behalf of Jagati Publications Limited, Published at Jagati Publications Limited, Survey No 1612, Arjalabai Village & Mandal, Nalgonda Dist – 508 001, T.G., and Printed at Jagati Publications Limited, Survey No 1612, Arjalabai Village & Mandal, Nalgonda Dist – 508 001, T.G., Editor: V. Murali, Phone No. 08682 248277, 248311, Fax No. 08682 247911. RNI Regn No. TELTEL/2008/23792